


8

- బోరు చంద్రుడికి సీఎం బహుమానం
- బాలుడి పేరుతో రూ.రెండు లక్షల నగదు డిపాజిట్
- ఆపరేషన్‌లో పాల్గొన్న వారందరికీ నేడు విందు
- చంద్రబాబు ఆదరణకు ఆ కుటుంబీకుల పరవశం

చంద్రహాసం

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



గుంటూరు

శుక్రవారం 18 ఆగస్టు 2017 | 20 | ★★★★★★★

గండం గట్టెక్కేదెలా..?

- పల్నాడులో ఎండుతున్న తాగునీటి చెరువులు
- మరో పక్షంలో 200 గ్రామాలపై ప్రభావం
- సాగర్ నుంచి నీరు విడుదల చేస్తేనే గొంతు తడిచేది
- పొంచి ఉన్న ప్రమాదకర పరిస్థితులు
- ఐదు టీఎంసీల నీటి విడుదల తక్షణావసరం



● అడుగంటిన దేచవరం తాగు నీటి చెరువు

"నాగార్జునసాగర్ కుడికాలువ పరిధిలో నీటిసంక్షోభం నెలకొంది. సాగుకే కాదు తాగు నీటికి కరువు నెలకొన్నది. వరుసగా మూడేళ్లుగా సాగర్ ప్రాంతం నీటికి కట కట లాడుతున్నది. పల్నాడు ప్రాంతంలో పల్లెల్లోని తాగు నీటి చెరువులు ఎండిపోతున్నాయి. జల గండం పొంచి వుంది. మరో 15 రోజుల్లో కుడి కాలువ పరిధిలో రెండు వందలకు పైగా గ్రామాల్లోని చెరువులు ఎండిపోనున్నాయి. తాగు నీటికి ప్రమాదకర పరిస్థితులు తలెత్తనున్నాయి. అప్రమత్తం కాకుంటే ప్రజల గొంతెండటం ఖాయం. గ్రామాల్లోని సుమారు 250 రక్షిత మంచినీటి పథకాల ద్వారా నీటి సరఫరా నిలిచిపోయే ప్రమాదం ఉంది."

15



తైక్వాండో విద్యార్థులతో స్పీకర్ డాక్టర్ కోడెల, మంత్రి కొల్లు రవీంద్ర

10,11

స్పోర్ట్స్ అకాడమీతో అభివృద్ధి

● స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు



అవినీతి వెలుగులు

6

- డీడీయూజేవై పేరుతో కోట్లు కొల్లగొట్టారు
- అందరికీ వెలుగన్నారు... జేబులు నింపేసుకున్నారు
- ఒక్క పిడుగురాళ్లలోనే రూ.95 లక్షల వరకు అవినీతి
- లబ్ధిదారుడి వాటా రూ.125
- వసూలు చేసింది రూ.1500కు పైనే



ఎన్టీఆర్‌కాలనీ చెట్టుకు మీటరుపెట్టారు

అవినీతి వెర్రి తలలు వేసింది. శివారు ప్రాంతాలకు విద్యుత్ వెలుగులు ఇవ్వాలనుకున్న దీనదయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ జ్యోతి (డీడీయూజేవై) పథకం పక్కదారి పట్టింది. తిలాపాపం తలా పిడికెడన్న చందంగా అన్ని తలలూ కలిసి కోట్ల సొమ్ము కొల్లగొట్టాయి. కరెంటు మీటరు దగ్గర నుంచి స్తంభాల వరకు... ఆద్యంతమూ అవినీతి రాజ్యమేలింది. కాలనీలకు కరెంటు ఇచ్చామన్న పేరుతోనే అధిక కరెన్సీ వసూలు చేశారు. స్టోర్ నుంచి వచ్చిన మెటీరియల్ మొత్తం పక్కదారి పట్టించేశారు. ఒక్క పిడుగురాళ్ల, పిడుగురాళ్ల రూరల్ పరిధిలోనే అక్షరాలా రూ.కోటి వరకు కైంకర్యమైనట్లు స్పష్టమవుతోంది. ఈ పాపం తమది కాదంటున్న అధికారులు... కాంట్రాక్టర్ పేరు చెప్పి చేతులు కడుక్కుంటున్నారు.



3

తూనికలు, కొలతల్లో తేడాలుంటే సహించను

- రైతు బజార్లలో నిర్ణీత ధరలకే విక్రయించాలి
- మంత్రి పుల్లారావు హెచ్చరిక

గ్రావెల్.. మాఫియా

- నాయుడుపేట వద్ద జోరుగా తవ్వకాలు
- జీఎంసీ స్టిక్కర్లతో దర్జాగా లారీల్లో తరలింపు

10,11

21తో ముగుస్తున్న పసల్ బీమా

వ్యవసాయ శాఖ జేడీ కృపాదాస్



ఆఫీసర్స్ వాయిస్

ఆంధ్రజ్యోతి, గుంటూరు : బ్యాంకులు, సహకార సంఘాల్లో రుణాలు పొందిన రైతులు (లోని ఫార్మర్స్) కు పసల్ బీమా పథకం ఈ నెల 21తో ముగుస్తోంది. వరి పంట సాగు చేస్తూ జిల్లాలో బ్యాంకులు, సహకార సంఘాల్లో రుణాలు పొందిన రైతులకు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన (పిఎంఎఫ్‌బివై) పథకం ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ముగుస్తుంది. ప్రకృతి వైపరిత్యాలు, హఠాత్తుగా సంభవించే ఉపద్రవాలు, ప్రతికూల వాతావరణ పరిస్థితుల వలన రైతుకు సంభవించే నష్టాన్ని పంటల బీమా భర్తీ చేస్తుంది. ఎంపికైన అన్ని గ్రామాల ప్లాట్‌లలో 25 చదరపు మీటర్ల విస్తీర్ణంలో పంటను కోయించి, నూర్పిడి చేసి, అంచనాలు వేసిన తరువాత గ్రామ, మండల సరాసగటు దిగుబడులు గుర్తించి ప్రధాన మంత్రి పలస్ బీమా యోజన పథకాన్ని వర్తింప చేస్తారు. జిల్లాలో బ్యాంకులు, సహకార సంఘాల్లో రుణాలు పొందిన రైతులు ఈ నెల 21వ తేదీ లోపు ఈ పథకంలో చేరా లి. ఖరీఫ్ సీజన్‌లో బ్యాంకులు, సహకార సంఘాల్లో రుణాలు పొం దని (నాన్ లోని ఫార్మర్స్)... రైతులకు ఈ జూలై 31 లోపు దీని లో చేరే అవకాశం కల్పించారు. ఈ పథకంలో జిల్లాలో 1,075 మంది రైతులు 2,155 ఎకరాల్లో పంట సాగు చేసినట్లు నమోదయ్యారు. దీనికి సంబంధించి రూ. 10 లక్షల 81వేల 566లను అధిక శాతం పీఎఫ్‌బివై కింద ప్రిమియం చెల్లించారు.

సరస్వతీ నమస్తుభ్యం



సరస్వతీ నమస్తుభ్యం.. అంటూ చదువుల తల్లినే మనమంతా పూజిస్తున్నాం.. చిన్నారులకు అమ్మ ఒడే మొదటి బడి. అమ్మకున్నంత సహనం, ఓర్పు మరెవ్వరికీ ఉండబోదు. ఆ తర్వాత బడికి వెళ్లే బుజ్జాయి అమ్మలా నేర్పుగా చెప్పే ఉపాధ్యాయినుల చెంతకు చేరుతున్నాడు. ఇందుకు ఉదాహరణ జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల్లో నర్సరీ, యూకేజీ దశలో ఉపాధ్యాయినులుగా 70శాతం మంది మహిళలే ఉండడం విశేషం. వీరు చిన్నారులను ఆకట్టుకునేలా బోధించటంతో తల్లిదండ్రులను సైతం కొంత ఊరట లభించనట్టు అవుతుంది.

- ప్రైవేటు పాఠశాలల్లో చదువుల తల్లులు
- విద్యార్థులకు మొదటి దశలో విద్యను అందించేది మహిళలే...
- ప్రైవేట్ పాఠశాలల్లో విద్యాబోధనకు 70 శాతం ఉపాధ్యాయినులే

చిలకలూరిపేట అర్బన్ : లోకాన్ని చూసింది మొదలు బుడిబుడి నడకలు నేర్చే వరకు ఆలనాపాలనా చూసేది అమ్మ. తొలి పాఠాలు నేర్పే గురువు అమ్మే. ఓర్పు, సహనం మహిళలలోనే ఎక్కువ. విద్య నేర్పడంలోనూ మహిళలకు ఎంతో నేర్పు ఉంటుంది. ప్రతి విద్యార్థికి విద్యకు పునాది పడేది నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీలోనే. ఈ దశలో విద్యార్థులకు ఎంతవరకు నేర్పగలమో... భవిష్యత్‌లో అంతగా రాణించగలరు అనేది అక్షరసత్యం. అటువంటి ముఖ్యమైన దశలలో విద్యాబోధన చేసేది ఎక్కువశాతం మహిళలే. ప్రైవేటు పాఠశాలల్లో సుమారు 70శాతానికి పైగా ఉపాధ్యాయినులే విద్యను బోధిస్తున్నారు.

జిల్లాలో 1,200కు పైగా ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. వాటిలో 3 లక్షల 25వేల మందికి పైగా ఎల్‌కేజీ నుంచి పదో తరగతి వరకు చదువుతున్నారు. వారికి విద్యాబోదన అందించడానికి సుమారు 17వేల మంది టీచర్లు పనిచేస్తున్నారు. అందులో 12వేల మందికి పైగా మహిళలు ఉండటం విశేషం. ప్రస్తుతం 10వ తరగతిలోపు ప్రైవేటు పాఠశాలల నిర్వహణ మహిళలతోనే నడుస్తోందన్న విషయం మనం గమనిస్తూనే ఉన్నాం. అలాగే నర్సరీ నుంచి 5వ తరగతి వరకు విద్యాబోధన చేసేవారిలో 90 శాతం పైగా ఉపాధ్యాయినులే ఉండటం మరో గొప్ప విషయం. మహిళలకు ఉపాధ్యాయ వృత్తిలో ప్రాధాన్యం ఇవ్వడానికి కారణం. అమ్మ ఒడి లాలింపు లాగానే ఉపాధ్యాయ బోధన కూడా ఉంటుందనే పాఠశాలల యాజమాన్యాల అంచనా.

ఉపాధ్యాయినుల బోధనపై నమ్మకం

చిన్నారులను ఆలరించడం, ఆడించటం, బోధించటం వంటివి పిల్లలను ఆకట్టుకోవడంతో పాటు తల్లిదండ్రులను కూడా కొంత ఊరట లభించనట్టు అవుతుంది. దీనితో మూడేళ్లు నిండిన పిల్లలను పాఠశాలలకు పంపడానికి తల్లిదండ్రులు ఏ మాత్రం వెనుకడుగు వేయడం లేదు. తల్లి ఆలనా, పాలనా పాఠశాలల్లోనూ ఉపాధ్యాయినుల నుంచి వస్తుందన్న ఆలోచన తల్లిదండ్రుల్లో ఉంది. పిల్లల చదువులో ఆసక్తి, శ్రద్ధ ఉపాధ్యాయినులకే ఎక్కువ ఉంటుంది. దీనితో ప్రతిభ కలిగిన విద్యార్థులుగా వారు అత్యధిక మార్కులు సాధిస్తున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో మహిళా ఉపాధ్యాయినులదే పైచెయ్యి.

పదేళ్లుగా పనిచేస్తున్నా..



పదేళ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో పని చేస్తున్నాను. పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులు వారు మంచి స్థానాల్లో నిలిచినప్పుడు ఉపాధ్యాయలను మరిచిపోకుండా కలుస్తూ ఉంటారు. యోగక్షేమాలు అడుగుతుంటారు. అంతగొప్పది ఉపాధ్యాయ వృత్తి. విద్యార్థులు ఉన్నత విద్యకు వెళ్లడం మాకు ఎంతో ఆనందంగా ఉంది.

- డి.వెంకటలక్ష్మి, చైతన్య లిటిల్స్ హెచ్‌ఎం

ఉపాధ్యాయ వృత్తిలోనే ఆనందం..



సర్వేపల్లి రాధాకృష్ణ వంటి గొప్ప వ్యక్తి చేసిన వృత్తిలో చేయడం ఆనందంగా ఉంది. ఉపాధ్యాయ వృత్తి ఎంతో సంతృప్తినిస్తుంది. పలువురికి విద్యను అందించాననే ఆనందం ఉపాధ్యాయుల్లోనే ఉంటుంది. అందుకే ఈ వత్తిని ఎంచుకున్నాను.

- ఎన్.అరుణ, తెలుగు టీచర్, వికాస్ స్కూల్

చిన్నా, పెద్దా అంతా గౌరవిస్తారు..



హిందీ ఉపాధ్యాయురాలుగా విద్యార్థులకు విద్యను అందిస్తున్నాను. జాతీయ భాష అయిన హిందీని పిల్లలకు బోధించడంలో చాలా ఆనందంగా ఉంది. ఉపాధ్యాయులంటే చిన్నా, పెద్దా అంతా గౌరవిస్తారు.

- అఫ్సర్, హిందీ టీచరు, సాయి వికాస్

పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దుతాం..



ఉపాధ్యాయురాలు చేసే పని పిల్లల భవిష్యత్‌ను తీర్చిదిద్దడమే. విద్యార్థులకు విద్యను అందించడంలో చాలా కష్టపడతాం. వారు అత్యధిక మార్కులు సాధించినప్పుడు ఆ ఆనందం మాలో కనిపిస్తుంది. సమాజానికి ఉత్తమ పౌరులను అందించే శక్తి ఉపాధ్యాయులకే ఉంది.

- బి.జ్యోతి, లెక్కల టీచరు, విజేత కాన్సెప్ట్



దుర్గగుడిలో ఆర్జిత సేవలు

- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 - 9గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 6- 6.30 గంటల మధ్య పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపం లోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : ఆగస్టు 30 నుంచి డిసెంబర్ 2 వరకు ఖాళీలు ఉన్నాయి.

ఆర్జిత సేవలు : కల్యాణం, ఊంజల్ సేవ, వసంతోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం,సహస్ర దీపాలంకరణ, విశేషపూజ సేవలకు సంబంధించి అక్టోబరు 18వ తేదీకి శుక్రవారం జారీ చేస్తారు.

కాటేజీలు: అక్టోబర్ 10 నుంచి డిసెంబర్ 20 వరకు ఖాళీలు ఉన్నాయి. రూ.300ల ప్రత్యేక దర్శకం టిక్కెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టిక్కెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టిక్కెట్ల కోసం వెళ్లే భక్తులు తమ ఆధార్ కార్డును, టిక్కెట్లు ఎవరికి తీసుకుంటున్నారో వారి ఆధార్ కార్డులను తీసుకు వెళ్లాలి. సేవా టిక్కెట్లు 60 రోజుల ముందుగా, ప్రత్యేక దర్శనం టిక్కెట్లు, కాటేజీలు 120 రోజుల ముందు జారీ చేస్తారు.

ఈదర్శన్ కౌంటర్‌లు పనిచేయు వేళలు : సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 9గంటలనుంచి మధ్యాహ్నం 1గంట వరకు, తిరిగి సాయంత్రం 3 గంటల నుంచి 6 గంటల వరకు, ఆదివారం సాయంత్రం 7 గంటల వరకు కేంద్రం పనిచేస్తుంది. ప్రతి మంగళవారం శెలవు

- చిలకలూరిపేట టౌన్

మినీ లోకం



నువ్వే నిలువెత్తు బంగారానివి డియర్...
నీకు బంగారంతో పనేంటి...!

సీఏ విద్యార్థిని మృతదేహానికి పోస్ట్‌మార్టం

- నవీన మృతి కేసులో మలుపు
- గత నెల 15న నడుం నొప్పితో ఆస్పత్రిలో చేరి 27న కన్నుమూత
- డాక్టర్, కాంపౌండర్ నిర్లక్ష్యమే కారణమని తండ్రి ఫిర్యాదు
- 21 రోజుల తర్వాత మృతదేహం వెలికితీత
- రేపు శవపరీక్షకు నిర్ణయం



నవీన పాత చిత్రం

ఆంధ్రజ్యోతి, గుంటూరు: సీఏ విద్యార్థిని పీ నవీన (21) మృతి కేసులో వాస్తవాలు నిగ్గు తేల్చేందుకు జిల్లా పోలీసులు రంగంలోకి దిగారు. విద్యార్థిని మృతి చెందిన 21 రోజుల తర్వాత, మృతదేహం వెలికితీసి ఫోరెన్సిక్ డాక్టర్లతో పోస్టుమార్టమ్ నిర్వహించనున్నారు. ఈ ఉదంతం గుంటూరు జిల్లాలో కలకలం రేపుతోంది. వివరాల్లోకి వెడితే...

తుళ్లూరు మండలం వడ్డమాను గ్రామానికి చెందిన పుచ్చకాలయ శ్రీనివాసరావు కుమార్తె నవీన సీఏ చదువుతూ గుంటూరులోని బ్రాడీపేటలో హాస్టల్‌లో ఉండేది. జూలై 15న నడుం నొప్పిగా ఉండడంతో అమరావతి రోడ్‌లోని ప్రశాంతి హాస్పిటల్‌లో చికిత్సకు వెళ్లింది. పరీక్షించిన డాక్టర్ దేవినేని సుధీర్, ఆమెకు కొన్ని మందులు సూచించారు. వైద్యుడి సూచన మేరకు కాంపౌండర్... నవీనకు ఇంజెక్షన్ చేశారు. మూడు రోజులకు ఇంజెక్షన్ చేసిన ఎడమ చేయి వద్ద రక్తం గడ్డకట్టి నల్లగా మారడంతో కుటుంబ సభ్యులు ఆందోళనతో డాక్టర్‌ను కలిశారు. భయపడాల్సిన పని లేదని ఆయన చెప్పి ఏవో మందులు రాసి పంపారు. నవీన పరిస్థితి విషమించడంతో నగరంలోని మరో ఆసుపత్రికి తీసుకువెళ్లారు. పరీక్షించిన వైద్యులు నవీన ఆరోగ్య పరిస్థితి బాగోలేదని, శరీరంలో ఇన్‌ఫెక్షన్ ఎక్కువగా ఉందని, కిడ్నీ, లివర్, బ్రెయిన్, గుండె వంటి అవయవాల పనితీరు తగ్గినట్టు చెప్పారు. అక్కడి డాక్టర్ల సూచన మేరకు కొత్తపేటలోని మరో కార్పొరేట్ హాస్పిటల్‌కు తరలించారు. అప్పటికే పరిస్థితి చేయిదాటిందని చెప్పిన వైద్యనిపుణులు చికిత్స ప్రారంభించారు. చికిత్స పొందుతూ జూలై 27న నవీన మృతి చెందింది. తన కుమార్తె మృతికి డాక్టర్ సుధీర్, ఆయన దగ్గర పని చేసే కాంపౌండర్ నిర్లక్ష్య వైఖరే కారణమని ఆరోపిస్తూ తండ్రి శ్రీనివాసరావు ఆగస్టు 5న అర్బన్ ఎస్పీ విజయారావును కలిసి ఫిర్యాదు చేశారు. ఎస్పీ ఆదేశాలతో డాక్టర్ దేవినేని సుధీర్, ఆయన సిబ్బందిపై అరండల్‌పేట పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. డీఎస్పీ కేజీవీ సరితను విచారణాధికారిగా నియమించారు.

రేపు పోస్టుమార్టమ్‌కు నిర్ణయం...

నవీన మృతి కేసులో వాస్తవాలు నిర్ధారించేందుకు ఆగస్టు 19న నవీన మృతదేహం వెలికి తీసి పోస్టుమార్టమ్ నిర్వహిస్తామని డీఎస్పీ సరిత తెలిపారు. తుళ్లూరు ఎమ్మార్వో సమక్షంలో పోలీసులు ఇంక్వెస్ట్ చేసి అనంతరం గుంటూరు వైద్య కళాశాలకు చెందిన ఫోరెన్సిక్ వైద్యనిపుణులు పోస్టుమార్టం నిర్వహిస్తారు. మరో పక్క కాజ్ ఆఫ్ డెత్ (మృతికి కారణం) శాస్త్రీయంగా నిర్ధారించేందుకు గుంటూరు డీఎంహెచ్‌వో సూచనలతో ప్రత్యేక వైద్యనిపుణుల కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ డీఎస్ రాజునాయుడు తెలిపారు. ఈ వైద్య బృందం నవీనకు చేసిన చికిత్సల రికార్డులు, సంబంధిత డాక్టర్ల వివరణ, కుటుంబ సభ్యుల అభిప్రాయాలు తెలుసుకొని సమగ్ర నివేదిక ఇస్తారని ఆయన చెప్పారు. ఈ నివేదికను పోలీసులకు అందజేస్తామని వెల్లడించారు.

అనుమానాస్పద స్థితిలో ఉపాధ్యాయుడి మృతి

రెండు రోజుల క్రితం అదృశ్యమై కాల్వలో శవమై కనిపించిన వైనం



తోట శివకుమార్ పాతచిత్రం

తెనాలి క్రైం: తూర్పు గోదావరి జిల్లా అమలాపురం పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేసే తోట శివకుమార్ అనుమానాస్పద స్థితిలో మృత దేహమై కూచిపూడి వద్ద కాల్వలో కనిపించాడు. తెనాలి తాలూకా పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని నందివెలుగు గ్రామానికి చెందిన తోట శివకుమార్ (33) అమలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. రెండు నెలల క్రితం భార్యభర్తలకు మనస్పర్థలు రావడంతో భార్య భర్తను విడిచి పుట్టినిల్లయిన నరసరావుపేటలోని తల్లిదండ్రుల వద్ద ఉంటోంది. ఈ క్రమంలో స్వగ్రామానికి వచ్చిన శివకుమార్ ఈ నెల 15 తేదీన సాయంత్రం 6.30 గంటల సమయంలో దుగ్గిరాల వెళ్లివస్తానని తల్లిదండ్రులకు చెప్పి కనిపించడం లేదు. తండ్రి ఆదినారాయణ కుమారుడి ఆచూకీ కోసం తాలూకా పోలీస్ స్టేషన్‌లో 16వ తేదీన ఫిర్యాదు ఇచ్చాడు. కేసు నమోదు చేసిన ఎస్ఐ అనిల్‌కుమార్ దర్యాప్తు ప్రారంభించారు. కాగా శివకుమార్ గురువారం శవమై కూచిపూడి లాకుల వద్ద కాల్వలో కనిపించాడు. కుటుంబ కలహాల నేపథ్యంలో ఆత్మహత్య చేసుకున్నాడా లేక ఎవరైనా హత్య చేసి కాల్వలో పడి వేసి ఉంటారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

భార్యపై కిరోసిన్ పోసి నిప్పంటించాడు

మద్యం మానేయమన్నందుకు భర్త అఘాయిత్యం ● చావుబతుకుల్లో బాధితురాలు

గుంటూరు (సంగడిగుంట): మద్యం మానేయమన్నందుకు భార్యపై భర్త కిరోసిన్‌పోసి నిప్పంటించిన ఘటన చెరుకుపల్లి మండలం అణగానివారిపాలెంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... అణగానివారిపాలెంకు చెందిన ఇవూరి సుబ్బారావు నిత్యం మద్యం తాగి భార్య రాధను చిత్రహింసలకు గురిచేస్తున్నాడు. గురువారం మద్యం తాగొద్దని భార్య రాధ అడ్డుకోవడంతో తలెత్తిన వివాదంలో సుబ్బారావు భార్యపై కిరోసిన్ పోసి నిప్పంటించాడు. దీంతో పెద్దగా కేకలు వేయడంతో స్థానికులువచ్చి మంటలను ఆర్పారు. ఆమెను హుటాహుటిన జీజీహెచ్‌కు తరలించారు. పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.

పంట కాల్వలోపడి మహిళ మృతి

భట్టిప్రోలు: పంట కాల్వలో పడి మహిళ మృతి చెందింది. ఎస్ఐ నాగిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని పెదపులివర్రు పంచాయతీ జిలుగువారిపాలెంకు చెందిన నిమ్మగడ్డ కుమారి(55) భర్త మృతిచెందడంతో కుమారుల వద్ద ఉంటోంది. బుధవారం మధ్యాహ్నం నుంచి ఆమె కనిపించకపోవడంతో బంధువుల ఇంటికి వెళ్లిందనుకున్నారు. గురువారం మధ్యాహ్నం సమీపంలోని పంట కాల్వలో ఆమె మృతిచెంది ఉండడాన్ని గమనించిన స్థానికులు సమాచారం అందించారు. కుమారుడు జగన్ ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని వెలికితీశారు. రేపల్లె ప్రభుత్వ వైద్యశాలలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ చెప్పారు.

బాలికను వంచించిన వ్యక్తికి ఏడేళ్ల జైలు

పిడుగురాళ్ల రూరల్/ గురజాల లీగల్: పిడుగురాళ్ల మండలం తుమ్మలచెరువు గ్రామానికి చెందిన బాలికను ప్రేమపేరుతో వంచించిన యువకుడికి గురజాల సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఎం. గురునాథ్ గురువారం ఏడేళ్ల జైలు శిక్ష, రూ.10 వేల జరిమానా విధించారు. ఇందులో రూ.9 వేలను బాధితురాలికి నష్టపరిహారంగా చెల్లించాలని ఆదేశించారు. తమిళనాడుకు చెందిన రాజారెడ్డి మదన్‌రెడ్డి వరికోత మిషన్ ఆపరేటర్‌గా 2009లో తుమ్మలచెరువు వచ్చాడు. అక్కడ పనిచేస్తూ అదే గ్రామానికి చెందిన బాలికను ప్రేమ పేరుతో ముగ్గులోకి దించాడు. పెళ్లి పేరుతో తమిళనాడుకు తీసుకెళ్లి నానా రకాలుగా హింసించాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై నరసింహారావు కేసు నమోదు చేశారు. ఈ కేసును విచారించిన న్యాయమూర్తి నిందితుడిపై ఆరోపణలు రుజువు కావడంతో ఏడేళ్ల జైలుశిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు.

పోలీసులతో దురుసు ప్రవర్తన...

ప్రేమ పేరుతో బాలికను వేధించిన మదన్‌రెడ్డి పిడుగురాళ్ల పోలీసులతోనూ దురుసుగా ప్రవర్తించాడు. మూడేళ్లుగా తప్పించుకు తిరుగుతున్న అతడిపై కోర్టు నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీచేసింది. నిందితుడిని తీసుకువచ్చేందుకు నాలుగు నెలల క్రితం పిడుగురాళ్ల పోలీసులు తమిళనాడులోని తిరువళ్లూరు జిల్లా తిరుత్తనికి వెళ్లారు. అక్కడ మదన్‌రెడ్డి సుమారు 25 మందితో కలసి పోలీసులపై దాడికి పాల్పడ్డాడు. ఈ విషయాన్ని అప్పటి ఎస్పీ నారాయణ్ నాయక్ సీరియస్‌గా పరిగణించారు. అక్కడి పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి మదన్‌రెడ్డి తదితరులపై పీడీ యాక్ట్ ప్రయోగించేలా చర్యలు తీసుకున్నారు.

కళావేదిక ప్రారంభం

విజయపురిసౌత్: స్థానిక ప్రభుత్వోన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన కళావేదికను గురువారం ప్రారంభించారు. కోలా సుబ్బారెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారులు కృష్ణారెడ్డి, వసంతకు మార్‌రెడ్డి రూ. 3 లక్షలతో కళా వేదికను నిర్మించగా, సుబ్బారెడ్డి సతీమణి నాగమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా కోలా సుబ్బారెడ్డి సాంస్కృతిక కళావేదికగా దీనికి నామకరణం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం పందిరి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు కోట్ల కోటేశ్వరరావు, ఎన్ అజయ్‌కుమార్, మంగ్లా, లక్ష్మి, విజయలక్ష్మి, నాగలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


విజయపురిసౌత్‌కు

నూతన సొబగులు

- ప్రపంచ బ్యాంకు నిధుల చేయూత
- అపరిష్కృత సమస్యల పరిష్కారం
- తీరిన తాగునీటి కష్టాలు

(విజయపురిసౌత్)

నాగార్జున సాగర్‌లో అంతర్భాగమైన విజయపురిసౌత్ కొత్త హంగులను దిద్దుకుంది. దీర్ఘకాలంగా వేధిస్తున్న తాగునీరు, విద్యుత్ సమస్యలు కూడా పరిష్కారమయ్యాయి. సుమారు 50ఏళ్ల క్రితం కాలనీలో ఏర్పాటు చేసిన పిల్లర్‌హౌస్, విద్యుత్ వ్యవస్థ దెబ్బతినడంతో ప్రజలు తరచూ ఇబ్బందులు పడేవారు. రాష్ట్ర విభజనకు ముందు తెలంగాణ వైపు ఉన్న హిల్, ఫైలాన్ కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రపంచ బ్యాంకు నిధులు వినియోగించారు. కాగా, విజయపురిసౌత్‌కు వెచ్చించాల్సిన నిధులు కొంత ఆలస్యంగా విడుదలయ్యాయి. సుమారు రూ. 16 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. వీటిలో రూ.5.60 కోట్లతో ఫిల్టర్‌హౌస్, రూ.2.70 కోట్లతో నూతన విద్యుత్ వ్యవస్థ, రూ.80 లక్షలతో రివర్యూ గెస్ట్‌హౌస్ మరమ్మతు పనులు, రూ. 2.20 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం, ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో అదనపు తరగతి గదులకు రూ.19 లక్షలతో నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేశారు. సీసీ రోడ్లను కూడా సిద్ధం చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల ఏర్పాటుకు రూ.26 లక్షలు మంజూరయ్యాయి. స్థల సేకరణ కూడా పూర్తయ్యింది. పుష్కరాల సమయంలో సుమారు రూ.10 కోట్లతో కృష్ణవేణి, దేశాలమ్మ ఘాట్లను ఏర్పాటు చేశారు. నరసరావుపేట ఎంపీ రాయపాటి సాంబశివరావు రూ. 5 లక్షలను మంజూరు చేసి మత్స్యకారుల కాలనీలో గ్రావెల్ రోడ్డు ఏర్పాటు చేశారు. మరో రూ. 5 లక్షలతో దేశాలమ్మ కాలనీలో మరో సీసీ రోడ్డు నిర్మించారు. నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ అమర్చి, ప్రధాన రహదారుల వెంట స్తంభాలు ఏర్పాటు చేసి ఎల్‌ఈడీ బల్బులు బిగించారు. దీంతో అపరిష్కృతంగా ఉన్న సమస్యలు కొంతమేర పరిష్కారమయ్యాయి.


నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ రోడ్డు


గ్రామంలో ఎల్ఈడీ వెలుగులు


నిర్మాణం పూర్తి చేసుకున్న ఫిల్టర్ హౌస్

రేటింగ్ చెస్ టోర్నమెంట్‌లో

ఏపీఆర్‌డీసీ విద్యార్థికి మొదటి బహుమతి

విజయపురిసౌత్: స్థానిక గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థి బీ అరవింద్ (బీఎస్సీ తృతీయ సంవత్సరం) ఖమ్మంలో గల కవిత మెమోరియల్ కళాశాలలో ఇటీవల నిర్వహించిన ఆల్ ఇండియా చదరంగం ఫిడే రేటింగ్ చెస్ టోర్నమెంట్‌లో మొదటి బహుమతి సాధించినట్లు ప్రిన్సిపాల్ నబీఖాన్ తెలిపారు. వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 1000 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు చెప్పారు. కళాశాలకు చెందిన అరవింద్ మొదటి బహుమతి సాధించడం గర్వంగా ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం అరవింద్‌ను ప్రిన్సిపాల్ నబీ ఖాన్, వైస్ ప్రిన్సిపాల్ సురేష్‌బాబు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.


అరవింద్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ నబీఖాన్

తాగునీటి బోర్లు ప్రారంభం

మాచర్ల: పట్టణంలోని 15వ వార్డులో పురపాలక సంఘ నిధులు రూ. 4 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన రెండు తాగునీటి బోర్లను గురువారం టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మారెడ్డి చలమారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు, జలీల్, వేముల దుర్గ, తుమ్మేపల్లి అంకారావు, కల్యాణి, శివపార్వతి, రంగా సత్యం, సాని కొమ్ము పుల్లారెడ్డి, భాస్కరరెడ్డి, జక్కా నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.


తాగునీటి బోర్లను ప్రారంభిస్తున్న చలమారెడ్డి

సంధ్యాబాయికి ఘన సన్మానం

ఉప్పలపాడు (వెల్దుర్తి): ఎవరెస్ట్ అధిరోహకురాలు సంధ్యాబాయిని గురువారం వెల్దుర్తి మండలంలోని ఉప్పలపాడు పంచాయతీ కార్యాలయంలో తహసీల్దారు ముప్పా వెంకటేశ్వరరావు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామం నుంచి వెళ్లి ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన సంధ్యాబాయిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ఎంచుకున్న రంగంలో రాణించాలన్నారు. సంధ్యాబాయి పుట్టిపెరిగిన గ్రామంతో పాటు దేశానికి మంచి పేరు, ప్రతిష్ఠలు తీసుకొచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీను, వీఆర్వో బ్రహ్మయ్య, మేకల కోటిరెడ్డి, దొండపాటి శ్రీనివాసరావు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


సంధ్యాబాయిని సన్మానిస్తున్న తహసీల్దారు, రెవెన్యూ సిబ్బంది

రంగబాబు చొరవతో దివ్యాంగుల దీక్ష విరమణ

మాచర్లటౌన్: రెండు రోజులుగా మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట రిలే దీక్ష చేస్తున్న దివ్యాంగుల సమస్యను పరిష్కరించాలని నరసరావుపేట ఎంపీ రాయపాటి సాంబశివరావు తనయుడు రంగబాబు గురజాల ఆర్డీవో మురళికి ఫోన్‌లో సూచించారు. ఈ మేరకు ఆర్డీవో మాచర్ల తహసీల్దారు వెంకటేశ్వరరావుకు సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. గురువారం తహసీల్దారు దీక్షా స్థలికి చేరుకొని సమస్యను పరిష్కరిస్తామని హామీనిచ్చి దీక్షను విరమింపజేశారు. ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని స్వశక్తి వికలాంగుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో దివ్యాంగులు రిలే దీక్ష చేపట్టారు.


దివ్యాంగులతో మాట్లాడుతున్న తహసీల్దారు వెంకటేశ్వరరావు

ఎస్సీ, ఎస్టీలను అవమానించడం నేతలకు తగదు: ఎమ్మార్పీఎస్

రెంటచింతల: ఎస్సీ, ఎస్టీలను అవమానించే విధంగా మాట్లాడడం టీడీపీ, వైసీపీ నేతలకు అలవాటుగా మారిందని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు గడ్డిపర్తి శ్రీనివాసరావు మాదిగ అన్నారు. గురువారం రెంటచింతలలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాస్తారోకోలో ఆయన మాట్లాడారు. మంత్రి ఆదినారాయణరెడ్డి, గతంలో వైసీపీ ఎమ్మెల్యే రోజా ఎస్సీలను అవమానించేలా మాట్లాడరన్నారు. ఈ రాస్తారోకోలో తల్లూరి మరియబాబు, తోడిచర్ల కృపావరం, కొమ్ము ముసలయ్య, ఆడెపు అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

- **దుర్గి:** మంత్రి ఆదినారాయణరెడ్డి ఎస్సీ, ఎస్టీల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ దుర్గిలో గురువారం ఎమ్మార్పీఎస్ నేతలు బస్టాండ్ సెంటర్లో రాస్తారోకో నిర్వహించారు.ఈ నిరసనలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పేరుపోగు రామయ్య, దళిత సంఘాల నేతలు తురిమెళ్ల బ్రహ్మయ్య, అబ్రహం లింకన్, పులిమెల నాగేశ్వరరావు, అందుగుల మార్కు పాల్గొన్నారు.


రాస్తారోకో చేస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలు

వేధిస్తున్న కార్యదర్శుల కొరత

(వెల్దుర్తి)

పంచాయతీ కార్యదర్శుల కొరత వేధిస్తోంది. పంచాయతీల సంఖ్యలో సగం కూడా లేదు ఇక్కడ విధులు నిర్వహించే వారి జాబితా. వెల్దుర్తి మండల పరిధిలోని 16 పంచాయతీలకు కేవలం ఏడుగురు కార్యదర్శులు మాత్రమే పనిచేస్తున్నారు.

ఇంటి పన్ను వసూలు, నీటి పన్ను, పింఛన్ల పంపిణీ, పారిశుధ్యం మెరుగుదల, అంగన్‌వాడీ స్కూల్స్ పర్యవేక్షణ, జనన మరణ నమోదు, ఉపాధిహామీ పనులు, మరుగుదొడ్లు, నీటికుంటలు, ఇంకుడు గుంతలు తవ్వకం, పల్స్ సర్వే, తాగునీటి వసతి వంటి పనుల్లో పంచాయతీ కార్యదర్శుల పాత్ర తప్పనిసరి. మండల పరిధిలో సుమారు 50 వేల జనాభాకు వీరి సేవలు

16 పంచాయతీలకు ఏడుగురే..

అందడం ప్రశ్నార్థకంగా మారింది. ప్రధానంగా పింఛన్ల పంపిణీ సమయంలో సర్వర్లు మొరాయించినప్పుడు వీరి కష్టాలు అన్నీ ఇన్నీ కావు. మిట్టమీద పల్లె, రచ్చమలపాడు, కండ్లకుంట, శిరిగిరిపాడు, వెల్దుర్తి, ఉప్పలపాడు, గొట్టిపాళ్ల పంచాయతీలకు మాత్రమే శాశ్వత కార్యదర్శులు ఉన్నారు. ఈ ఏడుగురు కార్యదర్శులు రెండు, మూడు పంచాయతీల చొప్పున విధులు నిర్వహిస్తున్నారు. దీంతో పనిభారం, ఒత్తిడి భరించలేక అల్లాడిపోతున్నారు. అంతేగాక పంచాయతీ కార్యదర్శి ఏ గ్రామంలో ఉన్నాడో తెలుసుకొని ఆ గ్రామానికి వెళ్లి మరీ సమస్య పరిష్కరించుకోవాల్సిన పరిస్థితి గ్రామస్థులకు ఏర్పడింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామ పరిపాలనలో పంచాయతీ కార్యదర్శుల ప్రాముఖ్యతను గుర్తించి భర్తీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



వెల్దుర్తి మండల పరిషత్ కార్యాలయం

మాచర్ల అధికారుల ఫోన్ నెంబర్లు

తహసీల్దారు	9849904027
ఎంపీడీవో	7032983499
ఎంఈవో	9949510713
మున్సిపల్ కమిషనర్	9849905838
మాచర్ల పట్టణ సీఐ	9440796240
రూరల్ సీఐ	9440796229
పట్టణ ఎస్ఐ	8333955962
పట్టణ ఎస్ఐ	8333014489
రూరల్ ఎస్ఐ	9440796241
ఆర్టీసీ డీఎం	9959225432
విద్యుత్ శాఖ డీఈ	9440812260
దేవాదాయ శాఖ ఈవో	9000756497
ఎక్సైజ్ సీఐ	9440902487
అగ్నిమాపక శాఖాధికారి	9701368988
ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ	9100121419
ఈవోపీఆర్డీ	9848727127
ఏపీవో	8500879340
టౌన్‌ప్లానింగ్ అధికారి	9059190746

సినిమా గైడ్

వెంకటేశ్వర	నేనే రాజు నేనే మంత్రి
నాగార్జున	లై
శ్రీరామ	జయ జానకి నాయక

మాచర్ల కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

టమోటా:రూ.60, పచ్చిమిర్చి: రూ.35, బెండ:రూ.15, దొండ:రూ.15, బంగాళదుంప: రూ.20, దోస:రూ.15, వంకాయలు: రూ.20, బీర:రూ.20, క్యారెట్:రూ.50, బీట్‌రూట్:రూ.40, ఉల్లిగడ్డలు:రూ.30 కీర: రూ.40, కాకర:రూ.40, క్యాబేజి రూ20, మునక్కాయ(1):రూ.4, సొరకాయ:రూ.10.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 08642 224949

తహసీల్దారు కార్యాలయాన్ని వీడని కోతులు, ఆవులు



మాచర్ల రూరల్: మండల రెవెన్యూ కార్యాలయాన్ని కోతులు, పశువులు వీడటం లేదు. గుంపులు గుంపులుగా సంచరిస్తున్న కోతులే కాకుండా, ఐదారేసి ఆవులు నిత్యం ఉంటున్నాయి. పలు సమస్యల పరిష్కారానికై కార్యాలయానికి వచ్చే ప్రజలు కోతులను చూసి హడలిపోతున్నారు. ఎక్కడపడితే అక్కడ మల, మూత్ర విసర్జన చేస్తుండడంతో ఇబ్బందులు పడుతున్నారు.

ముత్యాలమ్మకు బోనాల సమర్పణ

దుర్గి: స్థానిక బుడగజంగాల కాలనీలో వెలసిన ముత్యాలమ్మ జాతరను గురువారం వైభవంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించుకున్నారు. మేళతాళాల మధ్య మహిళలు బోనాలను తలపై పెట్టుకొని ఊరేగింపుగా ఆలయ సన్నిధికి తీసుకువచ్చారు. బేడ బుడగ జంగ సంఘ పెద్దలు కప్పెర పెద్దిరాజు, రేవళ్ల యల్లయ్య, దుద్దుకూరి సాయిలు, కప్పెర వెంకటేశ్వర్లు తదితరులు జాతరను పర్యవేక్షించారు.



బోనాలతో ఊరేగింపుగా వస్తున్న మహిళలు

ఎల్ఐసీ ఏజెంట్ చిన నాసరమల్లయ్య మృతి

దుర్గి: స్థానిక ఎల్ఐసీ ఏజెంట్ కపలవాయి చిన నాసరమల్లయ్య(58) గురువారం ఉదయం మృతి చెందారు. ఆయన కొంతకాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నారు. గురజాల ఎల్ఐసీ బ్రాంచ్ సిబ్బంది మల్లయ్య భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

రేపు కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

మాచర్ల రూరల్: పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో శనివారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీ, క్రిస్టియన్ మైనార్టీ, కాపు, మేదర, వడ్డెర, విశ్వబ్రాహ్మణ, రజక కార్పొరేషన్ల రుణాలకు ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ గిరికుమార్ తెలిపారు. రుణాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. 2016-17లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని రుణాలు పొందని వారు కూడా హాజరుకావచ్చని సూచించారు.

దుర్గిలో భారీ వర్షం: రైతుల్లో హర్షం

దుర్గి: మండలంలో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో మొదలై సుమారు అరగంటసేపు కుండపోతగా వాన పడడంతో వాగులు పొంగి ప్రవహించాయి. లోతట్టు ప్రాంతాల జలమయమయ్యాయి. ఇప్పటి వరకు జల్లులే తప్ప ఈ స్థాయిలో వర్షం పడలేదు. తాజాగా కురిసిన వర్షంతో రైతులు ఆనందం వ్యక్తమవుతోంది.



మండలంలో పొంగి ప్రవహిస్తున్న వాగు

భూ సమస్యల పరిష్కారం కోసమే గ్రామసభలు

తహసీల్దారు శ్రీమన్నారాయణమూర్తి

ధర్మవరం (దుర్గి): భూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం గ్రామసభను తలపెట్టిందని తహసీల్దారు శ్రీమన్నారాయణమూర్తి అన్నారు. దుర్గి మండలంలోని ధర్మవరంలో గురువారం రైతు సేవలో రెవెన్యూ పేరిట గ్రామసభ నిర్వహించారు. తహసీల్దారు శ్రీమన్నారాయణమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ సభకు గ్రామప్రజల నుంచి వివిధ రెవెన్యూ సమస్యలపై 15 అర్జీలు అందాయి. వెబ్‌ల్యాండులో అడంగల్ నమోదు, పట్టాదారు పాసుపుస్తకం, భూసర్వేలకు సంబంధించిన అర్జీలు వీటిలో ఉన్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిరుమామిళ్ల మధుసూదనరావు, ఇన్‌చార్జి సర్పంచ్ ఒట్టికొండ వీరభద్రయ్య, డిప్యూటి తహసీల్దారు తులసీరాం, సర్వేయర్ ఖాసీంఖాన్, ఆర్ఐ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



ధర్మవరంలో నిర్వహిస్తున్న గ్రామసభలో అధికారులు

ఉప్పలపాడులో..

ఉప్పలపాడు (వెల్దుర్తి): మండలంలోని ఉప్పలపాడు పంచాయతీ కార్యాలయంలో గురువారం తహసీల్దారు మువ్వా వెంకటేశ్వరరావు అధ్యక్షతన రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం కోరుతూ గ్రామస్తులు 10 అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో బ్రహ్మయ్య, సర్వేయర్ పుష్పలత, సర్పంచ్ శ్రీను, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ముత్యాలంపాడులో...

మాచర్ల రూరల్: మండలంలోని ముత్యాలంపాడులో గురువారం తహసీల్దారు వెంకటేశ్వరరావు అధ్యక్షతన రైతు సేవలో రెవెన్యూ గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు రెవెన్యూ పరమైన సమస్యలపై తొమ్మిది అర్జీలను అందించారు. ఈ సభలో ఆర్ఐ వెంకటేశ్వర్లు, వీఆర్వో బాలయ్య, సర్పంచ్ నాంచారయ్య, ముత్తన కోటిరెడ్డి, బొల్లిగొర్ల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆఫీసర్స్ వాయిస్

గొర్రెల్లో చిటుకు వ్యాధిపట్ల అప్రమత్తంగా ఉండాలి

మద్దు హనుమంతురావు, పశుసంవర్ధక శాఖ ఏడీ, గురజాల



గురజాల: ప్రస్తుతం వర్షాలు అడపాదడపా కురుస్తుండడం వల్ల పచ్చిక పెరుగుతుంది. ఈ లేత పచ్చిగడ్డి కడుపునిండా తినడం వల్ల క్లాస్ట్రీడియం బ్యాక్టీరియా అభివృద్ధి చెంది గొర్రెలు కడుపు ఉబ్బరం వచ్చి చనిపోతాయి. కొన్ని గొర్రెలు ఎగిరిపడి చనిపోతాయి కాబట్టి దీన్ని చిటుకు వ్యాధి అంటారు. పొట్ట ఉబ్బరం, పారుడు, జ్వరం వంటివి ఈ వ్యాధి లక్షణాలు. నివారణకు తప్పనిసరిగా గొర్రెలకు టీకా వేయించాలి. లేత పచ్చి గడ్డిని కడుపునిండా తినకుండా చూసుకోవాలి.

అవినీతి 'వెలుగులు'

● డీడీయూజేవై పేరుతో కోట్లు కొల్లగొట్టారు
● అందరికీ వెలుగన్నారు... జేబులు నింపేసుకున్నారు
● ఒక్క పిడుగురాళ్లలోనే రూ.95 లక్షల అవినీతి

పిడుగురాళ్ల: అవినీతి వెర్రి తలలు వేసింది. శివారు ప్రాంతాలకు విద్యుత్ వెలుగులు ఇవ్వాలనుకున్న దీనదయాళ్ గ్రామీణ జ్యోతి పథకం పక్కదారి పట్టింది. తిలాపాపం తలా పిడికెడన్న చందంగా అన్ని తలలూ కలిసి కోట్ల సొమ్ము కొల్లగొట్టాయి. పేరేమో పేద ప్రజలది... లబ్ధి చేకూరింది మాత్రం అధికారులకు, కాంట్రాక్టర్లకు! కరెంటు మీటరు దగ్గర నుంచి స్తంభాల వరకు అవినీతి జరగడమే ఈ పథకం ప్రత్యేకత! కాలనీలకు కరెంటు ఇచ్చామన్న పేరుతోనే అధిక కరెన్సీ వసూలు చేశారు. అటు స్టోర్ నుంచి వచ్చిన మెటీరియల్ మొత్తం పక్కదారిపట్టించేశారు. ఒక్క పిడుగురాళ్ల, పిడుగురాళ్ల రూరల్ పరిధిలోనే అక్షరాలా రూ.కోటి వరకు క్రైంకర్యమైనట్లు స్పష్టమవుతోంది. ఈ పాపం మాదికాదంటున్న అధికారులు కాంట్రాక్టర్ పేరు చెప్పి చేతులు కడుక్కుంటున్నారు.

దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ్ జ్యోతి యోజన (డీడీయూజేవై)... పట్టణ, మండల శివారు ప్రాంతాలకు, కాలనీలకు విద్యుత్ వెలుగులు అందించే ఉద్దేశంతో ఉద్భవించిన పథకమిది. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఆయా ప్రాంతాల్లో నివాసముండే పేద ప్రజలు రూ. 125 చెల్లించాలి. ఈ సొమ్ముతోనే ప్రతి లబ్ధిదారుడికి ఒక కరెంట్ మీటరు, 30 మీటర్ల సర్వీసు వైరు, ప్లాస్టిక్ బోర్డు, ఒక బల్బు, ఎర్త్‌పైపులను విద్యుత్ సంస్థ అందజేస్తుంది. ప్రతి ఇంటికీ విద్యుత్ వెలుగు ఇవ్వాలన్న లక్ష్యం కాబట్టి అవసరమైన చోట పోల్స్ కూడా ఉచితంగా ఏర్పాటు చేస్తారు. ఒక్కొక్క లబ్ధిదారుడికి మూడుపోల్స్ వరకు వాడే అవకాశముంది. ఇన్ని ప్రయోజనాలు కలిగిన ఈ పథకం వల్ల శివారు ప్రాంతాలకు రూపాయి అదనపు ఖర్చులేకుండా విద్యుత్ వెళ్లాల్సి ఉంది. సరిగ్గా దీన్ని అవకాశంగా మలుచుకున్న కాంట్రాక్టర్, అధికారులు... అన్ని ప్రయోజనాలు ప్రజలకు అందితే తమకేం లాభమని భావించారు. అనుకున్నదే తడవుగా ప్రభుత్వ లక్ష్యానికి ఇష్టారాజ్యంగా తూట్లు పొడిచారు.

రూ.125కి రూ.1500 వసూలు చేశారు

పిడుగురాళ్ల పట్టణ పరిధిలోని పుచ్చలపల్లి సుందరయ్యకాలనీ, బాబూ జగ్జీవన్‌రాం కాలనీ, ఆదర్శనగర్, లెనిన్‌నగర్, ఎన్టీర్ కాలనీ, రజకకాలనీ, శ్రీనివాస కాలనీ, గాంధీనగర్‌లను డీడీయూజేవై కింద ఎంపిక చేశారు. ఆయా కాలనీల్లో పథకం అమలుకోసం ఏపీఎస్పీడీసీఎల్ నుంచి రూ.69,23,004 నిధులతోపాటు, 482 పోల్స్ మంజూరయ్యాయి. ఇక్కడ పథకం పూర్తిగా పక్కదారి పట్టింది. ఎన్టీఆర్ కాలనీలో డీడీయూజేవై కింద విద్యుత్ మీటర్ ఇచ్చేందుకు రూ.125కు గానూ, రూ.1500 వసూలు చేశారు. మీటరు బిగించేందుకు అవసరమైన సర్వీసు వైరు, ప్లాస్టిక్ బోర్డు, బల్బులు, ఎర్త్‌పైపులు లబ్ధిదారులనే తెచ్చుకోమని చెప్పారు. అన్నీ తెచ్చుకున్న తరువాత మీటరు బిగించడానికి మరో రూ.400 సర్వీసు చార్జీ కింద (డిపార్ట్‌మెంట్ వ్యక్తులు) వసూలు చేశారు. సుందరయ్య కాలనీలోనూ అదే జరిగింది. రూ.125 డీడీతోపాటు అదనంగా మరో రూ.300 వసూలు చేశారు. అవసరమైన వైరు, బోర్డులు, బల్బులు, పైపులు లబ్ధిదారులనే తెచ్చుకోమని చెప్పారు. పిడుగురాళ్ల రూరల్‌పరిధిలోని గ్రామాలకు ఈపథకం కింద రూ.79,60,939 నిధులతోపాటు, 555 పోల్స్ మంజూరయ్యాయి. అక్కడ కూడా ప్రతి ఇంటి వద్ద నుంచి అదనంగా వసూలు చేశారు.

మెటీరియల్ పక్కదారి !

డీడీయుజేవై పథకం కింద డిపార్ట్‌మెంట్ స్టోర్‌నుంచి డ్రా చేసిన మెటీరియల్ పూర్తిగా పక్కదారి పట్టింది. ఏ ఒక్కరికీ సర్వీసువైరు ఇచ్చిన దాఖలాలు లేవు. ప్లాస్టిక్‌బోర్డులు, బల్బులు, ఎర్త్‌పైపుల ఊసేలేదు. ఈలెక్కన ఒక్కొక్క లబ్ధిదారుడి పేరుతో డ్రా అయిన మెటీరియల్ అంతా అధికారులు, కాంట్రాక్టర్లు ఏం చేశారో అంతుపట్టకుండా ఉంది. పిడుగురాళ్ల అర్బన్ పరిధిలో 1385, రూరల్ పరిధిలో 1458, బెల్లంకొండ పరిధిలో 757, రాజుపాలెం పరిధిలో 1179 సర్వీసులు ఇచ్చినట్లు విద్యుత్ శాఖ రికార్డులు వెల్లడిస్తున్నాయి. మార్చిలోనే ఈ పథకం కింద నూటికి నూరుశాతం విద్యుత్ వెలుగులు అందించినట్లు జిల్లా అధికారులు ప్రకటించారు. రికార్డుల్లో చూపించినట్లుగానే అన్ని సర్వీసులకు సంబంధించిన సర్వీసువైరు, బోర్డు, బల్బులు, ఎర్త్‌పైపులు డ్రా చేయటం జరిగింది.

పోల్స్ తవ్వకంలోనూ అవినీతే...

మాచర్ల డివిజన్ పరిధిలోని ప్రాంతాల్లో పోల్స్ ఏర్పాటు చేసేందుకు ఈ నెల రాతినేల అని రికార్డుల్లో చూపించిన అధికారులు డ్రిల్లింగ్ కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయించుకున్నారు. ఒక్కొక్క పోల్ డ్రిల్లింగ్‌కు (గుంత తవ్వినందుకు) రూ.6500 చొప్పున డ్రా చేశారు. పిడుగురాళ్ల పట్టణ పరిధిలో 482 పోల్స్, రూరల్ పరిధిలో 555 పోల్స్ ఏర్పాటు చేసినట్లు చూపించారు కానీ క్షేత్ర స్థాయిలో చాలా వరకు అవి కనపడవు. ఈ వ్యవహారంలోనూ తీవ్ర అవినీతి జరిగింది.

చెట్టుకూ మీటరు ....

ప్రజలు నివసించే ఇంటికే మీటరు బిగించాల్సి ఉంది. ఈ పథకంలో మాత్రం మనుషులున్నా లేకపోయినా మీటర్లు ఇచ్చేశారు. పడిపోయిన ఇళ్లకు, చెట్లకు పిడుగురాళ్లలో కరెంట్ మీటర్లు పెట్టేశారు. వీటి వల్ల ప్రభుత్వ ఉద్దేశం పూర్తిగా దెబ్బతింది.


జిల్లా వ్యాప్తంగా ....

జిల్లా వ్యాప్తంగా 618 గ్రామాలు దీన్‌దయాళ్ గ్రామీణ జ్యోతి యోజన కింద ఎంపికయ్యాయి. మొత్తం 48,097 సర్వీసులు ఇచ్చినట్లు రికార్డుల్లో చూపిస్తున్నారు. ఈ పథకం కింద గుంటూరు ఏపీఎస్పీడీసీఎల్ సర్కిల్‌కు 47.38 కోట్ల రూపాయలు మంజూరయ్యాయి. మాచర్ల డివిజన్‌కు రూ.12 కోట్లు మంజూరయ్యాయి. మార్చిలోనే ఈ పథకం కింద నూరుశాతం పనులుపూర్తి చేశామని అధికారులు ప్రకటించినా క్షేత్రస్థాయిలో అందుకు భిన్నమైన వాతావరణం ఉంది.

సంబంధిత అధికారులే లోపాలు గుర్తించాలి: ఏడీఈ వివరణ

ఈ విషయాలను పిడుగురాళ్ల ఏడీఈ సుందరరావుబాబు దృష్టికి తీసుకెళ్లగా... డీడీయుజేవై పథకం కింద జరిగిన పనులను ప్రభుత్వం కాంట్రాక్టర్‌కు అప్పగించిందని చెప్పారు. వీటిపై పర్యవేక్షకులుగా వేరే వారిని నియమించారని వివరించారు. సంబంధిత అధికారులే అందులోని లోపాలను గుర్తించాల్సి ఉంటుందని అన్నారు.





పడిపోయిన ఇంట్లో... విద్యుత్తు స్తంభానికి కట్టిన డీడీయూజేవై కరెంటు మీటర్లు

రూ.1500 కట్టించుకున్నారు

- సిరా ప్రమీల, ఎన్టీఆర్ కాలనీ, పిడుగురాళ్ల



రూ.125కు కరెంట్ మీటరు వస్తుందంటే విద్యుత్‌కార్యాలయానికి వెళ్లాను. అక్కడికి వెళ్లాక నా దగ్గర నుంచి రూ.1500 తీసుకున్నారు. మీటరు బిగించడానికి వచ్చినప్పుడు సర్వీసు వైరు, బోర్డు, ఎర్త్‌పైపు, బల్బు నాతోనే కొనిపించారు. మీటరు బిగించాక మరో రూ.400 వసూలుచేశారు. అదేమనంటే అన్నీ ఊరికే వస్తాయా అని గద్దించారు.

అదనంగా ఇస్తేనే మీటరు ఇస్తామన్నారు

- గద్దెనబోయిన గోవిందు, సుందరయ్యకాలనీ, పిడుగురాళ్ల



మొదట్లో ఇచ్చిన వాళ్లకు తక్కువ డబ్బులు తీసుకొనే ఇచ్చారు. మా దగ్గరకు వచ్చేటప్పటికి మాత్రం అదనంగా ఇస్తేనే మీటరు ఇస్తామన్నారు. రూ.125కాక, రూ.300 అదనంగా తీసుకొని బిగించడానికి అవసమైన సామాన్లు కొనిపించారు. వాటికి రూ.1100 వరకు ఖర్చు అయ్యింది.

షటిల్ బాడ్మింటన్ ఎంపికలు రేపు

నరసరావుపేట టౌన్: జిల్లా స్థాయిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-14, అండర్-17 బాలుర, బాలికల షటిల్ బాడ్మింటన్ ఎంపికలు జరుగుతాయని జిల్లా స్కూల్ గేమ్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వైవీ చిరంజీవిరావు తెలిపారు. స్థానిక కోడెల శివప్రసాదరావు స్టేడియంలో ఈ పోటీలు జరుగుతాయన్నారు. అండర్ - 14 ఎంపికలో పాల్గొనే వారు 6, 7, 8 తరగతులు చదువుతూ 2004 జనవరి 1 తరువాత జన్మించిన వారై ఉండాలి. అండర్-17 ఎంపికలో పాల్గొనే వారు 9, 10 తరగతులు చదువుతూ 2001 జనవరి 1 తరువాత జన్మించిన వారై ఉండాలి. ఎంపికలకు హాజరయ్యే వారు స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, పుట్టిన తేదీ సర్టిఫికెట్ వెంట తెచ్చుకోవాలి. 19వ తేదీ ఉదయం 9 గంటలకు స్టేడియంలో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. సమాచారం కోసం 9949579893 నెంబర్‌ను సంప్రదించాలి.

రెండు దేవాలయాల్లో చోరీ



వేలిముద్రలను సేకరిస్తున్న క్లూస్‌టీం సభ్యుడితో ఎస్సై జగదీష్

మాచవరం: మండల కేంద్రమైన మాచవరంలో బుధవారం రాత్రి రెండు దేవాలయాల్లో చోరీలు జరిగాయి. శ్రీ భ్రమరాంబిక చెన్నమల్లేశ్వరస్వామి దేవాలయం, గంగమ్మగుడిలో పలు రకాల విగ్రహాలతోపాటు సామగ్రి అపహరణకు గురైంది. మాచవరం ఎస్సై జగదీష్ తెలిపిన వివరాల ప్రకారం... శ్రీ భ్రమరాంబిక చెన్నమల్లేశ్వరస్వామి దేవాలయంలో లక్ష్మీదేవీ, కాళికాదేవీ, కనకదుర్గమ్మ, సరస్వతీదేవీ, నాగాభరణం విగ్రహాలు చోరీకి గురయ్యాయి. గంగమ్మ గుడిలో మైక్‌సెట్‌కు సంబంధించిన ఆంప్లిఫయర్‌ను దొంగలు ఎత్తుకుపోయారు. వీటి విలువ రూ.50 వేల వరకు ఉంటుందని ఎస్సై తెలిపారు. గుంటూరు నుండి వచ్చిన క్లూస్‌టీం సభ్యులు చోరీ జరిగిన దేవాలయాలను పరిశీలించి వేలిముద్రలు సేకరించారు. పూజారి బెల్లంకొండ వెంకట సత్యానందశర్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

తూనికలు, కొలతల్లో తేడాలుంటే సహించను

● రైతు బజార్లలో నిర్ణీత ధరలకే విక్రయించాలి
● నిబంధనలు ఉల్లంఘిస్తే లైసెన్సులు రద్దు చేస్తాం
● మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు హెచ్చరిక

ఆంధ్రజ్యోతి, గుంటూరు: తూనికలు, కొలతల్లో తేడాలుంటే ఉపేక్షించేది లేదని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు వ్యాపారులను హెచ్చరించారు. గుంటూరులో వివిధ ప్రాంతాల్లో గురువారం ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముందుగా ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న రైతు బజార్‌ను సందర్శించి పరిసరాల పరిశుభ్రతపై అక్కడి ఎస్టేట్ అధికారికి కొన్ని సూచనలు చేశారు. కూరగాయల నాణ్యత, కాటాలు, ధరల గురించి అక్కడి విక్రయదారులను అడిగి తెలుసుకున్నారు. ఉల్లిపాయల ధర ఎక్కువైనప్పటికీ ప్రభుత్వం ప్రజలకు సరసమైన ధరలకే పంపిణీ చేస్తున్నదని, అవి ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అమ్ముతున్నారా లేదా అని ఆరా తీశారు. దుకాణదారులు ఏ రోజుకారోజు ధరల పట్టికలను విధిగా ఉంచాలన్నారు. విక్రయదారులకు సంబంధితశాఖ జారీ చేసిన గుర్తింపు కార్డును, తూనికలు కొలతల శాఖ వారు దుకాణాదారునకు జారీచేసిన లైసెన్స్ పత్రాన్ని దుకాణంలో ఖచ్చితంగా ఉంచాలని స్పష్టం చేశారు. రైతుబజార్ ప్రాంగణంలోని స్టాల్‌ను పరిశీలించి మంత్రి నాణ్యత లేని తినుబండారాలను అమ్మడంతో పాటు చివరకు తాగునీరు కూడా ఎమార్పీ కన్నా ఎక్కువకు అమ్ముతున్నట్లు గ్రహించారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి తినుబండారాల శాంపిల్స్‌ను సేకరించి ల్యాబ్‌లో పరీక్షలు నిర్వహించి రిపోర్టు ఇవ్వాల్సిందిగా ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌ను ఆదేశించారు. అనంతరం శ్రీనివాసరావు తోటలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అన్న అమృతహస్తం పథకం ద్వారా గర్భిణులకు అందిస్తున్న పౌష్టికాహారంలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. తనిఖీలలో నాణ్యత లేని కందిపప్పును వినియోగిస్తున్నట్లు, గర్భిణులకు ముద్దగా ఉన్న అన్నం పెడుతున్నట్లు గమనించిన మంత్రి నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం గర్భిణులతో కలిసి భోజనం చేశారు. దీంతోపాటు నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న పెట్రోల్ బంక్‌ను తనిఖీ చేసిన మంత్రి కొలతలు, క్రయ విక్రయాల విషయంలో సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ శాసన సభ్యుడు మోదుగుల వేణుగోపాలరెడ్డి, జాయింట్ కలెక్టర్ కృతికా శుక్లా, సమాచార శాఖ అధికారులు పి. కమలాకర్, రాజశేఖర్, తూనికలు కొలతల శాఖ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణ చైతన్య, శిశు సంక్షేమ శాఖాధికారులు పాల్గొన్నారు.



పెట్రోల్ బంక్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న మంత్రి పుల్లారావు, పక్కనే ఎమ్మెల్యే మోదుగుల, జేసీ కృతికా శుక్లా



మధ్యే మార్గం!

- ఇన్నోవేటివ్ పీపీపీ దిశగా 'లైట్‌రైల్'!
- నూతన మెట్రోపాలసీ నేపథ్యంలో.. సరికొత్త ఆలోచన
- సివిల్ నిర్మాణాల బాధ్యత ప్రభుత్వానిది
- ఆపరేషన్స్.. ప్రైవేటుకు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

విజయవాడ నగరంలో లైట్ రైల్ ప్రాజెక్టును ఇన్నోవేటివ్ పీపీపీ విధానంలో ముందుకు తీసుకు వెళ్లే దిశగా అడుగులు పడుతున్నాయి. కేంద్రప్రభుత్వం ప్రకటించిన నూతన మెట్రో పాలసీ విధానంలో ప్రైవేట్ పబ్లిక్ పార్టనర్‌షిప్ (పీపీపీ) విధానాన్ని తప్పనిసరి చేయటంతో.. దీనిపై మదింపు చేసిన అమరావతి మెట్రో రైల్ కార్పొరేషన్ (ఏఎంఆర్‌సీ) విజయవాడ 'లైట్ రైల్' ప్రాజెక్టును ముందుకు తీసుకువెళ్ళటానికి మధ్యే మార్గంగా 'ఇన్నోవేటివ్ పీపీపీ' విధానాన్ని ప్రతిపాదించింది. సివిల్ నిర్మాణాలను ప్రభుత్వం సొంతఖర్చుతో చేపట్టి.. లైట్ రైల్ ఆపరేషన్స్‌ను ప్రైవేటు సంస్థ ద్వారా చేపట్టేలా చర్యలు తీసుకోవటమే ఇన్నోవేటివ్ పీపీపీ విధానం. నూతన మెట్రో పాలసీ పేరుతో కేంద్రం ఇచ్చిన షాక్‌తో రాష్ట్ర ప్రభుత్వంపై మోయలేని భారం పడుతోంది. ముందుగా అనుకున్న మెట్రో రైల్ ప్రాజెక్టు విషయానికే వస్తే.. తక్షణం లాభదాయకత ప్రాజెక్టు కాదు. దీనికి సంబంధించిన డీపీఆర్‌లోనే ఈ విషయాన్ని నిర్దేశించటం జరిగింది. కనీసం 15 నుంచి 20 ఏళ్ళపాటు నిర్వహించిన తర్వాతే లాభాలకు అవకాశం ఉంది. ఈ లెక్కన చూస్తే లైట్ రైల్ ప్రాజెక్టు సాకారం కూడా కష్టమే. కేంద్ర ప్రభుత్వ మెట్రో పాలసీని మదింపు చేసిన ఏఎంఆర్‌సీ.. ఇన్నోవేటివ్ పీపీపీ విధానాన్ని ముందుకు తీసుకువచ్చింది. దీనివల్ల సివిల్ నిర్మాణాల పనులన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వమే చేపడుతుంది. అప్పుడు ప్రైవేటు సంస్థల మీద పెద్దగా భారం పడదు. కేవలం రైళ్ళ ఆపరేషన్ మాత్రమే సంస్థలు చేపట్టే అవకాశం ఉంటుంది. సివిల్ నిర్మాణాలతో కలిపి నిర్వహణ చేపట్టడం అంటే ఎంతో సాహసంతో కూడుకున్న చర్యే! హైదరాబాద్‌నే ఉదాహరణగా తీసుకుంటే.. సివిల్ నిర్మాణ దశలోనే కాంట్రాక్టు సంస్థ, ప్రభుత్వానికి ఇబ్బందులు తలెత్తాయి. కొద్దిరోజులు ప్రాజెక్టు పనులు నిలిచినా తర్వాత ప్రభుత్వ జోక్యంతో ముందుకు నడుస్తున్నాయి. కాంట్రాక్టు సంస్థలు పనుల కోసం కాంట్రాక్టులను దక్కించుకుని ఆ తర్వాత ఆపరేషన్స్ విషయానికి వచ్చేసరికి వెనక్కుపోతే మొదటికే మోసం వస్తుంది. ఇలాంటి పరిస్థితులలో ఇన్నోవేటివ్ విధానంలో ముందుకు వెళ్ళకపోతే లైట్‌రైల్‌ను ముందుకు తీసుకు వెళ్ళలేమన్న భావనలో ఏఎంఆర్‌సీ ఉంది. రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన కూడా ఇదే విధంగా వున్నట్టు తెలుస్తోంది.

రాష్ట్ర ప్రభుత్వంపై భారం

నూతన మెట్రో పాలసీ వల్ల విజయవాడలో లైట్‌రైల్ ప్రాజెక్టును చేపట్టాలంటే రాష్ట్ర ప్రభుత్వంపై మోయలేని భారం పడుతుంది. కేంద్ర ప్రభుత్వం నుంచి 20శాతం గ్రాంటులో 10శాతం కోత పడటంతో పాటు, ఇన్నోవేటివ్ పీపీపీ విధానంలో వెళ్ళటం వల్ల సివిల్ నిర్మాణాల ఖర్చు, భూ సేకరణ వ్యయం అన్నీ తడిసిమోపెడు అవుతుంది. మెట్రోప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వంపై భూసేకరణకు రూ.1000కోట్లు వ్యయం పడుతోంది. లైట్‌రైల్ ప్రాజెక్టుకు కనీసం రూ.750 కోట్లు అయినా అవుతుంది. సివిల్ నిర్మాణాలకు మెట్రో ప్రాజెక్టుకు రూ.1,800 కోట్లతో టెండర్లు పిలిచారు. కనీసం లైట్‌రైల్ ప్రాజెక్టుకు రూ.1,500 కోట్లు అయినా అవుతుంది. ఈ లెక్కన రూ.2,500 కోట్ల మేర రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడే అవకాశాలు ఉన్నాయి. మెట్రో ప్రాజెక్టుకు నిధులను సర్దుబాటు చేయటానికే అనేక ఇబ్బందులను ప్రభుత్వం ఎదుర్కొంది. అయితే అప్పట్లో ప్రైవేటు ఆర్థిక సంస్థల నుంచి రుణం తీసుకునే వెసులుబాటు ఉంది. ప్రస్తుతం కూడా రుణం తీసుకునే వెసులుబాటు ఉన్నా.. భవిష్యత్తులో అది గుదిబండగా మారే అవకాశాలు ఉన్నాయి.

సాంకేతిక పరిజ్ఞానంతో విపత్తుల నివారణ

ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్

తాడేపల్లి: రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖలో అతిత్వరలో కెమికల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ విభాగం ఏర్పాటు చేయనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ చెప్పారు. గురువారం తాడేపల్లి మండలం కుంచనపల్లిలోని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ కార్యాలయానికి విచ్చేసిన నీరబ్‌కుమార్ మాట్లాడుతూ కెమికల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ విభాగం ద్వారా రాష్ట్రంలోని ఫ్యాక్టరీల్లో రసాయనాలు, గ్యాస్ వినియోగం, స్టోరేజ్ సమాచారం విపత్తుల శాఖకు నివేదిస్తామని చెప్పారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ ఎంవి శేషగిరిబాబు మాట్లాడుతూ కెమికల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ విభాగంలో మాక్‌డ్రిల్స్, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్, ఫైర్, పోలీసు డిపార్ట్‌మెంట్లకు రసాయన విపత్తుల సమయంలో ఎదుర్కొనేందుకు తగిన శిక్షణ అందించనున్నట్టు చెప్పారు. ముందస్తు జాగ్రత్త చర్యలు, ప్రణాళికల వలన రసాయన ప్రమాదాల స్థాయిని తగ్గించుకోవచ్చన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోట్ల శివశంకరరావు, పరిపాలనాధికారి వివి నాన్‌రాజు, నిపుణులు జీవీ రామా తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న నీరబ్‌కుమార్‌ప్రసాద్ తదితరులు

భవానీ ద్వీపానికి.. న్యూ లుక్

- వినోద, విహార కేంద్రంగా అభివృద్ధి
- పర్యాటక, సాంస్కృతికశాఖ కార్యదర్శి మీనా
- పక్షుల సందర్శన కేంద్రంతోపాటు భవనాలు
- సౌరశక్తి ఆధారిత విద్యుత్ ఉత్పత్తి, వినియోగం

ఆంధ్రజ్యోతి, అమరావతి: వినోద, విహార కేంద్రమైన భవానీ ద్వీపాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం అవుతోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతికశాఖా కార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనా అన్నారు. సహజ సిద్ధమైన ప్రకృతి అందాలకు విఘాతం కలగని రీతిలో ఈ అభివృద్ధి ప్రణాళిక రూపుదిద్దుకోనుందని తెలిపారు. అంతర్జాతీయ స్థాయి హంగులతో ద్వీపాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు పలు సంస్థలు ముందుకు రాగా, బోస్టన్‌కు చెందిన సిబిటి సంస్థను కన్సల్‌టెంట్‌గా ఎంపిక చేశారు. ఈ సంస్థ దేశానికి చెందిన స్టూడియోపాడ్ సంస్థతో కలిసి బృహత్ ప్రణాళిక సిద్ధం చేయనున్న నేపథ్యంలో గురువారం ఈ అంశంపై ముఖేష్‌కుమార్ మీనా ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇప్పటికే భవానీ ద్వీపం పర్యాటక కేంద్రంగా విజయవాడ నగర వాసులకు విశేష అనుభూతులను మిగిల్చుతుండగా, భవిష్యత్తులో ఇది జాతీయ స్థాయి వినోద విహార ప్రాకృతిక కేంద్రంగా రూపుదిద్దుకోనుంది. స్థానిక కాలమాన పరిస్థితులకు అనుగుణంగా అప్పటి కప్పుడు తీసుకున్న నిర్ణయాల ఆధారంగా ఇప్పటి వరకు భవానీ ద్వీపాన్ని అభివృద్ధి చేస్తూ రాగా, బృహత్ ప్రణాళిక రూపొందనున్న నేపథ్యంలో ఎప్పుడు ఏ తరహా అభివృద్ధి పనులు చేయాలన్న దానిపై మరింత స్పష్టత రానుందనే అభిప్రాయం సమావేశంలో వ్యక్తమైంది. సమావేశంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ నిర్వాహణా సంచాలకులు హిమాన్షు శుక్లా, సిబిటి తరుపున ప్రిన్సిపల్ డైరెక్టర్ ఆఫ్ అర్బన్ డిజైన్ కిషోర్ వారణాసి, తదితరులు పాల్గొన్నారు. స్టూడియో పాడ్ పక్షాన పాల్గొన్న అర్బన్ ప్లానర్ ఎంపి బినీత్ ప్రాథమికంగా బృహత్ ప్రణాళిక ఏలా ఉంటుందో వివరించారు. అనంతరం ముఖేష్‌కుమార్ మీనా మాట్లాడుతూ పట్టణీకరణ కొత్త పుంతలు తొక్కుతున్న నేపథ్యంలో కాంక్రీట్ జంగిల్‌గా విజయవాడ నగరం మారిపోతుందన్నారు. నగర జీవిని అలసట నుంచి దూరం చేసేలా నూతన ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ఆయన చెప్పారు. పర్యావరణ సమతౌల్యతకు పెద్దపీట వేస్తూ ప్రకృతిని ఆస్వాదించే విధంగా తీర్చిదిద్దాలన్నదే పర్యాటకశాఖ ఉద్దేశమన్నారు. భవానీ ద్వీపంతోపాటు చిన్న,పెద్ద అన్ని ద్వీపాలను అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. అయితే ప్రతి ద్వీపం విస్తీర్ణంలో అది పది శాతానికి మించి ఉండదని ఆయన తెలిపారు. భవానీ ద్వీపం అమరావతి వాసులకు ఒక బ్రీతింగ్ సెంటర్‌గా నిలుస్తుందని ఆయన అన్నారు. వాస్తవికత, సహజత్వం దెబ్బతినకూడదన్నదే తమ ప్రదాన ఉద్దేశమన్నారు. అందులో భాగంగానే ద్వీపంలో సాంప్రదాయేతర ఇంధన వనరులను వినియోగిస్తామన్నారు. సౌరశక్తి ఆధారిత విద్యుత్‌ను ఉత్పత్తి చేసి వినియోగిస్తామని మీనా తెలిపారు.

ఈ అంశాల మేరకే బృహత్ ప్రణాళికను తయారు చేయాలని కన్సల్‌టెంట్‌లకు సూచించినట్లు ఆయన తెలిపారు. మాస్టర్ ప్లాన్‌లో భాగంగా భవానీ ద్వీపంలో కళా గ్రామాలు, హస్తకళల కేంద్రాలు, బొటానికల్ గార్డెన్ రూపుదిద్దుకుంటాయని ఆయన వివరించారు. పర్యాటకులు భవానీ ద్వీపంలోకి అడుగు పెట్టిన క్షణం నుంచే ఆహ్లాదం కలిగించే విధంగా జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. పక్షుల సందర్శన కేంద్రానికి కొంత స్థలాన్ని కేటాయిస్తామన్నారు. దిగ్గజ భవనాలను కూడా నిర్మించడానికి ద్వీపంలోనే కొంత ప్రాంతం ఉండేలా బృహత్ ప్రణాళిక రూపుదిద్దుకోనుందని ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు. త్వరలోనే దీనిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి ఆయన ఆమోదం మేరకు కార్యాచరణలోకి దిగుతామని పర్యాటకశాఖ కార్యదర్శి తెలిపారు.





కల్తీ విత్తనాలపై దృష్టి పెట్టండి

● రైతులు ధైర్యంగా వ్యవసాయం చేయాలి
● స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు
● సత్తెనపల్లిలో కిసాన్ గోష్ఠి


రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న స్పీకర్ డాక్టర్ కోడెల

సత్తెనపల్లి రూరల్: కల్తీ విత్తనాలు మార్కెట్లోకి రాకుండా చేయాల్సిన బాధ్యత వ్యవసాయ శాఖ అధికారులదే అని శాసనసభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు చెప్పారు. వాటి వల్ల నష్టపోకుండా రైతులను చైతన్యపరచాలని శాస్త్రవేత్తలకు సూచించారు. వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ మార్కెట్‌యార్డు ఆవరణలో గురువారం కిసాన్ గోష్ఠి కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న స్పీకర్ మాట్లాడుతూ ప్రసార మాధ్యమాల్లో వచ్చే ప్రచారాలు చూసి రైతులు మోసపోతున్నారన్నారు. వీటిపై అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. రైతులు ధైర్యంగా వ్యవసాయం చేయాలన్నారు. యంత్రాల వాడకాన్ని పెంచాలని, వ్యవసాయశాఖ అధికారుల, శాస్త్రవేత్తల సలహాలు, సూచనలతో పంటలు సాగుచేస్తే తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందవచ్చన్నారు. రైతులు వ్యవసాయంతో పాటు పశు సంపద, కోళ్ల పెంపకం చేపట్టాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా రైతులకు మేలు చేసేందుకు అన్నివిధాల కృషి చేస్తున్నారన్నారు. విత్తనాల ఎంపిక, వాతావరణ పరిస్థితులు, ఎరువులు, పురుగుమందుల వాడకం, యంత్రాలతో ఉపయోగాలు, పండిన పంటకు ధరలు కల్పించటం వంటి వాటిపై ప్రభుత్వం రైతులను ఎప్పటికప్పుడు చైతన్యం చేస్తుందన్నారు. శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రసాదరావు, డాక్టర్ భారతి, డాక్టర్ శివారెడ్డి, డాట్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ నగేష్‌లు మాట్లాడుతూ ప్రస్తుతం పచ్చిరొట్ట, కంపోస్టు, వానపాము ఎరువుల వాడకంతో భూమిని సారవంతం చేయాలన్నారు. పత్తిలో అంతర్ పంటగా కంది వేయాలని, లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేయాలన్నారు. సమగ్ర సస్యరక్షణ పద్ధతులతో పురుగులు, తెగుళ్లను నివారించవచ్చన్నారు. శాస్త్రవేత్తలు సిఫారసు చేసిన ఎరువులు, పురుగు మందులు వాడాలన్నారు. రైతుకు ముఖ్యంగా సాగు ఖర్చులపై నియంత్రణ ఉండాలన్నారు. పంటల సాగులో రైతులు వెలిబుచ్చిన సందేహాలను శాస్త్రవేత్తలు నివృత్తి చేశారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో స్పీకర్‌ను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందించారు. ఉత్తమ ఏడీఏగా ప్రశంసా పురస్కారం పొందిన సీహెచ్ రవికుమార్‌ను స్పీకర్ సన్మానించారు. కార్యక్రమంలో జేడీఏ కృపాదాసు, ఆత్మ డీపీడీలు పద్మావతి, శారదా, ఏడీఏ రామ్మోహన్, మున్సిపల్ ఛైర్మన్ యెల్లినేడి రామస్వామి, ఎంపీపీలు బొర్రా కోటేశ్వరరావు, ఉమాదేవి, టీడీపీ మండల అధ్యక్షుడు మక్కపాటి రామచంద్రరావు, జిల్లా పార్టీ కార్యదర్శి కె. శ్రీనివాసరావు, నాయకులు సాంబయ్య, పెదకరిముల్లా, భీమినేని వందనాదేవి, బి.నరసింహారావు, జి.అమరేశ్వరావు, రవీంద్రబాబు, మస్తాన్‌రావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ వయోపరిమితి అమలు చేయాలి

● సహకార శాఖ కార్యాలయం ఎదుట ఆందోళన


ఆందోళన చేస్తున్న విశ్రాంత ఉద్యోగులు

ఆంధ్రజ్యోతి, గుంటూరు: ఉద్యోగుల వయోపరిమితిని 60 ఏళ్లుగా పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను వెంటనే అమలు చేయాలని సహకార శాఖ విశ్రాంత అధికారులు, ఉద్యోగులు ఆందోళన చేశారు. గుంటూరు శ్యామలానగర్‌లోని సహకార శాఖ రాష్ట్ర కార్యాలయం ఎదుట గురువారం ఆ సంఘానికి చెందిన పాటిబండ్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 13 జిల్లాలకు చెందిన సుమారు 50 మంది ధర్నాలో పాల్గొన్నారు. వయో పరిమితిని ఆప్‌కాబ్, డీసీసీబీ, సహకార శాఖలు వెంటనే అమలు చేయాలని కోరారు. ఉన్నతాధికారులకు వినతిపత్రం అందించారు.

సచివాలయంలో సివిల్ డిస్పెన్సరీలో ల్యాబ్ ప్రారంభం

ఆంధ్రజ్యోతి, అమరావతి: అమరావతిలోని ఏపీ సచివాలయ ప్రాంగణంలో 3వ బ్లాక్‌లోని సివిల్ డిస్పెన్సరీలో ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. సచివాలయ ఉద్యోగుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఈ ల్యాబ్‌ను ఏపీ సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఉప్పుటూరి మురళీకృష్ణ గురువారం ప్రారంభించారు. ఈ ల్యాబ్‌లో సాధారణ రక్త పరీక్షలతోపాటు బయోమెడికల్ పరీక్షలు కూడా చేస్తారు. కార్యక్రమంలో డిస్పెన్సరీ వైద్యులు ఎం నాగచక్రవర్తి, డాక్టర్ సుష్మ తదితర సిబ్బంది పాల్గొన్నారు.


నేటి నుంచి ఏసీకాన్-2017 రాష్ట్ర సదస్సు

● గుంటూరు వైద్య కళాశాలలో భారీగా ఏర్పాట్లు
● మూడు రోజుల సదస్సుకు 800 మంది సర్జన్లు హాజరు


సదస్సుకు వైద్య కళాశాలలో జరుగుతున్న ఏర్పాట్లు

గుంటూరు(మెడికల్): అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇండియా (ఏఎస్ఐ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సదస్సు ఏపీ ఎసీకాన్ 2017కు గుంటూరు వైద్య కళాశాల ఆతిథ్యం ఇస్తోంది. జింకానా ఆడిటోరియంలో శుక్ర, శని, ఆదివారాల్లో మూడు రోజుల పాటు సదస్సు నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశారు. సుదీర్ఘకాలం తర్వాత ఏఎస్ఐ రాష్ట్ర సదస్సుకు గుంటూరు ఆతిథ్యం ఇవ్వడంతో దీనిని విజయవంతం చేసేందుకు ఆర్గనైజింగ్ కమిటీ ఛైర్మన్, జీఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ జీ సుబ్బారావు ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 800 మంది సర్జన్లు ఈ సదసుకు హాజరుకానున్నారు. సదస్సులో 40 సైంటిఫిక్ పేపర్లు, మరో 85 పీజీ విద్యార్థుల పోస్టర్ ప్రజెంటేషన్లు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. సదస్సులో ప్రధాన ఆకర్షణగా లైవ్ సర్జికల్ వర్క్‌షాప్ నిలవనుంది. ప్రభుత్వాస్పత్రిలోని పొదిల ప్రసాద్ బ్లాక్‌లో మాడ్యులార్ థియేటర్లలో నిర్వహించే పలు శస్త్ర చికిత్సలను 850 సీట్ల సామర్థ్యం గల జింకానా ప్రధాన ఆడిటోరియంలో హైలూమినెంట్ బ్రైట్ ఎల్‌సీడీ ప్రొజెక్టర్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. వీటిని తిలకిస్తూ ఆడిటోరియంలో వైద్యులు అడిగే ప్రశ్నలకు ఆపరేషన్లు చేస్తూనే సర్జన్లు సమాధానం ఇస్తారు. శుక్రవారం సదస్సు ప్రారంభోత్సవానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. తొలుత మంత్రి కామినేని ప్రభుత్వాస్పత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన 20 పడకల నెఫ్రోప్లస్ డయాలసిస్ వార్డును ప్రారంభిస్తారు. ఆర్థోపెడిక్ వార్డును సందర్శించి మోకీలు ఆపరేషన్లు చేయించుకున్న రోగులను పరామర్శిస్తారు. సూపరింటెండెంట్ చాంబర్‌లో ముఖ్యమైన అధికారులతో సమావేశమై జీజీహెచ్/జీఎంసీ అభివృద్ధిపై చర్చిస్తారు.

చంద్రహాసం



● మృత్యుంజయుడికి సీఎం బహుమానం ● బాలుడి పేరుతో రూ.రెండు లక్షల నగదు డిపాజిట్
● వివిధ శాఖల అధిపతులకు సత్కారం ● ఆపరేషన్‌లో పాల్గొన్న వారికి నేడు గుంటూరులో విందు



కలెక్టర్ శశిధర్, రూరల్ ఎస్పీ అప్పలనాయుడును సత్కరిస్తున్న సీఎం, చిత్రంలో మంత్రులు కామినేని, ప్రత్తిపాటి

ఆంధ్రజ్యోతి, గుంటూరు: ఆ కలయిక అనూహ్యం. మారుమూల కుగ్రామంలో నివసించే ఓ సామాన్య కుటుంబానికి ముఖ్యమంత్రిని కలిసే అవకాశం రావటం. తమ చిన్నారిని ఆ నేత ముద్దాడడం.. పేరు పెట్టి పిలవటం.. అంతేకాదు ఆ బిడ్డకు రూ.2 లక్షల నగదు బహుమతిగా ఇవ్వటం. మరో వైపు వీఐపీ వైద్య సేవలు అందడం.. ఇదంతా ఓ కలా నిజమా అని ఆ కుటుంబీకులు తబ్బిబ్బు అవుతున్నారు. వినుకొండ మండలం ఉమ్మడివరం గ్రామంలో బోరుబావిలో పడి మృత్యుంజయుడిగా తిరిగివచ్చిన చిన్నారి చంద్రశేఖర్ కుటుంబాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన వద్దకు పిలిపించుకున్నారు. వారితో కాసేపు గడిపారు. విశేషం ఏమిటంటే ఆ బాలుడి పేరు కూడా చంద్రశేఖర్ కావటమే. అంతకంటే విశేషం ఏమిటంటే బుల్లి చంద్రుడే కాదు పెద్ద చంద్రుడు కూడా మృత్యుంజయుడే. అలిపిరి ఘటన నుంచి ఆ రోజున చంద్రబాబు కూడా ప్రాణాలతో బయటపడి మృత్యుంజయుడుగా కీర్తింపబడ్డారు. చిన్నారి చంద్రశేఖర్, అతని కుటుంబీకులను గురువారం సాయంత్రం మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్యమంత్రి చంద్రబాబు వద్దకు తీసుకొని వెళ్లారు. వీరితోపాటు కలెక్టర్ శశిధర్, రూరల్ ఎస్పీ అప్పలనాయుడు, వివిధ శాఖల అధిపతులు ఉన్నారు. ప్రత్యేక వాహనంలో జీజీహెచ్ నుంచి బాలుడు చంద్రశేఖర్‌ను తీసుకొని పీడియాట్రిక్ అస్టింట్ ప్రొఫెసర్ డాక్టర్ కరిముల్లా, తల్లిదండ్రులు మల్లికార్జున, అనూష గురువారం అమరావతిలోని సచివాలయంలో సీఎం చంద్రబాబును కలిశారు. అనంతరం జీజీహెచ్‌కి తరలించారు.

అధికారులకు సత్కారం..

15 అడుగుల లోతులో బోరుబావిలో పడ్డ బాలుడిని ప్రాణాలతో బయటకు తీయటంలో జిల్లా యంత్రాంగం కృషిని చంద్రబాబు ఎంతగానో మెచ్చుకున్నారు. రెస్క్యూటీమ్‌లో పాల్గొన్న పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్, రెవెన్యూ తదితర శాఖల ఉన్నతాధికారులను చంద్రబాబు సత్కరించారు.

రెస్క్యూ టీమ్ బాలుడిని సురక్షితంగా ఏ విధంగా బయటకు తీసిందీ కలెక్టర్ కోన శశిధర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సీఎంకు వివరించారు. కార్యక్రమంలో ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ పాల్గొన్నారు.

జీజీహెచ్‌లో వైద్యసేవలు..

చిన్నారి చంద్రశేఖర్‌కు జీజీహెచ్‌లో చికిత్సలు అందిస్తున్నారు. సుమారు 12 గంటలపాటు బాలుడు ఆహార, పానీయాలు లేకుండా బోరుబావిలో ఉండటంతో స్వల్పంగా డీహైడ్రేషన్‌కు గురయ్యాడు. ప్రస్తుతం చందూ ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు గుంటూరు సూపరింటెండెంట్ డాక్టర్ డీఎస్ రాజునాయుడు తెలిపారు. గురువారం రాత్రి బాలుడి ఆరోగ్యంపై హెల్త్ బులెటిన్ విడుదల చేశారు. లోతైన బోరుబావిలో పడటంతో ఎడమ కన్ను, కాలు వద్ద కొంత వాపు ఉందని, చిన్నపాటి గాయాలు ఉన్నట్లు ఆయన వివరించారు. చిన్న పిల్లల విభాగంలో రెండో యూనిట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.యశోధర పర్యవేక్షణలో చంద్రశేఖర్‌కు చికిత్సలు అందిస్తున్నట్లు తెలిపారు.

నేడు గుంటూరులో కలెక్టర్ విందు


ఆపరేషన్ చందు కార్యక్రమంలో పాల్గొని శ్రమించిన అధికారులు, అనధికారులందరికి గుంటూరులో శుక్రవారం విందు బోజనం ఏర్పాటు చేయాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలెక్టర్‌కు సూచించారు. బాలుడి ప్రాణాలు కాపాడేందుకు ఎంతో నేర్పుగా చేసిన కృషి ఫలించడంతో అధికారులతో పాటు చంద్రబాబు కూడా ఎంతో ఆనందంతో పొంగిపోయారు. ఈ విందులో మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కూడా పాల్గొననున్నారు.

కులాల మధ్య వివాదాలు సృష్టించటం దారుణం



బాపట్ల: నంద్యాల ఉప ఎన్నికలలో ఎలాగైనా గెలవాలని ప్రతిపక్ష నాయకుడు జగన్ కులాల మధ్య వివాదాలు సృష్టిస్తున్నాడని ఎమ్మెల్సీ అన్నంసతీష్ ప్రభాకర్ ధ్వజమెత్తారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న వాతావరణాన్ని కలుషితం చేసేవిధంగా జగన్ ప్రవర్తిస్తున్నాడన్నారు. నంద్యాల ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నం చేయటం దారుణమన్నారు. జగన్ వైఖరిలో ఏమాత్రం మార్పు రాకపోవటం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వంపై, ముఖ్యమంత్రిపై ఎన్ని విమర్శలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఎన్నివిధాలా ప్రయత్నాలు చేసిన నంద్యాల లో టీడీపీ గెలుపును అడ్డుకోలేరని తెలిపారు. అవినీతి ఊబిలో కూరుకుపోయిన జగన్ చేసే అసత్య ప్రచారం ప్రజలు గమనిస్తూనే ఉన్నారని ఆయన తెలిపారు.

ప్రైవేటు పాఠశాలకు మైక్రోసాఫ్ట్ సాంకేతిక సహకారం



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న పరంజ్యోతి, రాష్ట్ర నాయకుల కృష్ణారెడ్డి తదితరులు

గుంటూరు(విద్య): ప్రైవేటు పాఠశాలలకు మైక్రోసాఫ్ట్ సాంకేతిక సహకారం అందిస్తుందని ఆంధ్రప్రదేశ్ అన్‌ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్(అపుస్మ) రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణారెడ్డి తెలిపారు. గుంటూరులో గురువారం జరిగిన కార్యక్రమంలో ఇందుకు సంబంధించిన ఫ్యూచర్ ప్లాన్ బ్రోచర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంస్థతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. జాతీయ స్థాయిలో ప్రైవేటు స్కూల్స్‌లో ఫ్యూచర్ రెడీ ప్రణాళికలో భాగంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునేలా ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు. విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మెరుగైన బోధన అందించేలా మైక్రోసాఫ్ట్ చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో బోధన, ఉపాధ్యాయులకు శిక్షణ, వెబ్ ఆధారిత వనరులు సమకూరుతాయన్నారు. కార్యక్రమంలో జాతీయ స్థాయి ప్రతినిధి డాక్టర్ పరంజ్యోతి, కోశాధికారి మధు, రాష్ట్ర కార్యదర్శి పుల్లయ్య, జిల్లా అధ్యక్షుడు పీజే ధన్, చక్రనాగ్, రాఘవయ్య పాల్గొన్నారు.

విభజన సమస్యల పరిష్కారానికి గడువు పొడిగించాలి

● జాతీయ పవర్‌లూమ్‌బోర్డు మాజీ సభ్యుడు ఆంజనేయులు

గుంటూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టంలో పేర్కొన్నట్లుగా విభజన సమస్యల పరిష్కారానికి గడువు మరో రెండేళ్ళ పాటు పొడిగించాలని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి హెచ్‌జీ అహిర్‌ను జాతీయ పవర్‌లూమ్ బోర్డు మాజీ సభ్యుడు అడవి ఆంజనేయులు కోరారు. ఈ మేరకు ఢిల్లీలోని కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేసినట్లు ఆంజనేయులు ఓ ప్రకటనలో తెలిపారు. పునర్విభజన చట్టంలో సెక్షన్ 108లోని 9, 10వ షెడ్యూల్స్‌లో పేర్కొన్నట్లుగా హైకోర్టు విభజన, ఉద్యోగుల విభజన, ఆస్తుల విభజన వంటి సమస్యల పరిష్కారానికి ఈ ఏడాది జూన్ వరకు ఇచ్చిన గడువు ముగిసిందన్నారు. అయితే నేటికీ ఆయా సమస్యలు పరిష్కారం కాలేదని తెలిపారు. మరో రెండేళ్ళ పాటు గడవు పొడగించేలా చర్యలు తీసుకోవాలని తాను కేంద్ర మంత్రిని కోరినట్లు ఆంజనేయులు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

గౌరవ డెట్స్ రికవరి ట్రిబ్యునల్ విశాఖపట్నం


IA.719/2016, SA. 241/13

బిట్వీన్
శ్రీ వడ్లమూడి శ్రీనివాసరావు ...పిటిషనర్/వాది
అండ్
ఆథరైజ్డ్ ఆఫీసర్ కెనరా బ్యాంక్ గుంటూరు & ఇతరులు ...రెస్పాండెంట్స్
టు:
శ్రీ మన్నవ పాపారావు S/o. కోటయ్య, చింతపల్లిపాడు, గుంటూరు జిల్లా.

ప్రతివాది హాజరుకు నోటీసు

గౌరవ ట్రిబ్యునల్ నందు వాది దాఖలు చేసిన IA 719/2016 లో ఆక్షన్ కొనుగోలు దారుడును దావాలో ఇంప్లీడ్ చేయవలసి నదిగా కోరినారు, ప్రతివాదికి నోటీసులు పంపినను కోర్టుకు హాజరు కానందున తేది.21-08-2017న డి.ఆర్.టి. విశాఖపట్నం నందు ఆస్తి కొనుగోలుదారుడు హాజరుకావలసిదిగా ఈ నోటీసు జారీచేయబడినది.

మల్లెల నరసింహారావు
వాది తరపు న్యాయవాది
వైజాగ్. సెల్: 9493181464



ఉద్యోగావకాశాలు

➻ **గుంటూరు వారికి** అవకాశాలు ! ఇండియాలో 2000 మందికి పైగా సంవత్సరానికి 10 లక్షలు సంపాదిస్తున్న మా U.S.A కంపెనీ నందు P/T, F/T అవకాశాలు. Qul : Degree, B.Tech, MBA, MCA, Employees. Ph : 8143888150
AJG-400663

➻ **రిటైర్డ్ ఉద్యోగులు,** గృహిణులకు (P/F) గుంటూరు వారి కార్పోరేట్ కంపెనీలో ఉద్యోగ అవకాశం. అ: ఇంటర్ to PG. వ: 25-75సం॥. జీతం+కమీషన్. పాన్‌కార్డు తప్పనిసరి. ఫోన్ : 9848647051
AJG-400664

➻ **తెనాలిలోని ప్రముఖ** దంత వైద్యశాల నందు పని చేయుటకు లేడీ హెల్పర్స్ కావలెను. సెల్ : 9502441556, 08644-220669
AJG-400425

➻ **స్పాట్ జాయినింగ్ !** మా వెల్‌నెస్ సంస్థ నందు MBA, B.Tech, డిగ్రీ, డిప్లొమో, నర్సింగ్, గృహిణులు మొ॥ వారికి అవకాశాలు కలవు. సంప్ర॥ 9618605383
MA-1124

➻ **అకౌంటింగ్ మరియు** కంప్యూటర్ వర్క్ తెలిసిన డిక్టేషన్ తీసుకోగల పర్సనల్ అసిస్టెంట్ (PA) కావలెను (M/F). జీతం ముఖాముఖి మాట్లాడుకొనవలెను. సంప్ర॥ పీటర్‌పాల్ Ex. MLA, శ్రీనివాసరావుతోట, 12/4, గుంటూరు. ఫోన్ : 9390736466, 0863-2357736
AJG-400666

➻ **ప్రముఖ వస్త్ర దుకాణం** నందు పనిచేయుటకు అనుభవం గల సేల్స్‌మెన్స్, హెల్పర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. అశోక్‌నగర్ 4వ లైన్, లక్ష్మీపురం, గుంటూరు. ఫోన్ : 9885513844
AJG-400488

➻ **గుంటూరులోని బార్ & వైన్స్‌ల** నందు పనిచేయుటకు వెయిటర్‌లు, లిక్కర్ బాయ్స్, కంప్యూటర్ ఆపరేటర్‌లు, క్లీనర్స్ కావలెను. వసతి + భోజనం సదుపాయం కలదు. సంప్ర॥ 7032784260.
AJG-400278

➻ **రైతు బిడ్డలకు శుభవార్త !** తమ ఊరిలోనే ఉంటూ W.H.O సర్టిఫైడ్ ఆర్గానిక్ గ్రోత్ బూస్టర్ (అన్ని రకముల పంటలకు బలం మందు) ప్రమోటర్స్ కావలెను. అర్హత : 8వ తరగతి ఆపైన. జీతం : 8000 నుండి 16000/-. (+TA, DA) ఫోన్ : 7799266243
AJG-400654

➻ **గృహిణులకు, రిటైర్డ్** ఉద్యోగులకు, గుంటూరు లోని ప్రముఖ కంపెనీలో ఉద్యోగావకాశాలు. అ: ఇంటర్ ఆపైన, వ: 25 నుండి 65సం॥, పాన్ కార్డు తప్పనిసరి. ఫోన్ : 9594100003
AJG-400457

➻ **B.Tech, PG వారికి** మా INFC కంపెనీ నందు Domains and Segments మీద Openings కలవు. 20,000/- K. సెల్ : 9603230762, 7207677709
AJG-400477

➻ **గుంటూరులోని** Degree, B.Tech, M.B.A, M.C.A Employees కు, నూతనంగా ప్రారంభించిన మా U.S.A ఆఫీసు నందు P/T-7250/-, F/T-20,200/-. వరకు సంపాదించే అవకాశం సెల్ : 8885864844, 8639230580.
AJG-387987

➻ **ఐడయాగ్నోస్టిక్స్ నందు** పని చేయుటకు రిసెప్షనిస్ట్-2, టైపిస్ట్-1 & ఆయాలు-4 కావలెను. యడవల్లివారివీధి, డాక్టర్స్ ప్లాజా ప్రక్కన, కొత్తపేట, గుంటూరు. ఫోన్ : 0863-2244510, 9441084859
KC-924

➻ **గుంటూరు అతిథి** గృహఫుడ్స్‌లో పిండి వంటలు, కూరగాయలు కటింగ్ మరియు క్లీనింగ్ చేయుటకు మహిళలు కావలెను. జీతం : రూ.6,000/-, ఆటోచార్జి రూ.20/-, 4 శెలవులు, Time : 10.00AM to 8.00PM. Ph : 9848910000, 9618725496
KC-923

➻ **కృష్ణా, గుంటూరు,** ప్రకాశం జిల్లాలలో మార్కెటింగ్ చేయుటకు 'లేడి సేల్స్ మేనేజర్స్' కావలెను. Age: 18-35 yrs, (P/F టైం), మంచి జీతం, వాహన సదుపాయం కలదు. Espionage Technologies సంప్రదించండి. సెల్ : 0866-6624959, 9246292679
AJB-450

➻ **స్పాట్ జాయినింగ్!** క్రొత్తగా స్థాపించిన మా సంస్థ నందు A.S, సూపర్ వైజర్స్, A.Mగా B.Tech, M.B.A, డిగ్రీ వాళ్ళకి అవకాశాలు కలవు. 9550208490 9885806800.
MA-1121

ఎగ్‌డోనర్ కావలెను

➻ **28 సం.లలోపు స్త్రీలు** IVF ఎగ్‌డోనర్ గా కావలెను. పిల్లలు కలిగిన కమ్మ దంపతులు మాత్రమే. 80వేలు వరకు ఇవ్వబడును. సంప్రదించండి. సెల్ : 70937 93174
AJB-398564

అమ్మకము

➻ **గుంటూరు LIC కాలనీ** రెండవ లైను వెనుక 292 గజాలు ఇల్లు మరియు ఖాళీస్థలం అమ్మకానికి కలదు. సంప్ర॥ 9032661199, 9640583421
AJG-400327

వాహనాల అమ్మకం

➻ **మీ పాత కార్లు** అమ్మాలన్నా / కోనాలన్నా 2006 పైన మీరు ఊహించిన రేట్లు మీ ఇంటి వద్దే వ్యాల్యు కట్టబడును జన్యూన్ బై అండ్ సేల్ సంప్ర॥ 8143162989, 9491194589
AJG-400411

రియల్ ఎస్టేట్

➻ **అమరావతి రాజధానిలో** ప్లాట్లు. CRDA అనుమతి కలదు. VIT, SRM యూనివర్శిటీలకు అతి సమీపంలో మంగళగిరి, కాజా టోల్‌గేట్ల నుంచి సచివాలయం వరకు 164 అడుగుల రోడ్డు. లోను సౌకర్యం కలదు. ఫోన్ : 9908227609
AJG-400702

➻ **చేబ్రోలు, మంచాల,** వెల్లలూరు, మునిపల్లె పరిసర ప్రాంతాలలో పొలాలు అమ్మదలచిన, కొనదలచినవారు సంప్ర॥ 7382743807, 9010627529
AJG-400487

బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్

➻ **ఇల్లు, గోడౌన్స్,** ప్రహరిగోడలు, ఐరన్ షెడ్స్ మెటీరియల్ (లేదా) వర్కర్సు కాంట్రాక్ట్ పద్ధతిలో కట్టించబడును. మాకినేని ప్రాజెక్ట్, సెల్ : 9963335577
RK-953

PLOTS FOR SALE

➻ **గుంటూరు-చిలకలూరిపేట,** కాటూరి మెడికల్ కాలేజీ ఎదురు, గుంటూరు ఇంజనీరింగ్ కాలేజి దగ్గర 2009లో పంచాయితీ అప్రూవల్ పొందిన 133చ॥గ॥ ప్లాట్లు 2 లక్షలకే & 200చ॥గ॥ ప్లాట్లు 3 లక్షలకే. సంప్ర॥ 9492553405
NAM-329

➻ **గుంటూరు పొన్నూరు** రోడ్, పాత గుంటూరు, బుడంపాడు బైపాస్ పెట్రోలు బంకు దగ్గరలో గాని ప్లాట్లు, పొలాలు తక్కువ ధరలో అమ్మదలిస్తే సం.ప్ర॥ 9866962215.
AJG-387985

ఓంకారేశ్వర్ హౌసింగ్

➻ **ఓంకారేశ్వర్ హౌసింగ్** రాజధాని అమరావతి గుంటూరు సమీపంలో గృహ నిర్మాణానికి అనువుగా అందరికి అందుబాటు ధరల్లో ఫ్లాట్లు అమ్మకానికి కలవు. సంప్ర॥ 8367033399
RK-935

స్థలం అమ్మకము

➻ **తెనాలి పినపాడు** డొంకరోడ్డు ఆనుకొని (40అ॥ రోడ్) పడమట ఫేస్ కలిగిన 63 సెంట్ల పొలం, VSR & NVR కాలేజీ కొత్తవంతెన వద్ద 100గ॥ ప్లాట్ అమ్మకం. (మెరక చుట్టూ కాంపౌండ్ వాల్ కలదు) సెల్ : 8143787876
AJG-400402

అద్దెకు

➻ **గుంటూరు సిటీ నందు** చేబ్రోలు హనుమయ్య కంపెనీ వెనుక విజ్ఞాన్ స్కూల్ దగ్గర 2BHK అన్ని సౌకర్యాలు కల్గిన ఇండిపెండెంట్ House అద్దెకు కలదు. సంప్ర॥ 9704068863, 0863-2333666
AJG-400665

కమర్షియల్

➻ **గుంటూరులో అత్యంత** రద్దీ అయిన అమరావతిరోడ్డు నందు కమర్షియల్ కాంప్లెక్స్, రామబిల్డింగ్ పక్క సందులో 40x60 కొలతలతో బ్యాంకులు, రియల్‌ఎస్టేట్ ఆఫీసులకు, సాఫ్ట్‌వేర్, ఫైనాన్స్, రెస్టారెంట్లకు అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ 9848357471, 9948918952
AJG-400701

గోల్డ్ ఫైనాన్స్

➻ **బంగారం బ్యాంకులలో** ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి, మా డబ్బుతో విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. ఫోన్ : 7093920022
AJG-387995

➻ **బంగారం బ్యాంకులలో,** ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. సెల్ : 81421 30517
AJB-385949

➻ **బంగారం బ్యాంకులలో** ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి మార్కెట్ ధర ప్రకారం కొనబడును స్పాట్ క్యాష్. సెల్ : 93999 82777
AJB-392174

లోన్స్

➻ **మా ఫైనాన్స్‌లో** 2% dvf & అగ్రిమెంట్‌తో మీకు అర్హత కల అన్ని రుణాలు తక్కువ EMIతో, తక్కువ వడ్డీతో లభించును. సెల్ : 8790121741
AJA-397916

➻ **DHPPL NBFC** Company registered by RBI .Provides Agriculture, Business, Project, Personal, Education, Mortgage Loans, Contact : 7087000606
AJH-281

సర్వీసెస్

కాళీమాత నృత్య ప్రదర్శన

➻ **వినాయక చవితి** & దసరా ఉత్సవ ఊరేగింపులకు తీన్‌మార్, డప్పులు, బృందం నెమలి డ్యాన్స్, నాగ దేవతలు, భీతళ సెట్టు ప్రోగ్రామ్స్ కొరకు సంప్ర॥ ఎమ్. విశ్వనాథ్‌బాబు & పార్టీ. ఫోన్ : 7780189140, 9849039247
RK-954

స్పోకెన్ ఇంగ్లీష్

➻ **ఇంగ్లీషు 50 రోజులలో** 50 గళ్ళతో మాట్లాడు రేపటి నుండి 5 రోజులు ఫ్రీ క్లాసులకు హాజరుకండి. 50 BOXES OF SPOKEN ENGLISH. 7/1 అరండల్‌పేట, గుంటూరు. ఫోన్: 9440539029.
RK-951

మ్యారేజ్ సర్వీసెస్

➻ **ఫోన్ కొట్టు-సంబంధం** పెట్టు-పెళ్ళి పెట్టు. 24 గం॥లలో పెళ్ళి చూపులు ఏర్పాటు చేయబడును. లక్ష్మీ మ్యారేజ్ కన్సల్టెంట్స్, ఫోన్ : 9542154249, 7013437922, 9347331649
AJG-380878

పాఠకులకు సూచన:


క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్

మార్కెట్‌లోకి మళ్లీ కల్తీ కారం

మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు సందేహాలు

లేబొరేటరీకి శాంపిల్స్ పంపిన అధికారులు




ఆంధ్రజ్యోతి-గుంటూరు: మార్కెట్‌లోకి మళ్లీ కల్తీకారం ప్యాకెట్లు ప్రవేశిస్తున్నాయి. ఎలాంటి బ్రాండింగ్ లేకుండానే కారం తయారుచేసి ప్రజలకు విక్రయిస్తున్నారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుకుంటున్నారు. తొమ్మిది నెలల క్రితం మిర్చియార్డు పాలకవర్గం, అధికారులు నిర్వహించిన దాడులతో ఉక్కిరిబిక్కిరై పరారైన కల్తీకారం తయారీదారులు మళ్లీ నాణ్యతలేని కారంపొడిని తయారు చేస్తున్నట్లు అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు గురువారం గుంటూరులో వేర్వేరు ప్రదేశాల్లో నిర్వహించిన తనిఖీల్లో కారంపొడి ప్యాకెట్లపై సందేహాలు వ్యక్తం చేశారు. తక్షణమే వాటి శాంపిల్స్ సేకరించి ల్యాబ్‌కు పంపించాలని ఫుడ్‌సేఫ్టీ అధికారులను ఆదేశించారు. కల్తీకారం తయారీదారులపై యంత్రాంగం నిఘా తగ్గింది. గతంలో మార్కెటింగ్, ఫుడ్‌సేఫ్టీ, విజిలెన్స్, తూనికలు, కొలతల శాఖల అధికారులు నిర్వహించిన ముప్పేట దాడులు ఇటీవల తగ్గడంతో ఇదే అదనుగా మళ్లీ మాఫియా చెలరేగిపోతున్నట్లు సమాచారం. గతంలో మూసివేసిన కారం మిల్లుల తలుపులు తిరిగి తెరుచుకున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండానే తిరిగి కారంపొడి ప్యాకెట్లు తయారుచేస్తున్నారు. వాటికి ఆకర్షణీయమైన బ్రాండ్ల పేరుతో ప్యాకింగ్ కూడా చేస్తున్నారు. ముడి పదార్థంతో తయారు చేసినట్లుగా కారం ఉండటంతో మంత్రి ప్రత్తిపాటి సందేహిస్తున్నారు. అయితే అది చిన్నుల్లిపాయ కారం అని వాటిని విక్రయిస్తున్న వారు వాదిస్తున్నారు.

నాణ్యత లేని కంది పప్పు సరఫరా

ఇదిలావుంటే గత ఏడాది కందుల ధర పతనమైన సందర్భంలో సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ద్వారా రైతుల వద్ద ఉన్న నిల్వలను కొనుగోలు చేయించారు. వాటిని మిల్లర్లకు ఇచ్చి కందిపప్పు చేసి ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. అయితే మిల్లర్లకు ఇచ్చింది నాణ్యమైన కందులు కాగా వారు ఇప్పుడు తిరిగి ఇస్తున్న కందిపప్పులో అంతగా నాణ్యత లేదని మంత్రి గుర్తించారు. దీంతో కందిపప్పు, కారంపొడి ప్యాకెట్ల శాంపిల్స్‌ని సేకరించి ల్యాబ్‌కు పంపించారు. శుక్రవారం వాటి ఫలితాలు వస్తాయని అధికారులు చెబుతున్నారు. ల్యాబ్ ఫలితాల ఆధారంగా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

డయేరియాతో జర జాగ్రత్త..!



- విరేచనాలు, లవణ నష్టంతో నీరసం
- నీటి, ఆహార కాలుష్యాలే కారణం
- వానాకాలంలో సులభంగా వ్యాప్తి
- చిన్నారులపై తీవ్ర ప్రభావం

పొన్నూరు: వర్షాకాలం వచ్చిందంటే సీజనల్ వ్యాధులు ఒక్కసారిగా చుట్టుముడుతాయి. ఈ కాలంలో తగు జాగ్రత్తలు తీసుకోకపోతే దీనిప్రభావం చిన్నారులపై తీవ్రంగా ఉంటుంది. వర్షాకాలంలో చిన్నపిల్లల్లో వచ్చే వ్యాధుల్లో డయేరియా (అతిసారం) ప్రధానమైంది. దీనికి జలకాలుష్యం, ఆహార కాలుష్యం ముఖ్యకారణాలు కాగా, బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన వ్యాధి వ్యాప్తికి కారణమవుతుంది. పెద్దలైనా, పిన్నలైనా ఒకసారి డయేరియా బారిన పడితే శరీరంలో ఉన్నా లవణాలన్నీ బయటకు వెళ్లిపోయి శరీరం శుష్కించిపోతుంది. దీని తీవ్రత చిన్నారుల్లో అధికంగా ఉంటుంది. నిర్లక్ష్యంచేస్తే కిడ్నీలు దెబ్బతిని అపస్మారక స్థితికి చేరే ప్రమాదం ఉంది. బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన వద్దని చెబుతున్నా ప్రజల్లో పెద్దగా చైతన్యం రాకపోవడంతో ఓ రోగి నుంచి మరొకరికి ఈగల ద్వారా రాటావైరస్ క్రిమి వ్యాపిస్తుంది. వాటి ద్వారా ఆహారపదార్థాలు కలుషితమై డయేరియాకు దారితీస్తుంది. ప్రధానంగా ఐదేళ్ల లోపు చిన్నారుల విషయంలో డయేరియా పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులు హెచ్చరిస్తున్నారు.

జలకాలుష్యం ద్వారానే అధికం

డయేరియా వ్యాధి ఎక్కువగా నీరు కలుషితం అవడం వల్ల వస్తుంది. వర్షాకాలంలో మంచినీటి వనరులు, చెరువులు, రిజర్వాయర్లలో కలుషిత నీరు చేరి, కుళాయిల ద్వారా అవేరావడం వల్ల డయేరియా వచ్చే అవకాశాలు ఎక్కువ. మంచినీటి పైపులు లీకు అయినప్పుడు అందులో మురికినీరు కలసి ఆ నీటిని తాగడం వల్ల ఈ వ్యాధి వస్తుంది. 90 శాతం డయేరియాకు కలుషిత జలమే కారణమని వైద్యులు చెబుతున్నారు. ఇక మిగిలిన 10శాతం కలుషిత ఆహారం వల్ల సంక్రమిస్తుంది. జిల్లాలో 25 శాతం మంది పిల్లలు వర్షాకాలంలోనే డయేరియాకు గురువుతున్నట్లు తెలుస్తోంది.

వ్యాధికి కారణాలు

కలుషిత నీటిని తాగడం, బయట దొరికే అపరిశుభ్ర ఆహార పదార్థాలు తినడం, ఆరుబయట మలవిసర్జన చేయడం, వ్యాధిగ్రస్తుని మలంపై వాలిన ఈగలు తిరిగి ఆహార పదార్థాలపై వాలి వాటిని కలుషితం చేయడం, మల విసర్జన అనంతరం చేతులు శుభ్రంగా కడుక్కోకపోవడం వంటివి వ్యాధికి కారణాలుగా చెప్పవచ్చు.

వ్యాధి గుర్తింపు...

తరుచూ వాంతులు, విరోచనాలు కావడం, నాలుక పిడచ కట్టుకుపోవడం, కళ్లు లోపలికి పోవడం, చర్మం సాగే గుణం కోల్పోవడం, రక్తపోటు పడిపోయి అపస్మారక స్థితిలోకి పోవడం.

జాగ్రత్తలు, చికిత్సలు ఇలా...

అతిసారం వ్యాధితో బాధపడే చిన్నారులకు ఎక్కువగా విరోచనాలు కావడంతో వారి శరీరంలోని నీరు, లవణాలన్నీ బయటకు వెళ్లిపోతాయి. దీంతో వారి శరీరం డీహైడ్రేషన్‌కు గురై ప్రమాదానికి దారితీస్తుంది. దీన్నిదృష్టిలో పెట్టుకుని పిల్లలు కోల్పోయిన నీటిని, లవణాలను శరీరానికి అందించినట్లయితే వ్యాధి నుంచి ఉపశమనం పొందవచ్చు. పిల్లలు విరోచనాలతో నీరసించిన పరిస్థితుల్లో పాలు, కొబ్బరినీళ్లు లాంటి పదార్థాలను క్రమం తప్పకుండా అందించాలి. విరోచనాలు ఎక్కువగా అవుతున్నాయని పిల్లలకు ఆహారం ఇవ్వకుండా మానివేయకూడదు. ఇలాచేస్తే నీరసించిపోతారు. ఎక్కువగా విరోచనాలు అవుతున్న సమయంలో ఓఆర్ఎస్ ద్రవాన్ని తప్పకుండా తాగించాలి. ఈ ద్రవాన్ని విరోచనం అయిన ప్రతిసారి తాగిస్తుంటే సమస్య రెండు రోజుల్లో అదుపులోకి వస్తుంది. కాచి చల్లార్చిన నీటిలో చిటికెడు ఉప్పు, తగినంత పంచదార వేసి బాగా కలిపి పిల్లలకు ఇస్తుండాలి. ఇలా ఇవ్వడం వల్ల పిల్లలు వ్యాధి నుంచి ఉపశమనం పొందుతారు.

నిర్లక్ష్యం వద్దు...

వర్షాకాలంలో డయేరియా వ్యాధి పట్ల నిర్లక్ష్యం చేయకూడదు. చిన్నారుల్లో ఈ వ్యాధి లక్షణాలను గుర్తిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి. లేదంటే తీవ్ర అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం వుంది. ఆహార నియమాలు, చిన్నపాటి జాగ్రత్తలతో వ్యాధిని నియంత్రించుకోవచ్చు.



- డాక్టర్ రత్నరాజు, అసిస్టెంట్ సివిల్ సర్జన్, నిడుబ్రోలు ప్రభుత్వ వైద్యశాల





గ్రావెల్.. మాఫియా



నాయుడుపేట వద్ద జోరుగా తవ్వకాలు

జీఎంసీ స్టిక్కర్లతో దర్జాగా లారీల్లో తరలింపు

ప్రత్తిపాడు: గుంటూరు రూరల్ మండలం గ్రావెల్ మాఫియాకు అడ్డాగా మారింది. మట్టి తవ్వకాలను నిరోధించేందుకు అధికారులు చేసిన ప్రయత్నాలు నామమాత్రంగానే ఉంటున్నాయి. దీంతో గ్రావెల్ మాఫియాకు అడ్డు అదుపూ లేకుండా పోతోంది. జాతీయ రహదారిని ఆనుకుని నాయుడు పేట వద్ద ఎప్పటి నుంచో తవ్వకాలు జరుగుతున్నాయి. గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించి డంపింగ్ యార్డు కూడా ఈ ప్రాంతంలోనే ఉంది. గతంలో పెద్ద పెద్ద గుంతలు పెట్టి మట్టి తవ్వకాలు చేయడం, ఆ వెంటనే గుంటూరు కార్పొరేషన్‌లో సేకరించిన మట్టితో ఆ గుంతలను పూడ్చి వేయడం చేసేవారు. ఈ క్రమంలో గతంలో ఆంధ్రజ్యోతి జిల్లా సంచికలో వచ్చిన కథనంతో కొంతకాలం తవ్వకాలు ఆగిపోయాయి. తాజాగా ప్రస్తుతం మూడు రోజులుగా మళ్లీ తవ్వకాలు ప్రారంభమయ్యాయి. అడిగే వారు గాని.. ఆపే వారు కాని లేక పోవడంతో జోరుగా తవ్వకాలు జరుగుతున్నాయి. కార్పొరేషన్ డంపింగ్ యార్డులో చెత్త డంపింగ్ చేస్తుంటారు. అచ్చు అలాగే ఉన్న లారీలలోనే మట్టిని తరలిస్తున్నారు. వీటి ముందు జీఎంసీ స్కిక్కర్లు వేసి ఉన్నాయి. ఎవరైనా చూసినా ఇవి జీఎంసీ లారీలు అని అనుకుంటారు. ఎవరూ ఆపరు.. ఆ విధంగా లారీలలో మట్టిని దర్జాగా తరలిస్తున్నారు. మట్టి తరలిస్తున్న లారీ డ్రైవర్‌ను ఇవి జీఎంసీ లారీలా అని ప్రశ్నించగా కాదని, ప్రైవేటు లారీలని ఓ వ్యక్తి పేరు చెప్పాడు. ఆ వ్యక్తి యడ్లపాడు నుంచి గుంటూరు వరకు ఉన్న క్వారీలలో ఎప్పటి నుంచో దర్జాగా మట్టిని తవ్వుకుంటూ వ్యాపారం చేస్తున్నాడని సమాచారం. ఇతని పేరు అటు పోలీస్ డిపార్ట్‌మెంట్ లోనూ.. ఇటు రెవెన్యూ, మైనింగ్ డిపార్ట్‌మెంట్‌లలోనూ సుపరిచితం. ప్రతినెల ఎవరికి వెళ్లాల్సిన మాముళ్లు వారికి వెళుతుండటంతో మట్టి మాఫియాను ఎవరూ అడ్డుకోవడంలేదని సమాచారం. గతంలో ప్రత్తిపాడు మండలంలో అక్రమ తవ్వకాలకు సంబంధించి ఇతని లారీలను పోలీసులు పట్టుకోవడం, జిల్లాలోని ఓ రాజకీయ నేత నుంచి పోలీసులకు ఫోన్ రావడంతో వదిలి పెట్టారని తెలిసింది. అధికారులు వచ్చి తవ్వకాలను ఆపించిన గంటలోపే తిరిగి తవ్వకాలు యథాతథంగా జరుగుతున్నాయంటే మాఫియా ఏ విధంగా జడలు విప్పిందో అర్థమవుతుంది.



కొండల పక్కన పొక్లయినర్‌తో జరుపుతున్న మట్టితవ్వకాలు





జీఎంసీ స్టిక్కర్లతో వున్న లారీల్లో మట్టిని తరలిస్తున్న దృశ్యం

నాడు దుర్భరం.. నేడు బ్రహ్మాండం

- స్పోర్ట్స్ అకాడమీతో స్టేడియం అభివృద్ధి
- స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు

నరసరావుపేట టౌన్: '1995, 1996 సంవత్సరాలలో దుర్వాసన, పందులు, పశువులు తిరిగే బురదగుంటగా ఉండేది. జన్మభూమి స్ఫూర్తితో చెరువులు బాగు చేసి అక్కడ తవ్విన మట్టితో స్టేడియంలో నింపారు. దీంతో 20 ఎకరాల విస్తీర్ణంలో స్టేడియం ఏర్పడింది. ప్రస్తుతం ఈ స్టేడియం రాష్ట్రంలోనే బ్రహ్మాండమైన స్టేడియాలలో ఒకటిగా ఉంది. ప్రస్తుతం స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటుతో నరసరావుపేట అభివృద్ధిలో మరో కలికితురాయిగా మారింది.' అని స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు తెలిపారు. గురువారం స్టేడియంలో జరిగిన త్రైక్వాండో, వెయిట్ లిఫ్టింగ్ అంశాలలో స్పోర్ట్స్ అకాడమీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి రవీంద్రతో పాటు స్పీకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడెల మాట్లాడుతూ స్టేడియంలో వాకింగ్, జాగింగ్, ఆటలు ఆడేవారి సందడితో నిత్యం నూతనత్వంతో పరవళ్ళు తొక్కుతూ ఉంటుందన్నారు. అకాడమీ ఏర్పాటుకు రూ.2 కోట్లు కేటాయించారని తెలిపారు. వంద పడకల వసతి గృహాన్ని నిర్మిస్తారని చెప్పారు. స్విమ్మింగ్‌పూల్ ఏర్పాటుకు నిధులు మంజూరయ్యాయని, అయితే నిర్వహణ కష్టంగా ఉంటుందని పరిశీలిస్తున్నామన్నారు. మునిసిపల్ నిధులలో మూడు శాతం ఆటలకు ఖర్చు చేయాల్సి ఉంటుందని, వాటిని సాధారణ నిధుల్లో కలపకుండా స్టేడియానికి ఖర్చు చేసే విధంగా చూడాలని కోరారు. ఆట స్థలం లేని విద్యా సంస్థలు స్టేడియంను ఉపయోగించుకొని దానికి వారు కొంత రుసుం చెల్లించే విధంగా ఏర్పాట్లు చేస్తే నిర్వహణ సులువవుతుందన్నారు. అకాడమీ ప్రారంభోత్సవం సందర్భంగా త్రైక్వాండో, వెయిట్ లిఫ్టింగ్ విద్యార్థులు మంత్రి, స్పీకర్ వద్ద క్రీడా ప్రదర్శన చేసి అలరించారు. అకాడమీ లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా, వైస్ చైర్మన్ షేక్ మీరావలి, ఎంపీపీ మొండితోక రామారావు, జాయింట్ కలెక్టర్ ఎం వెంకటేశ్వరరావు, కమిషనర్ ఏ భానుప్రతాప్, తహసీల్దార్ సీహెచ్ విజయ జ్యోతి కుమారి, జిల్లా స్కూల్ గేమ్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వైవీ చిరంజీవిరావు, ఆకుల సత్యనారాయణ, మందాడి రవి, కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు

- విగ్రహాల తయారీ ముడిసరుకులపై జీఎస్టీ
- పెరగనున్న ధరలు
- తయారీదారుల్లో ఆందోళన

వినాయకుడికీ పన్నుపోటు!



చిలకలూరిపేట అర్బన్: వినాయక చవితి వస్తుందంటే ఆ కుటుంబాల్లో పండుగ వాతావరణం నెలకొంటుంది. పండగంతా తమదే నంతగా ఒకరికొకరు ఏకమై నాలుగు నెలలు ముందు నుంచే విగ్రహాల తయారీకి సిద్ధమవుతుంటారు. వివిధ రూపాల్లో రంగురంగుల దేవతామూర్తుల విగ్రహాలకు వీళ్లు ప్రాణం పోస్తారు. రాజస్తాన్ నుంచి పదేళ్ల క్రితం జిల్లాకు వలస వచ్చిన కుటుంబాలు కేవలం విగ్రహాల తయారీపైనే జీవిస్తున్నాయి. ఏళ్ల తరబడి దేవతామూర్తుల కళారూపాలను ఆవిష్కరిస్తున్న వీరి జీవితాలు మాత్రం రోజు రోజూకూ రంగులు మారుతున్నాయి. తాజాగా జీఎస్టీ ప్రభావం ముడిసరుకు ధరపై పడటంతో ధరలు ఆకాశాన్నంటుతుండటం, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు అతి తక్కువ ధరకే లభిస్తుండటం వీరి జీవనంపై తీవ్రప్రభావం చూపుతోంది.

విగ్రహాల తయారీతో జీవనం...

దేవుణ్ని చేసే మనుషులుగా వీరికి బొమ్మల తయారీనే జీవనాధారం. చిలకలూరిపేట ప్రాంతంలో సుమారు దశాబ్దకాలం క్రితం వచ్చి స్థిరపడిన వీరు బొమ్మలనే ఇంటిపేరుగా చేసుకున్నారు. స్థానికంగా పది మందికి ఉపాధి కల్పిస్తున్నారు. వినాయక చవితి, దేవీనవరాత్రులకు విగ్రహాలు తయారు చేస్తుంటారు. చిలకలూరిపేట పరిసర ప్రాంతాల నుంచే కాకుండా పొరుగు జిల్లా అయిన ప్రకాశం జిల్లా నుంచి సైతం కమిటీల నిర్వాహకులు ఇక్కడకు వచ్చి బొమ్మలు కొనుగోలు చేస్తుంటారు. విగ్రహ ప్రతిష్ఠ సమయాల్లో సైతం బొమ్మలను ఇక్కడ నుంచే కొనుగోలు చేసి తీసికెళుతుండటం ఆనవాయితీగా వస్తోంది. జిల్లాలో సుమారు 50 కుటుంబాలు ఇలా రాజస్థాన్ నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడ్డాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో 120 శిబిరాల ద్వారా దాదాపు 20 వేలపై చిలుకు విగ్రహాలను సిద్ధంచేశారు. గతంలో గుంటూరు, మంగళగిరి, చిలకలూరిపేట, నరసరావుపేట, తెనాలి ప్రాంతాలకే పరిమితమైన తయారీ కేంద్రాలు ప్రస్తుతం అన్ని ముఖ్య పట్టణాల్లో వ్యాపించాయి. ప్రభుత్వం నుంచి ఎలాంటి సంక్షేమ పథకాలు వీరి దరి చేరకపోవడంతో సంఘాల్లో, ప్రైవేటు వ్యక్తుల వద్ద అప్పులు తీసుకుని వాటితో ఏడాదంతా బొమ్మల తయారీపైనే జీవితాలను నెట్టుకొస్తున్నారు. అప్పులకు వడ్డీలు కట్టలేక ఆ పూటకు పొట్టనిండితే చాలనే దుర్భర జీవితాలను అనుభవిస్తున్నారు.

మారని కార్మికుల దీనావస్థ....

రాజస్థాన్ నుంచి చత్తీస్‌గఢ్ జిల్లాకు చెందిన కార్మికులు పండుగకు ఐదు నెలల ముందే జిల్లాకు చేరుకుంటారు. వీరితోపాటు ఉదయ్‌పూర్, జైపూర్, రొసా, బిద్వారా ప్రాంతాలకు చెందినవారు వలస వచ్చారు. ప్రస్తుతం వివిధ ప్రాంతాల్లో 2500 మందికిపైగా కళాకారులు ఉన్నారు. తొలి రెండు నెలల్లో స్థల సేకరణ, గుడారాల ఏర్పాటు ముడిపదార్థాల కొనుగోళ్లు, అచ్చుల రూపకల్పనలో నిమగ్నమవుతారు. ఆ తర్వాత నుంచి విగ్రహాల పనులు ప్రారంభిస్తారు. ఒక్కో కూలీతో ఐదు నెలలపాటు ఒప్పందం కుదుర్చుకుని రూ. 45వేలు చెల్లిస్తున్నారు. ప్రధాన కళాకారులకు రూ. 60 వేలు ఇస్తునాన్నరు. టన్ను కొబ్బరి పీచు రూ.15 వేలు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ రూ.9 వేలు, రంగులు, సున్నం, అచ్చులు, కూలి ఖర్చులకు అదనంగా మరో రూ. 60వేలు చెల్లిస్తే వాటినుంచి ఆరు బొమ్మలు తయారువుతాయి. వీటిని గరిష్ఠంగా రూ. లక్ష వరకు అమ్ముతారు. అన్నీ ఖర్చులుపోనూ ప్రతీ ఆరు విగ్రహాలను రూ. 10వేలకు మించి మిగిలే పరిస్థితి లేదు. ఇలా 100 విగ్రహాలు తయారుచేస్తే రూ. 2.40లక్షల ఆదాయం లభిస్తుంది. దీన్ని నలుగురు భాగస్వాములు పంచుకోవాలి. అంటే ఐదు నెలలకు ఒక్కో కుటుంబానికి రూ. 60వేలు మాత్రమే మిగులుతుంది. దీంతో ఒకపూట పచ్చడి మెతుకులు, రెండు పూటల రొట్టెలతో కాలం వెళ్లదీస్తున్నారు.



విగ్రహాలను తయారు చేస్తున్న కార్మికులు

ముడిసరుకులపై జీఎస్టీ..

సాధారణంగా కళాకారులు వినాయక విగ్రహాలను జనవరి నుంచి వినాయకచవితి పండుగ వచ్చేవరకు తయారుచేస్తుంటారు. భారీ విగ్రహాల నుంచి చిన్నవిగ్రహాల వరకు తయారుచేస్తున్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ విధానం వీరి జీవితాలపై పడింది. మొన్నటివరకు పీవోపీ బస్తా (40 కేజీ) ధర రూ.500 ఉంటే ప్రస్తుతం రూ.650 వరకు చేరింది. టన్ను కొబ్బరి పీచు, రంగులు, సున్నం ధరలు అమాంతం పెరిగాయి. దీంతో గతేడాది కంటే యాభై శాతం మేర బొమ్మల తయారీ తగ్గించామని కళాకారులు చెబుతున్నారు. గతేడాది పెద్ద విగ్రహాలు రూ.15వేలకు విక్రయిస్తే ఈ ఏడాది అదే విగ్రహం రూ.20 వేలకు విక్రయించాల్సి ఉంటుందని చెప్పారు.



జీఎస్టీ ధరలు పెరిగాయి

రెండు దశాబ్దాలుగా బొమ్మల తయారీనే మా జీవనాధారం. గతంతో పోల్చితే బొమ్మల తయారీ గిట్టుబాటు కావడం లేదు. వినాయక చవితికి మాత్రమే అమ్మకాలు ఉంటున్నాయి. తర్వాత అంతగా ఉండడం లేదు. ఈ ఏడాది జీఎస్టీ ప్రభావంతో ముడిసరుకుల ధరలు పెరిగాయి. దీని ప్రభావం తీవ్రంగా ఉండేలా కనిపిస్తోంది. ఇక ఈ పండుగకు ఆదాయం ఏమేరకు వస్తుందోననే ఆందోళనతో ఉన్నాం.



- గౌరీ, తయారీదారు, రాజస్థాన్

జంబ్లింగ్ వర్డ్స్

1. BONB ►......................
2. YABB ►......................
3. TOAC ►......................
4. CHIR ►......................
5. ICNH ►......................

జంతర్‌మంతర్

1. ర్ణయంని ►......................
2. భఅయం ►......................
3. దులుస్తు ►......................
4. రోపక్షం ►......................
5. యికిరా ►......................

చెప్పగలరా?

విసుగులో ఉన్నా కానీ
ముసుగులో లేను
జేబులో ఉన్నా కానీ జాబులో లేను
గీతలో ఉన్నా కానీ గీటులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

సూక్తి

సమస్త తప్పిదాలకూ కారణం మనసు. దాన్ని సరిగ్గా ఉంచుకుంటే ఎప్పటికీ తప్పులు చేయవు.
- గౌతమ బుద్ధుడు

'ఐక్యూ'లో ఐన్‌స్టీన్‌ను దాటేశాడు!



ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా రాహుల్ అనే కుర్రాడి ఐక్యూ (ఇంటెలిజెంట్ కోషంట్) గురించి గూగుల్‌ను ఎక్కువ శాతం అడుగుతున్నారట. బ్రిటన్‌లోని చానెల్ 4 టీవీలో 'చైల్డ్ జీనియస్' కార్యక్రమం ప్రారంభమైంది. తొలి రౌండ్‌లోనే గట్టోడు అనిపించుకున్న రాహుల్ ఓవర్‌నైట్ హీరో అయ్యాడు. ఈ బుడతడు భారత సంతతికి చెందినవాడు కావటం మరో విశేషం.

రాహుల్ కుటుంబం ఉత్తర లండన్‌లోని బార్నెట్ ప్రాంతంలో నివసిస్తోంది. రాహుల్ తండ్రి మనీష్ ఐటి కంపెనీలో మేనేజర్‌గా పని చేస్తున్నాడు. తల్లి కోమల్ ఫార్మసిస్ట్. రాహుల్ వయసు పన్నెండేళ్లు. బ్రిటన్‌లోని 4 చానల్‌లో ఓ వారం పాటు జరిగిన 'చైల్డ్ జీనియస్' కార్యక్రమంలో రాహుల్ పాల్గొంటున్నాడు. ఈ పోటీ కోసం సదరు కార్యక్రమ నిర్వాహకులు 8-12 ఏళ్లలోపు వయసున్న 20 మందిని ఎంపిక చేశారు. వారే పోటీలో పాల్గొంటారు. తొలి రౌండ్‌లోనే రాహుల్ కత్తిలాంటి కుర్రాడనిపించుకున్నాడు. స్పెల్లింగ్ టెస్ట్‌లో పూర్తి మార్కులు పొందాడు. జ్ఞాపకశక్తి పరీక్షలో 15 ప్రశ్నలకు గానూ 14 ప్రశ్నలకు సరైన సమాధానాలిచ్చాడు. అతని ఐక్యూ లెవల్‌ను 162గా నిర్ధారించారు. ఇది ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్ ఐక్యూ లెవల్ కంటే ఎక్కువ కావటంతో రాహుల్ మోస్ట్ పాపులరయ్యాడు. ఇక తదుపరి పరీక్షల తర్వాత ఈ వీకెండ్‌లో విజేతను ప్రకటిస్తారు.



4 చానల్ 'చైల్డ్ జీనియస్' కార్యక్రమానికి హాజరైన చిన్నారులు

లాటిన్ భాషపై ప్రేమ..

"మ్యాథ్స్, జీకే అంటే ఇష్టం. నా ఫేవరేట్ భాష లాటిన్. నాకు తెలిసి నేను మేధావి అనుకుంటా. ఏ విషయాన్నైనా సులువుగా గుర్తుంచుకుంటాను. ఎప్పుడూ అందరికంటే ది బెస్ట్ ఉండాలి.. అనుకునే మెంటాలిటీ నాది" అంటూ రాహుల్ చెప్పుకొచ్చాడు. ఏదైనా రివైజ్ చేసుకోలేకపోతే రాహుల్ బాధపడిపోతాడట. ఆటలాడుకునే ఆడుకునే ఎక్స్ బాక్స్ తన దగ్గర ఉంటే తెగ హ్యాపీగా ఫీలవుతాడట ఈ బాల మేధావి.

మా వాడే విజేత

రాహుల్ జ్ఞాపకశక్తి భేష్ అంటూ సోషల్ మీడియాలో కామెంట్స్ ఎక్కువగా కనిపిస్తున్నాయి. అన్నట్లు విశేషమేంటంటే రాహుల్ శిక్షణ తీసుకుంది స్వయాన తన తండ్రి దగ్గరే. మొత్తానికి రాహుల్ తలితండ్రులు మాత్రం ఈ పోటీలో తమ కొడుకు విజేతగా నిలుస్తాడని నమ్మకంగా చెబుతున్నారు. ఈ వారాంతంలో జరిగే ఫైనల్‌లో రాహుల్ విజేత కావాలని మనమూ కోరుకుందాం!


టంగ్ ట్విస్టర్స్

1. Who ever slit the sheets is a good sheet slitter.
2. Crush grapes, grapes crush, crush grapes.
3. There was a minimum of cinnamon in the aluminum pan
5. A black bloke's back brake-block broke.

ఔనా!

ఎక్కువ ఐక్యూ (ఇంటెలిజెంట్) ఉన్న వాళ్లకు బ్రెయిన్ యాక్టివిటీ కూడా ఎక్కువే! ఆ కారణంగా వీళ్ల డిప్రెషన్‌కు గురైతే ఆ ప్రభావం మిగతా వాళ్లకంటే వీళ్లపై 3 రెట్లు ఎక్కువగా ఉంటుంది.

బొమ్మ గీయండి



రంగులు వేయండి




నవ్వుల్ నవ్వుల్

టీచర్ : రోహిత్ కళ్లు మూసుకుని రాస్తున్నావేంటి?
రోహిత్ : పరీక్షల్లో చూసి రాయకూడదని మా అమ్మ చెప్పింది టీచర్.
టీచర్ : !!!

చుక్కలు కలపండి



దారి కనుక్కోండి



జత పరచండి



జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. NOBB 2. BABY 3. COAT 4. RICH 5. CHIN **జంతర్‌మంతర్ :** 1. నిర్ణయం 2. అభయం 3. దుస్తులు 4. పరోక్షం 5. కిరాయి **చెప్పగలరా? :** విజేత

భారతదేశ భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?



పర్వతం నాగార్జున
సీనియర్ ఫ్యాకల్టీ

భూగోళశాస్త్రం

1. 'జాగ్రఫీ' పదాన్ని మొదట ఉపయోగించిన శాస్త్రవేత్త?
ఎ) హెకాటియస్ బి) ఫ్రెడరిక్ రాట్జెల్
సి) ఎరటోస్థనీస్ డి) అరిస్టాటిల్

2. భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?
ఎ) రాట్జెల్ బి) హెకాటియస్
సి) అరిస్టాటిల్ డి) అనాగ్జిమెండర్

3. ఆధునిక భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?
ఎ) ఎరటోస్థనీస్ బి) అల్ఇద్రిసి
సి) అలెగ్జాండర్ వాన్ హంబోల్ట్ డి) టాలమి

4. భారతదేశ భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?
ఎ) జెమ్స్ రన్నెల్ బి) సర్‌జాన్ ఎవరెస్ట్
సి) విలియం లాంబ్టన్ డి) ఎవరూ కాదు

5. రాజకీయ భూగోళశాస్త్ర వ్యవస్థాపకుడు ఎవరు?
ఎ) అరిస్టాటిల్ బి) ఫ్రెడరిక్ రాట్జెల్
సి) హెకాటియస్ డి) మెర్కెటర్

6. శాస్త్రీయంగా మొదటి ప్రపంచ పటం తయారు చేసింది?
ఎ) హెకాటియస్ బి) అల్ఇద్రిసి
సి) టాలమి డి) అనాగ్జిమెండర్

7. 'అట్లాస్' పదాన్ని తొలిసారి ఉపయోగించింది ఎవరు?
ఎ) మెర్కెటర్ బి) చైనీయులు
సి) రాట్జెల్ డి) కార్ల్ రిట్టర్

8. ప్రపంచ పటంలో దక్షిణాన్ని పైభాగంలో చూపింది ఎవరు?
ఎ) టాలమి బి) అల్ఇద్రిసి
సి) మెర్కెటర్ డి) హెకాటియస్

9. ఖగోళశాస్త్ర బైబిల్ అని ఏ గ్రంథాన్ని పిలుస్తారు?
ఎ) ఆస్ట్రాలజి బి) కాల్టొగ్రఫి
సి) ఆల్మజిస్ట్ డి) ఏదీకాదు

10. సూర్యకేంద్రక సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన కోపర్నికస్ ఏ దేశస్థుడు?
ఎ) పోలెండ్ బి) గ్రీక్ సి) స్పెయిన్ డి) హాలెండ్

11. రోదసీ యాత్రికుడికి బయట ఉన్న ఆకాశం ఏ రంగులో కనిపిస్తుంది?
ఎ) నీలం బి) ఎరుపు సి) తెలుపు డి) నలుపు

12. కింది వాటిలో విశ్వ ఆవిర్భావ సిద్ధాంతం కానిది ఏది?
ఎ) భూకేంద్రక సిద్ధాంతం బి) బిగ్ బ్యాంగ్ సిద్ధాంతం
సి) డోలనా సిద్ధాంతం
డి) నిరంతరసృష్టి సిద్ధాంతం

13. డోలనా సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?
ఎ) జార్జ్ అబ్జెలియోటర్
బి) అలెన్‌శాండెజ్
సి) హెర్మన్ బాండీ డి) థామస్ గోల్డ్

14. వాయు పరికల్పన సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?
ఎ) లాప్లాస్ బి) ఇమాన్యూయెల్ కాంట్
సి) చాంబర్లీన్ & మౌల్టాన్
డి) రస్సెల్స్

15. గ్రహాల పరికల్పన సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?
ఎ) ఇమాన్యూయెల్ కాంట్ బి) లాప్లాస్
సి) జీన్స్ & జెఫ్రిన్ డి) చాంబర్లీన్ & మౌల్టన్

16. విశ్వ దీవులు అని వేటిని అంటారు?



ఎ) గెలాక్సీలను బి) నిహారికలను
సి) దుమ్ముధూళి కణాలను
డి) శూన్య ప్రదేశాన్ని

17. పాలపుంతకు సమీపంలో ఉన్న గెలాక్సీ ఏది?
ఎ) హైడ్రా బి) క్లైస్టర్
సి) అండ్రొమెడా డి) బెటిర్‌గ్లిక్స్

18. విశ్వంలో అతి పెద్ద నక్షత్రం ఏది?
ఎ) సూర్యుడు బి) సిరియాస్
సి) ప్రాక్సిమాసెంటావరి డి) బెటిల్‌గ్లక్స్

19. విశ్వంలో దూరాలను కొలవడానికి ఉపయోగించే అతి పెద్ద ప్రమాణం ఏది?
ఎ) కాంతి సంవత్సరం బి) అస్ట్రానామికల్ యూనిట్
సి) పార్‌సెక్ డి) ఏదీకాదు

20. ఒక కాంతి సంవత్సరం =
ఎ) 9.3×8^{10} km బి) 9.8×10^{12} km
సి) 9.3×10^{12} km డి) 9.4×10^{12} km

21. దక్షిణ ధృవం వద్ద నుంచి ఆకాశంలో కనిపించే నక్షత్ర సమూహాన్ని ఏమంటారు?
ఎ) ఉర్సామెజర్ బి) గ్రెట్‌బేర్
సి) సప్తర్షి మండలం డి) ఉర్సామైనర్

22. గెలాక్సీలకు, నిహారికలకు మధ్య గల ఖాళీ ప్రదేశ శాతం ఎంత?
ఎ) 97% బి) 98% సి) 99% డి) 96%

23. పాలపుంత అనే గెలాక్సీని 'స్వర్గానికి దారులు' అని ఏ దేశస్థులు పిలుస్తారు?
ఎ) చైనా బి) గ్రీక్
సి) హిబ్రూ డి) ఎస్కిమోలు

పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

24. చైనా అంతరిక్ష నావికులను ఏమని పిలుస్తారు?
ఎ) ఆస్ట్రోనాట్స్ బి) కాస్మోనాట్స్
సి) టైకొనాట్స్ డి) ఏదీకాదు

25. నక్షత్రాలకు జన్మస్థానాలు అని వేటిని అంటారు?
ఎ) గెలాక్సీలు బి) నిహారికలు
సి) పాలపుంత డి) శూన్యప్రదేశం

26. కృష్ణబిలాలను కనుగొన్న శాస్త్రవేత్త ఎవరు?
ఎ) ఐన్‌స్టీన్ బి) రాస్‌గన్
సి) స్టీఫెన్ హకిన్స్ డి) ఆల్ఫ్‌వెన్

27. కృష్ణబిలాలపై పరిశోధన చేసిన భారతీయుడు ఎవరు?
ఎ) సుబ్రమణ్యం చంద్రశేఖర్
సి) వెంకట్రామన్ రాధాకృష్ణన్
సి) హరగోవింద్ ఖొరానా డి) ఎవరూ కాదు

28. నక్షత్రాల్లో అధిక శాతం గల వాయువు?
ఎ) హీలియం బి) నైట్రోజన్
సి) ఆక్సిజన్ డి) హైడ్రోజన్

29. నక్షత్రాల్లో ఉష్ణోగ్రతను కొలిచే పరికరం?
ఎ) క్రైమోమీటర్ బి) కాస్మోక్రొనా
సి) పైరోమీటర్ డి) ఏదీకాదు

30. గ్రహాల జాబితా నుంచి తొలగించిన ప్లూటో గ్రహానికి ఏ నంబర్ కేటాయించారు?
ఎ) 134340 బి) 144240 సి) 134240 డి) 134342

31. సూర్యుని పరిభ్రమణ కాలం ఎంత?
ఎ) 250 కాంతి సంవత్సరాలు
బి) 250 మిలియన్ సంవత్సరాలు
సి) 27 మిలియన్ సంవత్సరాలు డి) ఏదీకాదు

32. సూర్యుని కాంతి భూమిని చేరడానికి పట్టే కాలం?
ఎ) 500 సెకన్లు బి) 600 సెకన్లు
సి) 450 సెకన్లు డి) 550 సెకన్లు

33. ఉదయం, సాయంత్రం సమయాల్లో సూర్యునిలో కనిపించే భాగం ఏది?
ఎ) ఫ్రోటోస్పియర్ బి) కరోనా
సి) క్రోమోస్పియర్ డి) ఏదీకాదు

34. ఆకాశంలో ఇంద్రధనస్సు ఏర్పడటానికి కారణం?
ఎ) కాంతి విక్షేపణం బి) కాంతి పరిక్షేపణం
సి) కాంతి అవక్షేపణం డి) కాంతి వివర్తనం

35. సూర్యునికి, భూమికి మధ్య ఉండే గరిష్ఠ దూరం?
ఎ) 147 మిలియన్ కి.మీ.
బి) 149.5 మిలియన్ కి.మీ.
సి) 152 మిలియన్ కి.మీ.
డి) 153 మిలియన్ కి.మీ.

36. సూర్యగ్రహణ సమయంలో సూర్యునిలో కనిపించే భాగం?
ఎ) ఫొటోస్పియర్ బి) క్రోమోస్పియర్
సి) కరోనా డి) ఏదీకాదు

37. సూర్యునిలో అతి చల్లని ప్రాంతం?
ఎ) క్రోమోస్పియర్ బి) సూర్యాంకాలు
సి) కరోనా డి) ఏదీకాదు

38. సూర్యుని గురుత్వాకర్షణశక్తి భూమి కంటే ఎన్ని రెట్లు ఎక్కువ?
ఎ) 28 రెట్లు బి) 27 రెట్లు సి) 13 రెట్లు డి) 29 రెట్లు

39. సూర్యునిలో అత్యంత వేడిగా ఉండే ప్రాంతం?
ఎ) ఫొటోస్పియర్ బి) క్రోమోస్పియర్
సి) కేంద్రం డి) ఏదీకాదు

40. ఉదయం, సాయంత్రం సమయాల్లో సూర్యునిలో కనిపించే రంగులు?
ఎ) ఎరుపు, నారింజ బి) ఎరుపు, ఆకుపచ్చ
సి) ఎరుపు, తెలుపు డి) ఎరుపు - పసుపు

సమాధానాలు

1) సి	7) ఎ	13) బి	20) సి	27) ఎ	34) ఎ
2) బి	8) బి	14) బి	21) డి	28) డి	35) సి
3) సి	9) సి	15) డి	22) ఎ	29) సి	36) సి
4) ఎ	10) ఎ	16) ఎ	23) బి	30) ఎ	37) బి
5) బి	11) డి	17) సి	24) సి	31) బి	38) ఎ
6) డి	12) ఎ	18) డి	25) బి	32) ఎ	39) సి
		19) సి	26) సి	33) సి	40) ఎ

ఉద్యోగాలు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - రెగ్యులర్ & కాంట్రాక్ట్ స్పెషలిస్ట్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21
రెగ్యులర్ పోస్టులు: డిజిఎం(సైబర్ సెక్యూరిటి) 1, ఎజిఎం(సైబర్ సెక్యూరిటి) 1, డిఎం(ఐఎస్ ఆడిట్) 5
కాంట్రాక్ట్ పోస్టులు: వైస్ ప్రెసిడెంట్- కస్టమర్ అనలిటిక్స్(ఎసెట్ ప్రోడక్ట్స్) 1, సీనియర్ మేనేజర్(ప్రోడక్ట్ స్పెషలిస్ట్) 2, వైస్ ప్రెసిడెంట్ - కంప్లయింట్స్ మేనేజ్‌మెంట్ 1, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ (ఐఎస్ ఆడిట్) 5, సీనియర్ మేనేజర్ (ఐఎస్ ఆడిట్) 5
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.sbi.co.in

సిసిఆర్‌హెచ్

సెంట్రల్ కౌన్సెల్ ఫర్ రీసెర్చ్ ఇన్ హోమియోపతి (సిసిఆర్‌హెచ్)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన **జూనియర్ రీసెర్చ్ ఫెలో**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 5
క్యాంపస్‌లు: రీజనల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, గుడివాడ క్లినికల్ రీసెర్చ్ యూనిట్, తిరుపతి
వేతనం: నెలకు రూ.25,000 + హెచ్‌ఆర్‌ఏ
ఎంపిక: టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ: ఆగస్టు 26న
వెబ్‌సైట్: www.ccrhindia.nic.in

ఐఐఎఫ్‌పిటి

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ టెక్నాలజీ (ఐఐఎఫ్‌పిటి)- కింది పోస్టుల భర్తీకోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
పోస్టులు - ఖాళీలు: రీసెర్చ్ అసోసియేట్ 1, సీనియర్ రీసెర్చ్ ఫెలో 2, జూనియర్ రీసెర్చ్ ఫెలో 4, ప్రాజెక్ట్ అసిస్టెంట్ 2
దరఖాస్తు ఫీజు: 500 **ఇంటర్వ్యూ:** ఆగస్టు 22న
వేదిక: Indian institute of food processing Technology, pudukkottai road, Thanjavur- 613005, Tamilnadu.
వెబ్‌సైట్: www.iifpt.edu.in

ఎన్‌ఐపిసిసిడి

న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ కో ఆపరేషన్ & చైల్డ్ డెవలప్‌మెంట్ (ఎన్‌ఐపిసిసిడి)- కన్సల్టెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 25
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో పీజీ(సైన్స్/ కామర్స్/ సోషల్ సైన్స్) లేదా తత్సమాన అర్హత ఉన్నవారు అర్హులు. పిహెచ్‌డి/ ఎంఫిల్ + ప్రొఫెషనల్ / టెక్నికల్ నాలెడ్జ్ ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.
వయసు: 65 ఏళ్లకు మించరాదు
వేతనం: నెలకు రూ.45,000
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.nipccd.nic.in/vac.html

సిఎస్ఐఆర్ - ఐఎంఎంటి

సిఎస్ఐఆర్ ఆధ్వర్యంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీ (ఐఎంఎంటి)- **ప్రాజెక్ట్ స్టాఫ్** భర్తీకోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
ఖాళీలు: 13
అర్హత: బిఎస్సీ(మినరల్ ప్రాసెసింగ్/కెమిస్ట్రీ)/ ఎమ్మెస్సీ (కెమిస్ట్రీ) / ఎంటెక్(ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్/ సైన్స్/ మినరల్ ప్రాసెసింగ్/ కెమికల్ ఇంజనీరింగ్/ బయో టెక్నాలజీ)/ (బిఇ/ బిటెక్)(మెటలర్జీ/ కెమికల్/ మెకానికల్/ ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్)/ డిప్లొమా (మెటలర్జీ/ మెకానికల్/ కెమికల్) పూర్తిచేసి ఉండాలి.
ఇంటర్వ్యూలు: ఆగస్టు 29, 30
వెబ్‌సైట్: www.immt.res.in

బిఆర్ఎయు

డా. బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ - ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 5
విభాగాలు: లా 1, సోషల్ వర్క్ 1, బయో టెక్నాలజీ 1, మేథమెటిక్స్ 1, ఆర్గానిక్ కెమిస్ట్రీ 1
దరఖాస్తు ఫీజు: రూ.2000
పోస్ట్ ద్వారా దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 29 **వెబ్‌సైట్:** www.brau.edu.in

ఐడబ్ల్యుఎస్‌టి

బెంగళూరులోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఉడ్ సైన్స్ & టెక్నాలజీ (ఐడబ్ల్యుఎస్‌టి)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 6
పోస్టులు: స్టెనోగ్రాఫర్ (గ్రేడ్ 2)1, ఎల్‌డిసి 3, ఫారెస్ట్ గార్డ్ 2. అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
చిరునామా: Director, Institute of Wood Science & Technology, 18 th Cross, PO Malleswaram, Bengaluru- 560003
వెబ్‌సైట్: http://iwst.icfre.gov.in

Who can approach Insurance Ombudsman?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

BANK PO/ CLERKS EXAM SPECIAL

1. What is PMVVY? Give details.
a) Pradhan MantriVayaVandanaYojana (PMVVY)
b) The scheme is open to people aged 60 years and above
c) For monthly pension, the minimum amount to be invested is Rs.1.5 lakhs and the maximum is Rs.7.5 lakhs. LIC has been given mandate to operate the scheme
d) The scheme is exempt from GST
e) All the above

2. When currency notes of denominations of Rs. 1000 and Rs. 500 (specified bank notes or SBNs), valued at Rs. 15.4 trillion and constituting 86.9 percent of the value of total notes in circulation, were demonetized?
a) 2015 b) November 8, 2016
c) 2014 d) 2012 e) 2011

3. MSM releases will also feature salient facts, data and tables that are germane to the topic. What is MSM (in RBI)?
a) Money Street Memos
b) Mint Street Memos
c) Many Street Memos
d) Most Stressed Memos
e) None of these

4. Current Account and Saving Account (CASA) deposits are called as what?
a) High cost deposits b) Costly deposits
c) Low cost deposits d) Fixed deposits
e) None of these

5. Pradhan Mantri Jan-DhanYojana (PMJDY) accounts can be linked with which of the following?
a) Aadhar card number and mobile phone number
b) PMSBY or PMJJBY c) APY
d) All the above e) None of these

6. A significant amount of Specified Bank Notes (SBNs) viz., Rs.500 (old) & Rs. 1000 (old) flowed into which of the following special types of accounts in 2016?
a) Basic Saving Bank Deposit Account (BSBDA);
b) PMJDY Accounts; Kisan Credit Card (KCC);
c) Dormant or inoperative accounts; co-operative banks' accounts with SCBs;
d) Bullion trader/jewellers' accounts; and loan accounts.
e) All the above

7. About 85 per cent of the total collections by LIC of India in November 2016 were under which of the following?
a) The 'single premium' policies, which are paid in lump sum
b) Monthly c) Quarterly
d) Annually e) None of these

8. The Reserve Bank's Central Board, at its meeting held recently, approved the transfer of surplus to the Government of India amounting to Rs. 306.59 billion for the year ended________ .
a) June 30, 2017 b) December 2016
c) March 31, 2017 d) April 30, 2017
e) None of these

9. Which type of General Insurance Policies can be purchased online?
a) Motor (2-wheeler & Private car)
b) Health/ Personal Accident/
c) Overseas Mediclaim/ Householder/
d) Shopkeeper/ Pravasi Bhartiya Bima Yojana
e) All the above

10. When a person can renew his general insurance policy?
a) Only from 30 days before the expiry date of policy till the date of expiry
b) Within one year from the date of expiry
c) Within 2 years from the date of expiry
d) Within 5 years from the date of expiry
e) None of these

11. Who are entitled to join PRADHAN MANTRI SURAKSHA BIMA YOJANA?
a) All savings bank account holders in the age 18 to 70 years in participating banks
b) Below 5 years of age
c) Below 10 years of age
d) Below 12 years of age
e) None of these

12. What is the premium per member under PMSBY?
a) Rs.12/- per annum per member
b) Rs.100/- c) Rs.150/-
d) Rs.250/- e) None of these

13. Who is the Master Policy Holder for PMSBY?
a) LIC b) RBI
c) Participating Bank will be the Master policy holder on behalf of the participating subscribers
d) NABARD e) None of these

14. What is "Group insurance"?
a) Insurance for only one person
b) Insurance cover obtained by a group of individuals, either through an employer or otherwise, under a single contract;
c) Insurance for a married couple only
d) Insurance only for unmarried person
e) None of these

15. What is the method of Appropriation of Premium in PMSBY?
a) Insurance Premium to Insurance Company: Rs.10/- per annum per member
b) Reimbursement of Expenses to BC/ Micro/Corporate/Agent : Rs.1/- per annum per member
c) Reimbursement of Administrative expenses to participating Bank: Rs.1/- per annum per member
d) All the above e) None of these

16. Insurance Ombudsmen are appointed by the Governing Body and are empowered to entertain which type of complaints in respect of personal line insurances?
a) any partial or total repudiation of claims by an insurer
b) Any dispute in regard to premium paid or payable in terms of the policy
c) any dispute on the legal construction of the policies in so far as such disputes relate to claims
d) delay in settlement of claims; and non-issue of any insurance document to customers after receipt of premium
e) All the above

17. Who can approach Insurance Ombudsman?
a) Any aggrieved individual who has taken an insurance policy on persona lines
b) if deceased the legal heir(s) under such policy
c) Both (a) and (b) d) Supreme Court
e) None of these

18. Is there any time limit to approach the insurance ombudsman?
a) Within one year of the rejection by the insurer of the representation of the complaint or the insurer's final reply to the representation
b) Within 2 years c) Within 4 years
d) Within 5 years e) None of these

19. When the accident cover for the member shall terminateand nobenefit will be payable, under PMSBY?
a) On attaining the age of 50 years
b) On attaining age 70 years (age nearest birth day).
c) On attaining the age of 40 years
d) On attaining the age of 30 years
e) None of these

20. Aninsurance Ombudsman shall be appointed for a term of how many years? Give details?
a) 3 years
b) Shall be eligible for reappointment provided that no person shall hold office as an Ombudsman after he has attained the age of seventy years.
c) Both (a) and (b)
d) After the age of 75 years
e) None of these

21. "Health insurance business" means the effecting of contracts for which of the following ?
a) For sickness benefits
b) Medical, surgical or hospital expense benefits, whether in-patient or out-patient travel cover and
c) Personal accident cover
d) All the above e) None of these

22. No policy of life insurance shall be called in question on any ground whatsoever after the expiry of how many years from the date of the policy? (i.e., from the date of issuance of the policy or the date of commencement of risk)
a) three years b) 4 years c) 5 years
d) 6 years e) None of these

23. A contract of marine insurance is an agreement whereby the insurer undertakes to indemnify the assured, in the manner and to the extent thereby agreed, against which of the following?
a) Marine losses, that is to say, the losses incidental to marine adventure
b) Air cargo c) Railway transport
d) Road transport e) None of these

24. State Bank of India (SBI) has informed that it has introduced 'Work from Home Policy' for whom? Give details?
a) Permanent Officers in the Bank.
b) The facility can be availed occasionally up to 5 days a month or for a longer duration
c) It is subject to approval by the Competent Authority not less than officers in the grade of TEGS-VI i.e. Deputy General Manager/TEGSS-I i.e. Chief General Manager
d) All the above e) None of these

25. Which bank has launched a facility where by its existing customers can avail personal loansupto Rs.15 lakhs at its ATMs?
a) ICICI Bank b) Citi Bank
c) American Express d) SBI
e) None of these

26. The second life insurer in India to go public soonis?
a) SBI Life b) LIC
c) New India Insurance
d) United India Insurance
e) Oriental Insurance

Praturi Potayya Sarma

ANSWERS

1) e	4) c	7) a	12) a	17) c	22) a
2) b	5) d	8) a	13) c	18) a	23) a
3) b	6) e	9) e	14) b	19) b	24) d
		10) a	15) d	20) c	25) a
		11) a	16) e	21) d	26) a

ఉద్యోగాలు

బిఎంఆర్‌సిఎల్

బెంగళూరు మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ (బిఎంఆర్‌సిఎల్)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన సెక్షన్ ఇంజనీర్ పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 20

కాంట్రాక్ట్ వ్యవధి: మూడేళ్లు

విభాగాలు - ఖాళీలు: టెలికం 2, ట్రాక్షన్ 2, ఎఎఫ్‌సి 2, సిగ్నలింగ్ 1, సివిల్ / ఆర్ఎస్ఎస్ 2, సిస్టం డిజైన్ 2, ఇ & ఎం లిఫ్ట్స్ & ఎస్కలేటర్స్ 3, టివిఎస్ & ఇసిఎస్ 2, డిపో 2

వేతనం: నెలకు రూ.35910 + ఇతర అలవెన్సులు

అర్హత: (డిప్లొమా/ బిఇ/ బిటెక్)(మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్/ మెకట్రానిక్స్/ ఎలక్ట్రికల్ పవర్ సిస్టమ్స్/ ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇండస్ట్రియల్ కంట్రోల్/ టెలి కమ్యూనికేషన్/ అప్లయిడ్ ఎలక్ట్రానిక్స్/ కంప్యూటర్ సైన్స్/ డిజిటల్ ఎలక్ట్రానిక్స్/ కంప్యూటర్ నెట్ వర్కింగ్/ పవర్ ఎలక్ట్రానిక్స్/ సివిల్ ఇంజనీరింగ్) ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు: 35 ఏళ్లు మించరాదు

ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా

అభ్యర్థులు ముందుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని దాని హార్డు కాపీని కింది చిరునామాకు పంపుకోవాలి.

దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 26

చిరునామా: General Manager(HR), Bangalore Metro Rail Corporation Limited, III Floor, BMTC Complex, K.H.Road, Shanthinagar, Bangalore 560027

వెబ్‌సైట్: www.kannada.bmrc.co.in

అడ్మిషన్స్

ఎస్‌కెఎల్‌టిఎస్‌హెచ్‌యు

హైదరాబాద్‌లోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వ విద్యాలయం (ఎస్‌కెఎల్‌టిఎస్‌హెచ్‌యు)- ఉద్యాన **బిఎస్సీ (ఆనర్స్)**లో ప్రవేశానికి ఉద్దేశించిన **హార్టిసెట్ 2017**కు దరఖాస్తులు కోరుతోంది.

దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 31

దరఖాస్తు పంపాల్సిన చిరునామా: ద రిజిస్ట్రార్, శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం, రాజేంద్ర నగర్, హైదరాబాద్ - 500030

వెబ్‌సైట్: www.skltshu.ac.in

ఐఐఎఎస్

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీ (ఐఐఎఎస్)- కింద పేర్కొన్న రీసెర్చ్ విభాగాల్లో **ఫెలోషిప్**లకోసం దరఖాస్తులు కోరుతోంది

రీసెర్చ్ విభాగాలు: సోషల్/ పొలిటికల్ అండ్ ఎకనామిక్ ఫిలాసఫీ/ కంపేరటివ్ ఇండియన్ లిటరేచర్ (యాన్షెంట్/ మెడ్‌లెవల్/మోడ్రన్/ ఫోక్/ ట్రైబల్)/ కంపేరటివ్ స్టడీస్(ఫిలాసఫీ/ రెలిజియన్/ హిస్టరీ-హిస్టరియోగ్రఫీ, ఫిలాసఫీ ఆఫ్ హిస్టరీ)/ ఎడ్యుకేషన్/ కల్చర్/ ఆర్ట్స్ - పర్ఫార్మింగ్ ఆర్ట్స్, క్రాఫ్ట్స్/ ఫండమెంటల్ కాన్సెప్ట్స్ అండ్ ప్రాబ్లమ్స్ ఆఫ్ లాజిక్ అండ్ మేథమెటిక్స్/ ఫండమెంటల్ కాన్సెప్ట్స్ అండ్ ప్లాబ్లమ్స్ ఆఫ్ నేచురల్ అండ్ లైఫ్ సైన్సెస్/ స్టడీస్ ఇన్ ఎన్విరాన్‌మెంట్/ ఇండియన్ సివిలైజేషన్ ఇన్ ద కాంటెస్ట్ ఆఫ్ ఏషియన్ నైబర్స్/ ప్రాబ్లమ్స్ ఆఫ్ కాంటెంపరరీ ఇండియా ఇన్ ద కాంటెస్ట్ ఆఫ్ నేషనల్ ఇంటిగ్రేషన్ అండ్ నేషన్ బిల్డింగ్

ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.

దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 30

చిరునామా: Secretary, Indian Institute of Advanced Study, Shimla- 171005

వెబ్‌సైట్: www.iias.ac.in

గండం... గట్టెక్కేదెలా..?

నరసరావుపేట: నాగార్జున సాగర్ కుడికాలువ పరిధిలో నీటి సంక్షోభం నెలకొనడం వల్ల పల్లెలతో పాటు పట్టణాల్లో కూడా తాగునీటి ఎద్దడి నెలకొననుంది. రోజురోజుకు ఈ సమస్య తీవ్రరూపం దాలుస్తున్నది. సాగర్ నుంచి నీటి విడుదలపై ప్రభుత్వం మీనమేషాలు లెక్కపెడుతున్నది. దీంతో ఆయకట్టు పరిధిలోని లక్షలాది మంది ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పుష్కలంగా వర్షాలు కురుస్తున్నా తాగేందుకు రక్షితనీరు దొరకని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కృష్ణానది పరివాహక ప్రాంతాలలో వర్షాలు లేక శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులు వెలవెలబోతున్నాయి. కనిష్ఠ స్థాయి కంటే దిగువకు ఈ ప్రాజెక్టుల్లోని నీటినిల్వలు తరిగిపోయాయి. సాగర్ కుడికాలువ నీటిసరఫరాతోనే వందలాది గ్రామాల తాగునీటి అవసరాలు ముడిపడివున్నాయి. సాగర్‌లో గతంలో ఎన్నడూలేనివిధంగా నీటి మట్టం పడిపోయింది. శ్రీశైలంలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. నాగార్జునసాగర్‌లో 312.05 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం కాగా 115.78 టీఎంసీల నీటి నిల్వలు వున్నాయి. శ్రీశైలంలో నీటి నిల్వలు 20.19 టీఎంసీలకు పడి పోయింది.

చెరువులు నింపకపోతే నీటిసరఫరా నిలిపివేత

గ్రామాల్లోని చెరువుల్లో నీటినిల్వలు అడుగంటాయి. కొన్ని గ్రామాల్లో చెరువులు పూర్తిగా ఎండిపోయాయి. నీరు అడుగంటడంతో జలాలు కలుషితమవుతున్నాయి. నీటి సరఫరాకు ఈ నీరు వినియోగించే పరిస్థితి లేదు. అలాగే 240పైగా చెరువుల్లో నీటి నిల్వలు తరిగిపోయినట్టు ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ లెక్కతేల్చింది. ఈ చెరువుల్లో వున్న నీరు ఈ నెలాఖరు వరకే సరిపోతుందని అంచనా వేసింది. నెలాఖరులోగా చెరువులకు నీటిసరఫరా జరగకపోతే మంచినీటి పథకాలు మూతపడతాయని, తాగునీటి సరఫరా నిలిచిపోతుందని నిర్ధారించింది. ఈ మేరకు ప్రభుత్వానికి ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ నివేదిక పంపింది. దీనిపై ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన నేటి వరకు లభించలేదు.



ఎండిపోతున్న కుంకలగుంట తాగునీటి చెరువు

పట్టణాల్లోనూ ఎండిపోనున్న చెరువులు

పురపాలక సంఘాల్లో కూడా తాగునీటి చెరువుల్లో నీటి నిల్వలు తరిగిపోతున్నాయి. రోజురోజుకి ప్రమాదకర పరిస్థితికి నీటినిల్వలు చేరుతున్నాయి. వినుకొండ పట్టణంలో అయితే గడ్డు పరిస్థితులు నెలకొంటున్నాయి. ఈ మునిసిపాలిటీ పరిధిలో రోజు మార్చి రోజు ఐదు ఎంఎల్‌డీ నీటి సరఫరా జరుగుతోంది. ఈ పట్టణంలోని చెరువులో ఉన్న నీటి నిల్వలు 11 సార్లు సరఫరాకు సరిపోతాయి. అంటే దాదాపు ఈనెలాఖరుకు ఈ చెరువు ఎండిపోయే పరిస్థితి. ఇక్కడ 11 ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నారు. చిలకలూరిపేట పట్టణంలో రోజు మార్చి రోజు ఒక పూట నీటిని సరఫరా చేస్తున్నారు. చెరువులో నీటితో పాటు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాను అధికం చేశారు. 16ట్యాంకర్ల ద్వారా 113ట్రిప్పులు నీటిసరఫరా ఈ పట్టణంలో చేస్తున్నారు. మాచర్ల, సత్తెనపల్లి మునిసిపాలిటీల్లో కూడా చెరువుల్లో నీటినిల్వలు తరిగిపోతున్నాయి. పిడుగురాళ్ళ పట్టణంలో 892 బోర్లు ఉండగా 537 బోర్లు ఎండిపోయాయి. ఇక్కడ నీటిసరఫరా అతి తక్కువస్థాయిలో జరుగుతున్నది. 2.5 ఎంఎల్‌డీ నీటిని మాత్రమే సరఫరా చేస్తున్నారు. నరసరావుపేట పురపాలక సంఘంలో కూడా ఒక పూటకు నీటి సరఫరాను కుదించారు. పట్టణాల్లో కూడా తాగునీటి ఎద్దడి తరుముకొస్తున్నది.

తాగునీటి గండం గట్టెక్కాలంటే...

కుడికాలువ పరిధిలో ఉన్న చెరువులను తక్షణమే నింపాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. 507 చెరువులు ద్వారా తాగునీటి సరఫరా జరుగుతున్నది. వీటిలో ఈనెలాఖరుకు 240పైగా చెరువులు ఎండిపోనున్నాయి. వినుకొండ మునిసిపాలిటీ చెరువు కూడా ఈనెలాఖరుకు ఎండుతుంది. ఈనేపథ్యంలో గ్రామాలు, పట్టణాలు కూడా తాగు నీటికి కటకటలాడనున్నాయి. నాగార్జునసాగర్ నుంచి తక్షణమే నీటి సరఫరా కుడికాలువకు చేస్తేనే తాగునీటి సమస్యలు తీరుతాయి. ఐదు టీఎంసీల నీరు గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో తాగునీటి అవసరాలకు అవసరమవుతుందని ఇరు జిల్లాల ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ, మునిసిపల్ అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపారు. దీనిపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలి. శ్రీశైలం నుంచి నీటిని విడుదల చేస్తేనే సాగర్ నుంచి నీటిసరఫరాకు సాధ్యమవుతుందని నీటిపారుదలశాఖ అధికారులు చెపుతున్నారు. ప్రభుత్వం మేల్కొనకుంటే ప్రజల గొంతెండటం ఖాయం. సాగునీటి మాట ఎలా వున్నా తాగుకు నీరు ఇచ్చి ఆదుకోవాలని ఆయకట్టులో బాధిత ప్రజలు కోరుతున్నారు.

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వాస్పత్రులు: లక్ష్మీపతి



కారుచోల ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం భవనాన్ని పరిశీలిస్తున్న లక్ష్మీపతి, బీజేపీ నాయకులు

కారుచోల(యడ్లపాడు): కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులను తీర్చిదిద్దినట్లు ఆంధ్రప్రదేశ్ వైద్యసేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ ఆర్.లక్ష్మీపతి పేర్కొన్నారు. గురువారం యడ్లపాడు, కారుచోల గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా లక్ష్మీపతి మాట్లాడుతూ గత మూడేళ్ళ కాలంలో వైద్య ఆరోగ్యశాఖలో ఎన్నో సంస్కరణలు చేపట్టారన్నారు. ప్రభుత్వాసుపత్రులలో మౌలికవసతుల కల్పనకు వెనుకంజ వేయడం లేదన్నారు. ప్రభుత్వ పనితీరుకు కొలమానాలుగా విద్య, వైద్య రంగాలను చూస్తారని, ఆ రెండింటిని ప్రజలకు అందించడంలో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం విజయం సాధించిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య పరికరాలు, మందుల కొనుగోలుకు రూ.400 కోట్లను కేటాయించారన్నారు. 75 శాతం రాయితీపై మోచిప్పల ఆపరేషన్లను చేయిస్తున్నామని, ఆసుపత్రుల్లో పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు వివరించారు. గతంలో కన్నా ప్రభుత్వాసుపత్రులలో వైద్యం చేయించుకునేవారి సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. కారుచోలలోని ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని సందర్శించిన ఆయన శిథిలావస్థకు చేరిన భవనం స్థానంలో నూతన భవనాన్ని నిర్మించి వైద్యసేవలను ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. ఆయన వెంట బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు పోట్రు పూర్ణచంద్రరావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు వేగేశ్న అంజిరాజు, బీజేపీ చిలకలూరిపేట పట్టణ అధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షుడు గోరంట్ల సత్యనారాయణ, బీజేపీ మండల అధ్యక్షుడు ఇస్కేపల్లి కృష్ణంరాజు, నాయకుడు పొత్తూరి బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగ బోరుబావుల మూసివేత



గరికపాడులో బోరుబావిని మూసేస్తున్న యువకుడు, పమిడిపాడులో బోరు వద్ద భద్రతా ఏర్పాట్లు చేస్తున్న గ్రామస్థులు, కార్యదర్శి కాశీవిశ్వనాథం

బొల్లాపల్లి: 'బోరుమంటున్న భద్రత.. ప్రాణాలమీదుకు తెస్తున్న నిర్లక్ష్యం' శీర్షికన ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి స్పందించిన మండల అధికారులు నిరుపయోగంగా ఉన్న బోరుబావులను మూయిస్తున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎం.అశోక్‌బాబు, తహసీల్దార్ కె.సాంబశివరావులు మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాలమేరకు దండోరా వేయించి గ్రామస్థులకు అవగాహన కల్పించి పొలాలు, ఇళ్ల మధ్య ఉన్న బోర్లను మూసివేయిస్తున్నామని చెప్పారు. ఇక నుంచి బోర్లు వేసే కాంట్రాక్టర్లే నీరు పడని పక్షంలో మూసివేయాలని, లేనిచో వారిపై కేసులను నమోదు చేస్తామన్నారు. గురువారం మాలపాడు, పమిడిపాడు, గరికపాడు గ్రామాల్లో ఉన్న బోర్లను పంచాయతీ కార్యదర్శులు కాశీవిశ్వనాథం, రబ్బాని, రెవెన్యూ సిబ్బంది గ్రామాలకు చేరుకొని నిరుపయోగంగా ఉన్న బోరుబావులను మూసి వేయించారు.

బోరు బావులను పూడ్చకుంటే...

వెల్దుర్తి: మండల పరిధిలో నిరుపయోగంగా ఉన్న బోరు బావులను పూడ్చకుంటే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని తహసీల్దారు వెంకటేశ్వరరావు హెచ్చరించారు. పూడ్చని బోరు గుంతలపై సమాచారం అందించిన వారికి పారితోషికం అందిస్తామన్నారు. దీనిపై సిబ్బందికి ప్రత్యేక ఆదేశాలు జారీచేశామన్నారు. యుద్ధప్రాతిపదికన గ్రామాల్లో పర్యటించి నిరుపయోగంగా ఉన్న బోరు బావులను గుర్తించి వాటిని పూడ్చేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించామని ఆయన తెలిపారు.

నీరు లేని బోర్లను మూసివేయాలి

దుర్గి: నీరు లేకుండా నిరుపయోగంగా ఉన్న బోరుబావులను వెంటనే మూసివేయాలని జిల్లా కలెక్టర్ కోన శశిధర్ అన్నారు. గురువారం మండల రెవెన్యూ కార్యాలయంలో జరిగిన టెలీ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. బోరు బావుల మూసివేతకు గట్టి చర్యలు తీసుకోవాలని సూచించారు. శుక్రవారం సాయంత్రంలోగా నిరుపయోగంగా ఉన్న బోరు బావులను పూర్తిగా మూసివేయడానికి అధికారులంతా సమష్టిగా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బోరు బావులకు సంబంధించిన రైతులను వీఆర్వో, గ్రామ కార్యదర్శి, సర్పంచ్‌లు కలిసి మూసివేతకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరైనా ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘిస్తే నేరంగా పరిగణించి సంబంధిత బోరుల యజమానులపై కేసుల నమోదుకు వెనకాడరాదని కలెక్టర్ అధికారులకు ఆదేశాలిచ్చారు.

సాధనతో గణితంపై పట్టు

చిలకలూరిపేట అర్బన్ : సాధనతోనే గణితంపై పట్టు సాధించవచ్చునని లయన్స్ క్లబ్ జిల్లా కోఆర్డినేటర్ కొర్రపాటి రామారావు అన్నారు. ఏపీ గురుకుల పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వేదగణితంపై రెండు నెలలపాటు శిక్షణ ఇచ్చేందుకు గురువారం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతర విద్యార్థులతో పోలిస్తే అబాకస్, వేదగణితంలో శిక్షణ తీసుకున్నవారు బాగా రాణిస్తున్నారని చెప్పారు. గణితంపై పట్టు, తక్కువ సమయంలో ఎక్కువ ప్రశ్నలు రాసే అవకాశం వీరికి ఉండడంతో ర్యాంకులు సాధిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాధాకృష్ణ మాట్లాడుతూ విద్యావిధానంలో వస్తున్న మార్పులు, రోజురోజుకు పెరుగుతున్న పోటీతత్వంలో రాణించాలంటే విద్యార్థులను గణితంలో తీర్చిదిద్దాలన్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బండారు జయకుమార్ మాట్లాడుతూ వైద్యుడు కొల్లా అమర్ ఆర్థికసహాయంతో విద్యార్థులకు వేదగణితం పుస్తకాలను అందించారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పి.వెంకటరామారావు, పి. కెనడీ, ప్రభాకరరావు, నాగేశ్వరరావు, మద్ది వెంకట అప్పారావు, ఎస్వీ రామారావు, ప్రిన్సిపాల్ ఎస్‌టీపీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు వేద గణితం పుస్తకాలు పంపిణీ చేసిన సభ్యులు

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు ఏఎంజీ విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న అరుణ్‌కుమార్ కంటి మహంతి

చిలకలూరిపేట: కడప జిల్లాలోని ప్రొద్దుటూరులో ఈనెల 19నుంచి 21వ తేదీ వరకు జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఏఎంజీ విద్యార్థులు ఎంపికయ్యారు. అండర్ 14 బాలుర విభాగంలో భానునాయక్ (ట్రైయాత్లిన్), పవన్ (600 మీ పరుగు), అండర్ 16 బాలుర విభాగంలో రామకృష్ణ (100మీ పరుగు), అశోక్ (400మీ పరుగు), రాజ్‌కుమార్ (200మీ పరుగు), కళ్యాణ్ (డిస్కస్‌త్రో, షాట్‌పుట్), అండర్ 16 బాలికల విభాగంలో పి.జ్యోతి (100మీ పరుగు), లావణ్య (100మీ పరుగు), శ్రేయ (డిస్కస్‌త్రో) పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఏఎంజీ పాఠశాల ఆవరణలో గురువారం జరిగిన అభినందన సభలో ఏఎంజీ డైరెక్టర్ అరుణ్‌కుమార్ కంటి మహంతి విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో మంచి విజయాలు సాధించి ఏఎంజీ సంస్థకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంస్థ సీపీవో కృపారావు, ఉన్నత పాఠశాల హెచ్ఎం పి.మేరి, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం కె.కృపాదానం, వ్యాయామ ఉపాధ్యాయులు రాజు, రాజేష్, వీరశేఖర్, జీవని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
16
పిడుగురాళ్ల
గుంటూరు ● శుక్రవారం 18, ఆగస్టు 2017
పిడుగురాళ్ల । మాచవరం । కారంపూడి । రాజుపాలెం । బెల్లంకొండ

ఉపయోగంలో లేని బోర్లు మూసివేయాలి

పిడుగురాళ్లటౌన్: పిడుగురాళ్ల మండల పరిధిలో వ్యవసాయ పొలాల్లో, ఇళ్లల్లో ఉపయోగించని బోరు బావులను తక్షణమే మూసివేయాలని కలెక్టర్ కోన శశిధర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం రెవెన్యూ అధికారులతో కలెక్టర్ శశిధర్ టెలీకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ గ్రామస్థాయిలో వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు ఉపయోగంలో లేని బోరు బావులను తక్షణమే గుర్తించి మూసివేతకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వారంలోగా ఎక్కడైనా బోరుబావలను మూసి వేయలేదని తమకు సమాచారం అందితే రెవెన్యూ అధికారులపై చర్యలుతీసుకుంటామని హెచ్చరించారు. టెలీకాన్ఫరెన్స్‌లో తహసీల్దారు ఫణింద్రబాబు, కమీషనర్ శివరామిరెడ్డి, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సీతారాముల విగ్రహాల ప్రతిష్ఠ



ప్రతిష్ఠించిన సీతారాములు విగ్రహాలు

కేసానుపల్లి (దాచేపల్లి): ఆదర్శ దంపతులైన లక్ష్మణ, ఆంజనేయ సమేత సీతారాముల మూలవిరాట్‌ల విగ్రహాలను గురువారం కేసానుపల్లి గ్రామంలో ప్రతిష్ఠించారు. గ్రామంలోని యానాది కాలనీలో టీటీడీ, హిందు ధర్మ పరిరక్షణ ట్రస్టు, సమరత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విగ్రహాలను దేవస్థానానికి అందజేశారు. ఆలయ నిర్మాణం, విగ్రహాలు, ప్రతిష్ఠకుగాను దేవస్థానం నుంచి రూ.5 లక్షల నిధులు మంజూరుచేశారు. ఈ సందర్భంగా స్వామివార్ల విగ్రహాలతో గ్రామోత్సవం నిర్వహించారు. కాలనీకి చెందిన యువకులు కమిటీగా ఏర్పడి ఆరునెలల్లో ఆలయ నిర్మాణం పూర్తిచేశారు. గ్రామస్థులు తమవంతుగా వస్తువులు, పూజా సామగ్రిని అందజేశారు. సమరత సేవా సంస్థ ఈవో ప్రసాద్, మండల సమరత సేవాసంస్థ మండల కోఆర్డినేటర్ టంటం కోటేశ్వరరావు, శ్రీచంద్రశేఖరస్వామి ఆలయ ధర్మకర్త నెల్లూరి కోటేశ్వరరావు, బొల్లా బుచ్చయ్య, పెదరామయ్య, నారాయణ, కమిటీ సభ్యులు వున్నూరి అంకారావు, మెలికా శ్రీను, తుపాకుల చెల్లాలు, యటగిరి శ్రీను, ఓబ్బాని వెంకటేశ్వర్లు, మెలికా పద్మారావు తదితరులు ప్రతిష్ఠా మహోత్సవంలో పాల్గొన్నారు.

పట్టాదారు పాస్‌బుక్స్‌కు ఫోన్, ఆధార్ నెంబర్లు ఇవ్వండి



సభకు హాజరైన తహసీల్దార్ నెహ్రూబాబు, డీటి దాసు తదితరులు

నడికూడి (దాచేపల్లి) : రైతులు పట్టదారు పుస్తకాల కోసం దరఖాస్తులు చేసేటప్పుడు ఫోను, ఆధార్ నెంబర్లు కూడా ఇవ్వాలని తహసీల్దార్ కూచిపూడి నెహ్రూబాబు రైతులను కోరారు. గురువారం రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమంలో భాగంగా గ్రామసభను నడికూడిలో నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ కొత్త పట్టాదారు పాస్ బుక్స్ కోసం మీ సేవ సెంటరులో దరఖాస్తు చేసుకోవాలని, చుక్కల భూముల క్రమబద్ధీకరణ ఫారం-3లో ఆర్జీ పెట్టుకోవాలని కోరారు. మీ భూమి వెబ్‌సైట్‌లో భూముల వివరాలు తెలుసుకోవాలని కోరారు. సభలో సర్పంచ్ బుర్రి విజయకుమార్‌రెడ్డి, డీసీ నర్రా పుల్లయ్య, సొసె టీ ఉపాధ్యక్షులు బండి రామారావు, సొసైటీ నారాయణ, డీటీ దాసు, వీఆర్వోలు కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మాచవరంలో..

మాచవరం: రైతు సేవలో రెవెన్యూశాఖ గ్రామసభల్లో భాగంగా గురువారం శ్రీరుక్మిణీపురంలో నిర్వహించిన సభలో వివిధ సంస్థలకు సంబంధించి మూడు అర్జీలు మాత్రమే వచ్చినట్లు తహసీల్దార్ ఫణీంద్రబాబు తెలిపారు. సభలో టీడీపీ మండల కన్వీనర్ జీవీఆర్ చౌదరి, ఆర్ఐలు రమేష్, మహాలక్ష్మమ్మ, వీఆర్వో బండ్ల రామారావు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు బీరువా బహూకరణ

మాచవరం: వేమవరం గ్రామ పులిచింతల కాలనీలోని ప్రాథమిక పాఠశాలకు బీరువా బహూకరించారు. గ్రామానికి చెందిన సాక్షర భారతి కోఆర్డినేటర్ మద్దిరాల రవీంద్ర ఉపాధ్యాయుల కోర్కె మేరకు పాఠశాలకు సుమారు రూ.6 వేల విలువైన బీరువాను అందజేశారు. కార్యక్రమంలో పిడుగురాళ్ల మార్కెట్ యార్డు డైరెక్టర్ ఏసుపొంగు ఆనందరావు, ప్రధానోపాధ్యాయులు రాజు తదితరులున్నారు.

పట్టణాభివృద్ధికి నిరంతర కృషి

ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు



యజ్ఞంలో సుగంధ ద్రవ్యాలు వేస్తున్న ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

పిడుగురాళ్ల టౌన్: పిడుగురాళ్ల పట్టణాన్ని వేగంగా అభివృద్ధి పరిచేదిశగా నిరంతరం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. గురువారం పట్టణంలోని మార్కెట్‌యార్డు పక్కన నూతనంగా నిర్మించిన ఆంజనేయస్వామి వారి కల్యాణమంటపాన్ని యరపతినేని ప్రారంభించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పిడుగురాళ్ల పట్టణంలో ఎన్నికల హామీలేకాకుండా పట్టణవాసులకు కావాల్సిన మౌలిక వసతులు సమకూర్చేందుకు నిధులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. నెలాఖరులో పిడుగురాళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి కామినేని శ్రీనివాస్ చేతులమీదుగా శంకుస్థాపన చేసే విధంగా పనులు వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. జానపాడు, పిల్లుట్ల రోడ్డు రహదారి విస్తరణ పనులు కూడా ప్రారంభించనున్నట్లు చెప్పారు. ప్రభుత్వ కార్యాలయాలన్నీ చెరువు ప్రాంతంలో నిర్మించే విధంగా రూపకల్పన చేస్తున్నట్లు వివరించారు. పట్టణంలో ప్రతి వార్డులో మున్సిపల్ సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు తెలుసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రతి దేవాలయానికి అనుబంధంగా కల్యాణమంటపాలు ఏర్పాటు చేయటం వల్ల ప్రజలు జరుపుకొనే శుభకార్యాలకు సౌకర్యవంతంగా అందుబాటులో ఉంటాయని వివరించారు. తొలుత లక్ష్మీగణపతి కాంప్లెక్స్ వద్ద వరసిద్ధి గణపతి వినాయక విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. యజ్ఞంలో సుగంధద్రవ్యాలు వేసి స్వామి వారికి సమర్పించారు. పట్టణ ప్రజలు సుఖశాంతులతో సంతోషంగా, ఆరోగ్యంగా ఉండేలా స్వామివారిని యరపతినేని వేడుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ భవనాశి హైమావతి, వైస్ ఛైర్మన్ అద్దంకి రత్నాకరరావు, ఏఎంసీ ఛైర్మన్ మునగా నిమ్మయ్య, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్‌అమీర్‌అలి, పట్టణ పార్టీ అధ్యక్షుడు పాండురంగ శ్రీను, కొలిశెట్టి రామకృష్ణారావు, సుదా ఆంజనేయులు, కె.మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కారంపూడి పీహెచ్‌సీ వైద్యాధికారిణిగా శ్రావణి



నూతన వైద్యాధికారిణి శ్రావణితో పీహెచ్‌సీ ఛైర్మన్ లింగయ్య

కారంపూడి: స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారిణిగా డాక్టర్ శ్రావణి గురువారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక పీహెచ్‌సీలో మహిళా వైద్యురాలిని నియమించాలని పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ ముక్కపాటి లింగయ్య నరసరావుపేట ఎంపీ రాయపాటి సాంబశివరావు ద్వారా డీఎంహెచ్‌ఓ శ్యామలను కోరారు. 24 గంటల ప్రసూతి వైద్యశాలగా పేరొందిన కారంపూడిలో మహిళా వైద్యురాలి అవసరాలను పేర్కొన్నారు. దీనికి స్పందించిన డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రావణిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. శ్రావణి గురువారంబాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రావణిని పీహెచ్‌సీ ఛైర్మన్ లింగయ్య, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు వున్నం లక్ష్మీనారాయణ, ఎంపీపీ రామావత్ నాగుల్‌నాయక్, టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు బొల్నేడి శ్రీనివాసరావు, అభివృద్ధి కమిటీ సభ్యులు ఆతుకూరి రామాంజనేయులు, నాగుర్ వలి, మార్కెట్‌యార్డు ఛైర్మన్ షేక్‌మోదింసా, మాజీ మునుసూబు పలిశెట్టికోటేశ్వరరావు తదితరులు అభినందించారు.

గ్యాస్ పొయ్యిల మీదనే వంట చేయండి : ఎంఈవో

కారంపూడి: బియ్యంలో రాళ్లులేకుండా శుభ్రంగా కడిగి గ్యాస్ పొయ్యిలమీదనే వంట చేయాలని ఎంఈవో కె.వీరయ్యచౌదరి అన్నారు. గురువారం మండల విద్యావనరుల కేంద్రంలో గ్యాస్ ఏజెన్సీల మహిళలతో ఆయన సమావేశం నిర్వహించారు. తాజా కూరగాయలను, ఆకుకూరలను మెనూ ప్రకారం వంట చేసి వారానికి మూడు కోడిగుడ్లు విద్యార్థులకు అందజేయాలన్నారు. వంటల్లో ఉపయోగించే సరుకులన్నీ నాణ్యమైనవై ఉండాలని తెలిపారు. ప్రతిరోజూ రెండు, మూడుపాఠశాలలను తనిఖీ చేస్తానని తెలిపారు. మెనూలో తేడా వస్తే ఏజెన్సీలు రద్దుచేస్తానని హెచ్చరించారు.

ఎమ్మెల్యే ఆర్థిక సాయంతో హజ్‌యాత్రకు ..



హజ్ యాత్రికులను సన్మానిస్తున్న భారతిబద్రీ, వలి తదితరులు

మాచవరం: వేమవరం గ్రామానికి చెందిన ఆరుగురు ముస్లింలు గురువారం హజ్‌యాత్రకు బయలుదేరారు. గ్రామానికి చెందిన సయ్యద్ చిన్నజాను, షేక్ ఖాశీంసైదా, షేక్ నాగుల్‌మీరా, సయ్యద్ ఖాజాసాహెబ్, సయ్యద్ చెత్తాబి, షేక్ చాంద్‌బి హజ్‌యాత్రకు బయలుదేరారు. వీరిలో సయ్యద్‌చిన్నజాన్, షేక్ నాగుల్‌మీరాలకు రూ.లక్ష వంతున గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆర్థికసహాయం అందజేశారు. తొలుత గ్రామంలోని మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టి హజ్‌యాత్రకు బయలుదేరారు. వీరి యాత్ర దిగ్విజయం అయ్యేందుకు మసీదులో సర్పంచ్ షేక్‌మాబుసుభాని తదితరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

దాచేపల్లిలో..

దాచేపల్లి: పవిత్ర హజ్ యాత్రకు వెళ్లుతున్న ముస్లిం సోదరులకు గురువారం దాచేపల్లిలోని మసీదులలో ప్రత్యేకంగా నమాజ్ చేశారు. దాచేపల్లి మండలం నుండి ఎనిమిది మంది ముస్లిం సోదరులు హజ్‌కు బయిలుదేరారు. వీరి యాత్ర సాఫీగా సాగాలని కోరుకుంటు వందలాది ముస్లిం సోదరులు మసీదుల వద్దకు చేరుకొని అల్లాకు దువ్వా చేశారు. నెల రోజుల పాటు యాత్ర సాగుతుంది. దాచేపల్లి నుంచి హైదరాబాద్‌కు ప్రైవేటు వాహనాలలో వెళ్లి, అక్కడి నుండి విమానంలో తిహజ్‌కు చేరుకుంటారు. యాత్రికులకు పూలమాలలతో అభినం దనలు తెలిపినవారిలో దాచేపల్లి మాజీ సర్పంచ్ బెల్లంకొండ భారతిబద్రీ, తంగెళ్ల శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ వలి, సర్పంచ్ ఛాంద్ బీవలీ, ఎం పీటీసీ కల్లకుంటా షైదా తదితరులు ఉన్నారు.

కారంపూడిలో..

కారంపూడి: స్థానిక మసీదు సెంటర్‌కు చెందిన ముస్లింలు 11మంది గురువారం హజ్‌యాత్రకు బయలుదేరారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్ద మౌలానాసాహెబ్ వారికి మక్కా విశేషాలను వివరించారు. హజ్ యాత్రకు వెళ్లిన వారిలో షేక్ ఇమామ్ సాహెబ్ అలియాస్ అంత్రాల సాహెబ్, షేక్ అమీర్‌బుజ్జి, షేక్ దస్తగిరి, తండా జాన్ దంపతులు, సయ్యద్ వలి దంపతులు, చెక్క ఇమామ్ సాహెబ్ తదితరులు ఉన్నారు.

పిడుగురాళ్ల కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

టమోటా: 40, వంగ: 35, బెండ: 30, దొండ: 20, క్యారెట్: 60, క్యాబేజీ: 20, దోస: 20, పచ్చిమిర్చి: 35, బంగాళదుంప: 20, చిక్కుళ్లు: 60, గోరుచిక్కుళ్లు: 30, బీట్‌రూట్: 40, బీర: 25, మునగ (1): 6.

‘పది’లో ప్రతిభ చూపిన విద్యార్థినికి నగదు బహుమతి

కారంపూడి: స్థానిక బ్రహ్మనాయుడు జడ్పీ ఉన్నత పాఠశాలలో గత విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షల్లో మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన మైనార్టీ విద్యార్థిని షేక్ నదియాకు పూర్వ విద్యార్థులు రూ.3 వేల నగదు బహుమతిని గురువారం పాఠశాల ఆవరణలో అందజేశారు. ఈ సందర్భంగా 1996-97 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన విద్యార్థులందరూ పాఠశాలలో సమావేశమై ఆ విద్యార్థిని సత్కరించి బహుమతి అందజేశారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులైన ప్రస్తుత మాచర్ల మార్కెట్ యార్డు డైరెక్టర్ షేక్ మోదీన్‌షా, ఆరీఫ్, షరీఫ్, ఆలీసైదా, పఠాన్ జానీబాషా, అబ్దుల్ ఖాన్, వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మతల్లి ఒడికట్టు బియ్యం ఊరేగింపు

రాజుపాలెం: మండలంలోని అనుపాలెం గ్రామంలో కొలువై ఉన్న శ్రీముత్యాలమ్మతల్లి కొలుపుల మహోత్సవంలో భాగంగా గురువారం ఒడికట్టు బియ్యం ఊరేగింపు నిర్వహించారు. ఉదయం గ్రామ వీధుల్లో పాలవెల్లి ఊరేగింపు బండి తిరిగింది. కొండమీద కొలువై ఉన్న శ్రీముత్యాలమ్మ తల్లి వద్ద ఒడికట్టు బియ్యం కొలబెట్టి మూటకట్టివచ్చారు. అనుపాలెంలోని మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కమిటీ సభ్యులు సర్పంచ్ బండి కోటినాగిరెడ్డి, అంచుల హనుమంతరావు, నల్లగొర్ల ఆవులయ్య, మాలపాటి శ్రీనివాసరెడ్డి, జిల్లా గురవయ్య, వేముల చెన్నయ్య తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

పేదల విద్యాభివృద్ధికి సహకరిస్తాం

చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు శ్రీనివాసరావు



విద్యార్థులకు నగదుసాయం అందిస్తున్న శ్రీనివాసరావు, డాక్టర్ అశోక్, గ్రామస్థులు

జానపాడు(పిడుగురాళ్లటౌన్): పల్నాడు ప్రాంతంలో పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తమ వంతు సహకారమందిస్తామని చింతలపూడి చారిటబుల్‌ట్రస్ట్ వ్యవస్థాపకులు చింతల పూడి శ్రీనివాసరావు అన్నారు. చింతలపూడి వెంకటేశ్వర్లు(పొట్టయ్య) 15వ వర్థంతి కార్యక్రమాన్ని గురువారం జానపాడు గ్రామంలో నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్య, వైద్యపరంగా నిరుపేదలైన వారికి తమ సాయం కొనసాగుతూనే ఉంటుందని వివరించారు. గ్రామానికి చెందిన డిగ్రీ విద్యార్థులు గణేష్, లక్ష్మీప్రసన్న, ఇంజనీరింగ్ విద్యార్థి నసీమాలకు రూ.10వేల చొప్పున రూ.30వేలు అందజేశారు. కార్యక్రమంలో పల్నాడు హాస్పటల్ వైద్యులు చింతలపూడి అశోక్‌కుమార్, డాక్టర్ రమ్యహారిక, విజయ్‌కుమార్(బాబు), గ్రామ పెద్దలు కూరపాటి పకీరయ్య, కాసరగడ్డ భిక్షపతి, బండ్ల వీరయ్య, వడ్లమూడి వెంకటేశ్వర్లు, కొంకాసాయి, బొగ్గవరపు వెంకటేష్, కాటూరి వెంకట్రావు పాల్గొన్నారు. అదే విధంగా జూలకల్లు గ్రామంలో గురువారం సాయంత్రం వృద్దులు, మహిళలు, వికలాంగులకు రూ.50వేలు నగదుసాయాన్ని డాక్టర్ అశోక్‌కుమార్ అందజేశారు.

తెలుగుదేశం పార్టీ రుణం తీర్చుకోలేనిది

రాజుపాలెం: పేదరికంలో పుట్టినప్పటికీ టీడీపీని నమ్ముకొని పనిచేస్తే తగిన గుర్తింపు లభిస్తుందని మండలంలోని పెదనెమలిపురి గ్రామ నివాశి శనగపూల నరసింహారావు ఉద్వేగంతో మాట్లాడారు. శనగపూల నరసింహారావును తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా తన నియామకానికి కృషి చేసిన సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు, తనయుడు శివరాంలను ఆయన గురువారం కలసి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి, విజయానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఎంపీపీ నర్రా సంధ్యారాణి, మండలాభివృద్ధి కమిటీ చైర్మన్ నర్రా బాబురావు, మార్కెట్‌యార్డు కమిటీ చైర్మన్ పూజల చినవెంకట కోటయ్య, పార్టీ మండల అధ్యక్షుడు అంచుల నరసింహారావు, అనుపాలెం సొసైటీ అధ్యక్షుడు దగ్గుల అనంతలక్ష్మీ శ్రీనివాసరెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.



శివరాంను కలసి కృతజ్ఞతలు తెలియజేస్తున్న నరసింహారావు

బిల్ కలెక్టర్ జమాల్ మృతి

పిడుగురాళ్లటౌన్: పురపాలక సంఘ కార్యాలయంలో పనిచేస్తున్న బిల్ కలెక్టర్ ఎస్‌కే జమాల్(45) బుధవారం రాత్రి చికిత్స పొందుతూ మృతిచెందాడు. చైర్‌పర్సన్ భవనాశి హైమావతి, యల్లారావు, వైస్ చైర్మన్ అద్దంకి రత్నాకరావు, కమిషనర్ శివరామిరెడ్డి, కౌన్సిలర్‌లు జమాల్ మృతదేహాన్ని గురువారం సందర్శించి నివాళులర్పించారు. మట్టిఖర్చుల నిమిత్తం రూ.10వేలను జమాల్ కుటుంబసభ్యులకు అందజేశారు.

సోలార్ విద్యుత్ వెలుగులు ఎప్పుడో..?

● కస్తూర్బా పాఠశాలపై సోలార్ ప్లేట్లు బిగించి ఏడాది ● విద్యుత్ సరఫరాలో అంతరాయంతో విద్యార్థినుల ఇబ్బందులు





కసూర్బా పాఠశాల భవనం, స్కూల్ పైభాగాన అమర్చిన సోలార్ విద్యుత్ ప్లేట్లు

(కారంపూడి)

కస్తూర్బా పాఠశాలకు సోలార్ విద్యుత్ ఏర్పాటు చేయడానికి పైభాగాన ప్లేట్లు ఏర్పాటు చేసి సంవత్సరమైంది. ఈ ప్రాంతంలో తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుండడంతో పాఠశాలలో విద్యార్థినుల విద్యాభ్యాసానికి ఈ సోలార్ ప్రాజెక్ట్ ఉపకరిస్తుందని నిర్ణయించారు. సోలార్ విద్యుత్ ప్లేట్లు ఏర్పాటుచేసిన సంస్థ నేటికీ పాఠశాల వైపు కన్నెత్తి చూడక పోవడం గమనార్హం! 2011లో ప్రభుత్వం కారంపూడిలో ఓ ప్రైవేటు భవనంలో 66 మంది విద్యార్థినులతో కస్తూర్బా పాఠశాలను ఏర్పాటు చేసింది. దీని కోసం వినుకొండ రహదారిలోని రెవెన్యూ మిగులు భూముల్లో రూ. 1.75 కోట్లతో నూతన భవనాలను నిర్మించింది. 2014 జనవరిలో ఆ భవనాన్ని ప్రారంభించారు. అంచలంచెలుగా పాఠశాలలో విద్యార్థినుల సంఖ్య పెరిగి ప్రస్తుతం 205కు చేరుకుంది. పదో తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన చేస్తూ గిరిజన విద్యార్థినులకు ఎక్కువ అవకాశం కల్పిస్తూ పాఠశాలను ఏర్పాటు చేశారు. ఏటా మెరుగైన ఫలితాలను అందిస్తూ విద్యా

ఫలితాల్లో ముందంజలో ఉంది. గత విద్యాసంవత్సరంలో 95 శాతం ఫలితాలను సాధించింది. అటువంటి మెరుగైన పాఠశాలకు విద్యుత్ అంతరాయం కలగకుండా సోలార్ ప్రాజెక్ట్ ఏర్పాటుచేశారు. ఈ ప్రాజెక్ట్ తొలి దశలోనే నిలిచిపోవడం విద్యార్థినులకు శాపంగా మారింది. పదో తరగతి పరీక్షల సమయంలో సైతం ఈ సోలార్ విద్యుత్ లేకపోవటంతో పాఠశాలలో విద్యుత్ సరఫరా నిలిచిన సమయాల్లో ఇబ్బందులకు గురయ్యారు. పాఠశాల గ్రామ శివారులో కావడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగినప్పుడు సోలార్ విద్యుత్ అవసరం కనుక వెంటనే వాటిని మరమ్మతు చేసి ఉపయోగంలోకి తీసుకురావాలని విద్యార్థినుల తల్లిదండ్రులు కోరుతున్నారు. విద్యార్థినులకు కంప్యూటర్ విద్యాబోధన జరుగుతున్న నేపథ్యంలో ప్రత్యేక విద్యుత్ సరఫరా అవసరం ఏర్పడింది. దీంతో సోలార్ విద్యుత్ పాఠశాలకు అత్యంత అవసరంగా పేర్కొంటున్నారు.

వినాయకుడి విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తీసుకోండి : ఎస్ఐ



జగదీష్, ఎస్ఐ

మాచవరం: మండల పరిధిలోని గ్రామాల్లో వినాయకుని విగ్రహాలు ఏర్పాటు చేసే వారు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని మాచవరం ఎస్ఐ జగదీష్ తెలిపారు. గురువారం స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విగ్రహాలు ఏర్పాటు చేసే వారు మైక్ పెట్టేందుకు అనుమతి, ఎక్కడ పెడుతున్నారో ఆ కమిటీ వారి పేర్లు తదితర విషయాలు అర్జీలో నమోదు చేయలన్నారు. విగ్రహాల వద్ద కమిటీ వారు రాత్రి సమయాలలో తప్పనిసరిగా పడుకోవాలని సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాలకు, ఊరేగింపులకు కూడా ముందుగా అనుమతి తీసుకోవాలన్నారు. ఏమైన అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుంటే కమిటీ వారే పూర్తి బాధ్యత వహించాలన్నారు. విగ్రహాలు ఎక్కడ నిమజ్జనం చేస్తారో కూడా ముందుగానే తెలియజేయాలన్నారు. ముఖ్యంగా విగ్రహాల ఏర్పాటు వద్ద పార్టీల జెండాలు ఏర్పాటు చేయకూడదని సూచించారు.

19న రుణ మేళా

కారంపూడి: మండలపరిషత్‌కార్యాలయంలో ఈనెల 19వ తేదీన 2017-18 సంవత్సరానికి సంబంధించి రుణాలు అందించేందుకుగాను క్రెడిట్ క్యాంపును నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కె. హీరాలాల్ గురువారం తెలిపారు. ఇప్పటివరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారందరూ తమ ధ్రువీకరణ పత్రాలతో కార్యాలయంలో జరిగే ఇంటర్వ్యూకు హాజరుకావాలని ఆయనసూచించారు.

చుక్కల భూములకు దరఖాస్తు చేసుకోండి



గ్రామ సభ నిర్వహిస్తున్న తహసీల్దారు లక్ష్మి ప్రసన్న

గాదెవారిపల్లె (కారంపూడి): ఎన్నో ఏళ్లుగా ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూములకు పట్టాల కోసం దరఖాస్తు చేసుకుంటే వాటిని పరిశీలించి వంద గజాల వరకు పట్టాలిచ్చేందుకు పరిశీలిస్తామని తహసీల్దారు లక్ష్మీప్రసూన అన్నారు. గాదెవారిపల్లెలో గురువారం రెవెన్యూ గ్రామసభలు నిర్వహించారు. ఇనుపరాజుపల్లె, కాచవరం గ్రామాలకు చెందిన ప్రజలు ఈ గ్రామ సభలో పాల్గొన్నారు. 135వ జీవో ప్రకారం అర్జీలు పెట్టుకున్న వారికే మిగులు భూములను పరిశీలిస్తామన్నారు. ఈ సందర్భంగా 13 అర్జీలు గ్రామస్థుల నుంచి స్వీకరించారు. వాటిలో భూములు సర్వే చేయమని 6, అడంగల్‌లో మార్పులు కావాలని మరో 6, కౌలు రైతు కార్డుల కోసం ఒక అర్జీ వచ్చినట్లు తహసీల్దారు తెలిపారు. సర్పంచ్ దోర్నాల బ్రహ్మారెడ్డి, ఆర్ఐ రవీంద్ర, వీఆర్వో వెంకటేశ్వరరెడ్డి, సర్వేయర్ సుభాని, కంప్యూటర్ ఆపరేటర్ అజయ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసశర్మ, మీసేవ నిర్వాహకులు పాల్గొన్నారు.

రాజుపాలెంలో..

రాజుపాలెం: రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కసరత్తుచేస్తుందని తహసీల్దారు నగేష్ పేర్కొన్నారు. రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని దేవరంపాడులో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటునటువంటి చిన్నచిన్న సమస్యలను పరిష్కరించటానికే ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. అడంగల్, 1బి, ఆర్ఎస్ఆర్‌లలో చేర్పులు, మార్పులతో పాటు భూమికి హద్దులు ఏర్పాటు చేయుట తదితర సమస్యలను దరఖాస్తు రూపంలో సభలో అందజేస్తే సత్వరమే పరిష్కరించటం జరుగుతుందన్నారు. ఈసందర్భంగా మొత్తం 14 అర్జీలు అందినట్లు ఆయన పేర్కొన్నారు. సభలో వీఆర్వో మాధవి, సిబ్బంది, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

మద్యం తాగి యువకుడి మృతి

పిడుగురాళ్ల రూరల్: మద్యం తాగి యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గురజాల పట్టణానికి చెందిన అన్నమదాసు వెంకటేష్(22) అనుపాలెంలోని అమ్మమ్మవాళ్ల ఇంట్లో ఉంటూ పిడుగురాళ్ల పట్టణంలోని మెడికల్ షాపులో పనిచేస్తున్నాడు. ఈక్రమంలో బుధవారం సాయంత్రం స్నేహితుడి వివాహం సందర్భంగా ఏర్పాటు చేసిన పార్టీలో మద్యం తాగి అనంతరం సితారా లాడ్జిలో బస చేసేందుకు వెళ్లాడు. గురువారం ఉదయం నిద్రిస్తున్న వెంకటేష్‌ను లేపటానికి తోటి స్నేహితులు ప్రయత్నించారు. ఎంతసేపటికీ లేవకపోవటంతో స్పృహ కోల్పోయినట్లు గుర్తించి హాస్పటల్‌కు తరలించగా అప్పటికే వెంకటేష్ చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. ఎస్ఐ రఫీ కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గురజాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వేడుకలు, శుభకార్యాల్లో పాల్గొంటారు. విద్యా సంస్థల్లో ప్రవేశానికి అనుకూలం. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం. కుటుంబసభ్యుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు, రిజిస్ట్రేషన్లకు అనుకూలం. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ఇంటికి అవసరమైన వస్తువులు సమకూర్చుకుంటారు. చర్చలు, ప్రయాణాలు లాభిస్తాయి.

మిథునరాశి: (మే21-జూన్21): బిల్లులు, చెక్కులు అందుకుంటారు. సన్నిహితుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. విద్య, ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక విషయాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఈ విషయాల్లో కొత్త ఆలోచనలు అమలు చేసేందుకు తగిన సమయం. వ్యక్తిగత సౌకర్యాల కోసం ఖర్చు చేస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): సినీ, రాజకీయ రంగాల వారు లక్ష్యాలు సాధిస్తారు. దీర్ఘకాలంగా వాయిదాపడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. అలజడి తగ్గి మనశ్శాంతి లభిస్తుంది. ఆధ్యాత్మిక దృక్పథం పెరుగుతుంది.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వేడుకలు, శుభకార్యాల్లో పాల్గొంటారు. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లు చేస్తారు. ఉన్నత విద్యా సంస్థల్లో ప్రవేశం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. సమావేశాల్లో ప్రముఖులను కలుసుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. న్యాయ, బోధన, రక్షణ రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): రాజకీయ, బోధన, న్యాయ, రక్షణ రంగాల వారు ఉన్నత పదవులు అందుకుంటారు. పెద్దల సహకారం లభిస్తుంది. విద్యాసంస్థల్లో ప్రవేశం అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): రుణ ప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలకు అనుకూలం. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): స్పెక్యులేషన్లు, పెట్టుబడులపై మంచి ప్రతిఫలాలు అందుకుంటారు. శ్రీవారు, శ్రీమతి సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వృత్తిపరమైన సమావేశాలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాల్లో భాగస్వామి సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. విందులు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సన్నిహితుల ఆరోగ్యం మెరుగుపడుతుంది.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. వైద్య, ఇంజనీరింగ్ విద్యార్థులకు శుభప్రదం. చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం మెరుగుపడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

గన్నవరం విమాన సమాచారం

ఎయిర్ పోర్టు ఫోన్ నెంబర్ : 0866- 2846729

- **హైదరాబాద్** : ఉదయం 9:35, సాయంత్రం 5:20, 5:35, రాత్రి 9:55 (ప్రతి రోజు), మధ్యాహ్నం 1:20 (బుధవారం మినహా)
- **విశాఖపట్నం** : ఉదయం 10:55 (బుధవారం మినహా), మధ్యాహ్నం 3:35 (బుధవారం మాత్రమే)
- **బెంగళూరు** : ఉదయం 7:45, రాత్రి 8:00 (ప్రతిరోజు), మధ్యాహ్నం 2:00 (మంగళవారం మినహా)
- **ఢిల్లీ** : ఉదయం 9:05, సాయంత్రం 5:20 (హైదరాబాద్ మీదుగా), రాత్రి 8:40 (ప్రతిరోజు)
- **చెన్నై** : ఉదయం 7:55, సాయంత్రం 5:20 (ప్రతిరోజు)
- **తిరుపతి** : ఉదయం 7:55 (బుధవారం మినహా)

31 వరకు ఆర్టీసీ వనితా ఫ్యామిలీ కార్డు ప్రాధాన్యత పక్షోత్సవాలు

గుంటూరు: ఆర్టీసీ వనితా ఫ్యామిలీ కార్డు ప్రాధాన్యత పక్షోత్సవాలు గురువారం నుంచి ఈనెల 31వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు రీజనల్ మేనేజర్ జ్ఞానంగారి శ్రీహరి తెలిపారు. వనితా ఫ్యామిలీ కార్డుల ప్రాధాన్యతను వివరిస్తూ రీజియన్ వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం చేయనున్నట్లు చెప్పారు. కేవలం రూ.100ల వనితా కార్డు తీసుకొని తెలుగు వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల ఛార్జీలలో పదిశాతం రాయితీతో టిక్కెట్ పొందవచ్చన్నారు. రూ.100ల వనితా కార్డుతో ఇతర కుటుంబ సభ్యులలో ఒక కార్డు రూ.20ల చొప్పున నలుగురికి యాడ్ ఆన్ వనిత కార్డు తీసుకొని తెలుగు వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల ఛార్జీలో పదిశాతం రాయితీతో కూడిన టిక్కెట్ పొందవచ్చన్నారు. వనితా కార్డునకు రెండేళ్ళు కాల పరిమితి ఉంటుందన్నారు. రూ. లక్ష బీమా సౌకర్యం ఉంటుందన్నారు.

20న ఎస్టీయూ ద్వితీయ కార్యవర్గ సమావేశం

కాకుమాను: రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) గుంటూరు జిల్లా శాఖ ద్వితీయ కార్యవర్గ సమావేశం గుంటూరులోని కొత్తపేట మల్లయ్యలింగం భవన్‌లో ఈనెల 20వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు జరుగుతుంది. ఈ సమావేశానికి జిల్లా శాఖ అధ్యక్షుడు వి.వి.శ్రీనివాసరావు అధ్యక్షత వహిస్తారని జిల్లా ఆర్థిక కార్యదర్శి గేరా మోహన్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు కత్తి నరసింహారెడ్డి, ఎస్టీయూ రాష్ట్ర శాఖ అధ్యక్ష, కార్యదర్శులు షణ్ముర్తి, జోసఫ్‌సుధీర్‌బాబు పాల్గొని ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు, పరిష్కార మార్గాలు పోరాట మార్గాలు గురించి వివరిస్తారని అన్నారు. ఈ సమావేశానికి జిల్లాలోని అన్ని మండల, సెక్టార్ శాఖల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కార్యవర్గసభ్యులు, రాష్ట్ర కౌన్సిలర్లు, నాయకులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు.

జిల్లా అండర్ 14 ఫుట్‌బాల్ జట్టు ఎంపిక



ఫుట్‌బాల్ పోటీలలో తలపడుతున్న విద్యార్థులు

గుంటూరు (క్రీడలు) : జిల్లా ఫుట్‌బాల్ సంఘం ఆధ్వర్యంలో గుంటూరు నల్లపాడులోని లయోలా స్కూల్ క్రీడా మైదానంలో గురువారం అండర్ 14 బాలుర ఫుట్‌బాల్ జట్టును ఎంపిక చేసినట్లు సంఘ కార్యదర్శి జి.చంద్రశేఖర్ తెలిపారు. ఈ ఎంపికలకు దాదాపు 200 మందికి పైగా క్రీడాకారులు జిల్లా నలుమూలల నుంచి హాజరయ్యారు. వారిలో నరసరావుపేట, కొర్రపాడు, సత్తెనపల్లి, మాదల, మునగపాడు లయోలా పబ్లిక్ స్కూల్, లిటిల్ ఫ్లవర్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపికైన వారి వివరాలు

జె.సుధాకర్, శ్యామ్ ప్రసాద్, ఎ.గణేష్, షేక్ ఇర్ఫాన్, పి.విజయసాయి, పవన్, జీవన్‌బాబు, సాయి, బాలాజీ (నరసరావుపేట), డి.మహేష్ (మాదల), వెలాంగిణి రాజు, ఎన్.కార్తీక్ (మునగపాడు), షేక్ అషరప్, జి.సాయితేజ (లిటిల్ ఫ్లవర్), జె.ప్రశాంత్ (సత్తెనపల్లి) జోయల్, చుండంది (లయోలా స్కూల్, నల్లపాడు), ఆర్.లక్ష్మీనారాయణ (కొర్రపాడు) ఎంపికయ్యారు. వీరు ఈనెల 21, 22, 23 తేదీల్లో అనంతపురంలో జరిగే రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ ఎంపికలకు పర్యవేక్షకులుగా బీఆర్ స్టేడియం కోచ్ పాల్, సీనియర్ క్రీడాకారులు కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, వ్యాయామోపాధ్యాయులు సురేష్‌కుమార్, షేక్ కరిముల్లా, సాంబయ్య, షేక్ రియాజ్ వ్యవహరించారు.

రాష్ట్ర అథ్లెటిక్స్ పోటీలు వాయిదా

గుంటూరు (క్రీడలు): కడప జిల్లా ప్రొద్దుటూరులో ఈనెల 19 నుంచి 21వ తేదీ వరకు జరగాల్సిన ఏపీ స్టేట్ జూనియర్ అథ్లెటిక్ పోటీలు భారీ వర్షాల కారణంగా వాయిదా వేసినట్లు పోటీల నిర్వాహక కార్యదర్శి ఎస్.కె.మహబూబ్ బాషా తెలిపారు. జిల్లా అథ్లెటిక్ జట్టుకు ఎంపికైన క్రీడాకారులు ఈ వాయిదాని గుర్తించాలని అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా కార్యదర్శి జి.శేషయ్య తెలిపారు. పోటీలు జరిగే తేదీలు త్వరలో ప్రకటిస్తారని తెలిపారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి

బ్రాయిలర్ బర్డ్	85.00,92.00,102.00
చికెన్ విత్ స్కిన్	164.00
చికెన్ స్కిన్‌లెస్	174.00

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్

రైతు ధర	80.00
రిటైల్ లైవ్	94.00
విత్‌స్కిన్	132.00
స్కిన్‌లెస్	155.00

జిల్లాలో నేటి వాతావరణం

గుంటూరు : జిల్లాలో శుక్రవారం ఉష్ణోగ్రతలు ఈ విధంగా ఉండవచ్చు. గుంటూరులో పగలు అత్యధికంగా 31 డిగ్రీల సెల్సియస్, రాత్రి అత్యల్పంగా 25 డిగ్రీల సెల్సియస్. జిల్లాలో కొన్ని ముఖ్య ప్రాంతాల్లో గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు. జంగమహేశ్వరపురం 31-24, తెనాలి 32-25, మాచర్ల 31-24, బాపట్ల 32-26, నరసరావుపేట 30-25 డిగ్రీల సెల్సియస్ ఉండవచ్చు.

ఆర్టీసీ సమాచారం

గుంటూరు : స్థానిక ఎన్‌టీఆర్ బస్టాండ్ నుంచి శుక్రవారం రాత్రి బయలుదేరు దూర ప్రాంత సర్వీసుల సీట్ల ఖాళీల వివరాలను ఆర్ఎం జ్ఞానంగారి శ్రీహరి తెలిపారు. రిజర్వేషన్ కోసం 9959061597కు సంప్రదించాలని కోరారు. రాత్రి 11.00 - గుంటూరు - కేపీహెచ్‌బీ - గరుడ (ఏసీ) - 41, రాత్రి 10.50 - గుంటూరు - కేపీహెచ్‌బీ - అమరావతి (ఏసీ)- 34, రాత్రి 10.15 - గుంటూరు - కేపీహెచ్‌బీ - ఇంద్ర (ఏసీ) - 31, రాత్రి 9.45 - గుంటూరు - కేపీహెచ్‌బీ - ఇంద్ర (ఏసీ) - 0, రాత్రి 8.30 - గుంటూరు - చెన్నై- సూపర్‌లగ్జరీ - 32 అని ఆర్ఎం తెలిపారు.

సాగర్‌లో 500.30 అడుగుల నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ నీటి మట్టం గురువారం నాటికి 500.30 అడుగులుంది. ఇది 115.38 టీఎంసీలకు సమానం. ఎస్ఎల్‌బీసీ ద్వారా 450 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 671 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నీటిమట్టం 779.50 అడుగులుంది. ఇది 20.19 టీఎంసీలకు సమానం.

సత్రశాల టెయిల్ పాండ్ సమాచారం

రెంటచింతల: సత్రశాలలోని కృష్ణానదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టులో 4.76 టిఎంసీల నీరు నిల్వ వున్నట్లు ప్రాజెక్టు ఎస్ఈ శేషారెడ్డి తెలిపారు. దిగువకు నీటి విడుదలను నిలిపివేశామన్నారు.

పులిచింతలలో 3.54 టీఎంసీల నీటి నిల్వ

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టులో గురువారం 3.54 టీఎంసీల నీటినిల్వ ఉన్నట్లు పులిచింతల ప్రాజెక్టు డీఈఈ రఘునాధ్ తెలిపారు. స్లూయిజ్‌లను మూసివేసి దిగువకృష్ణకు నీటిని నిలిపివేశామన్నారు.

పశ్చిమ డెల్టాకు 3,622 క్యూసెక్కుల నీరు

దుగ్గిరాల : కృష్ణా పశ్చిమ డెల్టాకు విజయవాడ ప్రకాశం బ్యారేజి నుంచి 3622 క్యూసెక్కులనీరు గురువారం విడుదల చేసినట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. బ్యారేజివద్ద ప్రస్తుతం 9.9 అడుగు నీటిమట్టం ఉంది. దుగ్గిరాల సబ్‌డివిజన్ నుంచి హైలెవెల్‌ఛానల్‌కు 140 క్యూసెక్కులనీరు, తూర్పుకాల్వకు 598 క్యూసెక్కులనీరు, పశ్చిమకాల్వకు 354 క్యూసెక్కులనీరు, నిజాంపట్నం కాల్వకు 408 క్యూసెక్కులనీరు, రేపల్లెకాల్వకు 1051 క్యూసెక్కులనీరు, కొమ్మమూరుకాల్వకు 800 క్యూసెక్కులనీరు విడుదల చేశారు.

54,428 టిక్కీల మిర్చి విక్రయం

ఆంధ్రజ్యోతి, గుంటూరు: గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీకి గురువారం 53,676 మిర్చి టిక్కీలను రైతులు విక్రయానికి తీసుకొచ్చినట్లు యార్డు ఉన్నతశ్రేణి ఎం దివాకర్ తెలిపారు. యార్డులో నిల్వవున్న వాటితో కలుపుకొని 54,428 టిక్కీలు విక్రయం జరగగా, ఇంకా 22,148 టిక్కీలు నిల్వ ఉన్నట్లు వెల్లడించారు. యార్డులో గురువారం నాన్ ఏసీ కామన్ వెరైటీ రకం క్వింటాల్ ధర్ కనిష్ఠంగా రూ. 1,500, గరిష్ఠంగా రూ. 8,000, నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ రకం రూ. 2,300, రూ. 11,700, తెల్లకాయలు రూ. 600, రూ. 4,600, ఏసీ కామన్ వెరైటీ రూ. 2,200, రూ. 8,200, ఏసీ స్పెషల్ వెరైటీ రూ. 3,700, రూ. 13,800, ఏసీ తెల్లకాయలు రూ. 2,000, రూ. 3,600 ధర లభించినట్లు తెలిపారు.

592 బస్తాల పసుపు కొనుగోలు

దుగ్గిరాల: స్థానిక పసుపు మార్కెట్ యార్డులో గురువారం ఈ-నామ్‌ద్వారా 592 బస్తాల పసుపును రైతులు వ్యాపారులకు విక్రయించారు. కొమ్ములు క్వింటాల్‌కు కనిష్టధర రూ. 3670, గరిష్టధర రూ. 7000, మోడల్‌ధర రూ. 6789 పలికింది. కాయ క్వింటాల్‌కు కనిష్టధర రూ. 2420, గరిష్టధర రూ. 6800, మోడల్‌ధర రూ. 5768 పలికింది..

రాయపూడి మార్కెట్‌లో నిమ్మ ధరలు

తుళ్ళూరు: రాయపూడి నిమ్మకాయల మార్కెట్‌లో గురువారం జరిగిన లావాదేవీలు ఈ విధంగా ఉన్నాయి. పచ్చికాయ లావు రకం టిక్కీ రూ.700 నుంచి 1000, పండు కాయ, సన్న రకం రూ.400 నుంచి రూ.600 ధరలు పలికాయి.

తిరిగి తెనాలికే..!



- తెనాలి తరలిపోతున్న డీసీసీబీ ఎస్టాబ్లిష్‌మెంట్ విభాగం
- వ్యతిరేకిస్తున్న పాలక వర్గ సభ్యులు

ఆంధ్రజ్యోతి, గుంటూరు: జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (డీసీసీబీ) కీలకమైన ఎస్టాబ్లిష్‌మెంట్ విభాగాన్ని గుంటూరు నుంచి తెనాలి తరలిస్తున్నారు. బ్యాంకులో పాలనాపరమైన అంశాలను పర్యవేక్షించడానికి కీలకంగా ఉన్న ఈ విభాగం ప్రస్తుతం గుంటూరులోని డీసీసీబీ ప్రధాన కార్యాలయం ఎన్టీఆర్ సహకార భవన్‌లో కొనసాగుతోంది. గతంలో తెనాలిలో ఉన్న ఈ విభాగాన్ని రెండేళ్ల క్రితం సీఈవో భానుప్రసాద్ గుంటూరు తరలించారు. తెనాలిలో ఉన్న బ్యాంక్ కార్యాలయం ఖాళీగా ఉంది. దీనిలో ఏపీ సహకార శాఖ, ఆప్‌కాబ్, నాబార్డు ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉద్యోగుల, అధికారుల శిక్షణా సంస్థను ఏర్పాటు చేయాలని అప్పటి సీఈవో ప్రతిపాదించారు. ఆయన బదిలీ తరువాత ఈ అంశాన్ని ఎవరు పట్టించుకోలేదు.

తెనాలి తరలించాలని..

ప్రస్తుతం గుంటూరు ప్రధాన కార్యాలయంలో ఉన్న ఎస్టాబ్లిష్‌మెంట్ విభాగాన్ని తెనాలి తరలించాలని 3-4 నెలల నుంచి ప్రతిపాదనలు వచ్చాయి. వీటిని పాలకవర్గ సభ్యులు తీవ్రంగా వ్యతిరేకిస్తూ వచ్చారు. ఇటీవల ఛైర్మన్ ముమ్మనేని వెంకట సుబ్బయ్య అధ్యక్షతన జరిగిన పాలకవర్గ సమావేశంలో టేబుల్ అజెండాగా ఎస్టాబ్లిష్‌మెంట్ విభాగాన్ని తెనాలి తరలించాలని ప్రతిపాదించినట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు పాలక వర్గ సమావేశం ఆమోదించినట్లు చెబుతున్నారు. ఎస్టాబ్లిష్‌మెంట్ విభాగాన్ని తెనాలి తరలించడాన్ని పాలక వర్గ సభ్యులు వడ్డవల్లి సర్వేశ్వరరావు (గురజాల), పెదకూరపాడు బుజ్జి (తాళ్లూరు), వాసిరెడ్డి జయరామయ్య (తాడికొండ)లు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. పాలక వర్గ సమావేశంలో ఈ అంశం చర్చకు వచ్చిన సందర్భంగా డైరెక్టర్లు పెదకూరపాడు బుజ్జి, వడ్డవల్లి సర్వేశ్వరరావులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అయినా తెనాలి డివిజన్‌కు చెందిన ఛైర్మన్ ముమ్మనేని ఈ తీర్మానాన్ని ఆమోదిస్తున్నట్లు ప్రకటించారని అధికారులు తెలిపారు.

వ్యక్తిగత ప్రయోజనాల కోసమే..

ప్రధానంగా తెనాలి కేంద్రంగా ఎస్టాబ్లిష్‌మెంట్ విభాగాన్ని ఏర్పాటు చేయడం కేవలం ఇద్దరు, ముగ్గురు అధికారుల కోసమేనని పలువురు సొసైటీ అధ్యక్షులు తెలిపారు. ప్రధాన కార్యాలయంలో అన్ని విభాగాలు ఉంటే రైతులకు, సొసైటీ అధ్యక్షులు, బ్యాంక్ ఉద్యోగులు, అధికారులకు సకాలంలో పనులు జరుగుతాయని పలువురు సొసైటీల సిబ్బంది తెలిపారు. గుంటూరులో పని చేస్తున్న ఎస్టాబ్లిష్‌మెంట్ అధికారులు, ఉద్యోగులు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసమే జిల్లాలోని లక్షల మంది రైతుల వ్యవహారాలను పర్యవేక్షించే విభాగాన్ని తెనాలి మారుస్తున్నట్లు కొంతమంది పాలక వర్గ సభ్యులు ఆరోపిస్తున్నారు.

ఇద్దరు, ముగ్గురు ప్రయోజనాల కోసమే...



బ్యాంక్ ప్రధాన కార్యాలయం గుంటూరులో ఉంది. ఒక విభాగాన్ని తెనాలిలో ఏర్పాటు చేయడం కేవలం ఇద్దరు, ముగ్గురు అధికారులు, ఉద్యోగుల కోసమే. దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. ఇప్పటికే ఈ అంశాన్ని ఛైర్మన్, సీఈవో దృష్టికి తీసుకు వెళ్లాం. అన్ని విభాగాలు గుంటూరులో ఉంటేనే సకాలంలో పనులు జరగటం లేదు. ఈ దశలో గుంటూరులో ఉన్న విభాగాన్ని తెనాలి ఎందుకు మార్చాల్సి వచ్చిందని రైతులు అడుగుతుంటే జవాబు చెప్పలేకపోతున్నాం.

- పెదకూరపాడు బుజ్జి, డీసీసీబీ పాలక వర్గ సభ్యుడు

టేబుల్ అజెండాగా పెట్టారు..



డీసీసీబీ పాలకవర్గ సమావేశంలో దీనిని టేబుల్ అజెండాగా చేర్చారు. ఎస్టాబ్లిష్‌మెంట్ విభాగాన్ని తెనాలి తరలించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి, పార్టీ జిల్లా నాయకులు, మంత్రుల దృష్టికి తెస్తాం.

- వాసిరెడ్డి జయరామయ్య, డీసీసీబీ పాలక వర్గ సభ్యుడు

అవినీతికి పాల్పడితే ఉపేక్షించం

- స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పీడీ సుఖజీవన్‌బాబు
- లోక్‌సత్తా ఉద్యమసంస్థ ఫిర్యాదుపై విచారణ

తెనాలి రూరల్: అవినీతికి పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని స్త్రీ, శిశు సంక్షేమశాఖ పీడీ సుఖజీవన్‌బాబు హెచ్చరించారు. అంగన్‌వాడీ కార్యకర్తల నుంచి కట్టెలు, నిత్యావసర వస్తువులు, ఇతర బిల్లుల్లో 10శాతం మామూళ్లు వసూలు చేస్తున్నారంటూ గత నెలలో లోక్‌సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యుడు శరత్‌చంద్ర గ్రీవెన్స్‌లో ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. ఆ మేరకు విచారణ చేపట్టేందుకు గురువారం ఆయన ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలను స్థానిక సీడీపీవో కార్యాలయంలోకి పిలిపించి విచారణ చేపట్టారు. విచారణలో కార్యకర్తల నుంచి వసూళ్లపై సమాచారాన్ని సేకరించినట్లు తెలిసింది. అనంతరం ఫిర్యాదుచేసిన శరత్‌చంద్రను కూడా పిలిపించగా తెనాలిలో మాత్రమే కాదని, రేపల్లె, దుగ్గిరాల, ఈమని, చుండూరు వంటి పలు ప్రాంతాల్లో ఈ విధమైన వసూళ్లు జరుగుతున్నట్లు ఆయన పీడీ దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా పీడీ సుఖజీవన్‌బాబు మాట్లాడుతూ, తెనాలి ప్రాజెక్టు పరిధిలో సమగ్ర విచారణ జరిపించి వారంలోపు నివేదిక సమర్పిస్తామని చెప్పారు. పారదర్శకంగా అందరూ పనిచేయాలని కోరారు. జిల్లాలో ఎక్కడైనా అవినీతికి పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వస్తే సమాచారం ఇవ్వాలని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఫిర్యాదుదారుడు శరత్‌చంద్ర మాట్లాడుతూ, తెనాలి రెవెన్యూడివిజన్ పరిధిలో మామూళ్ల తంతు ఎక్కువగా ఉందని, ఈ ప్రభావం చిన్నారుల ఆహారంపై పడుతుందన్నారు. ఉన్నతాధికారులు దృష్టి సారించి అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. విచారణలో సీడీపీవో శైలజ, పీడీ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ రమాదేవి, ఏసీడీపీవో, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.



విచారణ చేస్తున్న ఐసీడీఎస్ పీడీ సుఖజీవన్‌బాబు

బోరుబావి ఉదంతాలు పునరావృతం కారాదు



- నిర్వహణలో లేని వాటిని 24 గంటల వ్యవధిలో పూడ్చేయాలి
- వదిలేసిన బోరుబావుల సమాచారం అందిస్తే రూ.10 వేల నజరానా
- టెలీకాన్ఫరెన్స్‌లో కలెక్టర్ కోన శశిధర్

ఆంధ్రజ్యోతి - గుంటూరు: వినుకొండ మండలంలోని ఉమ్మడివరం గ్రామంలో జరిగిన బోరుబావి ఉదంతంలో బాలుడు చంద్రశేఖర్ ప్రాణాలను కాపాడటం సంతోషకరమేనని అయితే ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ కోన శశిధర్ ఆదేశించారు. గురువారం ఆయన కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో సంభాషించారు. బోర్లు వేసి నీరు పడకపోవడంతో పూడ్చివేయకుండా వదిలి వేసిన వాటన్నింటిని గుర్తించి 24 గంటల వ్యవధిలో మూసి వేయించాలన్నారు. బోరుబావులు పూడ్చి వేయకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిర్లక్ష్యం వహించే యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. నిరుపయోగంగా ఉండి నిర్లక్ష్యంగా వదిలేసిన బోరుబావుల వివరాలను అధికారులకు తెలిపితే వారికి రూ.10 వేల నగదు బహుమతిని అందజేస్తామన్నారు. ఆ నగదును సంబంధిత యజమాని వద్దనే వసూలు చేయాలన్నారు. బోరుబావుల విషయమై క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం కల్పించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ద్వారా, ప్రభుత్వ పరంగా ఎన్‌టీఆర్ జలసిరి కింద బోర్లు వేసి నీరు పడని వాటిని కూడా పూడ్చి వేయాలన్నారు. మండల స్థాయి అధికారులు రోజువారీగా సమీక్షించి ఎన్ని బావులు గుర్తించారు, వాటిల్లో ఎన్ని పూడ్చి వేశారు, ఇంకా ఎన్ని బోర్లు పూడ్చాలి వంటి వివరాలతో తనకు నివేదికలు పంపించాలన్నారు. సముద్ర, నది తీర ప్రాంతాల్లో బోర్లు వేసిన సందర్భంలో ఉప్పు నీరు పడి నిరుపయోగంగా వదిలి వేసిన వాటి పైనా దృష్టి పెట్టాలని ఆదేశించారు.



ముగిసిన రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు

గుంటూరు(క్రీడలు): జిల్లా టేబుల్ టెన్నిస్ సంఘ ఆధ్వర్యంలో మూడు రోజులుగా గుంటూరు ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు గురువారంతో ముగిశాయి. ఈ పోటీల్లో సీనియర్ విభాగంలో గుంటూరుకు చెందిన ఆచంట జగదీష్ కృష్ణ ప్రథమ స్థానం పొందగా ఎ.ఉమేష్ ద్వితీయ స్థానంలో నిలిచారు. మహిళల విభాగంలో సైలు నూర్‌బాషా ప్రథమ, కాజోల్(విజయవాడ) ద్వితీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు రాష్ట్ర టేబుల్ టెన్నిస్ సంఘ కార్యదర్శి ఎస్‌ఎం సుల్తాన్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నడింపల్లి గురుదత్తు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ ఎన్నికల ప్రచారానికి మంత్రి ప్రత్తిపాటి

ఆంధ్రజ్యోతి - గుంటూరు: కాకినాడ మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలు కొద్ది రోజుల్లో జరగనున్న నేపథ్యంలో అక్కడ ఎన్నికల ప్రచారాన్ని విస్తృతం చేయాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావుని ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు శుక్రవారం నుంచి కాకినాడలో ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు మంత్రి ప్రత్తిపాటి వెళ్లనున్నట్లు ఆయన కార్యాలయ వర్గాలు తెలిపాయి. పశ్చిమ గోదావరి జిల్లాకు ఇన్‌చార్జ్ మంత్రిగా పుల్లారావు వ్యవహరిస్తున్నారు. అయితే తూర్పు గోదావరి జిల్లాలోనూ ఆయనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. దాంతో సీఎం చంద్రబాబు మంత్రి ప్రత్తిపాటికి కాకినాడ ఎన్నికల బాధ్యతలు అప్పగించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపునకు అమలు చేయాల్సిన వ్యూహాల విషయంలో పుల్లారావుకు మంచి అనుభవం ఉన్నది. 2014లో జరిగిన పంచాయతీ, మండల పరిషత్తు, జిల్లాపరిషత్తు, మునిసిపల్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆయన గుంటూరు జిల్లాలో విజయపథంలో నిలిపారు. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీ గెలుపునకు ఆయన అనుభవం కచ్చితంగా దోహదపడుతుందని పార్టీ నాయకులు చెబుతున్నారు.

నేటి నుంచి డివిజన్ స్థాయి సమావేశాలు

గుంటూరు(విద్య): నేటి నుంచి విద్యాశాఖ ఆధ్వర్యంలో డివిజన్ స్థాయి సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి డిఇవో ఎన్ రఘుకుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నేడు నర్సరావుపేట ఎస్‌ఎస్‌ఎన్ కాలలేజి,సత్తెనపల్లిలోని సరస్వతి శిశుమందిర్‌లో, 19న బాపట్ల, తెనాలి డివిజన్‌కు సంబంధించి తెనాలిలోని మున్సిపల్ అడిటోరియంలో, గుంటూరులోని పరీక్షా భవన్‌లో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఎల్‌ఎల్‌బీ పరీక్ష ఫలితాలు విడుదల

ఏఎన్‌యూ: వర్సిటీ పరిధిలో ఈ ఏడాది ఏప్రిల్‌లో జరిగిన ఎల్‌ఎల్‌బీ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి షేక్ రెహమాన్ తెలిపారు. ఎల్‌ఎల్‌బి 2/3, 4/5 సంవత్సరాల నాల్గవ సెమిస్టర్, 8వ సెమిస్టర్ పరీక్షలకు 672 మంది హాజరుకాగా 374 మంది, 2/5 సం వత్సరంలో 4వ సెమిస్టర్‌లో 178 మందికి 92 మంది ఉత్తీర్ణత సాధించార న్నారు. రీవాల్యూయేషన్‌కు దరఖాస్తులను 28 లోగా ప్రతి పేపరు కు రూ.865 చొప్పు ఫీజు చెల్లించాలన్నారు.ఫలితాలను వర్సిటీ వెబ్‌సైట్ నుండి పొందవచ్చన్నారు.

జిల్లా సాఫ్ట్‌బాల్ జట్ల ఎంపిక

గుంటూరు (క్రీడలు): జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జొన్నలగడ్డ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో గురువారం జరిగిన జిల్లా సాఫ్ట్‌బాల్ సబ్ జూనియర్ జట్ల ఎంపికలు జరిగినట్లు కార్యదర్శి పి.నరసింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రూరల్ సీఐ శ్రీనివాసరావు, సర్పంచ్ ఆళ్ళ బుచ్చిరెడ్డిలు హాజరయ్యారు. జిల్లా నలుమూలల నుంచి దాదాపు 300కు పైగా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారని ఆయన తెలిపారు. ఎంపికైన వారి వివరాలను నరసింహారెడ్డి వెల్లడించారు. వీరు సెప్టెంబరు 1వ తేదీ నుంచి 3వ తేదీ వరకు ఒంగోలులో జరిగే రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ చాంపియన్‌షిప్‌లో పాల్గొంటారని ఆయన వివరించారు.

జట్టుకు ఎంపికైన వారి వివరాలు

బాలుర విభాగంలో: ఎం.ప్రేమ్‌కుమార్, ఎన్.యశ్వంత్, ఎన్.గోపి, షేక్ ఖాజా హబీబ్, కె.ప్రవీణ్‌కుమార్, టి.హేమంత్, రాంబాబు, ఎం.కిరణ్, ఎం.తరుణ్, డి.గోవర్ధన్, బి.మణికంఠారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, మణికాంత్‌కుమార్, నాగుర్‌వలి, క్రాంతికుమార్, బి.రాజేష్, షేక్ బాజి, బి.వేణుగోపాలరెడ్డిలు ఎంపికయ్యారు.

బాలికల విభాగంలో: వై.మౌనిక, కె.తేజశ్రీ, నాగపూజిత, డి.నందిని, జాహ్నవి, ప్రియాంక, షేక్ నజీమా, కల్యాణి, కోటేశ్వరమ్మ, ఎం.కీర్తి, ఎన్.భ్రమరేశ్వరి, పి.చైతన్య, టి.నందిని, టి.ఝాన్సీ, చంద్రిక, ఎస్.స్నేహ, వర్షిత, ఎన్.సింధూలు ఎంపికయ్యారు.

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ బాల సుబ్రహ్మణ్యం

గుంటూరు(విద్య): రాష్ట్రంలోని మున్సిపల్ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యంతో పాటు తెలుగు మాధ్యమాన్ని సమాంతరంగా ప్రవేశ పెట్టాలని ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఆర్గనైజేషన్ (ఫ్యాప్టో) ఆధ్వ ర్యంలో గురువారం మున్సిపల్ డైరెక్టరేట్ ఆఫ్ అడ్మి నిస్ట్రేషన్ (డిఎంఎ) కార్యాలయం వద్ద ధర్నా చేశారు. గుంటూరు నగర సమీపంలోని ఇన్నర్ రింగు రోడ్డు వద్ద ఉన్న రాష్ట్ర కార్యాలయ వద్ద జరిగిన ధర్నాలో ఎమ్మెల్సీలు కత్తి నరసింహారెడ్డి, బాల సుబ్రహ్మణ్యం, బొడ్డు నాగేశ్వరరావు, యూటీఎఫ్, ఎస్టీయు రాష్ట్ర నాయకులు బాబురెడ్డి, సిహెచ్ జోసఫ్‌సుధీర్‌బాబు పాల్గొన్నారు. కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ జివో నెం 82 ప్రకారం 872 పండిట్, పీఈటీ పోస్టులు అప్‌గ్రేడ్ చేసినప్పటికీ డీఎంఎ ఉత్తర్వులు లేని కారణంగా నాలుగు నెలలుగా పదోన్నతులు అమలు కావడం లేదన్నారు. మున్సిపల్ స్కూల్స్‌లో రూపొంధించిన సర్వీస్ రూల్స్ అసంబద్ధంగా ఉన్నాయని, వెంటనే సవరించాలని యూటీఎఫ్ నాయకులు ఫ్యాప్టో చైర్మన్ పి బాబురెడ్డి డిమాండ్ చేశారు. ఉన్నత పాఠశాలల్లో పనిచేసే ప్రధానోపాధ్యాయులకు గెజిటెడ్ హోదా కల్పించాలని, ఉప విద్యాశాఖాధికారులను, ఎంఈవోలను నియించాలని ఫ్యాప్టో కో చైర్మన్ జోసఫ్ సుధీర్‌బాబు డిమాండ్ చేశారు. మున్సిపల్ టీచర్లకు పిఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు. అనంతరం డిఎం డైరెక్టర్ కన్నబాబుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు పాండురంగ వరప్రసాద్, పి కృష్ణయ్య, శౌరిరాయులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అండర్ 16 ఇంటర్ జోనల్ క్రికెట్ పోటీలు

గుంటూరు (క్రీడలు): మెన్ అండ్ ఉమెన్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పేరేచర్ల ఏసీఏ నరేంద్రనాథ్ క్రికెట్ స్టేడియంలో కొనసాగుతున్న ఏసీఏ అండర్ 16 క్రికెట్ పోటీల్లో భాగంగా గురువారం శ్రీకాకుళం, కర్నూలు జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో శ్రీకాకుళం టాస్ గెలిచి మొదటి బ్యాటింగ్ చేసింది. మొదటి ఇన్నింగ్స్‌లో 44.4 ఓవర్లలో 108 పరుగులకు ఆలౌట్ అయ్యారు. శ్రీకాకుళం జట్టులో టి.విజయ్ 92 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచారు. కర్నూలు మొదటి ఇన్నింగ్స్‌లో 135.1 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 360 పరుగులు చేశాడు.

జట్టులో ఎం.మహేంద్ర యాదవ్ 171 పరుగులు, ఎ.మదన్‌బాబు 68 పరుగులు చేశారు. శ్రీకాకుళం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించి 101.3 ఓవర్లలో 264 పరుగులకు ఆలౌట్ అయ్యారు. జట్టులో సునీల్‌శంకర్ 115 పరుగులు చేశాడు.

ఎమ్మెల్యే జీవీ తనయుడి వివాహ రిసెప్షన్‌కు ఏర్పాట్లు పూర్తి

హాజరుకానున్న సీఎం ● హెలిప్యాడ్ స్థలం, బందోబస్తును పరిశీలించిన రూరల్ ఎస్పీ అప్పలనాయుడు

వినుకొండ : జిల్లా టీడీపీ అధ్య క్షులు, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కుమారుడి వివాహ రిసెప్షన్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. రిసెప్షన్‌కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రానుండటంతో హెలిప్యాడ్ పనులు, బందోబస్తు పనులను రూరల్ ఎస్పీ వెంకట అప్పలనాయుడు, ఎమ్మె ల్యే జీవీ ఆంజనేయులు, శివశక్తి గ్రూప్ ఆఫ్ కం పెనీస్ ఎండీ నందిగాం శ్రీనివాసరావులు దగ్గరుండి పర్యవేక్షించారు. సీఎం చంద్రబాబునాయుడు కొరకు మండలంలోని విఠంరాజుపల్లి సమీపంలోని హెలిప్యాడ్‌ను నిర్మించారు. విఠంరాజుపల్లి వద్ద నుంచి రోడ్డు మార్గంలో లయోలా స్కూల్ ప్రాంగణానికి చేరుకొని రిసెప్షన్ వేడుకల్లో పాల్గొనున్నారు. రిసెప్షన్ సందర్భంగా వర్షం పడినా ఎటువంటి ఆటంకం తలెత్తకుండా షెడ్‌లను ఏర్పాటు చేశారు. సుమారు 70 వేలమందికి భోజన ఏర్పాట్లను చేస్తున్నారు.





భద్రతాఏర్పాట్లను పరిశీలిస్తున్న రూరల్ ఎస్పీ అప్పలనాయుడు, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, సిద్ధం చేస్తున్న మండపం

22న ఆలయ భూముల కౌలు వేలం

జాలాది (యడ్లపాడు) : మండలంలోని జాలాదిలో ఉన్న మూడు ఆలయాలకు చెందిన భూముల కౌలు వేలంను ఈ నెల 22న నిర్వహించనున్నట్లు ఈవో సాయిబాబు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉన్న శ్రీవేణుగోపాలస్వామి ఆలయానికి చెందిన 11 ఎకరాల 14 సెంట్ల భూములకు, శ్రీచెన్నమల్లేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన 10ఎకరాల 35 సెంట్లకు, శ్రీఆంజనేయస్వామి దేవస్థానానికి చెందిన ఎకరం కౌలు వేలం నిర్వహిస్తున్నామన్నారు. ఆయా దేవస్థానముల ఆవరణలో ఉదయం 10 గంటలకు వేలం నిర్వహిస్తామని ఈవో తెలిపారు. కౌలు హక్కుల వేలం ఒక సంవత్సరానికి (2017-18) మాత్రమే నిర్వహిస్తున్నామని, వేలంలో పాల్గొనదలచిన రైతులు ఐదు వేల రూపాయల ధరావత్తును చెల్లించి పాల్గొనవచ్చన్నారు.

ఆఫీసర్స్ వాయిస్

బోరుబావులు మూసివేయకపోతే కఠిన చర్యలు

మేడూరి శిరీష, తహసీల్దార్



నాదెండ్ల : మండలంలో నిరుపయోగంగా ఉన్న బోరుబావులను శుక్రవారం మధ్యాహ్నంలోగా మూసివేయాలి. ఈ విషయమై ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులతో సమావేశం నిర్వహించి బోరుబావులను గుర్తించాలని ఆదేశించాం. వినుకొండ ప్రాంతంలో జరిగిన ఘటన పునరావృతం కాకుండా ఉండాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. నిరుపయోగంగా ఉన్న వ్యవసాయ బోరుబావులు, తాగునీటి బోర్లు మూసివేయకపోతే సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటాం.

ముఖ్యమైన ఫోన్ నంబర్లు

నాదెండ్ల మండలం

తహసీల్దార్	:	9949096532
నాదెండ్ల ఎస్ఐ	:	9440900881
పోలీస్‌స్టేషన్	:	08647-274333
ఎంపీడీవో	:	7032983503
ఎంఈవో	:	9949510729
ఐసీడీఎస్ సీడీపీవో	:	9491051609
ఏఈ, విద్యుత్ శాఖ	:	9440812331
ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్	:	9100121478

సైకిళ్లకు రక్షణ కరువు..!

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసుతుల లేమితో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొద్దిపాటి నిధులతో నిర్మితమయ్యే సైకిల్ షెడ్ల ఏర్పాటుపై నాయకులు, అధికారులు దృష్టి పెట్టకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పార్కింగ్‌కు చెట్లు, పరికరాలు, ఆటస్థలాలే దిక్కవుతున్నాయని విద్యార్థులు వాపోతున్నారు.



శారదా హైస్కూల్లో ఆరు బయట ఉంచిన సైకిళ్లు

చిలకలూరిపేట అర్బన్ : ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు పెద్దపీట వేశామని గొప్పలు చెప్పుకునే పాలకులు చిన్నపాటి సమస్యలను కూడా పరిష్కరించకపోవడం వారి పనితీరుకు అద్దం పడుతోంది. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు సుదూర ప్రాంతాల నుంచి విద్యార్థులు సైకిళ్లపై వస్తుంటారు. ఇటీవల ప్రభుత్వం కూడా బడి కొస్తా కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉచితంగా సైకిళ్ల పంపిణీ చేసింది. అయితే పాఠశాలల్లో వాటిని జాగ్రత్తగా పెట్టుకునేందుకు సైకిల్ షెడ్లను ఏర్పాటు చేయకపోవడంతో ఎండకు ఎండి, వానకు తడిసి అవి మరమ్మతులకు వస్తున్నాయి.

తల్లిదండ్రుల ఆందోళన..

చిలకలూరిపేట నియోజవర్గం పరిధిలోని మూడు మండలాల్లో 35కు పైగా ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. అందులో 8 వేల మందికి పైగా విద్యార్థులు ఉన్నారు. వీరిలో దాదాపు 3వేల మందికి పైగా విద్యార్థులు ఐదారు కిలోమీటర్ల దూరం నుంచి బడికి వస్తుంటారు. అయితే ఉదయం నుంచి సాయంత్రం వరకు సైకిళ్లకు రక్షణగా షెడ్లు లేకపోవడంతో గత్యంతరం లేక పాఠశాల ఆటస్థలం, పరిసరాల్లోను, చెట్ల కిందనే పెడుతున్నారు. సాయంత్రం ఇంటికి వెళ్లే సమయానికి సైకిళ్ల పంక్చర్ కావడం, మరమ్మతుకు గురికావడం జరుగుతోందని విద్యార్థులు వాపోతున్నారు. విద్యార్థులు ఇళ్లకు చేరడానికి ఆలస్యమవుతోందని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. పాలకులు, అధికారులు స్పందించడం లేదని, దాతలైనా స్పందించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

షెడ్లు ఏర్పాటు చేయాలి

పాఠశాలలో సైకిళ్లకు షెడ్లు లేకపోవడం ఇబ్బందికరంగా ఉంది. సైకిళ్లు చెట్ల కింద పెట్టుకోవాల్సి వస్తోంది. ఎండలో ఉండటంతో ఒక్కోసారి పంక్చర్లు అవుతున్నాయి. సాయం త్రం ఇంటికి వెళ్లే సమయంలో ఇబ్బందులు పడుతున్నాం. సైకిళ్లు పెట్టుకోవడానికి అధికారులు షెడ్లు ఏర్పాటు చేయాలి.

- షేక్ భాషా, పదో తరగతి విద్యార్థి

రేపు మండల పరిషత్ కార్యాలయంలో రుణమేళా

● ఎంపీడీవో సీహెచ్ సువార్త



యడ్లపాడు : ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కాపు కార్పొరేషన్‌ల ఆధ్వర్యంలో జరిగే రుణమేళా కార్యక్రమం శనివారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సీహెచ్ సువార్త తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ ఉదయం 10 గంటల నుంచి మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఈ రుణమేళా కార్యక్రమం జరుగుతుందన్నారు. ఆయా కార్పొరేషన్ ప్రతినిధులు, స్థానిక బ్యాంకు అధికారులు హాజరవుతారన్నారు. గతంలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నవారు మాత్రమే రుణమేళాకు హాజరు కావాలన్నారు. రుణమేళాకు హాజరయ్యే అభ్యర్థులు అర్హతలకు సంబంధించి ఒరిజనల్ ధ్రువీకరణపత్రాలు తీసుకురావాలన్నారు.

104 సమాచారం

చంద్రన్న సంచార వైద్యబృందం శుక్రవారం ఉదయం కావూరు పీహెచ్‌సీ పరిధిలోని పాతరాజాపేట, కొత్తరాజాపేట, మధ్యాహ్నం గోపాలంవారిపాలెం, పోతవరం గ్రామాల్లో సేవలు అందిస్తుంది.

సదావర్తి అన్నదాన సత్రం సేవలు అభినందనీయం



సొలస జడ్పీ హెచ్‌స్కూల్ హెచ్ఎం శ్రీనివాసరావుకు కుట్టుమిషన్ అందజేస్తున్న ఉషారాణి

సొలస (యడ్లపాడు) : విద్య, ఆరోగ్య రంగాల్లో సదావర్తి అన్నదాన సత్రం అందిస్తున్న సేవలు అభినందనీయమని సొలస జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఇటీవల కంటి శస్త్ర చికిత్సలు చేయించుకున్న 50 మందికి కళ్లజోళ్లను, పాఠశాలకు ఆరు వేల రూపాయల విలువైన కుట్టుమిషన్‌ను అన్నదాన సత్రం సత్రం ట్రస్టీ గుర్రం ఉషారాణి అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ప్రతి ఏడాది నోట్‌పుస్తకాలను అందజేస్తూ విద్యాభివృద్ధికి సహకారం అందిస్తున్నారన్నారు. అంతేకాకుండా ప్రతి ఏటా నేత్ర వైద్య శిబిరాలను నిర్వహించి వందలాదిమందికి ఉచితంగా ఆపరేషన్‌లు చేయించడంతోపాటు కళ్లజోళ్లను పంపిణీ చేయడం హర్షణీయమన్నారు. అన్నదాన సత్రం ట్రస్టీ గుర్రం ఉషారాణి మాట్లాడుతూ తమ భవిష్యత్‌లో సత్రం తరపున మరిన్ని సేవాకార్యక్రమాలను చేపట్టనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ట్రస్ట్ కో-ఆర్డినేటర్ సుబ్బారావు, ఉపాధ్యాయులు రోశియ్య, పద్మజ పాల్గొన్నారు.

వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్‌పుస్తకాల పంపిణీ

కారుచోల(యడ్లపాడు) : వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. మండలంలోని కారుచోలలోని ఎల్ఈ, హెచ్ఈ, ఉర్దూ పాఠశాలల్లో చదువుతున్న సుమారు 300 మంది విద్యార్థులకు వీటిని అందజేశారు. పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆరోగ్య వైద్యసేవలు మరియు మౌలికవసతుల అభివృద్ధి సంస్థ రాష్ట్ర చైర్మన్ ఆర్ లక్ష్మీపతి మాట్లాడుతూ బాల్యం నుంచే నైతిక విలువలు, క్రమశిక్షణను పెంపొందించుకోవాలన్నారు. దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లో ఉందని, వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు. ఎంపీయూపీ పాఠశాల హెచ్ఎం సంపత్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు వి.అంజి రాజు, బీజేపీ నాయకులు పి.పూర్ణచంద్రరావు, ఇస్కేపల్లి కృష్ణంరాజు, పాఠశాల ఏఎంసీ వైస్ చైర్మన్ సుజాత, హెచ్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

కృష్ణమహల్	నిన్నుకోరి
విజయభాస్కర్	నేనేరాజు నేనే మంత్రి
కేఆర్ మినీ	గౌతమ్‌నంద
భాస్కర్	లై
మంగాడీలక్స్	జయ జానకీ నాయక
శ్రీనివాసా	కాటమరాయుడు
విజయలక్ష్మి	రెడ్‌లైట్
విశ్వనాథ్	ఇదేం దెయ్యం
రామకృష్ణ	జయ జానకీ నాయక
కళామందిర్	నక్షత్రం
వెంకటేశ్వర	దండుపాళ్యం-2
సిటి సెంటర్‌స్క్రీన్-1	ఫిదా
సిటి సెంటర్‌స్క్రీన్-2	దర్శకుడు

యడ్లపాడులో..

జయలక్ష్మి మూవీల్యాండ్ నేనేరాజు నేనేమంత్రి/లై

చిలకలూరిపేట కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమోటా - రూ.54, వంకాయ- రూ.32, బెండకాయలు- రూ.20, పచ్చిమిర్చి- రూ.30, కాకరకాయలు - రూ.32, బీరకాయలు - రూ.16, దొండకాయలు - రూ.24, గోరుచిక్కుళ్లు -రూ.28, పెద్దచిక్కుళ్లు -రూ.40, దోసకాయలు -రూ.24, పొట్లకాయ- 1రూ.10, సొరకాయ -1రూ. 10, మునగకాయ- 1రూ. 5, అరటి- 1రూ.8, బంగాళదుంప- రూ.18, క్యారెట్- రూ.70, క్యాబేజి- రూ.20, క్యాలీఫ్లవర్- రూ.38, బీట్‌రూట్- రూ.40, చేమదుంప -రూ.36, ఉల్లిపాయలు - రూ.33

షిర్డి సాయిబాబా పునరుత్థాన దినోత్సవం



బాబా విగ్రహం వద్ద కొవ్వొత్తులు వెలిగిస్తున్న భక్తులు

చిలకలూరిపేట : సుబ్బయ్యతోటలోని దత్తసాయి అన్నదాన సమాజం ఆవరణలో గురువారం షిర్డి సాయిబాబా పునరుద్ధాన దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా బాబా విగ్రహం వద్ద భక్తులు కొవ్వొత్తులు వెలిగించి బాబా జీవిత చరిత్ర పారాయణం చేశారు. 1886 ఆగస్టు 13న బాబా మూడు రోజులపాటు దేహాన్ని విడిచిపెట్టారని, బాబా మరణించారని అందరూ భావిస్తారని తిరిగి ఆగస్టు 17న శరీరంలో బాబా ఆత్మ కలవడంతో కదలిక ఏర్పడుతుందని ఆ రోజు నుంచి బాబా పునరుద్ధాన దినోత్స వం చేస్తున్నామని అన్నదాన సమాజం అధ్యక్షుడు పూసపాటి బాలాజి పేర్కొన్నారు. కార్యక్రమంలో వాసవి కన్యకాసేవాసమితి సెక్రటరీ ఉప్పు టూరి ప్రభాకరరావు, తాడువాయి హనుమంతరావు, పూసపాటి శ్రీనివాసరావు, జగదీష్‌రెడ్డి, కె.సతీష్ పాల్గొన్నారు.

కాపులను బీసీల్లో చేర్చడం సబబు కాదు : నిడమానూరు

చిలకలూరిపేట : కాపు సామాజిక వర్గాన్ని బీసీలో చేర్చడం సబబుకాదని నియోజకవర్గ బీసీ సంక్షేమసంఘం అధ్యక్షుడు నిడమానూరు సాంబశివరావు పేర్కొన్నారు. గురువారం స్థానిక బీసీ సంక్షేమసంఘం కార్యాలయంలో గురువారం బీసీ నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ బలమైన కాపు సామాజిక వర్గాన్ని బీసీల్లో చేర్చడం వల్ల ఇప్పటి వరకు బీసీలుగా కొనసాగుతున్న అన్ని కులాల వారికి భవిష్యత్తులో అన్నిరకాలుగా ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో 138 బీసీ కులాలు ఉన్నాయన్నారు. గతంలో ముస్లిం, మైనార్టీలను బీసీల్లో చేర్చడం వల్ల వారు అన్ని రంగాల్లో 4 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నందున 25 ఏళ్లకు ఒకసారి రిజర్వేషన్‌ల ద్వారా వచ్చే జడ్పీ చైర్మన్ పదవిని ముస్లిం, మైనార్టీలు కైవసం చేసుకున్నారని అభిప్రాయపడ్డారన్నారు. టీడీపీకి అన్నిరకాలుగా వెన్నుదన్నుగా నిలుస్తోంది బీసీలేనన్నారు. కాపులను బీసీల్లో చేరిస్తే బీసీలు పార్టీకి దూరమవుతారన్నారు. సమావేశంలో బీసీ నాయకులు ఉప్పాల భాస్కరరావు, పొన్నూరు కోటయ్య, దామర్ల మనోహర్, పల్లపు శివయ్య, మారుబోయిన శ్రీనివాసరావు, షేక్ సింగరయ్య తదితరులు పాల్గొన్నారు.

15 సంవత్సరాల లోపు పిల్లలకు ఎంఆర్ టీకా తప్పనిసరి

నాదెండ్ల : 9 నెలల నుంచి 15 ఏళ్ల లోపు వయసు ఉన్న చిన్నారులందరికీ ఎంఆర్ టీకా తప్పనిసరిగా వేయించాలని పీహెచ్‌సీ సూపర్ వైజర్ అజీజ్ పేర్కొన్నారు. మండలంలోని గణపవరం శివస్వాతి టెక్స్‌టైల్స్‌లో గురువారం ఎంఆర్ టీకాల కార్యక్రమం జరిగింది. అజీజ్ మాట్లాడుతూ ఈ నెల 28 వరకు టీకాల కార్యక్రమం కొనసాగుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు టీకాలు వేయించాలని సూచించారు. ఈ సందర్భంగా 49 మంది చిన్నారులకు టీకాలు వేశారు. కార్యక్రమంలో శివలీల, ప్రభావతి, శ్యామల, సీతామహాలక్ష్మి పాల్గొన్నారు.

ఎన్‌సీసీతో దేశసేవకు అవకాశం



ఎన్‌సీసీ క్యాడెట్‌ల ఎంపిక చేస్తున్న ఎన్‌సీసీ అధికారులు

చిలకలూరిపేట : విద్యార్థులకు ఎన్‌సీసీ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొని దేశసేవ చేయడానికి అవకాశం ఏర్పడుతుందని భారతరత్న ఇందిరాగాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు ఎండీ సల్మా అన్నారు. గురువారం పాఠశాలలో ఎన్‌సీసీ క్యాడెట్‌ల ఎంపిక జరిగింది. ఈ సందర్భంగా సల్మా మాట్లాడుతూ ఆసక్తి ఉన్న విద్యార్థులందరూ తప్పనిసరిగా ఎన్‌సీసీలో చేరాలన్నారు. ఎన్‌సీసీతో క్రమశిక్షణ, దేహదారుఢ్యం అలవరుతుందన్నారు. కార్యక్రమంలో 25 ఆంధ్రా బెటాలియన్ అధికారులు కమల్‌సింగ్, వెంకటేశ్వర్లు, అసోసియేట్ ఎన్‌సీసీ ఆఫీసర్ శామ్యూల్, కో ఆర్డినేటర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వంకాయలపాడులో ఎవెన్యూ ప్లాంటేషన్

యడ్లపాడు : ఎవె న్యూ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని వంకాయలపాడులో రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని జడ్పీటీసీ సాయిబాబు, టీడీపీ నా యకులు సుభాని, నాగూర్‌వలి, ఆదలు గురువారం ప్రారంభించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి అందరూ సహకరించాలన్నారు. వెలుగు ఏపీఎం నాగేశ్వరరావు మాట్లాడుతూ మండలంలోని 18 గ్రామపంచాయతీల పరిధిలో ప్రతి గ్రామంలో కిలోమీటరు పరిధిలో 400 మొక్కలను నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.



మొక్క నాటుతున్న జడ్పీటీసీ సాయిబాబు, టీడీపీ నాయకులు

భవిత పాఠశాలకు ఆర్థికసాయం



చిలకలూరిపేట : ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో స్థానిక భవిత మూగ, చెవిటి, మానసిక వికలాంగుల పాఠశాలకు మరమ్మతుల నిమిత్తం గురువారం రూ.20వేల ఆర్థికసాయం అందించారు. డాక్టర్ లావు సతీష్, డాక్టర్ లావు అరుణల కుమార్తె నిఖిల జన్మదినం సందర్భంగా రూ.10 వేలు, చెన్నుపాటి వెంకటేశ్వరరావు, లలితమ్మలు మరో రూ.10 వేలు అందించారు. ఈ సందర్భంగా పిల్లలకు పుస్తకాలు, పెన్నులు, మిఠాయిలు పంచి పెట్టారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు వలేటి శోభారాణి, సభ్యులు దండా రమాదేవి, లావు అరుణ, జి.సరోజిని, చెన్నుపాటి లలితమ్మ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు వంట సామగ్రి అందజేత

వంకాయలపాడు (యడ్లపాడు) : మండలంలోని వంకాయలపాడు గ్రామపంచాయతీ పరిధిలోని 7 అంగన్‌వాడీ కేంద్రాలకు రూ.35 వేల విలువైన వంటసామగ్రిని అందజేశారు. గురువారం పంచాయతీ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో సర్పంచి విప్పర్ల సుమ, టీడీపీ నాయకులు షేక్ సుభాని, ఆదలు అంగన్‌వాడీ కార్యకర్తలకు సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు ఆదర్శవంతంగా సేవలు అందించేందుకు కృషిచేయాలన్నారు. పంచాయతీవారు అందించిన సామగ్రిని సద్వినియో గం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది డి ఆదినారాయణ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

డయల్ యువర్ చైర్‌పర్సన్‌కి నామమాత్రపు స్పందన

చిలకలూరిపేట టౌన్ : మున్సిపల్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన డయల్ యువర్ చైర్‌పర్సన్ కార్యక్రమానికి నామమాత్రపు స్పందన లభించింది. ముగ్గురు వ్యక్తులు ఫోన్ చేసి సమస్యలను చైర్‌పర్సన్‌కు వివరించారు. ఇనుపకొట్ల ప్రాంతంలోని శాంతి హోటల్ బజారులో కాల్వల్లో పూడిక తీయడంలేదని, వీధి దీపాలు సక్రమంగా వెలగట్లేదని రజాక్, 4వ వార్డునెహ్రూ నగర్ చర్చి ఎదురు పందుల సమస్య ఎక్కువగా ఉన్నదని ఫిర్యాదులు వచ్చాయి. ఆయా సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని చైర్‌పర్సన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గతంలో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధించి ఆమె ఆరా తీశారు. ఫిర్యాదిదారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్య పరిష్కారం అయినదీ లేనిదీ తెలుసుకున్నారు. పలువురు ప్రజలు సమస్య పరిష్కారమైనదని బదులివ్వగా మరికొంతమంది సమస్య అపరిష్కృతంగా ఉండిపోయిందన్నారు. స్పందించిన చైర్‌పర్సన్ ప్రతి వారం వచ్చే ఫిర్యాదుల సమస్యలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. తాను కూడా ఆకస్మిక పర్యటనలు చేస్తానని సమస్య పరిష్కారం కాకుంటే చర్యలు తీసుకుంటానన్నారు. కమిషనర్ నామా కనకారావు, టీపీఎస్ రవికుమార్, డీఈ శ్రీనివాసరెడ్డి, మేనేజర్ అమర్‌నాథ్, ఆర్వో ఫణికుమార్, ఏఈలు శ్రీనివాసరావు, రహీమ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఏ రామచంద్రరావు, రమణారావు తదితరులు పాల్గొన్నారు.



చైర్‌పర్సన్ చెంచుకుమారి

నిరుపయోగమైన బోరుబావులను మూసివేయకపోతే చర్యలు

తహసీల్దార్ చిన వెంకయ్య

చిలకలూరిపేట అర్బన్ : మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో నిరుపయోగమైన బోరుబావులను గుర్తించి వాటిని వెంటనే మూసివేయించాలని తహసీల్దార్ చిన వెంకయ్య వీఆర్వోలను ఆదేశించారు. గురువారం రెవెన్యూ కార్యాలయంలో ఆయన వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో గుర్తించిన నిరుపయోగ బోరుబావులను సంబంధిత వ్యక్తి ద్వారా పూర్తిస్థాయిలో మట్టితో కప్పివేయించాలన్నారు. అలా చేయని వ్యక్తులపై క్రిమినల్ కేసుల నమోదుకు కూడా వెనుకాడబోమన్నారు. రైతు సేవలో రెవెన్యూ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, భూముల రికార్డుల నమోదు, సమస్యలను సత్వరం పరిష్కరించేలా చూడాలన్నారు. బోరుబావిలో నుంచి బాలుడిని సురక్షితంగా బయటకు తీసేందుకు కలెక్టర్ శశిధర్, రూరల్ ఎస్పీ అప్పలనాయుడు చూపిన చొరవ జిల్లా రెవెన్యూ అసోసియేషన్ తరపున అభినందనలు తెలుపుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఉప తహసీల్దార్లు సురేష్‌కుమార్, చంద్రారెడ్డి, ఆర్ఐ వెంకటేశ్వర్లు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో వీఆర్వోలకు సూచనలు ఇస్తున్న తహసీల్దార్ చినవెంకయ్య

చిలకలూరిపేట టౌన్ : నిరుపయోగంగా ఉన్న బోరుబావులను మూసివేయాలని ఎంపీడీవో వి.వసంతలక్ష్మి హెచ్చరించారు. మండలంలోని గోపాలంవారిపాలెంలో శుక్రవారం వసంతలక్ష్మి పర్యటించారు. ఎంపీడీవో వెంట ఉపాధిహామీ ఏపీవో విజయకుమారి ఉన్నారు.

త్రికూట గార్డెన్స్ బ్రోచర్ ఆవిష్కరణ

కట్టుబడివారిపాలెం (చిలకలూరిపేట టౌన్) : కోటప్పకొండ కొండ సమీపంలో మండల పరిధిలోని కట్టుబడివారిపాలెం యూటీ జంక్షన్ సమీపంలో త్రికూట గార్డెన్స్‌కు సంబంధించిన బ్రోచర్‌ను వ్యవసాయ మార్కెట్‌యార్డు చైర్మన్ విడదల లక్ష్మీనారాయణ గురువారం ఆవిష్కరించారు. ప్రముఖ పుణ్యక్షేత్రం కోటప్పకొండ, జేఎన్‌టీయూ, అమరావతి ఎక్స్‌ప్రెస్‌హైవేకు సమీపంలో ఉన్న ఈ ప్రాంతం అభివృద్ధి చెందబోతోందన్నారు. కార్యక్రమంలో త్రికూట గార్డెన్స్ చైర్మన్ మానం వెంకటేశ్వర్లు, బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు పోట్రు పూర్ణచంద్రరావు, చిలకలూరిపేట విద్యాసంఘం అధ్యక్షుడు తేళ్ల సుబ్బారావు, ఘంటా జగన్నాధరావు, బేతంచర్ల రామకోటేశ్వరరావు, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ కరిముల్లా, టీడీపీ మండల అధ్యక్షుడు జవ్వాజి మదన్, తాటిపర్తి జయరామిరెడ్డి, షేక్ అబ్దుల్ రహమాన్, కమీర్, హరిబాబు, సత్యనారాయణ, మల్లెల శివనాగేశ్వరరావు, తోట రామచంద్రప్రసాద్, మల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న మార్కెట్‌యార్డు చైర్మన్ విడదల లక్ష్మీనారాయణ తదితరులు

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

సాతులూరు(నాదెండ్ల) : టీడీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పలువురు టీడీపీ నాయకులు కోరారు. మండలంలోని సాతులూరు గ్రామంలో గురువారం రాత్రి మండల టీడీపీ నాయకుల సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న టీడీపీ సమన్వయకర్త సదాశివరావు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేనప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల హామీలను నెరవేరుస్తున్నారన్నారు. జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు షేక్ కరిముల్లా మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు త్వరలో నిర్వహించనున్న ఇంటింటికీ టీడీపీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. మండలపార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ఎన్నడూలేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా టీడీపీ నేత గంగా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సమావేశంలో టీడీపీ నేతలు తేళ్ల సుబ్బారావు, వెంకయ్య చౌదరి, మామిళ్లపల్లి పోతురాజు, గొట్టిపాటి రామారావు, సొసైటీ అధ్యక్షులు హరిబాబు, లక్ష్మీనారాయణ, భూలక్ష్మి పాల్గొన్నారు.

అనుమతి లేకుండా వినాయక పందిళ్లు వేస్తే చట్టపరమైన చర్యలు

● అర్బన్ సీఐ బి.సురేష్‌బాబు



చిలకలూరిపేట టౌన్ : పోలీసుల అనుమతి లేకుండా పట్టణంలో వినాయక పందిళ్లు ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తీసు కుంటామని అర్బన్ సీఐ బి.సురేష్‌బాబు అన్నారు. సర్కిల్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ వినాయక పందిళ్ల ఏర్పాటుకు నిబంధనలను వివరించారు. వినాయక పందిరి ఏర్పాటుకు ఆయా ప్రాంతాలను బట్టి మున్సిపాలిటీ, ఆర్‌అండ్‌బీ, పోలీసు, విద్యుత్‌శాఖల అనుమతులు తీసుకోవాలని సూచించారు. కూడళ్ల వద్ద రాకపోకలకు అంతరాయం కలిగించేలా విగ్రహాలను ఏర్పాటు చేయరాదన్నారు. కమిటీ సభ్యులు పూర్తి బయోడేటా, ఆధార్‌కార్డు, సెల్‌ఫోన్ నంబరు, చిరునామా తదితర వివరాలను పోలీసులకు తెలియచేయాలన్నారు. మితిమీరిన సౌండ్, బ్యాండ్ వాడరాదన్నారు. పందిళ్ల వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కమిటీ సభ్యులు భద్రతా ఏర్పాట్లు చూడాలన్నారు. వినాయక నిమజ్జనం రోజు, నిమజ్జనం చేసే ప్రాంతం, వెళ్లే మార్గం ముందుగా తమకు తెలియచేయాలన్నారు. పందిర్ల వద్ద అశ్లీల నృత్యాలు, రెచ్చగొట్టే ఉపన్యాసాలు, పాటలు పాడటం నిషేధమన్నారు. ఊరేగింపు సమయంలో చర్చిలు, మసీదులు, ప్రధాన రహదారులు, పాఠశాలలు, ఆసుపత్రుల వద్ద మైకులు ఆపివేయాలన్నారు. నిమజ్జనం జరిగే ప్రదేశంలో కమిటీ సభ్యులు లైటింగ్, బారికేడ్లు, మైకులు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

రేపు రుణమేళా

చిలకలూరిపేట టౌన్ : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఉదయం 10 గంటల నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం, మైనార్టీ, కాపు కార్పొరేషన్‌లకు సంబంధించి రుణమేళా నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వి వసంతలక్ష్మి తెలిపారు. ఆన్‌లైన్‌లో ఆయా కార్పొరేషన్‌లకు రుణం కోసం దరఖాస్తు చేసుకున్నవారు ధ్రువీకరణ పత్రాలతో మేళాకు హాజరుకావాలని కోరారు.

రేపు ఎంపీడీవో కార్యాలయంలో రుణమేళా

నాదెండ్ల : స్థానిక ఎంపీడీవో కార్యాలయం లో శనివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు వివిధ కార్పొరేషన్‌ల రుణమేళా జరుగుతుందని ఎంపీడీవో కాశియ్య తెలిపారు. గతంలో దరఖాస్తు చేసుకున్నవారు ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలని కోరారు.

మండలంలో భారీ వర్షం

నాదెండ్ల : నాదెండ్ల మండలంలోని గణపవరం, నాదెండ్ల తదితర గ్రామాల్లో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. సాయంత్రం 4 గంటల నుంచి 5:30 గంటల వరకు కురిసిన వర్షంతో సుమారు 3 సెంమీల వర్షపాతం నమోదయ్యింది. ఈ భారీ వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.

ముత్యాలమ్మతల్లి ఒడికట్టు బియ్యం ఊరేగింపు

రాజుపాలెం: మండలంలోని అనుపాలెంలో కొలువై ఉన్న శ్రీముత్యాలమ్మ కొలుపుల మహోత్సవంలో భాగంగా గురువారం ఒడికట్టు బియ్యం ఊరేగింపు నిర్వహించారు. ఉదయం గ్రామ వీధుల్లో పాలవెల్లి ఊరేగింపు బండి తిరిగింది. కొండమీద కొలువై ఉన్న శ్రీముత్యాలమ్మ వద్ద ఒడికట్టు బియ్యం కొలబెట్టి మూటకట్టివచ్చారు. అనుపాలెంలోని మహిళలు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. కమిటీ సభ్యులు సర్పంచ్ బండి కోటినాగిరెడ్డి, అంచుల హనుమంతరావు, నల్లగొర్ల ఆవులయ్య, మాలపాటి శ్రీనివాసరెడ్డి, జిల్లా గురవయ్య, ఏర్పాట్లను పర్యవేక్షించారు.

బాలికా విద్యను ప్రోత్సహించడమే టీడీపీ ధ్యేయం

ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్


సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్

క్రోసూరు : రాష్ట్రంలో బాలికా విద్యను ప్రోత్సహించడమే తెలుగుదేశం ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. గురువారం క్రోసూరు మోడల్ స్కూల్‌కు అనుబంధంగా ఒక కోటి 20 లక్షల రూపాయల ఖర్చుతో ఏర్పాటుచేసిన హాస్టల్ భవనాన్ని ఎమ్మెల్సీ రామకృష్ణతో కలిసి కొమ్మాలపాటి శ్రీధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు పాఠశాల ప్రిన్సిపాల్ ఝాన్సీవాణి అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే కొమ్మాలపాటి ప్రసంగిస్తూ ఇల్లాలి చదువు, ఇంటికి వెలుగు అన్న విధంగా ఒక ఇంటిలో ఇల్లాలు విద్యావంతురాలు అయితే సభ్యులందరూ విజ్ఞానవంతులవుతారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బాలికల విద్యను ప్రోత్సహించేందుకు అనేక కార్యక్రమాలు రూపొందిస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 9వ తరగతి విద్యార్థినులకు సైకిళ్లను పంపిణీ చేశారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బాలికలందరూ విద్యను అభ్యసించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. క్రోసూరులో ప్రత్యేకంగా మోడల్ స్కూల్ ఏర్పాటు చేయడం, బాలికల కోసం అన్ని సౌకర్యాలతో కార్పొరేట్ విద్యను అందించే విధంగా హాస్టల్‌ను ఏర్పాటు చేయటం సంతోషదాయకమన్నారు. ఈ సందర్భంగా రిబ్బన్ కటింగ్ చేసి హాస్టల్ భవనాన్ని ప్రారంభించారు. ప్రారంభోత్సవ శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. హాస్టల్‌లోని అన్ని గదులను, విద్యార్థినులు వాడుకొనే మంచాలను, సెల్పులను, వంట గదులను ఆయన నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల రూంలను ఎంపీపీ వల్లాల సుభాషిణి రిబ్బన్ కటింగ్‌చేసి ప్రారంభించగా వంట గదిని క్రోసూరు సర్పంచి చిలకా లీలావతి ప్రారంభించారు. ఎంతమందికి వసతి కల్పించారు, సిబ్బంది నియమాకాలు జరిగాయాలేదా, హాస్టల్లో ఇన్‌స్ట్రక్టర్స్‌ను నియమించారా, లేదా అన్న విషయాలను ఎమ్మెల్సీ రామకృష్ణ, ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, పాఠశాల ప్రిన్సిపాల్ ఝాన్సీవాణిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ ఏపూరి నాగేశ్వరరావు, క్రోసూరు ఎంపీపీ వల్లాల సుభాషిణి, టీడీపీ జిల్లా నాయకులు చిలకా పెదబాబు, ఎంపీడీవో అనూరాధ, మండల అధ్యక్షుడు కాంద్రు కాశయ్య, నలజాల కోటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు నీలం రామారావు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి నలజాల సదాశివరావు పాల్గొన్నారు.

శిక్షణ పూర్తిచేసుకున్న టీడీపీ కార్యకర్తలు


కందుకూరులో శిక్షణ పూర్తిచేసుకున్న క్రోసూరు మండల తెలుగుదేశం కార్యకర్తలు

క్రోసూరు : ప్రకాశం జిల్లా కందుకూరులో జరుగుతున్న తెలుగుదేశంపార్టీ కార్యకర్తల శిక్షణ కార్యక్రమంలో క్రోసూరు మండలానికి చెందిన పలువురు క్రియాశీలక కార్యకర్తలు శిక్షణ పూర్తి చేసుకున్నారు. మండలంలోని బాలెమర్రు, 88 తాళ్ళూరు, నాగవరం, బయ్యవరం, అనంతవరం, ఊటుకూరు, ఉయ్యందన గ్రామాలకు చెందిన గౌస్‌మోహిద్దీన్, వెంకట్రావు, మస్తాన్, విజయబాబు, నరసింహారావు, శేషయ్య, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, దేవభిక్షం, గోపయ్య శిక్షణ ముగించుకొని గురువారం క్రోసూరు చేరుకున్నారు. శిక్షణలో నేర్చుకున్న విషయాలను పార్టీ అభివృద్ధికి దోహదపడతాయని వారు చెప్పారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని విజయపథంలో నడిపించేందుకు క్రమశిక్షణ గల సైనికుల్లా శిక్షణ ద్వారా తాము రూపొందించబడ్డట్లు వారు చెప్పారు. టీడీపీ మండల అధ్యక్షుడు కూరపాటి సైదా, కార్యదర్శి నలజాల కోటేశ్వరరావు శిక్షణ పూర్తి చేసుకొని వచ్చిన వారికి స్వాగతం పలికారు.

కస్తల యూపీ పాఠశాలకు ప్రహరీ నిర్మించండి

ఎమ్మెల్యేకి ఉపాధ్యాయుల వినతి

అచ్చంపేట : మండలంలోని కస్తల యూపీ పాఠశాలకు ప్రహరీ కావాలని పాఠశాల ఉపాధ్యాయులు గురువారం ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్‌కు వినతిపత్రం అందించారు. పాఠశాలలో పిల్లలు సరిపడా ఉన్నారని, ప్రహరీ లేకపోవటం వల్ల అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఎమ్మెల్యేకి ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.ధనుంజయ్, తెలుగుదేశంపార్టీ నాయకులు బత్తుల శ్రీనివాసరావు, నందిగం ఆశీర్వాదం, గుడేటి యాకోబు, పొన్నెకంటి రామారావు, రాయిడి విశ్వేశ్వరరావు, చిలకా పెదబాబు, తాళ్ళూరి లక్ష్మీనారాయణ, సందెపోగు శ్యామ్యేల్ ఉన్నారు.


కస్తల గ్రామంలో పాఠశాలకు ప్రహరీ కావాలని ఎమ్మెల్యే కొమ్మాలపాటికి వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

ఆఫీసర్స్ వాయిస్

19న క్రెడిట్ క్యాంప్


ఎంపీడీవో కావూరి గీతారాణి

పెదకూరపాడు: వివిధ పథకాల కింద రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఈ నెల 19న క్రెడిట్ క్యాంపు జరుగుతుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ల రుణాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నవారు ఈ క్రెడిట్ క్యాంపునకు హాజరుకావాలి. ఆయా బ్యాంకులకు సంబంధించి ఉదయం, మధ్యాహ్నం రెండు విడతలుగా ఇంటర్వ్యూలు జరుగుతాయి. దరఖాస్తు చేసుకునేవారందరూ హాజరుకావాలి.

ముఖ్యమైన ఫోన్ నంబర్లు

పెదకూరపాడు మండలం	
తహసీల్దార్	: 9949098618
ఎస్ఐ	: 9440796269
ఎంపీడీవో	: 7032983509
ఎంఈవో	: 9110331798
వ్యవసాయాధికారి	: 8886614096
వైద్యాధికారి	: 8121943623
క్రోసూరు మండలం	
ఎంపీడీవో	: 7032983498
ఎంఈవో	: 9502423782
ఎస్ఐ	: 9440796235
ఏడీఏ	: 8886614114
ఏఈ (ఎలక్ట్రికల్)	: 9440812336
అచ్చంపేట మండలం	
తహసీల్దార్	: 9949098611
ఎస్ఐ	: 9440796234
ఎంపీడీవో	: 7032983482
ఎంఈవో	: 9949510703

రైతు సమస్యల పరిష్కారం కోసం గ్రామసభ


ఎంపీపీ శివమ్మకు అర్జీలు అందిస్తున్న గ్రామస్థులు

పెదకూరపాడు : రైతు సమస్యల పరిష్కారానికి గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి తహసీల్దార్ శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని పాటిబండ్లలో గురువారం రైతుసేవలో రెవెన్యూశాఖ గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పొలాలకు సంబంధించి ముగ్గురు రైతులు అర్జీలను ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీపీ పాటిబండ్ల శివమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం గ్రామసభలను నిర్వహిస్తుందని, ఏమైనా సమస్యలు ఉన్నా గ్రామసభల్లో అర్జీలు ఇస్తే వాటి పరిష్కారానికి అధికారులు కృషి చేస్తారన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ తోట సిద్ధయ్య, గ్రామసర్పంచి పాటిబండ్ల మేరీరాణి, వీఆర్వో వీరయ్య పాల్గొన్నారు.

ఖాళీ స్థలాలు జియోట్యాగ్


జియోట్యాగ్ చేస్తున్న గృహ నిర్మాణశాఖ ఏఈ ఓబుల్‌రెడ్డి

పెదకూరపాడు : ఎన్‌టీఆర్ రూరల్ గృహనిర్మాణాల కోసం గృహాలు మంజూరైన లబ్ధిదారుల ఖాళీ స్థలాలను లబ్ధిదారునికి ఉంచి ఆ స్థలాన్ని గృహనిర్మాణశాఖ ఏఈ ఇందూరి ఓబుల్‌రెడ్డి జియోట్యాగ్ చేస్తున్నారు. మండలంలోని లింగంగుంట్లలో గురువారం గృహాలు మంజూరైన లబ్ధిదారుల గృహాల వద్దకు వెళ్లి ఈ స్థలాలను ఆమె జియోట్యాగ్ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహాలు మంజూరైన లబ్ధిదారుల స్థలాలన్నింటిని జియోట్యాగ్ చేస్తామని, ఆ ఖాళీ స్థలాలను లబ్ధిదారులు శుభ్రపరుచుకోవాలని ఆయన తెలిపారు.

లింగంగుంట్లలో రెవెన్యూ గ్రామసభ

తహసీల్దార్ శ్రీనివాసులు



పెదకూరపాడు : ఈ నెల 18వ తేదీన మండలంలోని లింగంగుంట్లలో రైతుసేవలో రెవెన్యూశాఖ గ్రామసభ జరుగుతుందని తహసీల్దార్ ఎస్వీ శ్రీనివాసులు తెలిపారు. 19వ తేదీన గారపాడులో, 21వ తేదీన రామాపురంలో, 22వ తేదీన హుస్సేన్‌నగరంలో, 23వ తేదీన కాశిపాడులో, 24న బలుసుపాడులో, 26వ తేదీన 75 తాళ్ళూరులో, 28వ తేదీన కంభంపాడులో, 29వ తేదీన జలాలపురంలో, 30వ తేదీన లగడపాడులో, 31వ తేదీన పెదకూరపాడులో ఈ గ్రామసభలు జరుగుతాయని ఆయన వివరించారు. ఆయా గ్రామాల్లోని పంచాయతీల వద్ద జరిగే ఈ గ్రామసభల్లో రైతుల నుంచి అర్జీలు, వినతులు, దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. అడంగళ్‌లో మార్పులు, చేర్పులు, చుక్కల భూములు, సర్వే అర్జీలు స్వీకరిస్తామన్నారు. మీ-సేవ, మీ-భూమి ద్వారా ఈ-పాస్ పుస్తకాలు పొందటంపై ఆయా గ్రామసభల్లో అవగాహన కల్పిస్తామని ఆయన వివరించారు. ఈ అవకాశాన్ని ఆయా గ్రామాల్లోని రైతులు ఉపయోగించుకోవాలన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు గ్రామసభలు జరుగుతాయన్నారు.

పెదకూరపాడులో ట్రాఫిక్ సమస్య


వాహనాలు ఎదురుపడటంతో ఆగిపోయిన వాహనాలు

పెదకూరపాడు: నియోజకవర్గమైన పెదకూరపాడులో తరచూ ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పెదకూరపాడులోని ప్రధాన కచేరి సెంటర్‌లో ఉదయం, సాయంత్రం వేళల్లో వాహనాల రద్దీ ఎక్కువగా ఉండటంతో ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఆయా ప్రైవేటు పాఠశాలలకు సంబంధించిన బస్సులు, గుంటూరు నుంచి లగడపాడు వెళ్లే ఆర్టీసీ బస్సు ఒకేసారి వస్తుండటంతో ఎదురెదురుగా వస్తున్న వాహనాలు వెళ్లేందుకు స్థలం లేకపోవటంతో ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన సెంటర్లో షాపుల వద్ద ద్విచక్రవాహనాలు రోడ్లవెంట తోపుడు బండ్లు ఉండటంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

ఆంధ్రజ్యోతి
పెదకూరపాడు
గుంటూరు। శుక్రవారం 18 ఆగస్టు 2017
పెదకూరపాడు । అచ్చంపేట। క్రోసూరు

తటాకాలుగా లోతట్టు ప్రాంతాలు

అమరావతి : కొద్ది రోజుల నుంచి మండల పరిధి గ్రామాల్లో కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాలు చిన్న పాటి చెరువులుగా మారి నీరు బయటకు వెళ్లే మార్గం లేక మురుగునీటి కూపాలుగా దర్శనమిస్తున్నాయి. అంతే గాక నీటి గుంటల్లో దోమలు చేరడంతో సమీప నివాస ప్రాంతాల్లో వ్యాధులతో ప్రజలు అల్లాడుతున్నారు. దోమల వల్ల ప్రధానంగా ఎస్సీ కాలనీలు జ్వరాలతో మంచం పడు తున్నట్లు తెలుస్తోంది. అధికారులు గ్రామాల్లో మురుగు కూపాలుగా మారిన నీటి గుంటలను తొలగించి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మోడల్‌స్కూల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి



విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ, ఎమ్మెల్యే కొమ్మాలపాటి

క్రోసూరు : మోడల్ స్కూల్ ఉపాధ్యాయు ల, అధ్యాపకుల సమస్యలు పరిష్కరించటా నికి ఢిల్లీ వెళ్ళి మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి ప్రకాష్ జవదేకర్‌ను కలిసే బాధ్యతను ముఖ్యమంత్రి చంద్రబాబునా యుడు తనకు అప్పగించినట్లు ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ తెలియజేశారు. గురువారం క్రోసూరు మోడల్‌స్కూల్ హాస్టల్ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్‌తో కలిసి ఆయన పాల్గొన్నా రు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యా యులకు మూడు నెలల బకాయిలు ఉన్నా యని, సుమారు 120 కోట్ల రూపాయలు ఉపాధ్యాయులకు చెల్లించాల్సి ఉందన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబునాయ డును ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో కల వటం జరిగిందన్నారు. మానవ వనరుల అభివృద్ధి శాఖ పరిధిలో ఉన్న ఈ సమస్య పరిష్కారానికి కేంద్ర మంత్రితో చర్చించాల్సి ఉన్నట్టు ముఖ్యమంత్రి చెప్పారన్నారు. త్వరలో ఉపాధ్యాయ బృందంతో కలిసి ఢిల్లీ వెళ్ళనున్నట్లు తెలియజేశారు. సాధ్యమైనంత త్వరగా ఉపాధ్యాయుల జీతాల సమస్యను పరిష్కరించనున్నట్లు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా గత సంవత్సరం 10వ తరగతి ఫలితాలలో 10 జిపిఏ పాయింట్లు సాధించిన మోడల్ స్కూల్ విద్యార్థులకు మెరిట్ సర్టిఫి కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠ శాల ప్రిన్సిపాల్ ఝాన్సీవాణితో పాటు వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన ఎస్సీ కాలనీవాసులు



గుంటూరులో ఎమ్మెల్యే కొమ్మాలపాటి సమక్షంలో టీడీపీలో చేరిన అచ్చంపేట వాసులు

అచ్చంపేట : మండల కేంద్రమైన అచ్చంపేటలోని వాగొడ్డు ఎస్సీ కాలనీకి చెందిన 30 మంది పలు పార్టీల నుంచి తెలు గుదేశంపార్టీలో చేరారు. గురువారం గుంటూ రులోని ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ కార్యా లయంలో జరిగిన కార్యక్రమంలో అచ్చంపేట వాగొడ్డు ఎస్సీ కాలనీకి చెందిన తాళ్ళూరి పెద జాను, చిన్నజాను, లక్కిపోగు మస్తాన్‌రావు, గోపయ్య, సందెపోగు నాగభూషి, తాళ్ళూరి నాగేశ్వరరావు, బి.భిక్షం, అంగులూరి పూలు, తాళ్ళూరి కోటేశ్వరరావు, అంకమ్మరావు, వీరాం జనేయులు తదితరులకు టీడీపీ కండువా కప్పి ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మండల నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల శ్రీను, రాయిడి విశ్వేశ్వరరావు, క్రోసూరు మా ర్కెట్‌యార్డు వైస్ ఛైర్మన్ నందిగం ఆశీర్వాదం, ఎంపీటీసీ సందెపోగు శ్యామ్యేల్, మండల పరిషత్ ఇన్‌చార్జి పొన్నెకంటి రామారావు తది తరులు ఉన్నారు.

చుక్కల భూములకు దరఖాస్తు చేసుకోండి



గ్రామ సభ నిర్వహిస్తున్న తహసీల్దారు లక్ష్మి ప్రసన్న

గాదెవారిపల్లె (కారం పూడి): ఎన్నో ఏళ్లుగా ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూములకు పట్టాల కోసం దరఖాస్తు చేసుకుంటే వాటిని పరిశీలించి వంద గజాల వరకు పట్టాలిచ్చేందుకు పరి శీలిస్తామని తహసీల్దారు లక్ష్మీప్రసూన అన్నారు. గాదె వారిపల్లెలో గురువారం రెవె న్యూ గ్రామసభలు నిర్వహిం చారు. ఇనుపరాజుపల్లె, కాచ వరం గ్రామాలకు చెందిన ప్రజలు ఈ గ్రామ సభలో పాల్గొన్నారు. 135వ జీవో ప్రకారం అర్జీలు పెట్టుకున్న వారికే మిగులు భూము లను పరిశీలిస్తామన్నారు. ఈ సందర్భంగా 13 అర్జీలు గ్రామస్థుల నుంచి స్వీకరించారు. వాటిలో భూములు సర్వే చేయమని 6, అడంగల్‌లో మార్పులు కావాలని మరో 6, కౌలు రైతు కార్డుల కోసం ఒక అర్జీ వచ్చినట్లు తహసీల్దారు తెలిపారు. సర్పంచ్ దోర్నాల బ్రహ్మారెడ్డి, ఆర్ఐ రవీంద్ర, వీఆర్వో వెంకటేశ్వర రెడ్డి, సర్వేయర్ సుభాని, కంప్యూటర్ ఆపరేటర్ అజయ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస శర్మ, మీసేవ నిర్వాహకులు పాల్గొన్నారు.

రాజుపాలెంలో..

రాజుపాలెం: రైతులు ఎదుర్కొంటున్న సమ స్యల పరిష్కారానికి ప్రభుత్వం కసరత్తుచేస్తుం దని తహసీల్దారు నగేష్ పేర్కొన్నారు. రైతు సే వలో రెవెన్యూశాఖ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని దేవరంపాడులో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న టువంటి చిన్నచిన్న సమస్యలను పరిష్కరిం చటానికే ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. అడంగల్, 1బి, ఆర్ఎస్ఆర్‌లలో చేర్పులు, మార్పులతో పాటు భూమికి హద్దులు ఏర్పాటు చేయుట తదితర సమస్య లను దరఖాస్తు రూపంలో సభలో అందజేస్తే సత్వరమే పరిష్కరించటం జరుగుతుంద న్నారు. ఈసందర్భంగా మొత్తం 14 అర్జీలు అందినట్లు ఆయన పేర్కొన్నారు. సభలో వీఆర్వో మాధవి, సిబ్బంది, గ్రామ పెద్దలు, రై తులు పాల్గొన్నారు.

వినాయకుడి విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తీసుకోండి : ఎస్ఐ

మాచవరం: మండల పరిధిలోని గ్రామా ల్లో వినాయకుని విగ్రహాలు ఏర్పా టు చేసే వారు తప్పనిసరిగా అను మతి తీసుకోవాలని మాచవరం ఎస్ఐ జగదీష్ తెలిపారు. గురు వారం స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విగ్ర హాలు ఏర్పాటు చేసే వారు మైక్ పెట్టేందుకు అనుమతి, ఎక్కడ పెడుతున్నారో ఆ కమిటీ వారి పేర్లు తదితర విషయాలు అర్జీలో నమో దు చేయాలన్నారు. విగ్రహాల వద్ద కమిటీ వారు రాత్రి సమయాలలో తప్పనిసరిగా పడుకోవాలని సూచించారు. సాంస్కృతిక కా ర్యక్రమాలకు, ఊరేగింపులకు కూడా ముందుగా అనుమతి తీసుకోవాలన్నారు. ఏమైనా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుంటే కమిటీ వారే పూర్తి బాధ్యత వహించాలన్నారు. విగ్రహాలు ఎక్కడ నిమజ్జనం చేస్తారో కూడా ముందుగానే తెలియజేయాలన్నారు. ముఖ్యంగా విగ్ర హాల ఏర్పాటు వద్ద పార్టీల జెండాలు ఏ ర్పాటు చేయకూడదని సూచించారు.

చంద్రన్నబీమా నగదు అందజేత

అచ్చంపేట : మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన పరిటాల రామకృష్ణయ్య ఆటో ప్ర మాదంలో గాయపడి మృతి చెందగా ఆయన భార్య కృష్ణవేణికి చంద్రన్నబీమా నగదు 5 వేల రూపాయల నగదును గురువారం గ్రామ సర్పంచ్ మేకల శ్రీనివాసరావు అందజేశారు. ఈ సంద ర్భంగా బీమామిత్ర వై.ధనలక్ష్మి, పరిటాల రామకృష్ణ తదితరులు ఉన్నారు.

మనోధైర్యంతో లక్ష్యాన్ని సాధించాలి

అమరావతి : క్రీడాకారులు తమ లక్ష్యాన్ని చేరుకునేందుకు మనోధైర్యంతో ముందుకు వెళ్లాలని డిప్యూటీ డీఈవో రామకృష్ణ అన్నా రు. ఈనెల కడప జిల్లా జమ్మలమడుగులో 18నుండి 20వ తేదీవరకు జరిగే రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీల్లో జిల్లా నుంచి పాల్గొనే 32 మంది విద్యార్థులకు వారం రోజుల పాటు శిక్షణ కార్యక్రమం జరిగింది. అమరావతిలోని శ్రీరామకృష్ణ హిందూ హైస్కూల్లో శిక్షణతో పాటు వసతి కూడా ఏర్పాటు చేశారు. శిక్షణ గురువారంతో ముగియడంతో ప్రత్యేక సమా వేశం ఏర్పాటు చేసి క్రీడాకారులకు యూని ఫాం, క్రీడా సామగ్రిని బేస్‌బాల్ అసోసియే షన్ ఛైర్మన్ తాళ్ళ వెంకటేష్‌యాదవ్ ఉచితం గా అందజేశారు. కార్యక్రమాన్ని పురస్కరిం చుకుని జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడాకారు లకు సూచనలు అందజేశారు. తాళ్ళ వెంక టేష్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లాకు మంచి పేరు తీసుకు వచ్చేలా పట్టుదలతో పోటీల్లో పాల్గొనాల న్నారు. క్రీడాకారులకు తన ప్రోత్సాహం ఎల్ల పుడూ ఉంటుందన్నారు. జిల్లా బేస్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు సజ్జన రావు, కార్యదర్శి జయరావు, క్రోసూరు ఎంఈవో పాములు, ప్రధానోపాధ్యాయు లు కె.లక్ష్మీనారాయణ, పీఈటీ అనూరాధ తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ రుణం తీర్చుకోలేనిది

రాజుపాలెం: పేదరికంలో పుట్టినప్పటికీ టీడీపీని నమ్ముకొని పనిచేస్తే తగిన గుర్తింపు లభిస్తుందని మండ లంలోని పెదనెమలిపురి గ్రామ నివాసి శనగపూల నరసిం హారావు ఉద్వేగంతో మాట్లాడారు. శనగపూల నరసింహారా వును తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా తన నియామకానికి కృషి చేసిన సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు, తనయుడు శివరామ్‌ను ఆయన గురువారం కలసి కృతజ్ఞతలు తెలి యజేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ పార్టీ అభివృద్ధికి, విజయానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఎంపీపీ నర్రా సంధ్యారాణి, మండ లాభివృద్ధి కమిటీ ఛైర్మన్ నర్రా బాబురావు, మా ర్కెట్‌యార్డు కమిటీ ఛైర్మన్ పూజల చినవెంకట కోటయ్య, పార్టీ మండల అధ్యక్షుడు అంచుల నరసింహారావు, అనుపాలెం సొసైటీ అధ్యక్షుడు దగ్గల అనంతలక్ష్మీ శ్రీనివా సరెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.



శివరాంను కలసి కృతజ్ఞతలు తెలియజేస్తున్న నరసింహారావు

ఎమ్మెల్యే ఆర్థిక సాయంతో హజ్‌యాత్రకు ..

మాచవరం: వేమవరం గ్రా మానికి చెందిన ఆరుగురు ము స్లింలు గురువారం హజ్‌యాత్ర కు బయలుదేరారు. గ్రామానికి చెందిన సయ్యద్ చిన్నజాను, షేక్ ఖాశీం సైదా, షేక్ నాగుల్‌మీరా, సయ్యద్ ఖాజాసా హెబ్, సయ్యద్ చెత్తాబీ, షేక్ చాంద్‌బీ హజ్ యాత్రకు బయలుదేరారు. వీరిలో స య్యద్ చిన్నజాన్, షేక్ నాగుల్‌మీరాలకు రూ.లక్ష వంతున గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆర్థికసహాయం అందజేశారు. తొలుత గ్రామంలోని మసీదులో ప్రత్యేక ప్రా ర్థనలు చేపట్టి హజ్‌యాత్రకు బయలుదే రారు. వీరి యాత్ర దిగ్విజయం అయ్యేం దుకు మసీదులో సర్పంచ్ షేక్‌మాబుసుభాని తదితరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

దాచేపల్లిలో..

దాచేపల్లి: పవిత్ర హజ్ యాత్రకు వెళ్లుతున్న ముస్లిం సోదరు లకు గురువారం దాచేపల్లి లోని మసీదులలో ప్రత్యేకంగా నమాజ్ చేశారు. దాచేపల్లి మండలం నుంచి ఎనిమిది మంది ముస్లిం సోదరులు హజ్‌కు బయిలుదేరారు. వీరి యాత్ర సాఫీగా సాగాలని కోరుకుంటు వందలాది ము స్లిం సోదరులు మసీదుల వద్దకు చేరుకొని అల్లాకు దువ్వా చేశారు. నెల రోజుల పాటు యాత్ర సాగుతుంది. దాచేపల్లి నుంచి హైదరాబాద్ కు ప్రైవేటు వాహనాలలో వెళ్లి, అక్కడి నుండి విమానంలో తిహజ్‌కు చేరుకుంటారు. యాత్రికులకు పూలమాలలతో అభినం దన లు తెలిపినవారిలో దాచేపల్లి మాజీ సర్పంచ్ బెల్లంకొండ మాజీ ఎంపీటీసీ వలి, సర్పంచ్ చాంద్ బీవలీ, ఎంపీటీసీ సైదా ఉన్నారు.



హజ్ యాత్రికులను సన్మానిస్తున్న భారతిబడ్డీ, వలి తదితరులు

కారంపూడిలో..

కారంపూడి: స్థానిక మసీదు సెంటర్‌కు చెందిన ముస్లింలు 11మంది గురువారం హజ్‌యాత్రకు బయలుదేరారు. ఈ సంద ర్భంగా ముస్లింపెద్ద మౌలానాసాహెబ్ వారికి మక్కా విశేషాలను వివరించారు. హజ్ యాత్రకు వెళ్లిన వారిలో షేక్ ఇమామ్‌సా హెబ్, అలియాస్ అంత్రాల సాహెబ్, షేక్ అమీర్‌బుజ్జి, షేక్ దస్తగిరి ఉన్నారు.

రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం



ప్రమాదం తీరును వివరిస్తున్న ఎస్ఐ చెన్నకేశవులు

చందోలు (పిట్టలవానిపాలెం) : రహదారి ప్రమాదాలపై రూరల్ ఎస్‌బీహెచ్ వెంకటప్పలనాయుడు సూచనల మేరకు మండలంలోని చందోలు పోలీస్‌స్టేషన్‌లో గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతీయ రహదారిపై చందోలు పెట్రోలు బంకు వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో చిన్న చిన్న తప్పిదాలు, నిబంధనల అతిక్రమణలతో ఘోరప్రమాదాలు ఎలా జరుగుతాయో కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శించారు. ప్రమాదం జరిగితే ఎలా ఉంటుందో దానిని ప్రతిబింబిస్తూ ప్రదర్శన నిర్వహించారు. చూచిన వారు నిజంగా ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోయారేమోనని ఒక్క క్షణం ఆందోళనకు గురయ్యారు. హెల్మెట్ ధరించకపోవటం, వాహనాలు నడుపుతూ సెల్‌ఫోన్‌లో మాట్లాడటం, నిబంధనలు పాటించకపోవటం మితిమీరినవేగం, మద్యం మత్తులో వాహనాలు నడపటం వంటి కారణాలతో నిత్యం ఎందరో రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతున్నారని వివరించారు. కార్యక్రమంలో ఎస్ఐలు శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పలకలు, పుస్తకాలు, పెన్నుల పంపిణీ



పలకలు అందజేస్తున్న అబుల్‌హసన్

మండలంలోని చందోలు గ్రామపంచాయతీ పరిధిలోని ఎంపీపీఎస్ పాఠశాల, కత్తివారిపాలెంలోని సాల్వేషన్ ఆర్మీ ఎయిడెడ్ ఎలిమెంటిరీ స్కూల్‌లో విద్యనభ్యసిస్తున్న నిరుపేద పిల్లలకు ఇస్లామిక్ రీసెర్చ్ ఎడ్యుకేషనల్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఉచితంగా నోట్‌బుక్స్, పలకలు, పెన్నులు, పెన్సిళ్లు విద్యార్థులకు అందజేశారు. సంస్థ అధ్యక్షుడు అబుల్‌హసన్ మాట్లాడుతూ పేద విద్యార్థుల కనీస విద్యావసరాలను తీర్చాలనేదే సంస్థ ఉద్దేశ్యమని తెలిపారు. కార్యదర్శి మహమ్మద్ సాధిక్ మాట్లాడుతూ విద్యార్థులందరూ ప్రభుత్వ పాఠశాలలో బాగా చదువుకొని మంచిపేరు ప్రఖ్యాతులు తీసుకొనిరావాలని సూచించారు. కార్యక్రమంలో సంస సభ్యులు ఆబీద్, జైద్‌మాసున్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠతో గ్రామాలు సుభిక్షం

ఎమ్మెల్సీ అన్నంసతీష్ ప్రభాకర్



అభయాంజనేయస్వామికి పూజలుచేస్తున్న ఎమ్మెల్సీ అన్నంసతీష్ ప్రభాకర్

కర్లపాలెం : శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ ద్వారా గ్రామాలు, ప్రజలంతా సుభిక్షంగా ఉంటాయని టీడీపీ శాసనమండలి సభ్యులు అన్నం సతీష్‌ప్రభాకర్ అన్నారు. మండలంలోని చింతాయపాలెంలో గురువారం ఉదయం ప్రతిష్ఠ చేసిన శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహం వద్ద అన్నంసతీష్ ప్రభాకర్ ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. 14 1/2 అడుగుల ఏకరాతి శిల విగ్రహాన్ని ఏర్పాటు చేసినందుకు నిర్వాహకులు సోమరౌతు శ్రీనివాసరావు, వెంకటశిరీష, వెంకటేశ్వరరావు, రాజ్యలక్ష్మీ, వెంకటనరసయ్య, భాగ్యలక్ష్మీ దంపతులను ప్రత్యేకంగా అభినందించారు. భక్తుల సౌకర్యార్థం చింతాయపాలెం పాలకేంద్రం నుంచి ఎస్టీ హాస్టల్ వరకు యుద్ధప్రాతిపదికన నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. స్వర్ణ వెంకట శ్రీనివాసశర్మ, శిష్యబృందం విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని ఘనంగా జరిపారు. సోమరౌతు శ్రీనివాసరావు, వెంకటశిరీష కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ ఛైర్మన్ దొప్పలపూడి రాజశేఖర్, మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ రావిపూడి నాగమల్లేశ్వరరావు, నాగేశ్వరరావు, మెండు సాంబయ్య, పెదమల్లు మార్కెండేయులు, టీడీపీ మండల అధ్యక్షుడు కావూరి శ్రీనివాసరెడ్డి, బెజ్జం నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మూడు వేల మందికి అన్నదానం నిర్వహించారు.

వనితా ఫ్యామిలీ కార్డుదారుల ప్రాధాన్యతా పక్షోత్సవాలు



వెంకటేశ్వరరావు, డిపో మేనేజర్

బాపట్ల టౌన్ : వనితా ఫ్యామిలీ కార్డుదారుల ప్రాధాన్యత పక్షోత్సవాలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డిపోమేనేజర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల 31వ తేదీ వరకు వనితా ఫ్యామిలి కార్డుదారుల ప్రాధాన్యత పక్షోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆర్టీసీ రీజనల్‌మేనేజర్ జ్ఞానంగారి శ్రీహరి ఆదేశాల మేరకు ఒక కోటి 33 లక్షల తెల్లరేషన్‌కార్డుదారులందరికి వనితా ఫ్యామలీ కార్డులు అందించాలని నిర్ణయించామన్నారు. వనితా ఫ్యామిలీ కార్డు ఖరీదు రూ.100లని, కార్డు కొన్నవారు 2 సంవత్సరాలు పాటు చార్జీలో 10శాతం రాయితీతో ఎన్నిసార్లయినా తెలుగువెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులలో ప్రయాణించవచ్చునన్నారు. కార్డుదారులు ప్రయాణ సమయంలో ప్రమాదవశాత్తు మరణిస్తే లక్ష రూపాయలు ఉచిత ప్రమాద బీమా సదుపాయం అందిస్తామన్నారు.

జీవోనెంబర్ 64ను తక్షణమే రద్దుచేయాలి



వ్యవసాయ కళాశాల విద్యార్థులతో ఎమ్మెల్యే కోన రఘుపతి

బాపట్ల టౌన్ : విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడే జీవో నెంబర్ 64ను ప్రభుత్వం తక్షణమే రద్దుచేయాలని ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. గురువారం స్థానిక వ్యవసాయ కళాశాల ప్రధాన గేటు వద్ద రిలే నిరాహార దీక్ష చేస్తున్న విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ జీవోనెంబర్ 16ను ప్రభుత్వం అమలు చేసేవిధంగా కృషి చేస్తామని తెలియజేశారు. వ్యవసాయ కళాశాల విద్యార్థులు మాట్లాడుతూ ఎంసెట్‌లో కష్టపడి చదివి ర్యాంక్‌లు సాధించి ఎజీబీఎస్సీ పూర్తిచేసిన విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగుల పరంగా న్యాయం జరిగేవరకు సమ్మెను కొనసాగిస్తామని స్పష్టంచేశారు. కొందరు అధికారులు ప్రభుత్వాన్ని తప్పుదోవపట్టించి జీవో నెంబర్ 64ను జారీచేయించారని విద్యార్థులు ధ్వజమెత్తారు.

బెల్టుషాపు నిర్వాహకుడి అరెస్టు



బెల్టుషాపు నిర్వాహకుడితో ఎక్సైజ్ సీఐ నయనతార, సిబ్బంది

బాపట్లరూరల్ : మండల పరిధిలోని నరసాయపాలెం గ్రామంలో బెల్టుషాపులు నిర్వహిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నయనతార తెలిపారు. గురువారం స్థానిక కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ తమకందిన సమాచారం మేరకు ఒక వ్యక్తి బెల్టుషాపు నిర్వహిస్తున్నాడని తెలిసిందన్నారు. దీంతో తాము తనిఖీలు నిర్వహించగా దారా సజ్జనరావు అనే వ్యక్తి వద్ద 12 మద్యం బ్యాటిల్స్ లభించినట్లు ఆమె తెలిపారు మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని సజ్జనరావును అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐలు రాజశ్రీ, రవికుమార్, షరీఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

'చెత్త నుంచి సంపద లభిస్తుంది'



ఘన వ్యర్థాల నిర్వాహణ గురించి వివరిస్తున్న జయప్రకాష్‌నారాయణ

బాపట్ల : చెత్త నుండి గ్రామ పంచాయతీలకు ఆదాయం లభిస్తుందని రాష్ట్ర కల్లుగీత ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ తాతా జయప్రకాష్ నారాయణ తెలిపారు. మండలంలోని తూర్పుబాపట్ల గ్రామపంచాయతీలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. తద్వారా గ్రామపంచాయతీకి వస్తున్న ఆదాయంపై బాపట్ల, కర్లపాలెం మండలాలలోని అన్నిశాఖల అధికారులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం గురువారం జరిగింది. తాతాజయప్రకాష్ నారాయణ కేంద్రాన్ని ప్రారంభించి అధికారులకు క్షేత్రస్థాయిలో వ్యర్థ పదార్థాల నిర్వాహణ గురించి వివరించారు. ముఖ్యంగా తడి, పొడిచెత్తను వేరుచేసి వర్మికంపోస్ట్ తయారు చేసి విక్రయిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఘన వ్యర్థ పదార్థాలను రీసైక్లింగ్‌కు పంపించి పంచాయతీకి ఆదాయం సమకూరుస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ మానం విజేత, గ్రామసర్పంచ్ మరీదు వెంకటేశ్వరమ్మ, కార్యదర్శి జె.మరియమ్మ, బాపట్ల, కర్లపాలెం ఎంపీడీవోలు సుబ్బారావు, కిషోర్, సంగం డెయిరీ డైరెక్టర్ మరీదు వెంకటేశ్వరరావు, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

బోరుబావులను పూడ్చి వేయాలి

బాపట్ల రూరల్ : మండల పరిధిలో పనిచేస్తున్న అన్ని గ్రామాల వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు వివిధగ్రామాలలో ఉన్న పనికి రాని బోరుబావులను గుర్తించి వాటిని పూడ్చివేయాలని తహసీల్దార్ తిరుమలశెట్టివల్లయ్య ఆదేశించారు. గురువారం సాయంత్రం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీఆర్వో, గ్రామకార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో క్షుణ్ణగా పరిశీలించి ఉపయోగంలో లేని బోరుబావులను గుర్తించి వెంటనే వాటిని పూడ్చివేయాలని తెలిపారు. మండలపరిధిలోని అప్పికట్ల, భర్తీపూడి గ్రామాలలో గ్రామసభలను నిర్వహించారు. అప్పికట్ల నుంచి 8 అర్జీలు, భర్తీపూడి నుంచి 4 అర్జీలు వచ్చినట్లు ఆయన తెలిపారు.

కల్యాణ మండపానికి విరాళం

బాపట్ల టౌన్ : నరసాయపాలెం గ్రామంలో కళ్యం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న కల్యాణ మండపానికి వంకాయలపాటి హరిబాబు రూ.5వేలు విరాళంగా గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే సేవా కార్యక్రమాలకు తనవంతు సహాయం అందిస్తామని తెలిపారు.

సినిమా గైడ్

విజయకృష్ణ - నేనే రాజు నేనే మంత్రి
అన్నపూర్ణ - లై
శ్రీనివాస - జయ జానకి నాయక
అలంకార్ - ఫిదా
తిరుమల పిక్చర్ ప్యాలెస్ (కర్లపాలెం) - నేనే రాజు నేనే మంత్రి
విజయలక్ష్మి(ఖాజీపాలెం) (పిట్టలవానిపాలెం)- జయ జానకి నాయక
వెంకటరమణ పిక్చర్ ప్యాలెస్ (పిట్టలవానిపాలెం)- జయ జానకి నాయక

బాపట్ల కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

వంకాయలు: 35, బీర: 25, బెండ: 22, టమోట: 50, దొండ: 20, దోస: 20, కాకర: 30, క్యారెట్: 55, క్యాబేజి: 25, పచ్చిమిర్చి: 30, బీట్‌రూట్: 30, చేమ: 30, బంగాళ దుంప: 20, ములక్కాయ: 05, సొరకాయ: 20, కీరదోస: 35, గోరుచిక్కుడు: 30.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 9985411240

ఏరియా వైద్యశాల వసతులపై దృష్టిసారించాలి



ఏరియా వైద్యశాలలో తనిఖీలు నిర్వహిస్తున్న ప్రసన్నకుమార్

బాపట్ల టౌన్ : ఏరియా వైద్యశాలలో పారిశుధ్యం, రోగులకు వసతులపై దృష్టిసారించాలని జిల్లా వైద్యవిధానపరిషత్ కోఆర్డినేటర్ సీహెచ్ ప్రసన్నకుమార్ అన్నారు. గురువారం స్థానిక ఏరియా వైద్యశాలను ఆయన తనిఖీ చేశారు. అన్ని వార్డులు పరిశీలించిన అనంతరం అధికారులతో సమీక్షించారు. ఏరియా వైద్యశాలలో మరుగుదొడ్లలో నీరు రావటంలేదని, కొన్ని మరుగుదొడ్లు పనిచేయటంలేదని, పారిశుధ్యం లోపించిందని వైద్యశాల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బంది డ్యూటీలోకి వచ్చిన వెంటనే ఆసుపత్రిలోని వసతులను పరిశీలించి ఏమైనా సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేలా చూడాలని తెలిపారు. ఏరియా వైద్యశాలలో ల్యాబ్ టెక్నిషియన్ లేకపోవటంతో వచ్చే రోగులంతా వైద్యపరీక్షల నిమిత్తం ప్రైవేటు ల్యాబ్‌లను ఆశ్రయిస్తున్నారని స్థానికులు తెలిపారు. నెలాఖరునాటికి ల్యాబ్ టెక్నిషియన్‌ను నియమిస్తామని ప్రసన్నకుమార్ తెలియజేశారు. రోగులపట్ల వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏరియావైద్యశాల సూపరింటెండెంట్ ఆశీర్వాదం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగులు, సబ్బుల పంపిణీ



విద్యార్థులకు బ్యాగులు, సబ్బులు, పేస్టులు పంపిణీ చేస్తున్న ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు, శేషవర్మరాజు తదితరులు

కర్లపాలెం : మండలంలోని పేరలి పంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు బ్యాగులు, పేస్టులు, సబ్బులు, నిత్యావసర వస్తువులు అందజేయటం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు పివి.సుబ్బారావు, వి.శేషవవర్మరాజులు అన్నారు. పాఠశాలలోని 15 మంది ఎస్టీ బాలబాలికలకు పేరలి నరసయ్య చారిటబుల్ ట్రస్ట్ , ఆదర్శ ఎడ్యుకేషనల్ సొసైటీలు సంయుక్తంగా గురువారం బ్యాగ్‌లు, సబ్బులు, టూత్‌పేస్టులు, బ్రెష్‌లు, షాంప్‌లు, అద్దం, దువ్వెనలు ఏర్పాటు చేయగా సుబ్బారావు, శేషవర్మరాజులు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు తిమ్మరాజు వెంకటసుబ్బారావు, బొమ్మనబోయిన సాంబయ్య, ఉపాధ్యాయులు భానుప్రకాష్, వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

నారుమొక్కలు నాటిన విద్యార్థినులు



పొలంలో నాటు వేస్తున్న వ్యవసాయ కళాశాల విద్యార్థినులు

మంగళగిరి రూరల్: పెదవడ్లపూడి గ్రామంలో ఆచార్య ఎన్‌జీ రంగా విశ్వవిద్యాలయం వ్యవసాయ కళాశాల, బాపట్ల విద్యార్థినులు గురువారం కాలీఫ్లవర్ తోటలో నారుమొక్కలు నాటారు. వ్యవసాయ కళాశాల విద్యార్థినులు ఆర్ఎడబ్ల్యూఈపీ ప్రోగ్రాం నిమిత్తం పెదవడ్లపూడి వచ్చి రైతులు, రైతు కూలీలతో కలిసి పొలం పనుల్లో పాల్గొన్నారు. వ్యవసాయ విధానాలు, పద్ధతుల గురించి నేర్చుకుంటున్నారు. రైతులు యేళ్ళ శివరామయ్య, చల్లపల్లి ప్రసాదారావు, ముసునూరి సుబ్బారావు, మద్దుకూరి రమేష్‌బాబు, కడియాల వెంకటేశ్వరరావు, జాలాది డానియేల్, అన్నే ధర్మేంద్రలు విద్యార్థులకు వ్యసాయ పనులలో మెలకువల గురించి తెలియజెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, వ్యవసాయ కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

ప్రజల చిరకాలవాంఛ గడియారస్తంభం నిర్మాణం

ఎమ్మెల్సీ అన్నంసతీష్ ప్రభాకర్



గడియార స్తంభం నిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ అన్నంసతీష్, ఎమ్మెల్యే కోన రఘుపతి, చైర్‌పర్సన్ తోటమల్లేశ్వరి తదితరులు

బాపట్ల : నియోజకవర్గ ప్రజలందరి చిరకాలవాంఛ గడియారస్తంభం పునర్నిర్మాణమని ఎమ్మెల్సీ అన్నంసతీష్‌ప్రభాకర్ అన్నారు. పాతగడియార స్తంభం తొలిగించిన స్థానంలోనే నూతన గడియారస్తంభం నిర్మాణానికి గురువారం శంకుస్థాపన చేశారు. పార్టీలకు అతీతంగా ప్రజాప్రతినిధులు, అధికారులు శంకుస్థాపన కార్యక్రమానికి పెద్దఎత్తున హాజరయ్యారు. భూమి పూజ చేసి శాస్త్రోక్తంగా శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్సీ అన్నంసతీష్ ప్రభాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రజల ఆకాంక్ష మేరకు రూ.20లక్షల వెచ్చించి గడియారస్తంభంను నిర్మిస్తున్నట్లు చెప్పారు. 100 రోజులలో నిర్మాణ పనులు పూర్తిచేస్తామన్నారు. బాపట్లకు ల్యాండ్ మార్క్‌గా అధునాతనంగా గడియారస్తంభం నిర్మిస్తామని చెప్పారు. నిర్మాణంలో భాగస్వాములయ్యేందుకు అనేకమంది ఉత్సాహంగా ముందుకొచ్చి విరాళాలు అందించినట్లు చెప్పారు. ప్రజల సహకారం అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే కోనరఘుపతి మాట్లాడుతూ బాపట్ల ల్యాండ్ మార్క్ గడియారస్తంభం పునర్నిర్మించటం సంతోషదాయకమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కల్లుగీత ఫైనార్స్ కార్పోరేషన్ చైర్మన్ తాతాజయప్రకాష్ నారాయణ, మున్సిపల్ చైరపర్సన్ తోటమల్లేశ్వరి, వైస్‌చైర్మన్ లేళ్ళ రాంబాబు, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు నక్కా వైదేహమ్మ, బీజేపీ నాయకులు బి.బాబునాగేంద్ర, టీడీపీ పట్టణ,మండల అధ్యక్షులు తానికొండదయాబాబు, కావూరి శ్రీనివాసరెడ్డి, వైసీపీ పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు నరాలశెట్టిప్రకాష్‌రావు, కోకిరాఘవరెడ్డి, టీడీపీ జిల్లా కార్యదర్శి తోటనారాయణరావు, తెలుగురైతు జిల్లా అధ్యక్షులు రావిపూడి నాగమల్లేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ ఎం.రమేష్‌బాబు, డీఈ ఎం.సీతారామారావు, ఏఈ హసీనాబేగం, కౌన్సిల్ సభ్యులు, ఆయాపార్టీల నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

మురుకొండపాడు గ్రామాభివృద్ధికి కృషి

మురుకొండపాడు (బాపట్ల) : మురుకొండపాడు గ్రామ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ అన్నంసతీష్‌ప్రభాకర్ తెలిపారు. గ్రామంలో గురువారం రూ.80లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులకు ఎమ్మెల్సీ అన్నంసతీష్ శంకుస్థాపన చేశారు. ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు రూ.65లక్షలు, ఎంపీ నిధులు రూ.5 లక్షలు, సాధారణ నిధుల నుంచి రూ.10 లక్షలతో పూర్తిస్థాయిలో సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అన్నంసతీష్ మాట్లాడుతూ బలహీనవర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందన్నారు. పెద్దఎత్తున పెన్షన్‌లు ఇచ్చి ప్రతికుటుంబానికి భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి ఎన్టీఆర్ సుజల వాటర్ ప్లాంట్ నిర్మించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మంతెన అనంతవర్మ, తెలుగురైతు జిల్లా అధ్యక్షుడు రావిపూడి నాగమల్లేశ్వరరావు, పార్టీ జిల్లా కార్యదర్శి బడుగు నాగేశ్వరరావు, మండలపరిషత్ ఉపాధ్యక్షురాలు నక్కావైదేహమ్మ, గ్రామపెద్దలు, పార్టీశ్రేణులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు అండ టీడీపీ



మిలీనియం మార్చ్ గోడపత్రికను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ సతీష్ ప్రభాకర్

బాపట్ల టౌన్ : ప్రభుత్వ ఉద్యోగులకు తెలుగుదేశం ప్రభుత్వం అన్నివేళలా అండగా ఉంటుందని ఎమ్మెల్సీ అన్నం సతీష్‌ప్రభాకర్ అన్నారు. గురువారం సెప్టెంబర్ 1న ఆంధ్రప్రదేశ్ కంట్రీబ్యూటరి పింఛన్ ఉద్యోగుల సంఘం నిర్వహించే మిలీనియం మార్చ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరిస్తుందని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ కంట్రీబ్యూటరి ఫించన్ ఉద్యోగుల సంఘం బాపట్ల డివిజన్ కన్వీనర్ ఉయ్యాల సురేష్ మాట్లాడుతూ 2004 తర్వాత ప్రభుత్వ ఉద్యోగంలో చేరినవారు ఫించన్ కోల్పోయారని ఈ విధమైన విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. మిలీనియం మార్చిలో సీపీఎస్ ఉద్యోగులంతా పాల్గొనాలని కోరారు. ఏపీసీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం మురళీమోహన్, నాగార్జున, వీరబాబు, శివాంజనీయులు, ఉదయ్‌గోపి, ఖాశిం, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

బేతపూడి (బాపట్ల) : మండలంలోని బేతపూడి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ శంకుస్థాపన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా నాయకులు హాజరయ్యారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కోన రఘుపతి, ఎమ్మెల్సీ అన్నంసతీష్‌ప్రభాకర్, వేగేశనఫౌండేషన్ చైర్మన్ వేగేశన నరేంద్రవర్మ, గోపాలం రామస్వామి, లక్ష్మీకళ, కంచర్ల హరిప్రసాద్, మాజీ ఎమ్మెల్యే మంతెన అనంతవర్మ, నల్లమోతు సాయిరెడ్డి, మార్కెట్‌యార్డ్‌చైర్మన్ పెనుమెత్స ఆంజనేయరాజు, కాంగ్రెస్‌పార్టీనాయకుడు చేజర్ల నారాయణరెడ్డి, రావిపూడి నాగమల్లేశ్వరరావు, కావూరి శ్రీనివాసరెడ్డి, నక్కావేదేహమ్మ, కోట రహీమ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌డీఆర్‌ఎఫ్ సేవలు అభినందనీయం



మాట్లాడుతున్న అర్బన్ సీఐ కోటేశ్వరరావు

పొన్నూరుటౌన్: వినుకొండలో బోరుబావిలో పడిన చిన్నారిని రక్షించిన ఎన్‌డీఆర్‌ఎఫ్ సేవలు అభినందనీయమని అర్బన్ సీఐ కోదాటి కోటేశ్వరరావు అన్నారు. పట్టణంలోని ఐలాండ్ సెంటర్‌లో పట్టణాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది అభినందన ర్యాలీని విద్యార్థులతో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన అర్బన్ సీఐ కోదాటి కోటేశ్వరరావు మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి వినుకొండలో బోరుబావిలో పడిన చిన్నారి చందును రక్షించారన్నారు. రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొన్న సిబ్బందిని విద్యార్థులతో కలసి సీఐ అభినందించారు. కార్యక్రమంలో శ్రీచైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ బాషా, పట్టణాభివృద్ధి కమిటీ కన్వీనర్ షేక్ యాసిన్‌బాబా, పోలీసు సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వాస్తు హోమం

నాగులపాడు(పెదనందిపాడు): మండల పరిధిలోని నాగులపాడు కోదండరామాలయ జీర్ణోద్ధరణ సందర్భంగా పూర్వపు విగ్రహాలను బాల ఆలయంలో ఉంచేందుకు గురువారం విశేష పూజలు నిర్వహించారు. వేదపండితులు కె.వెంకటరమణశాస్త్రి ఆధ్వర్యంలో వేద పండితులు విఘ్నేశ్వర, కలశ, మండపారాధన, పంచగవ్య పూజలు, వాస్తుహోమం చేశారు. ఎస్.దత్తాత్రేయశర్మ స్వామివారికి పూజలు నిర్వహించారు. విగ్రహాలను బాల ఆలయంలో ఉంచారు. కార్యక్రమంలో శృంగేరీ శారదా పీట పరిపాలన కమిటీ సభ్యులు, అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

గండం... గట్టెక్కేదెలా..?

నరసరావుపేట: నాగార్జున సాగర్ కుడికాలువ పరిధిలో నీటి సంక్షోభం నెలకొనడం వల్ల పల్లెలతో పాటు పట్టణాల్లో కూడా తాగునీటి ఎద్దడి నెలకొననుంది. రోజురోజుకు ఈ సమస్య తీవ్రరూపం దాలుస్తున్నది. సాగర్ నుంచి నీటి విడుదలపై ప్రభుత్వం మీనమేషాలు లెక్కపెడుతున్నది. దీంతో ఆయకట్టు పరిధిలోని లక్షలాది మంది ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పుష్కలంగా వర్షాలు కురుస్తున్నా తాగేందుకు రక్షితనీరు దొరకని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కృష్ణానది పరివాహక ప్రాంతాలలో వర్షాలు లేక శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులు వెలవెలబోతున్నాయి. కనిష్ఠ స్థాయి కంటే దిగువకు ఈ ప్రాజెక్టుల్లోని నీటినిల్వలు తరిగిపోయాయి. సాగర్ కుడికాలువ నీటిసరఫరాతోనే వందలాది గ్రామాల తాగునీటి అవసరాలు ముడిపడివున్నాయి. సాగర్‌లో గతంలో ఎన్నడూలేనివిధంగా నీటి మట్టం పడిపోయింది. శ్రీశైలంలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. నాగార్జునసాగర్‌లో 312.05 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం కాగా 115.78 టీఎంసీల నీటి నిల్వలు వున్నాయి. శ్రీశైలంలో నీటి నిల్వలు 20.19 టీఎంసీలకు పడి పోయింది.

చెరువులు నింపకపోతే నీటిసరఫరా నిలిపివేత

గ్రామాల్లోని చెరువుల్లో నీటినిల్వలు అడుగంటాయి. కొన్ని గ్రామాల్లో చెరువులు పూర్తిగా ఎండిపోయాయి. నీరు అడుగంటడంతో జలాలు కలుషితమవుతున్నాయి. నీటి సరఫరాకు ఈ నీరు వినియోగించే పరిస్థితి లేదు. అలాగే 240పైగా చెరువుల్లో నీటి నిల్వలు తరిగిపోయినట్టు ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ లెక్కతేల్చింది. ఈ చెరువుల్లో వున్న నీరు ఈ నెలాఖరు వరకే సరిపోతుందని అంచనా వేసింది. నెలాఖరులోగా చెరువులకు నీటిసరఫరా జరగకపోతే మంచినీటి పథకాలు మూతపడతాయని, తాగునీటి సరఫరా నిలిచిపోతుందని నిర్ధారించింది. ఈ మేరకు ప్రభుత్వానికి ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ నివేదిక పంపింది. దీనిపై ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన నేటి వరకు లభించలేదు.



ఎండిపోతున్న కుంకలగుంట తాగునీటి చెరువు

పట్టణాల్లోనూ ఎండిపోనున్న చెరువులు

పురపాలక సంఘాల్లో కూడా తాగునీటి చెరువుల్లో నీటి నిల్వలు తరిగిపోతున్నాయి. రోజురోజుకి ప్రమాదకర పరిస్థితికి నీటినిల్వలు చేరుతున్నాయి. వినుకొండ పట్టణంలో అయితే గడ్డు పరిస్థితులు నెలకొంటున్నాయి. ఈ మునిసిపాలిటీ పరిధిలో రోజు మార్చి రోజు ఐదు ఎంఎల్‌డీ నీటి సరఫరా జరుగుతోంది. ఈ పట్టణంలోని చెరువులో ఉన్న నీటి నిల్వలు 11 సార్లు సరఫరాకు సరిపోతాయి. అంటే దాదాపు ఈనెలాఖరుకు ఈ చెరువు ఎండిపోయే పరిస్థితి. ఇక్కడ 11 ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నారు. చిలకలూరిపేట పట్టణంలో రోజు మార్చి రోజు ఒక పూట నీటిని సరఫరా చేస్తున్నారు. చెరువులో నీటితో పాటు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాను అధికం చేశారు. 16ట్యాంకర్ల ద్వారా 113ట్రిప్పులు నీటిసరఫరా ఈ పట్టణంలో చేస్తున్నారు. మాచర్ల, సత్తెనపల్లి మునిసిపాలిటీల్లో కూడా చెరువుల్లో నీటినిల్వలు తరిగిపోతున్నాయి. పిడుగురాళ్ళ పట్టణంలో 892 బోర్లు ఉండగా 537 బోర్లు ఎండిపోయాయి. ఇక్కడ నీటిసరఫరా అతి తక్కువస్థాయిలో జరుగుతున్నది. 2.5 ఎంఎల్‌డీ నీటిని మాత్రమే సరఫరా చేస్తున్నారు. నరసరావుపేట పురపాలక సంఘంలో కూడా ఒక పూటకు నీటి సరఫరాను కుదించారు. పట్టణాల్లో కూడా తాగునీటి ఎద్దడి తరుముకొస్తున్నది.

తాగునీటి గండం గట్టెక్కాలంటే...

కుడికాలువ పరిధిలో ఉన్న చెరువులను తక్షణమే నింపాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. 507 చెరువులు ద్వారా తాగునీటి సరఫరా జరుగుతున్నది. వీటిలో ఈనెలాఖరుకు 240పైగా చెరువులు ఎండిపోనున్నాయి. వినుకొండ మునిసిపాలిటీ చెరువు కూడా ఈనెలాఖరుకు ఎండుతుంది. ఈనేపథ్యంలో గ్రామాలు, పట్టణాలు కూడా తాగు నీటికి కటకటలాడనున్నాయి. నాగార్జునసాగర్ నుంచి తక్షణమే నీటి సరఫరా కుడికాలువకు చేస్తేనే తాగునీటి సమస్యలు తీరుతాయి. ఐదు టీఎంసీల నీరు గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో తాగునీటి అవసరాలకు అవసరమవుతుందని ఇరు జిల్లాల ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ, మునిసిపల్ అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపారు. దీనిపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలి. శ్రీశైలం నుంచి నీటిని విడుదల చేస్తేనే సాగర్ నుంచి నీటిసరఫరాకు సాధ్యమవుతుందని నీటిపారుదలశాఖ అధికారులు చెపుతున్నారు. ప్రభుత్వం మేల్కొనకుంటే ప్రజల గొంతెండటం ఖాయం. సాగునీటి మాట ఎలా వున్నా తాగుకు నీరు ఇచ్చి ఆదుకోవాలని ఆయకట్టులో బాధిత ప్రజలు కోరుతున్నారు.

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వాస్పత్రులు: లక్ష్మీపతి



కారుచోల ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం భవనాన్ని పరిశీలిస్తున్న లక్ష్మీపతి, బీజేపీ నాయకులు

కారుచోల(యడ్లపాడు): కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులను తీర్చిదిద్దినట్లు ఆంధ్రప్రదేశ్ వైద్యసేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ ఆర్.లక్ష్మీపతి పేర్కొన్నారు. గురువారం యడ్లపాడు, కారుచోల గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా లక్ష్మీపతి మాట్లాడుతూ గత మూడేళ్ళ కాలంలో వైద్య ఆరోగ్యశాఖలో ఎన్నో సంస్కరణలు చేపట్టారన్నారు. ప్రభుత్వాసుపత్రులలో మౌలికవసతుల కల్పనకు వెనుకంజ వేయడం లేదన్నారు. ప్రభుత్వ పనితీరుకు కొలమానాలుగా విద్య, వైద్య రంగాలను చూస్తారని, ఆ రెండింటిని ప్రజలకు అందించడంలో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం విజయం సాధించిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య పరికరాలు, మందుల కొనుగోలుకు రూ.400 కోట్లను కేటాయించారన్నారు. 75 శాతం రాయితీపై మోచిప్పల ఆపరేషన్‌లను చేయిస్తున్నామని, ఆసుపత్రుల్లో పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు వివరించారు. గతంలో కన్నా ప్రభుత్వాసుపత్రులలో వైద్యం చేయించుకునేవారి సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. కారుచోలలోని ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని సందర్శించిన ఆయన శిథిలావస్థకు చేరిన భవనం స్థానంలో నూతన భవనాన్ని నిర్మించి వైద్యసేవలను ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. ఆయన వెంట బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు పోట్రు పూర్ణచంద్రరావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు వేగేశ్న అంజిరాజు, బీజేపీ చిలకలూరిపేట పట్టణ అధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షుడు గోరంట్ల సత్యనారాయణ, బీజేపీ మండల అధ్యక్షుడు ఇస్కేపల్లి కృష్ణంరాజు, నాయకుడు పొత్తూరి బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.



టర్మరిక్ మర్చంట్స్ అసోసియేషన్ హాలులో సమావేశమైన పసుపు వ్యాపారులు

టర్మరిక్ మర్చంట్స్ అసోసియేన అధ్యక్షుడిగా పడుచూరి

దుగ్గిరాల: స్థానిక టర్మరిక్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పడుచూరి శ్రీనివాసు నియమితులయ్యారు. నూతన కార్యవర్గాన్ని ఎన్నుకునేందుకు గురువారం సాయంత్రం పసుపు వ్యాపారులు అసోసియేషన్ భవనంలో సమావేశమయ్యారు. కార్యదర్శిగా గూడూరు వెంకట్రావు, కోశాధికారిగా కొలగాని భవానిప్రసాద్ నియమితులు కాగా మిగిలిన సభ్యులను నియమించాల్సి ఉందని కార్యదర్శి వెంకట్రావు తెలిపారు. జంపాల వెంకటకృష్ణారావు, పొన్నం సాంబశివరావు తదితర పసుపు వ్యాపారులు సమావేశానికి హాజరయ్యారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు ఏఎంజీ విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న అరుణ్‌కుమార్ కంటి మహంతి

చిలకలూరిపేట: కడప జిల్లాలోని ప్రొద్దుటూరులో ఈనెల 19నుంచి 21వ తేదీ వరకు జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఏఎంజీ విద్యార్థులు ఎంపికయ్యారు. అండర్ 14 బాలుర విభాగంలో భానునాయక్ (ట్రైయాత్లిన్), పవన్ (600 మీ పరుగు), అండర్ 16 బాలుర విభాగంలో రామకృష్ణ (100మీ పరుగు), అశోక్ (400మీ పరుగు), రాజ్‌కుమార్ (200మీ పరుగు), కళ్యాణ్ (డిస్కస్‌త్రో, షాట్‌పుట్), అండర్ 16 బాలికల విభాగంలో పి.జ్యోతి (100మీ పరుగు), లావణ్య (100మీ పరుగు), శ్రేయ (డిస్కస్‌త్రో) పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఏఎంజీ పాఠశాల ఆవరణలో గురువారం జరిగిన అభినందన సభలో ఏఎంజీ డైరెక్టర్ అరుణ్‌కుమార్ కంటి మహంతి విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో మంచి విజయాలు సాధించి ఏఎంజీ సంస్థకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంస్థ సీపీవో కృపారావు, ఉన్నత పాఠశాల హెచ్‌ఎం పి.మేరి, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం కె.కృపాదానం, వ్యాయామ ఉపాధ్యాయులు రాజు, రాజేష్, వీరశేఖర్, జీవని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గొల్లభామగా పూజలందుకుంటున్న కాకతీదేవి

అమరావతి: నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని పేరును అమరావతిగా నామకరణం చేసేందుకు మూలమైన చారిత్రక అమరావతిలోని ధరణికోట గ్రామంలో సుమారు 800సంవత్సరాల క్రితం కాకతీయులచే పూజలందుకున్న వారి కులదైవం కాకతీదేవిని స్థానికులు గొల్లభామగా పూజిస్తున్నారు. ధరణికోటకు గ్రామదేవతగా గ్రామానికి నైరుతీ దిక్కులో కొలువై ఉన్న బలుసులమ్మ ఆలయంతోపాటు కాకతీదేవి ఆలయం కూడా ఉంది. పూర్వం వైభవాన్ని సంతరించుకున్న ఈ ఆలయాలు కాలక్రమేణ ఆదరణ కోల్పోయాయి. అయితే రెండేళ్లుగా మళ్లీ పూర్వవైభవాన్ని సంతరించుకుంటున్నాయి. 2002 వరకు బలుసులమ్మ ఆలయం శిథిలావస్థకు చేరివుండేది. అందులో అమ్మవారి విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకు పోయి 2005ఆగస్టు 15న తిరిగి ఆలయ సమీపంలో పడవేసి వెళ్లారు. అపహరించుకు పోయినవారికి అపదలు కలగడంతో బలుసులమ్మను తిరిగి తీసుకువచ్చారని స్థానికులు చెపుతారు. అప్పటి నుంచి ఆలయంలో స్థానికులు అమ్మవారిని ప్రతిష్ఠించి పూజాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అయితే కాకతీయులు ఆరాధ్యదైవం కాకతీదేవి మాత్రం మరుగునపడిపోయి గొల్లభామగా భక్తులచే పిలవబడుతూ పూజలందుకుంటోంది. పురావస్తు శాఖ అధికారులు నిర్వహించిన పరిశోధనల్లో ఎనిమిది చేతులతో రాతిపై చెక్కబడి ఉన్న అమ్మవారు కాకతీదేవిగా నిర్ధారించారు. అంతేగాక చారిత్రక ప్రాధాన్యాన్నిబట్టి వారసత్వ నిధులతో ఆలయం వరకు సీసీ రహదారి ఏర్పాటు చేసి ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు.



పూజలందుకుంటున్న కాకతీదేవి, ధరణికోట గ్రామదేవత బలుసులమ్మ



ధరణికోటలో కొలువై ఉన్న చారిత్రక బలుసులమ్మ, కాకతీదేవి ఆలయాలు

నేడు పట్టణంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

నరసరావుపేట : తహసీల్దార్ కార్యాలయంలో నిర్మిస్తున్న ఇండోర్ విద్యుత్ సబ్ స్టేషన్ పనుల నేపథ్యంలో పట్టణంలోని వివిధ ప్రాంతాలలో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్టు ఏఈ మహేశ్వరరెడ్డి గురువారం తెలిపారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 2 గంటల వరకు స్టేషన్ రోడ్డు, వరవకట్ట, అరండల్‌పేటలలో మోర్ సెంటర్ ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిచి పోతోందని వివరించారు. ఈ మార్పును వినియోగ దారులు గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

మురుగు సమస్యలను పరిష్కరించాలి

● డయల్ యువర్ చైర్మన్‌లో ఈ సమస్యలపైనే అధిక ఫిర్యాదులు ● మొత్తంగా 25 అందాయి
● సమస్యలన్నీ పరిష్కరిస్తామన్న చైర్మన్


డయల్ యువర్ చైర్మన్‌లో సమస్యలు స్వీకరిస్తున్న మునిసిపల్ చైర్మన్ సుబ్బరాయ గుప్తా

నరసరావుపేట : మునిసిపల్ కార్యాలయంలో గురువారం జరిగిన డయల్ యువర్ చైర్మన్‌కు పట్టణంలో నెలకొన్న వివిధ సమస్యలపై 25 ఫిర్యాదులందాయి.

"మురుగు కాలువల నిర్మాణం అస్తవ్యస్తంగా జరుగుతుంది. ఇబ్బందులు పడుతున్నాం. సాంబశివపేటలో మురుగు కాలువల కోసం తవ్వి వదిలేశారు. కాలువలు పునరుద్ధరించాలి. ముత్తయ్య తోటలో కాలువల కోసం రోడ్డు తవ్వారని, కాలువలు నిర్మించడంలో జాప్యం జరుగుతోంది. వెంటనే ఇక్కడ కాలువలు నిర్మించాలని కోరుతున్నాం. 33వ వార్డులో నూతనంగా నిర్మించిన కాలువలో నీరు పారడం లేదు. ఇస్లాంపేట 1, 3వ లైన్లలో కల్వర్టులు ఎత్తుగా నిర్మించారు. దీంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ప్రకాష్ నగర్ శారదాంబ సినిమా హాల్ వెనుక ప్రాంతంలో తాగు నీరు కలుషితమవుతోంది. ఏనుగుల బజారులో నెలకొన్న తాగు నీటి సమస్యను నెలకొంది. ప్రకాష్ నగర్ మెయిన్ రోడ్డులో గేదెలను కట్టి వేస్తున్నారు. ప్రకాష్ నగర్ సప్తపది కల్యాణ మండపం ప్రాంతంలో మురుగు నీటి కనెక్షన్‌లు సక్రమంగా లేవు. 60 అడుగుల రోడ్డులో తాగు నీటి సమస్యలు ఉన్నాయి. చైతన్య స్కూల్ వద్ద భూగర్భ డ్రెయినేజీ పైపులైన్ కోసం తవ్విన గోతులను పూడ్చాలి. ప్రశాంతి నగర్‌లో గృహాల నుంచి చెత్త సేకరణ జరగటం లేదు అని " డయల్‌యువర్ చైర్మన్‌కు ఫిర్యాదులను ప్రజానీకం చేశారు. స్పందించిన చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా, అందిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ఏ భాను ప్రతాప్, మునిసిపల్ ఇంజనీరు జీ వెంకటేశ్వరరావు, టీపీవో కృష్ణ సముద్రుడు, ఎస్ఎస్ ఈశ్వరరెడ్డి, డీఈ జే శివరామకృష్ణ, ఆర్వో శ్రీనివాసరావు, టీపీఎస్ సాంబయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు సారథి, షఫీ, మేనేజర్ శర్మ పాల్గొన్నారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం

నరసరావుపేట టౌన్ : స్థానిక ఎన్‌జీవో కాలనీ కమ్మ బాలికల వసతి గృహంలో ఉంటున్న పెమ్మసాని పావనికి గురువారం బొల్లు రాజేశ్వరి కృష్ణారావు చారిటుబల్ ట్రస్టు రూ.20వేలు ఆర్థిక సాయం అందజేసింది. పెమ్మసాని పావని స్థానిక సాయి తిరుమల ఎన్‌వీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ రెండో సంవత్సరం చదువుతోంది. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యుడు బొల్లు వెంకటేశ్వరరావు, సాయి నిహారిక నర్సింగ్ హోం అధినేత డాక్టర్ బొల్లు సాయి రామ్, బొల్లు రాజేంద్ర ప్రసాద్, మర్లపాటి హనుమంతరావు, ఎం రామకృష్ణ, కే నాసరయ్య, కంచేటి రాంబాబు పాల్గొన్నారు.


ఆర్థిక సహాయం అందజేస్తున్న చారిటబుల్ ట్రస్టు సభ్యులు

ఒకరి అవయవ దానంతో ఎనిమిది మందికి వెలుగు

● స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు


కుటుంబ సభ్యులను సత్కరిస్తున్న స్పీకర్ డాక్టర్ కోడెల, మంత్రి కొల్లు రవీంద్ర

నరసరావుపేట టౌన్ : అవయవదానం ఒకరు చేస్తే ఎనిమిది మంది జీవితాలలో వెలుగులు నింపొచ్చని స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. గురువారం స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో అవయవదానం చేసిన కుటుంబ సభ్యులను సత్కరించారు. ఈ సందర్భంగా కోడెల మాట్లాడారు. దగ్గరి వారు చని పోవటం బాధాకరం అని అన్నారు. అవయవ దానం చేయటం గొప్ప విషయం అన్నారు. బుధవారం పట్టణంలో ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన కోలా వెంకటేశ్వర్లు మృతి చెందగా అతడి కుటుంబ సభ్యుల అనుమతితో నేత్రాలు సేకరించారు. మృతుడి కుమారుడు ఆనంద స్వరూప్, కుటుంబ సభ్యులను ఈ వేదిక పై సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం సీఎం సహాయ నిధి నుంచి పొనుగోటి సాయిలక్ష్మికి రూ 22,500 చెక్కును మంత్రి కొల్లు రవీంద్ర, స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు అందజేశారు. కార్యక్రమంలో స్టేడియం కన్వీనర్ మందాడి రవి పాల్గొన్నారు.

చెల్లని చెక్కు కేసులో నిందితుడికి 6 నెలల జైలు

నరసరావుపేట లీగల్ : చెల్లని చెక్కు కేసులో నిందితుడికి ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ స్థానిక మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్‌పీడీ వెన్నెల గురువారం తీర్పు వెలువరించారు. తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని శ్రీనివాస నగర్ కాలనీకి చెందిన నిందితుడు నాయుడు బాబు పట్టణంలోని బరంపేటకు చెందిన గుడే ప్రసన్న వద్ద 2012 ఏప్రిల్ 12న రూ 10 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. చెల్లింపుల్లో భాగంగా 2014 సెప్టెంబరు 1న చెక్కు ఇచ్చాడు. ఆ చెక్కును ప్రసన్న తన బ్యాంక్ ఖాతాలో జమ కోసం వెళ్లాడు. అది చెల్ల లేదు. ఈ మేరకు కోర్టులో కేసు దాఖలు చేసుకున్నాడు. విచారణ అనంతరం నిందితుడిపై ఆరోపణలు ఏకీభవిస్తూ కోర్టు పై విధంగా తీర్పు వెలువడింది.

బోరు బావులను వెంటనే మూసి వేయాలి

ఫిరంగిపురం : కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పంచాయతీల్లోనూ వినియోగంలో లేని బోరు బావులను వెంటనే మూసి వేయాలని డీపీవో జే అరుణ తెలిపారు. గురువారం ఫిరంగిపురం గ్రామంలో పర్యటించిన ఆమె మాట్లాడారు. రెండు రోజుల్లో మండలంలోని సర్పంచ్‌లు, అధికారులు కలసి పర్యటించి తెర చి ఉన్న బోరు బావులను మూసి వేయించాలన్నారు. ఈ సందర్భంగా విజ్ఞానపురంలోని బోరు బావిని గమనించిన ఆమె వినియోగంలో లేకుంటే మూసి వేయాలన్నారు. మురుగు కాలువలను శుభ్రం చేయించాలన్నారు. కార్యక్రమంలో ఈవోఆర్‌డీ జీ లక్ష్మీదేవి, ఈవో జవహర్‌లాల్ నెహ్రూ, సర్పంచ్ పెరికల వసుంధరాదేవి పాల్గొన్నారు.

ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఇన్‌చార్జిగా షేక్ గౌస్

ఫిరంగిపురం : తాడికొండ నియోజక వర్గ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఇన్‌చార్జిగా బేతపూడికి చెందిన షేక్ మహమ్మద్ గౌస్ అలియాస్ అక్బర్‌ను ఎంపిక చేశారు. గురువారం మండలంలోని బేతపూడి గ్రామంలో జరిగిన రాష్ట్ర ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర చైర్మన్ షేక్ రఫీ మాట్లాడారు. ముస్లింలను ఐక్య పరచి బలోపేతం చేయటమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. మండలాలు, గ్రామాల వారీగా ఇన్‌చార్జిలను నియమిస్తున్నా మన్నారు. కార్యదర్శిగా కొండవీటి సుభానినీ ఎంపిక చేశారు.

ఇలా ఉంటే .. నడక సాగేదెలా?



మండలంలోని విప్పర్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎదుట వర్షం కురిస్తే చిత్తడిగా రహదారి మారుతోంది. విద్యార్థులు ఈ రహదారి గుండా పాఠశాలకు వెళ్ళాలంటే ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పాలకులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కావటం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి రహదారికి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

-రొంపిచర్ల

పేదల విద్యాభివృద్ధికి సహకరిస్తాం

చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు శ్రీనివాసరావు


విద్యార్థులకు నగదుసాయం అందిస్తున్న శ్రీనివాసరావు, డాక్టర్ అశోక్, గ్రామస్థులు

జానపాడు(పిడుగురాళ్లటౌన్): పల్నాడు ప్రాంతంలో పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తమవంతు సహకారమందిస్తామని చింతలపూడి చారిటబుల్‌ట్రస్ట్ వ్యవస్థాపకులు చింతల పూడి శ్రీనివాసరావు అన్నారు. చింతలపూడి వెంకటేశ్వర్లు(పొట్టయ్య) 15వ వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం జానపాడు గ్రామంలో నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్య, వైద్యపరంగా నిరుపేదలైన వారికి తమ సాయం కొనసాగుతూనే ఉంటుందని వివరించారు. గ్రామానికి చెందిన డిగ్రీ విద్యార్థులు గణేష్, లక్ష్మీప్రసన్న, ఇంజనీరింగ్ విద్యార్థి నసీమాలకు రూ.10వేల చొప్పున రూ.30వేలు అందజేశారు. కార్యక్రమంలో పల్నాడు హాస్పటల్ వైద్యులు చింతలపూడి అశోక్‌కుమార్, డాక్టర్ రమ్యహారిక, విజయ్‌కుమార్(బాబు), గ్రామ పెద్దలు కూరపాటి పకీరయ్య, కాసరగడ్డ భిక్షపతి, బండ్ల వీరయ్య, వడ్లమూడి వెంకటేశ్వర్లు, కొంకాసాయి, బొగ్గవరపు వెంకటేష్, కాటూరి వెంకట్రావు పాల్గొన్నారు. అదే విధంగా జూలకల్లు గ్రామంలో గురువారం సాయంత్రం వృద్ధులు, మహిళలు, వికలాంగులకు రూ.50వేలు నగదుసాయాన్ని డాక్టర్ అశోక్‌కుమార్ అందజేశారు.

ముఖ్యమైన ఫోన్ నెంబర్లు

శాసన సభ్యుడు	: 9440993399
మునిసిపల్ చైర్మన్	: 9848157403
ఆర్డీవో	: 9849150077
ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్	: 9885334747
బ్లడ్ బ్యాంక్	: 08647- 224455
మునిసిపల్ కమిషనర్	: 9849905831
డీఎస్పీ	: 9440796209
నరసరావుపేట తహసీల్దార్	: 9849904024
నరసరావుపేట ఎంపీడీవో	:9849903369
ఆర్టీసీ డీఎం	: 9959225428
వ్యవసాయ అధికారి	: 8886614117
నీటి పారుదల శాఖ ఎస్‌ఈ	: 9490757900
పబ్లిక్ హెల్త్ ఈఈ	: 9849906229
పౌర సరఫరాల అధికారి	: 9701027286

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవి కాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం: ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య **సెల్ నెంబర్**: 9985411239

సినిమా గైడ్

ఈశ్వరమహల్	దువ్వాడ జగన్నాథం
విజేత	లై
చిత్రాలయ	నక్షత్రం
శారదాంబ	జయ జానకి నాయక
రవికళామందిర్	ఫిదా
లక్ష్మీనరసింహ	నేనే రాజు...నేనే మంత్రి

నరసరావుపేట కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమోటా:55, బెండ:20, గోరుచిక్కుళ్లు:30, వంకాయలు:40, బీర:30, పచ్చిమిర్చి:50, క్యారెట్:80, బంగాళదుంప:25, దోస:20, దొండ: 25, క్యాబేజి:30, కాకర:40, బీట్‌రూట్:50, పెద్ద చిక్కుళ్లు:60, క్యాలీఫ్లవర్:40, కీరదోస:40, సొరకాయ(1):15, ములక్కాయ(1):రూ.8

వామ్మో.. దమ్ము ట్రాక్టర్లు !

నకరికల్లు : అద్దంకి - నార్కెట్‌పల్లి ప్రధాన రహదారిపైనా, మండలంలోని అంతర్గత రహదారులపైనా దమ్ము ట్రాక్టర్లు యథేచ్ఛగా తిరుగుతున్నాయి. దీంతో బీటీ, సీసీ రోడ్లు పాడవుతున్నాయి. ఇప్పటికైనా దమ్ము ట్రాక్టర్లను నియంత్రించాలని స్థానికులు కోరుతున్నారు.



ఎమ్మెల్యే సారూ...

లోఓల్టేజీ సమస్య పరిష్కరించరూ..

ఆ గ్రామంలోని ఒక సామాజిక తరగతికి చెందిన కాలనీలో లోఓల్టేజీ సమస్య పట్టిపీడిస్తోంది. దీపాలు వెలగడం లేదు. పైగా విద్యుత్తు ఎప్పుడు పోతుందో? వస్తుందో? తెలియని పరిస్థితి. వ్యవసాయ పనులు చేసి సాయంత్రానికి వస్తున్న వారు కొంతసేపు ఫ్యాన్ గాలిలో సేద తీరడానికి వీల్లేని దుస్థితి. ఆ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేదని వాపోతున్నారు. ఇదీ స్థానిక ఎమ్మెల్యే గోపిరెడ్డి స్వగ్రామమైన బుచ్చిపాపన్నపాలెంలోని బీసీ కాలనీ వాసుల ఆవేదన.ఆ వివరాలు.

- ఎమ్మెల్యే గోపిరెడ్డి స్వగ్రామం బుచ్చిపాపన్నపాలెంలోని బీసీ కాలనీలో ఇదే సమస్య
- ఇబ్బందుల్లో ప్రజలు
- పట్టించుకోని అధికారులు
- లబోదిబోమంటున్న వైనం

రొంపిచర్ల :మండలంలోని బుచ్చిపాపన్నపాలెం శాసన సభ్యుడు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి స్వగ్రామం. ఆయన సొంత గ్రామంలోనూ సమస్యలు పరిష్కారానికి నోచడం లేదు. బీసీ కాలనీలో 200 కుటుంబాల వారు నివసిస్తున్నారు. వారు లోవోల్టేజీతో కొన్ని రోజులుగా అగచాట్లు పడుతున్నారు. విద్యుత్ లోవోల్టేజీ, ఎప్పుడు కరెంటు ఉంటుందో? పోతుందో? తెలియని పరిస్థితి. విద్యుత్ గృహోపకరణాలు పని చేయటం లేదు. ఉదయం పనులకు వెళ్ళి సాయంత్రం ఇంటికి రాగానే కరెంటు లేక పోవటంతో వారు పడుతున్న కష్టాలు వర్ణాణాతీతంగా ఉన్నాయని వాపోతున్నారు. లోవోల్టేజీ సమస్యను పరిష్కరించాలని విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండాపోయింది. ఇప్పటికైనా శాసన సభ్యుడు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గానీ, విద్యుత్ శాఖ అధికారులు గానీ వెంటనే సమస్యను పరిష్కరించాలని బీసీ కాలనీ వాసులు కోరుతున్నారు.

శ్రీత్రికోటేశ్వరస్వామిని దర్శించుకున్న మంత్రి కొల్లు



నరసరావుపేట : కోటప్పకొండ శ్రీత్రికోటేశ్వర స్వామిని గురువారం క్రీడల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామికి ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ లాంఛనాలతో మంత్రి రవీంద్రకు అర్చకులు ఘన స్వాగతం పలికారు. శాసన సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు కూడా స్వామిని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం మంత్రి రవీంద్రకు స్వామి శేషవస్త్రాన్ని, చిత్ర పటాన్ని, ప్రసాదాన్ని డాక్టర్ కోడెల అందజేశారు. కోటప్పకొండలో జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రి పరిశీలించారు. పర్యాటక కేంద్రాన్ని ఆయన సందర్శించారు.

లలిత కళావేదికకు శంకుస్థాపన

నకరికల్లు : మండలంలోని దేచవరం మోడల్ స్కూల్‌లో గురువారం లలిత కళావేదిక నిర్మాణానికి నిర్మాణ దాత గంగవరపు కోటేశ్వరరావు శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వీలైనంత త్వరగా ఈ కళావేదిక నిర్మాణాన్ని పూర్తి చేయనున్నట్టు తెలిపారు. పాఠశాల విద్యార్థుల కోసం గంటకు 500 లీటర్ల సామర్థ్యం గల ఆర్‌వోఆర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తామ న్నారు. కళావేదిక రూ.2లక్షలు, వాటర్ ప్లాంట్‌కు రూ.75వేలు ఖర్చు చేయనున్నట్టు తెలిపారు. స్కూల్ హాస్టల్ ప్రారంభ సభలో డాక్టర్ కోడెల శివప్రసాదరావు సమక్షంలో బుధవారం గంగవరపు కోటేశ్వరరావు కళావేదిక నిర్మాణం చేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దొండేటి రేవతి, గంగవరపు లక్ష్మణ్, పెమ్మసాని వెంటరావు, కంకణంపాటి వీరయ్య, కందుల వేమారెడ్డి, ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు పాల్గొన్నారు.



దేచవరం మోడల్ స్కూల్‌లో లలిత కళావేదికకు శంకు స్థాపన చేస్తున్న గంగవరపు కోటేశ్వరరావు

నిరుపయోగంలోని బోరులను మూసివేయాలి

నకరికల్లు : మండలంలో నిరుపయోగంగా ఉన్న బోరు బావులను మూడు రోజుల్లో మూసి వేయాలని తహసీల్దార్ ఎంఎల్ సంజీవ కుమారి ఆదేశాలు జారీ చేశారు. వినుకొండ మండలం ఉమ్మడివరం ఘటనతో జిల్లా ఉన్నతాధికారులు గురువారం కాన్ఫరెన్స్ నిర్వహించి, అధికారులకు ఆదేశాలిచ్చారు. మండలంలోని చల్లగుండ్లలో గురువారం మూడు బోరు బావులను అప్పటికప్పుడే మూసి వేయించినట్లు తహసీల్దార్ తెలిపారు. అన్ని గ్రామాలలోనీ బోరు బావుల వివరాలను సేకరించి మూడు రోజుల్లో మూసి వేయించే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. బోరు బావుల గురించి సమాచారం ఇచ్చిన వారికి రూ 10వేలు బహుమతిని ప్రకటించినట్టు తెలిపారు.

అభివృద్ధిని చూసి పార్టీలోకి వస్తున్నారు

రొంపిచర్ల : మండలంలోని అలవాల గ్రామంలో టీడీపీ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి పలువురు పార్టీలోకి చేరుతున్నట్టు సొసైటీ డైరెక్టర్ కంచర్ల చిన యలమంద తెలిపారు. మాజీ ఎంపీపీ వెన్నా బాలకోటిరెడ్డి ఆధ్వర్యంలో 60 కుటుంబాలకు చెందిన 150 మంది గురువారం నరసరావుపేటలోని పార్టీ కార్యాలయంలో చేరారు. వారికి యార్డు చైర్మన్ మెట్టు వెంకటేశ్వరరెడ్డి, పార్టీ నేతలు కోనేటి శ్రీనివాసరావు, కొలికొండ కొండలు, కొల్లి ఆంజనేయులు, గంగుల పెద్దిరెడ్డిలు పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. గ్రామంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీల్లో అభివృద్ధి పనులను చేపట్టినట్టు మాజీ ఎంపీపీ వెన్నా బాలకోటిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కంచర్ల చిన్న, బండారు లక్ష్మయ్య, కోటయ్య పాల్గొన్నారు.

వనం-మనం మొక్కలను పరిరక్షించాలి

- ఐదు గ్రామాలకు నిధులు మంజూరు చేస్తూ తీర్మానం



మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ మొండితోక రామారావు, పక్కన ఎంపీడీవో మాథ్యూబాబు

రొంపిచర్ల : వనంమనం మొక్కలను పరిరక్షించాలని ఎంపీపీ ఎం. రామారావు తెలిపారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఐదు గ్రామాలకు నిధులు మంజూరు కోరుతూ కౌన్సిల్ సభ్యులు తీర్మానం చేశారు. అన్నవరం, అలవాల, మునమాక, విప్పర్ల, కొనకంచివారిపాలెం గ్రామాలలో లింకు రోడ్ల నిర్మాణాలకు ఒక్కొక్క గ్రామానికి రూ లక్ష మంజూరు చేస్తున్నట్టు ఆమోదించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఎం రామారావు మాట్లాడారు. వనం మనం కార్యక్రమంలో భాగంగా నాటిన చెట్లు ఎండి పోకుండా చూడాలని తెలిపారు. స్వచ్ఛ భారత్ కింద మండలంలో 470 మరుగు దొడ్ల నిర్మించు కోవటానికి అనుమతులు వచ్చాయని తెలిపారు. 185 మంది లబ్ధి దారుల వివరాలను ఆన్‌లైన్‌లో పొందు పరచాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కే మాథ్యూబాబు పాల్గొన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో నిర్వహిస్తున్న పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

తక్కువ సంఖ్యలో ఎంపీటీసీల హాజరు

మండలంలో 18 మంది ఎంపీటీసీలు ఉండగా సర్వసభ్య సమావేశానికి పది మంది హాజరయ్యారు. తెలుగుదేశం పార్టీకి చెందిన ఎనిమిది మంది, వై సీపీకి చెందిన ఇరువురు ఎంపీటీసీలు హాజరయ్యారు.

త్రిపురాపురం, నరసింగపాడులో

100 శాతం వెబ్‌ల్యాండ్ నమోదు

నకరికల్లు : త్రిపురాపురం, నరసింగ పాడు లో వంద శాతం వెబ్‌ల్యాండ్ పూర్త యినట్టు తహసీల్దార్ ఎంఎల్ సంజీవ కుమారి వెల్లడించారు. రైతు సేవలో రెవె న్యూ శాఖ కార్యక్రమంలో భాగంగా రైతుల భూముల వివరాలను వెబ్‌ల్యాండ్‌లో పొం దు పరుస్తున్నట్టు తెలిపారు. గురువారం మండలంలోని త్రిపురాపురం గ్రామంలో గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భ ంగా ఆమె మాట్లాడారు. త్రిపురాపురం గ్రామంలో ఆర్‌ఎస్‌ఆర్ దాఖలా, నరసింగ పాడులో వంద శాతం వెబ్‌ల్యాండ్ పూర్త యినట్టు వెల్లడించారు. రైతులందరూ సాధారణ భూములకు రైతు సేవ గ్రామ సభల ద్వారా ఆన్‌లైన్‌లో భూముల వివరా లు నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ షేక్ జానీ బాషా, వీఆర్‌వో సైదావలి, మాజీ సర్పంచ్ తొగురు నాసరయ్య, మీసేవ ఆపరేటర్ ఎం కిషోర్, రైతులు పాల్గొన్నారు.



రైతు సేవలో రెవెన్యూ శాఖలో తహసీల్దార్ సంజీవకుమారి

మాచవరం రెవెన్యూ గ్రామ సభలో 45 దరఖాస్తులు

రొంపిచర్ల : మండలంలోని మాచవరంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో గురువారం జరిగిన రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామ సభలో 45 దరఖాస్తులు లబ్ధిదారుల నుంచి అందాయని తహసీల్దార్ కోమటినేని నారసయ్య తెలిపారు. అడంగల్, పాసు పుస్తకం, సర్వే, రుణ అర్హత కార్డుల కోసం ఈ దరఖాస్తులు లబ్ధిదారుల నుంచి అందాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతుల పొలాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించటానికి గ్రామ సభలు దోహద పడతాయని చెప్పారు. కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించు కోవాలన్నారు. నేడు విప్పర్లలో రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామ సభ జరగనుందని తెలిపారు.



మాచవరం: రెవెన్యూ సభలో మాట్లాడుతున్న తహసీల్దార్ నాసరయ్య

కనకదుర్గ భవానీ ఉత్సవ కమిటీ ప్రమాణ స్వీకారం

పొన్నూరుటౌన్: పట్టణ శివారులో వేంచేసియున్న శ్రీకనకదుర్గా భవానీ ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. కమిటీ అధ్యక్షురాలిగా మద్ది పద్మజ, కార్యదర్శిగా ఘంటసాల నిరంజన్, కోశాధికారిగా కొత్తా మీనాకుమారి, ఉపాధ్యక్షుడిగా వెంకట రామచంద్రుడు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సాంబశివరావు, జడ్పీటీసీ కోట శ్రీనివాసరావు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నన్నపనేని రఘునాథ్ తదితరులు పాల్గొని కమిటీ సభ్యులు అభినందించారు.

హజ్ యాత్రకు తరలివెళ్లిన ముస్లిం సోదరులు



మక్కా యాత్రికులకు వీడ్కోలు పలుకుతున్న టీడీపీ నేతలు

పొన్నూరు: ముస్లింల పవిత్ర యాత్రా స్థలమైన మక్కా యాత్రకు పొన్నూరు పరిసర ప్రాంతాల నుంచి ముస్లింలు బుధవారం రాత్రి పయనమై ప్రత్యేక బస్సులో తరలివెళ్లారు. మర్కస్ మసీదుకు పొన్నూరు పరిసర ప్రాంతాల నుంచి హజ్ చేసేందుకు మక్కా యాత్రికులు తరలి వచ్చారు. వారికి ముస్లిం యూత్ నాయకులు షేక్ మొహమ్మద్ (మాము), షేక్ మౌలా బిస్కెట్లతో పాటు తాగునీరు, తేనీరు ఏర్పాట్లు చేశారు.

పవిత్ర మక్కా యాత్రకు తరలివెళ్తున్న యాత్రికులకు ఎమ్మెల్యే, సంగండెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ హైదరాబాద్ నుంచి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన తరపున మక్కా యాత్రికులు 40 మందికి పండ్లు, బిస్కెట్లు, రొట్టెలు, మినరల్ వాటర్ బాటిళ్ళను టీడీపీ నాయకులు, కౌన్సిలర్లు అందచేశారు. కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు అహ్మద్‌ఖాన్, జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి టి.లక్ష్మీనారాయణచౌదరి, పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ అమీన్‌పీర్, షేక్ షబ్బీర్, నిడుబ్రోలు ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఆరె వరప్రసాద్, వార్డు కౌన్సిలర్లు షేక్ శిలార్‌బాషా, షేక్ మహమ్మద్‌గౌస్, మాజీ కౌన్సిలర్లు షేక్ రహంతుల్లా, పజరుల్లా, న్యాయవాది షేక్ బాజీసాహెబ్, మాజీ ఎఎంసి డైరెక్టర్ షేక్ చినబక్ష, షేక్ కరిముల్లా బాజీ, ఖదీర్, జానీబేగ్, షేక్ హిదయతుల్లా, షేక్ బాబు, ఫిరోజ్‌ఖాన్ పాల్గొన్నారు.

అంజుమన్ కమిటీ ఆధ్వర్యంలో..

స్థానిక అంజుమన్ కమిటీ ఆధ్వర్యంలో కమిటీ అధ్యక్షుడు షేక్ యాసిన్ ఆధ్వర్యంలో హజ్‌కు తరలివెళ్తున్న ముస్లిం సోదరులకు ఖర్జూరం, మినరల్ వాటర్ బాటిళ్ళు అందచేశారు. కార్యక్రమంలో అబ్దుల్ సలీం, షేక్ మహమ్మద్, షేక్ మౌలా, షేక్ మునీర్, షేక్ మెహబూబ్‌బాషా, ఎండి.నాజర్, షేక్ షఫాయితుల్లా, షేక్ ముస్తాక్, షేక్ ఖాజా పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారం కోసమే గ్రామసభలు : తహసీల్దార్

పొన్నూరుటౌన్: గ్రామాల్లో రైతులకు సంబంధించిన భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ఆర్‌వీ రమణానాయక్ తెలిపారు. మండల పరిధిలోని జూపూడి, బ్రాహ్మణకోడూరు గ్రామాల్లో గురువారం రెవెన్యూ గ్రామసభలను నిర్వహించారు. తహసీల్దార్ రమణానాయక్ రైతుల నుంచి భూ సంబంధిత సమస్యల అర్జీలను స్వీకరించారు. జూపూడిలో 11, బ్రాహ్మణకోడూరులో 5, అడంగల్ సవరణ కోసం దరఖాస్తులు గ్రామసభల్లో స్వీకరించారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామసభలో ఎటువంటి భూ సంబంధిత సమస్యల అర్జీలను అందచేస్తే తక్షణమే పరిష్కరిస్తామని రైతులకు సూచించారు. నూతనంగా పట్టాదారు పాసు పుస్తకాలు మంజూరైన రైతులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ గ్రామసభల్లో ఏఎంసీ మాజీ చైర్మన్ మాదల వెంకటేశ్వరరావు, గ్రామసర్పంచి కల్లూరి సూర్యకుమారి, కోటేశ్వరరావు, ఆర్ఐ ఎస్ఎంకె.రిజ్వాన్, సర్వేయర్ వీరాంజనేయులు, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

కొప్పర్రులో...

కొప్పర్రు(పెదనందిపాడు): రైతులు ఎదుర్కొంటున్న రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసమే రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ కె.మోహన్‌రావు అన్నారు. మండల పరిధిలోని కొప్పర్రు పంచాయతీ ఆఫీసు వద్ద గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాసు పుస్తకాలు తదితర పొరపాట్లను పరిష్కరించటంతో పాటు ఆధార్ సవరణలు, ఇతర సమస్యల కోసం సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇళ్ళ స్థలాల హద్దుల కోసం పొలం సర్వే నాలుగు అర్జీలు, కౌలు రైతు గుర్తింపు కార్డులుకావాలని అయిదు అర్జీలు అందచేసినట్లు తెలిపారు. అర్హులైన వారికి కౌలు రైతు గుర్తింపుకార్డులు అందచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి షేక్ మస్తాన్‌వలి, సర్వేయర్ పి.రాజు, వీఆర్వో కోటేశ్వరరావు, మోజేష్ పాల్గొన్నారు.


పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేస్తున్న తహసీల్దార్ రమణానాయక్


అర్జీలు స్వీకరిస్తున్న తహసీల్దార్ కె.మోహన్‌రావు

మంత్రి అనుచిత వ్యాఖ్యలపై దళితులకు క్షమాపణ చెప్పాలి


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ

పొన్నూరు: దళితులపై మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయటాన్ని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నియోజకవర్గ కన్వీనర్ రావి వెంకటరమణ తీవ్రంగా ఖండించారు. నియోజకవర్గ వైసీపీ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి ఆదినారాయణరెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే భర్తరఫ్ చేయాలని, ఆయనపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వైసీపీ జిల్లా స్థానిక సంస్థల అధ్యక్షుడు బొనిగల వేణుప్రసాద్ మాట్లాడుతూ మాజీ మంత్రి ఆదినారాయణరెడ్డి దళితులపై ప్రదర్శించిన అహంభావాన్ని తీవ్రంగా ఖండించారు. సమావేశంలో వైసీపీ నాయకులు ఆకుల వెంకటేశ్వరరావు, మందపాటి శేషగిరిరావు, సూరిశెట్టి శ్రీనివాసరావు, గోగినేని రజనీకుమార్, యామిని శ్రీహరి, చిగురుపాటి సుబ్బారావు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ ఎన్.రూత్‌రాణి, డాక్టర్ రవీంద్రనాథ్‌ఠాగూర్, శ్రీనివాసరావు, షేక్ వాహిదుల్లా, బొద్దులూరి రంగారావు, డక్కుమళ్ళ రవి, గేరా సుబ్బయ్య, తజ్ముల్‌బేగ్, మున్సిపల్ ఫ్లోర్ లీడరు షేక్ సుఫియా, డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ బోయిన శివనాగరాజు, వైసీపీ పార్టీ పీఏసీ ఎం.అనీల్‌కుమారి, శ్రీధర్, ఎండి.నాజర్, షేక్ షఫాయితుల్లా, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడిగా రొంపిచర్ల రాజా

పొన్నూరు టౌన్: విశ్వహిందూ పరిషత్ పొన్నూరు శాఖ అధ్యక్షుడిగా రొంపిచర్ల రాజా కృష్ణమాచార్యులు ఎన్నికయ్యారు. గురువారం విశ్వహిందూ పరిషత్ పొన్నూరు శాఖ కమిటీ నియామకం జరిగింది. కమిటీ ఉపాధ్యక్షుడిగా గుడివాడ పవన్, కార్యదర్శిగా రాచపూడి అనీల్‌కుమార్, సహాయ కార్యదర్శిగా పొలుగుపాటి మురళీ ఉన్నారు. నూతన కమిటీ సభ్యులను చీదెళ్ల నాగసాయికృష్ణ, ఆలపాటి విజయ్‌కుమార్, బి.వంశీకృష్ణ, బి.ఉదయ్‌చంద్రరావు, కార్తీక్ అభినందించారు.

నయనానందకరంగా శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణం


ప్రత్యేక పూజలందుకున్న శ్రీ స్వర్ణ వెంకటేశ్వరస్వామి

పొన్నూరుటౌన్: శ్రీపద్మావతీ గోదా సమేత శ్రీస్వర్ణ వేంకటేశ్వరస్వామి దివ్య కల్యాణ మహోత్సవం గురువారం నయనానందకరంగా జరిగింది. శ్రీసహస్ర లింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీస్వర్ణ వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం ప్రత్యేక పూజలు జరిగాయి. వేకువజామున స్వామి వారి మూలవిరాట్టుకు, ఉత్సవ మూర్తులకు పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి ప్రత్యేక అలంకారంలో భక్తులు దర్శనమిచ్చారు. స్వామివారి దివ్య తిరు కల్యాణ మహత్యాన్ని అర్చకస్వాములు నిర్వహించారు. శుక్రవారం ఉదయం గరుడోత్సవం, మహాశాంతి హోమం, బలిహరణ, రాత్రి 7 గంటలకు స్వామివారి రథోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. స్వామివారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న భక్తులకు ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు వితరణ చేశారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

పొన్నూరుటౌన్: ట్రాక్టర్ నుంచి పడి తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ యువకుడు మృతిచెందిన సంఘటనపై రూరల్ పోలీసులు గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసుల కథనం ప్రకారం... మండల పరిధిలోని ఉప్పరపాలెం గ్రామానికి చెందిన కలవకొల్లు శ్రీనివాసరావు(35) గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయ అన్న సంతర్పణ పనుల నిమిత్తం పొన్నూరు వచ్చి తిరిగి వెళ్తున్న సమయంలో ఉప్పరపాలెం గ్రామం వద్ద ట్రాక్టర్ నుంచి పడిపోయాడు. దీంతో అతడికి తీవ్రగాయాలు కాగా గుంటూరు ప్రభుత్వాసుపత్రికి 108 వాహనంలో హుటాహుటిన తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతిచెందాడు. రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కలెక్టర్ ఆదేశాలతో శవపరీక్షలు

పొన్నూరుటౌన్: మండల పరిధిలోని కట్టెంపూడిలో మూడు నెలల క్రితం ఖననం చేసిన మృతదేహానికి కలెక్టర్ ఆదేశాలతో గురువారం శవపరీక్షలను వైద్యాధికారులు నిర్వహించారు. రూరల్ పోలీసుల కథనం ప్రకారం... కట్టెంపూడికి చెందిన నామా విజయ్‌కుమార్ గత మే నెలలో జడవల్లి గ్రామం వద్ద అనుమానాస్పదరీతిలో మృతి చెందాడు. అప్పట్లో బంధువులు ఎటువంటి అనుమానాలు వ్యక్తం చేయకపోవటంతో సాధారణ మరణం కింద భావించి పోలీసులు మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. విజయ్‌కుమార్ సోదరుడు నామా రమేష్‌బాబు ఇటీవల సోదరుడి మృతిపై అనుమానం వ్యక్తం చేస్తూ కలెక్టర్‌ను ఆశ్రయించారు. కలెక్టర్ ఆదేశాలతో గుంటూరు మెడికల్ కళాశాల ప్రొఫెసర్లు తహసీల్దార్ ఆర్.వి.రమణానాయక్ సమక్షంలో గురువారం ఖననం చేసిన మృతదేహాన్ని వెలికితీసి శవపరీక్షలు నిర్వహించారు. శవ పరీక్షల నివేదికను కలెక్టర్‌కు అందచేసి ఆయన ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు తెలిపారు.

రేపు ఎంపీడీవో కార్యాలయంలో రుణమేళ

చేబ్రోలు: మండలంలో ఎస్సీ, ఎస్టీ, కాపు, మైనార్టీ కార్పొరేషన్ ద్వారా ఎంపీడీవో కార్యాలయం చేబ్రోలులో శనివారం రుణమేళ కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో శివనారాయణ గురువారం తెలిపారు. 2017-18 సంవత్సరానికి సంబంధించి గతంలో ఆన్‌లైన్ ద్వారా అర్జీలు సమర్పించిన యువకులు మాత్రమే అర్హులని చెప్పారు. ఆయా కార్పొరేషన్‌ల ద్వారా మీ సేవలో ఆన్‌లైన్ చేయించుకున్న లబ్ధిదారులు, మండలంలోని ఆయా గ్రామాల బ్యాంక్ మేనేజర్లు, ఆయా కార్పొరేషన్‌లకు సంబంధించిన అధికారులు హాజరుకావాలని కోరారు.

నిరుపయోగంగా ఉన్న బోరు బావులను గుర్తించాలి : తహసీల్దార్

పొన్నూరు టౌన్: గ్రామాల్లో నిరుపయోగంగా ఉన్న బోరు బావులను గుర్తించి తక్షణమే మూసివేయించాలని తహసీల్దార్ ఆర్.వి.రమణానాయక్ ఆదేశించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం వీఆర్వోలు, గ్రామకార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ రమణానాయక్ మాట్లాడుతూ ప్రతి వీఆర్వో, గ్రామకార్యదర్శి గ్రామాల్లోని పంట పొలాలను సందర్శించి నిరుపయోగంగా ఉన్న బోరు బావులను గుర్తించి మూసివేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీఆర్వోలు తమ పరిధిలోని బోరు బావులు వృథాగా లేవని నిర్ధారించే పత్రాలను అందచేయాలన్నారు. నిరుపయోగంగా ఉన్న బోరుబావులు కనిపిస్తే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో సూపరింటెండెంట్ మహబూబ్‌సుభానీ, ఆర్ఐ ఎస్ఎంకె రిజ్వాన్, వీఆర్వోలు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడు వార్తలు

గుంటూరు వ్యవసాయ ఏడీగా శ్రీనివాసరావు



ఆంధ్రజ్యోతి - గుంటూరు : గుంటూరు డివిజన్ వ్యవసాయ శాఖ అసి స్టెంట్ డైరెక్టర్ (ఏడీ)గా కేవీ శ్రీనివాసరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఏడీగా పని చేసి న సున్నా వెంకటేశ్వర్లు డీడీగా పదోన్నతి పొందారు. ఆయన చుట్టుగుంట సెంటర్‌లోని కమిషనర్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. చిలకలూరిపేట మండల వ్యవసాయ శాఖ అధికారి (ఎంఏవో)గా పని చేస్తున్న కేవీ శ్రీనివాసరావు ఏడీగా పదోన్నతి పొందారు. ఆయనను గుంటూరులో నియమిస్తూ ఆ శాఖ కమిషనర్ డాక్టర్ హరి జవహర్‌లాల్ ఆదేశాలు ఇచ్చారు. పెదకాకాని, గుంటూరు, వట్టిచెరుకూరు, ప్రత్తిపాడు, పెదనందిపాడు మండలాల పరిధిలో ఉన్న ఈ డివిజన్‌లో రైతులకు సకాలంలో ప్రభుత్వ పథకాలు అందిస్తామని శ్రీనివాసరావు అన్నారు. ఇన్‌చార్జ్ ఏడీగా ఉన్న వట్టిచెరుకూరు ఏవో శ్రీనివాసరావు బాధ్యతలు అప్పగించారు.

రైతుల భూ సమస్యలు ఉంటే పరిష్కరిస్తాం : తహసీల్దార్



రైతుల నుంచి అర్జీలను స్వీకరిస్తున్న తహసీల్దార్ రాములు నాయక్

వట్టిచెరుకూరు : రైతులకు సంబంధించి దీర్ఘ కాలికంగా ఉన్న భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ శాఖ గ్రామాల్లో రైతుల తలుపు తడుతుందని వట్టిచెరుకూరు తహసీల్దార్ రాములు నాయక్ అన్నారు. మండల పరిధిలోని లేమల్లెపాడు పంచాయతీ కార్యాలయంలో గురువారం రైతు సేవలో రెవెన్యూ శాఖ సభ జరిగింది. సభలో రైతులనుద్దేశించి రాములు నాయక్ మాట్లాడుతూ రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ భూ సమస్యల పరిష్కారానికి అర్జీ రూపంలో ఆధారాలతో ఇచ్చినట్లయితే ఆ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని అన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ నాగేశ్వరరావు, సర్వేయర్ జయరాజు, వీఆర్వో సుభాషిని, గ్రామ సర్పంచ్ కాకుమాను మరియరాణి, చిగురుపాటి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

నాట్లు వేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలి



వెద వరి సాగు పంటను పరిశీలిస్తున్న ఏవో సంధ్యారాణి, రైతులు

పొన్నూరుటౌన్: వరినాట్లు వేసే సమయంలో నారు ఒత్తుగా వేయకుండా జాగ్రత్తలు పాటించాలని ఎంపీఈవో పి.దుర్గమ్మ అన్నారు. మండల పరిధిలోని నండూరు, ఇటికంపాడు గ్రామాల్లో గురువారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన గ్రామసభలో ఎంపీఈవో దుర్గమ్మ మాట్లాడుతూ నాట్లు వేసే సమయంలో నారు మొక్కలు లేత ఆకుపచ్చరంగులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ డైరెక్టర్ బి.శివమ్మ, రైతులు పాల్గొన్నారు.

వేజండ్ల, చేబ్రోలులో...

చేబ్రోలు: వెద సాగు చేసిన రైతులు మూడు రోజులు నుంచి పది రోజులు వరకు నీటిని నిల్వ ఉంచాలని ఏవో సంధ్యారాణి అన్నారు. వేజండ్ల, చేబ్రోలు గ్రామాల్లో గురువారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఏవో సంధ్యారాణి మాట్లాడుతూ రైతులకు తక్కువ ఖర్చుతో తక్కువ నీటితో అధిక దిగుబడులు వస్తాయన్నారు. ఏఈవోలు సునీత, నాగశ్రీనివాస్, ఎంపీఈవోలు మాణిక్యారావు, సాల్మన్, రైతులు పాల్గొన్నారు.

రోజా అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి : టీడీపీ



టీడీపీ మండల కార్యాలయంలో మాట్లాడుతున్న నన్నపనేని కోటేశ్వరరావు

చేబ్రోలు: మూడేళ్ళ నుంచి రోజా చేస్తున్న చేష్టలను రాష్ట్ర ప్రజలు గమనిస్తూనే ఉన్నారని చేబ్రోలు మండల టీడీపీ అధ్యక్షుడు నన్నపనేని కోటేశ్వరరావు అన్నారు. టీడీపీ మండల పార్టీ కార్యాలయంలో గురువారం టీడీపీ కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నన్నపనేని కోటేశ్వరరావు మాట్లాడుతూ వైకాపా అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి లాంటి విచిత్రమైన ప్రతిపక్ష నాయకుడిని ఇంతవరకు రాజకీయాల్లో చూడలేదని విమర్శించారు. స్త్రీ జాతి సిగ్గుపడేలా వైసీపీ ఎమ్మెల్యే రోజా ప్రవర్తించటం నోటికి వచ్చినట్లు అసభ్యంగా మాట్లాడటం నీచమైన రాజకీయాలు చేయటం ప్రజలు గమనిస్తునే ఉన్నారని ఆరోపించారు. రోజా ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు గ్రామ పార్టీ అధ్యక్షుడు వణుకూరి కొండారెడ్డి, కొక్కిలిగడ్డ సునీల్, బందెల రాంబాబు, చిట్టిబాబు, ఆనందబాబు, సురేష్, పుల్లారావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కాలువల మధ్యలో స్తంభాలు... మురుగుపోక ఇబ్బందులు



కాలువ మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభం

ప్రత్తిపాడు: కోట్లాది రూపాయలు వెచ్చించి గ్రామాలలో పక్కా డ్రెయిన్ల నిర్మాణంతో పాటు సైడ్‌కాలువలు నిర్మిస్తున్నా.. చిన్న చిన్న సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఉన్న సమస్యను గ్రామస్తులు విడమర్చి చెప్పినా అధికారులు కూడా పట్టించుకోవడం లేదు. ఇదే పరిస్థితి మండల పరిధిలోని గొట్టిపాడులో ఎదురైంది. ఎప్పుడో పూర్వం రోడ్డు వెంట విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం పంచాయతీ కార్యాలయం పక్కన సీసీ రోడ్డు, కాలువల నిర్మాణం జరుగుతుంది.

అయితే కొన్ని స్తంభాలు కాలువ మధ్యలో ఉన్నాయి. దీని వలన మురుగునీరు ముందుకు వెళ్లే మార్గం ఉండటం లేదు. వర్షాకాలంలో మురుగునీరు వెనక్కు తన్ని గ్రామంలోనికి వస్తున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. రోడ్డు ప్రారంభించిన దగ్గర నుంచి విద్యుత్ అధికారులతో పాటు అందరికీ చెపుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఈ విషయంలో అధికారులు పట్టించుకుని కాలువ మధ్యలో ఉన్న స్తంభాలను పక్కకు వేచించి మురుగు నీరు ఆగకుండా ముందుకు వెళ్లే విధంగా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

సర్వేకు సహకరించాలి

పెదనందిపాడు: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లో గృహాలను, పరిశ్రమలను, ప్రభుత్వ భవన దేవాలయాలను ఆన్‌లైన్‌లో తీసుకురావటం జరుగుతుందని ఇన్‌ఛార్జి ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలోని కట్రపాడులో జరుగుతున్న గృహాల డిజిటల్ సర్వేను గురువారం పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో పంచాయతీ సిబ్బంది, పంచాయతీ వారు నియమించిన వారే సర్వే చేయటం జరుగుతుందని, సర్వేకు వచ్చిన వారికి ఇంటి యజమానులు సహకరించి ఆధార్, ఫోన్ నెంబర్ తదితర విషయాలు తెలియచేయాలని తెలిపారు. సర్వే చేసేవారికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన పని లేదని చెప్పారు. మండలంలో 12,705 గృహాలను ఆన్‌లైన్ చేయాల్సి ఉండగా 903 గృహాలు ఆన్‌లైన్ చేశామన్నారు.

ఈసీ రాజాకు అభినందనలు

కాకుమాను: మండల కేంద్రమైన కాకుమాను మండల పరిషత్ కార్యాలయంలో ఈసీగా పనిచేస్తున్న రాజాకు ఎంపీపీ నక్కల శైలజ, ఎంపీడీవో బ్రహ్మయ్య అభినందనలు తెలిపారు. ఆగస్టు 15న గుంటూరులో రాష్ట్ర మంత్రి అయ్యన్నపాత్రుడు, కలెక్టర్ కోన శశిధర్ చేతుల మీదుగా ఉత్తమ ఈసీగా ప్రశంసా పత్రాన్ని రాజా అందుకున్నారు. కార్యాలయ సిబ్బంది రాజాకు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

వైభవంగా శ్రీపోలేరమ్మ కొలుపులు

వరగాని(పెదనందిపాడు): మండల పరిధిలోని వరగానిలో శ్రీపోలేరమ్మ దేవస్థానం వద్ద గురువారం మూడో సంవత్సరం కొలుపులను వైభవంగా నిర్వహించారు. కొలుపుల్లో భాగంగా పెద్ద ఎత్తున మహిళలు మొక్కుబడులు తీర్చుకుని అమ్మవారికి పొంగళ్ళు, నైవేద్యం చెల్లించారు. దీనిలో భాగంగా అమ్మవారిని విశేషంగా అలంకరించారు. గ్రామస్తులు దాతల సహకారంతో అన్నదానం నిర్వహించారు.

ట్రిపుల్ ఐటీలో అశోక విద్యార్థినికి సీటు



కన్నెగంటి జ్యోత్స్న

పెదనందిపాడు: స్థానిక అశోక పాఠశాలలో గత ఏడాది పదో తరగతిలో టెన్ జీపీఏ సాధించిన కన్నెగంటి జ్యోత్స్న ట్రిబుల్‌ఐటీలో సీటు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ పోపూరి లక్ష్మీనారాయణ గురువారం తెలిపారు. ఈ విద్యార్థిని నూజివీడులో ట్రిపుల్ ఐటీలో సీటు సాధించినట్లు చెప్పారు. సీటు సాధించటంపై ఉపాధ్యాయులు, పలువురు అభినందనలు తెలిపారు.

నీటి యాజమాన్య పద్ధతిపై రైతులకు శిక్షణ



రైతులతో మాట్లాడుతున్న ఏవో శ్రీనివాసరెడ్డి

ప్రత్తిపాడు: మండల పరిధిలోని గొట్టిపాడులో ఆత్మ సౌజన్యంతో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నీటి యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహనా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖాధికారి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పర్ డ్రాప్ మోర్ క్రాప్ విధానాన్ని ప్రతి ఒక్కరూ అవలంభించాలన్నారు. తక్కువ నీటితో ఎక్కువ పంట పండించే విధానం ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలన్నారు. డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ల ఉపయోగాలను, అవి పనిచేసే విధానాన్ని వివరించారు. కొందరు రైతులు 2016 సంవత్సరానికి సంబంధించి వాతావరణ ఆధారిత బీమా రైతులకు ఇంత వరకు ఇన్సూరెన్స్ క్లెయిమ్ కాలేదంటూ రైతులు ప్రశ్నించారు. దీనిపై ఏవో శ్రీనివాసరెడ్డి అధికారులతో మాట్లాడి రావాల్సిన ఇన్సూరెన్స్ వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుంటుపల్లి బాబురావు, రైతులు పాల్గొన్నారు.

జాతీయ పతాకం నియమావళి పట్టాదా?

● కోయవారిపాలెం పంచాయతీ కార్యాలయం వద్ద ఎగురుతూనే ఉన్న జాతీయ జెండా



ఎగురుతూనే ఉన్న జాతీయ జెండా

ప్రత్తిపాడు: జాతీయ పతాకం విషయంలో భారత రాజ్యాంగంలో ఒక స్పష్టత ఉన్నది. తెలిసి కాని.. తెలియక కాని జాతీయ పతాకం విషయంలో చిన్న పొరబాటు కూడా జరగడానికి వీలు లేదు. కాని అన్ని తెలిసిన అధికారులు సంవత్సరానికి రెండుసార్లు ఎగురవేసే జాతీయ జెండా విషయంలో పూర్తి స్థాయిలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తూనే ఉన్నారు. ఉదయం పూట ఎగుర వేసిన జాతీయ జెండాను ఎట్టి పరిస్థితుల్లో సూర్యాస్తమయం లోపు దింపాలి. ఇది నియమం. కాని కోయవారిపాలెం పంచాయతీ కార్యాలయం వద్ద రెండు రోజుల నుంచి జెండా ఎగురుతూనే ఉంది. దీనిని ఇంత వరకు ఎవరూ దింపలేదు. గాలి, వానకు జెండా చిరిగిపోయే అవకాశం ఉంది. పంచాయతీ పాలకులు కాని, అధికారులు కాని జాతీయ జండాను పట్టించుకోకపోవడం బాధాకరం.

మాజీ మంత్రి కన్నా ప్రత్యేక పూజలు



పూజల్లో పాల్గొన్న మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ

పొన్నూరుటౌన్: మండల పరిధిలోని కసుక్కర్రు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీమహాగణపతి ఆలయంలో గురువారం మాజీ మంత్రి, బీజేపీ నాయకులు కన్నా లక్ష్మీనారాయణ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గ్రామసర్పంచి జక్కా నాగశ్రీనివాస వరప్రసాద్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణను సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కన్నా లక్ష్మీనారాయణకు స్వామివారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలను అర్చకస్వాములు అందచేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బోరుబావుల వివరాలు తెలియజేయాలి

చెరుకుపల్లి: మండలంలోని బోరుబావుల వివరాలు తెలియజేయాలని తహసీల్దార్ శేషకుమార్ అన్నారు. గురువారం జరిగిన కలెక్టర్ల టెలీకాన్ఫరెన్స్ అనంతరం ఆయన వీఆర్వోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బోరుబావుల వివరాలతోపాటు గుర్తించి తక్షణమే మూసివేయాలన్నారు. గ్రామాల్లో వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, జన్మభూమి కమిటీ సభ్యులు కమిటీ ఏర్పడి బోరుబావుల వివరాలు తెలియజేయాలని అన్నారు. కార్యక్రమంలో డీటీ సుందరమ్మ, వీఆర్వోలు పాల్గొన్నారు.

లక్ష్మీ నరసింహస్వామికి వెండి గొడుగు బహూకరణ



వెండి గొడుగును అందిస్తున్న శ్రీధర్, లావణ్య

చెరుకుపల్లి: మండలంలోని గూడవల్లిలో వేంచేసియున్న శ్రీలక్ష్మీ నరసింహస్వామికి ఆ గ్రామానికి చెందిన పోలవరపు శ్రీధర్, లావణ్య రూ.1.56 లక్షల వేలు విలువ చేసే మూడు కేజీల 130 గ్రాముల వెండి గొడుగును గురువారం బహూకరించారు. అదేగ్రామానికి చెందిన పాములపాటి దీవాన్ రూ.25 వేలు విలువ గల 522 గ్రాముల వెండి హారతి పళ్లేన్ని అందచేశారు. పేరేచర్ల గ్రామానికి చెందిన ఝాన్సీ, జయశ్రీ రూ.19500ల విలువ గల425 గ్రాముల వెండి పళ్లేన్ని అందించారు. ఆలపాటి సురేంద్ర వెండి పాత్రనూ బహూకరించారు. కార్యక్రమంలో ఛైర్మన్ గోగినేని జితేంద్రబాబు, ఈవో మేకా సాంబశివరావు, అర్చకులు బృందావనం ఫణికుమార్, రామాచార్యులు, అగ్నిహోత్రం చక్రధర్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో మెరుగైన పౌష్టికాహారం

రేపల్లె : అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా మెరుగైన సేవలందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చే స్తోందని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. గురువారం నియోజవర్గంలోని రేపల్లె, పల్లపట్ల, నగరం మండలాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. సెప్టెంబర్ ఒకటి నుంచి ప్రభుత్వం అందించే బాలామృతం పథకం ద్వారా ఆరు నెలల నుంచి మూడు ఏళ్ల లోపు చిన్నారులకు పారదర్శకంగా పౌష్టికాహారం అందించాలని సూచించారు. నూతనంగా ప్రవేశపెట్టిన ప్రీ మోడల్ స్కూల్‌లో చిన్నారులకు ఆంగ్ల విద్య బోధించాలని వివరించారు. పల్లపట్ల ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో 211 అంగన్‌వాడీ సెంటర్లు, రేపల్లె ప్రాజెక్ట్ పరిధిలో 116 అంగన్‌వాడీ సెంటర్లు, 8 అంగన్‌వాడీ ప్రీ మోడల్ స్కూల్స్ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలియజేశారు. అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా అమృతహస్తం తదితర పథకాలు అమలవుతున్నాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రతి అంగన్‌వాడీ సెంటర్‌కూ రూ. 5వేలతో వంటసామగ్రిని అందచేస్తున్నట్లు తెలిపారు. ఆయా అంగన్‌వాడీ సెంటర్లలోని చిన్నారులకు, బాలింతలకు, గర్భిణులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని పేర్కొన్నారు. సెంటర్లకు రాలేని గర్భిణులకు పౌష్టికాహారాన్ని ఇంటి వద్దే అందించాలని సూచించారు. నియోజకవర్గంలోని సొంత భవనాలు లేని అంగన్‌వాడీ సెంటర్లకు సొంత భవనాలు, అవసరమైన సామగ్రి, ప్రీ మోడల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేసేలా కృషి చేయాలని ఇటీవల శిశుసంక్షేమ శాఖ మంత్రి పరిటాల సునీతను కలసి విన్నవించినట్లు తెలిపారు. 5 కేజీల గ్యాస్ సిలిండర్ కలిగిన వినియోగదారుడు తమ కనెక్షన్‌ను 14 కేజీల కనెక్షన్‌కు మార్చుకోవాలని సూచించారు. కార్యక్రమం లో కమిషనర్ మారుతీ దివాకర్, నగరం ఎంపీపీ విచారపు వీరయ్య, సీడీపీవోలు పరిశా రాదాకృష్ణ, అరుణ పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులతో ముచ్చటిస్తున్న ఎమ్మెల్యే అనగాని

మంత్రి ఆదినారాయణను బర్తరఫ్ చేయాలి



ఆదినారాయణ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న అంబేద్కర్ యువజన సంఘం, కేవీపీఎస్ నాయకులు

రేపల్లె : మార్కెటింగ్ శాఖా మంత్రి ఆదినారాయణ రెడ్డిని మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలని అంబేద్కర్ సంఘాలు, కేవీపీఎస్ వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ద ళితులపై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం మంత్రి నారాయణరెడ్డి దిష్టిబొమ్మను బస్టాండ్ సెంటర్‌లో దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. ఆదినారాయణరెడ్డి దళితులకు చదువు రాదు, వారు శుభ్రంగా ఉండరని కించపర్చడం తగదన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రాజు, కృష్ణ, కేవీపీఎస్ నాయకులు సీహెచ్ మణిలాల్, కె.అంజనరావు, సన్ని, రాజమోహన్‌రావు, వసంతరావు, కిషోర్, టి.రవి, కిరణ్, వంశీ, భరత్, బన్ను, ఆంటోని, అఖిల్, అబి పాల్గొన్నారు.

గోపీకృష్ణకు అభినందనలు

నిజాంపట్నం: మండలంలోని ప్రజ్ఞం ఉన్నత పాఠశాలలో చదివి పదో తరగతిలో ప్రథమస్థానం పొంది, నూజివీడు ట్రిపుల్ ఐటీకి విద్యార్థి అడుసుమల్లి గోపీకృష్ణ ఎంపిక కావడంపై హెచ్ఎం వనజాక్షి, ఉపాధ్యాయులు నాగరాజు, బుజ్జి గురువారం అభినందనలు తెలిపారు. మారుమూల ప్రాంతంలో విద్యనభ్యసించి సాంకేతిక విద్యలో ప్రవేశం పొందటం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థులు గోపీకృష్ణను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థి గోపీకృష్ణను అభినందిస్తున్న హెచ్ఎం వనజాక్షి, ఉపాధ్యాయ బృందం



మాట్లాడుతున్న దత్తాత్రేయ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య కార్యదర్శి పీఎస్‌బి శర్మ

అర్చకుల సంక్షేమాభివృద్ధికి కృషి చేయాలి

రేపల్లె: పురోహిత వృత్తిని జీవనోపాధిగా ఎంచుకొని మనుగడ సాగిస్తున్న అర్చకుల సంక్షేమాభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ కృషి చేయాలని దత్తాత్రేయ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య కార్యదర్శి పీఎస్‌బి శర్మ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా మంజూరవుతున్న పెన్షన్‌లు గత నెల నుంచి లబ్ధిదారుల ఖాతాలో జమకావటం లేదన్నారు. విద్యార్థులకు మంజూరు చేయాల్సిన స్కాలర్‌షిప్‌లు, నిరుద్యోగులకు మంజూరు చేయాల్సిన సబ్సిడీ రుణాల మంజూరులో జాప్యం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో ఆర్.విజయసారథి, హరికుమార్, సాయిరాం, బాలశర్మ, నాగమారుతి పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంలో పూరిల్లు దగ్ధం

సజ్జావారిపాలెం(నగరం): అగ్ని ప్రమాదంలో పూరిల్లు దగ్ధమైంది. సజ్జావారిపాలెంలో ఈ ఘటన గురువారం చోటుచేసుకుంది. ఆ వివరాలు.. సజ్జావారిపాలెంలో గురువారం ఉదయం జరిగిన అగ్ని ప్రమాదంలో మట్లపూడి భాగ్యమ్మకు చెందిన పూరిల్లు దగ్ధమైంది. అగ్ని ప్రమాద కారణాలు తెలియటం లేదు. సుమారు రూ.లక్ష ఆస్తినష్టం సంభవించిందని బాధితురాలు తెలిపింది. ఎస్సై అద్దంకి వెంకటేశ్వర్‌రావు ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఆ మేరకు ఆయన కేసును దర్యాప్తు చేస్తున్నారు.

బాధితులకు ఎస్ఐ రూ. 5 వేల సాయం

బాధితులకు ఎస్ఐ అద్దంకి వెంకటేశ్వర్‌రావు రూ. 5 వేలను తక్షణసాయం అందించారు. దుస్తులు, తదితర నిత్యావసర సామగ్రినీ అందించారు.

సినిమాగ్రాఫ్

శ్రీకృష్ణా	పిదా
బసవేశ్వర	జయ జానకి నాయకా

కోదండరాముడి విగ్రహ ప్రతిష్ఠ

చెరుకుపల్లి : మండలంలోని పొన్నపల్లి గ్రామంలో నూతనంగా సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీహనుమత్ సీతా, లక్ష్మణ సమేత కోదండ రామాలయంలో గురువారం విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు.

పేటేరులో రైతుసేవలో రెవెన్యూశాఖ



రేపల్లె : ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుసేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని గురువారం పేటేరు గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ మోహన్‌రావు గ్రామాల్లోని రైతులకు సంబంధించిన సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. రైతు సమస్యల ప్రక్షాళన చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పలు విధాలుగా కృషి చేస్తోందన్నారు. రైతులు గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గోలి నాంచారమ్మ, పంచాయతీ కార్యదర్శి స్వరూపారాణి, ఏఈవోలు, ఎంపీఈవోలు పాల్గొన్నారు.

నేడు గండ్లూరు, అబ్బూరు గ్రామాల్లో స్పీకర్ పర్యటన

సత్తెనపల్లి రూరల్ : మండలంలోని గండ్లూరు, అబ్బూరు గ్రామాల్లో ఈ నెల 18వ తేదీ శుక్రవారం సాయంత్రం 4 గంటలకు శాసనసభ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు పర్యటిస్తారని టీడీపీ మండల అధ్యక్షుడు మక్కపాటి రామచంద్రరావు గురువారం తెలిపారు. రెండు గ్రామాల్లో పూర్తయిన సీసీ రోడ్లను ప్రారంభించి, ఎన్‌టీఆర్ గృహ నిర్మాణాలకు స్పీకర్ భూమిపూజ చేస్తారన్నారు. కార్యక్రమంలో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మక్కపాటి పిలుపునిచ్చారు.



క్రోసూరు చెంచుకాలనీ పాఠశాల వద్ద లోపించిన పారిశుధ్యం

బ్లీచింగ్, సున్నం, ఫినాయిల్ పేరిట నిధుల దుర్వినియోగం

● గ్రామాల్లో క్షేత్రస్థాయిలో కనిపించని పారిశుధ్య నిర్వహణ

సత్తెనపల్లి: సత్తెనపల్లి, క్రోసూరు, అచ్చంపేట, ముప్పాళ్ళ, పెదకూరపాడు మండలాల్లోని పలు పంచాయతీల్లో బ్లీచింగ్, సున్నం, ఫినాయిల్, పాగింగ్ పేరుతో నిధులు దుర్వినియోగం అవుతున్నట్లు తెలుస్తుంది. క్షేత్రస్థాయిలో మాత్రం పారిశుధ్య నిర్వహణ సక్రమంగా కనిపించటంలేదు. ఏటా ఈ సీజన్‌లో గ్రామాల్లో వ్యాధులు ప్రబలుతూనే ఉంటాయి. సీజనల్ వ్యాధులు రాకుండా ఎప్పటికప్పుడు పంచాయతీలలో పారిశుధ్య నిర్వహణ చేపట్టాలి. బ్లీచింగ్, సున్నం, ఫినాయిల్ వంటి వాటిని ఉపయోగించి అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి. గ్రామాల్లో మురుగుకాల్వలను శుభ్రం చేయటం, నీరు నిల్వ ఉన్న చోట బ్లీచింగ్, ఫినాయిల్ వంటివి చల్లటం, తాగునీటి ట్యాంకులను బ్లీచింగ్‌తో ఎప్పటికప్పుడు శుభ్రం చేయటం చేయాలి. ఇలా పారిశుధ్య నిర్వహణకు పంచాయతీ బడ్జెట్ నుంచి 15 శాతం నిధులను ఉపయోగించుకొనే వీలు ఉంది. అలానే స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్, 14వ ఆర్థిక సంఘం నిధుల నుంచి కూడా ఉపయోగించుకొనే అవకాశం ఉంది.

నిజానికి బ్లీచింగ్, సున్నం వంటి వాటిని నామమాత్రంగానే కొనుగోలు చేస్తూ రికార్డుల్లో ఎక్కువగా కొన్నట్లు చూపించి సత్తెనపల్లి, క్రోసూరు, అచ్చంపేట, పెదకూరపాడు, ముప్పాళ్ళ మండలాల్లో నిధులు స్వాహా చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారించటంలేదు. మేజర్ పంచాయతీల్లో 30 శాతం నిధులను అక్కడ పనిచేసే వారి వేతనాల కోసం ఉపయోగించాలి. 15 శాతం రోడ్లు, కాల్వలను శుభ్రం చేసేందుకు, 10 శాతం తాగునీటి అవసరాలకు, 15 శాతం వ్యవసాయ రంగానికి, ఇతరత్రా వాటికి 5 శాతం నిధులు ఉపయోగించాలి. మిగిలిన 15 శాతం నిధులను కేవలం పారిశుధ్యానికి మాత్రమే ఖర్చు చేయాలి. మేజర్ పంచాయతీలో సాధారణ బడ్జెట్ రూ.10 లక్షల దాకా ఉంటుంది.

దీనిలో రూ.లక్షా 50 వేలు సున్నం, బ్లీచింగ్, ఫినాయిల్ కొనుగోళ్ళకు పాగింగ్‌కు ఉపయోగించే అవకాశం ఉంది. ఇక్కడే కొందరు కార్యదర్శులు, ఈవోపీఆర్డీలు కుమ్మక్కై నిధులు స్వాహా చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పంచాయతీలకు మూడు నెలలకు 5 బస్తాల సున్నం, బ్లీచింగ్ అవసరమైతే 2 బస్తాలు కొనుగోలు చేసి లెక్కల్లో మాత్రం 5 బస్తాలు చూపుతున్నారు. ఫినాయిల్, పాగింగ్‌లో ఇదే పరిస్థితి.

ప్రముఖుల పర్యటన పేరుతో

ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రులు గ్రామాల్లో పర్యటిస్తే వీవీఐపీ టూర్ పేరుతో అదనంగా బిల్లులు డ్రా చేస్తున్నట్లు తెలుస్తుంది. వీవీఐపీ వచ్చిన సమయంలో కాల్వలను శుభ్రం చేయటం, సున్నం, బ్లీచింగ్ చల్లటం చేస్తుంటారు. చిన్న పంచాయతీలను మినహాయిస్తే మిగిలిన పంచాయతీల్లో ఎక్కువగా నిధులను ఖర్చు చేస్తుంటారు. వ్యాధులను మాత్రం అరికట్టలేకపోతున్నారు. ఏటేటా గ్రామాల్లో కనిపించే విష జ్వరాలు, డెంగ్యూ వ్యాధులే అందుకు నిదర్శనం. చాలా గ్రామాల్లో ఇళ్ల పక్కనే మురుగునీరు నిలుస్తుంది. తూతూ మంత్రంగా అధికారులు చర్యలు చేపడుతున్నారు. అదేవిధంగా గ్రామాల్లోని తాగునీటి ట్యాంకులను శుభ్రం చేస్తున్న పాపానపోలేదు. వీటన్నింటి నేపథ్యంలో దోమల వ్యాప్తి ఎక్కువగా జరుగుతుంది. పంచాయతీల్లో ఖర్చు చేస్తున్న నిధులపై పర్యవేక్షణ కొరవడుతుంది. క్షేత్ర స్థాయిలో కార్యదర్శులు, ఈవోపీఆర్డీలు ఆడిందే ఆట, పాడిందే పాటగా సాగుతుంది. ఇప్పటికైనా ఉన్నత అధికారులు పంచాయతీల్లో పారిశుధ్యంపై పూర్తిస్థాయి దృష్టి సారించాల్సి ఉంది.

నిబంధనలు పాటించకపోతే జరిమానా : రూరల్ సీఐ



సత్తెనపల్లి: రహదారులపై నిబంధనలు పాటించకపోతే జరిమానా, శిక్షలు విధించటం జరుగుతుందని రూరల్ సీఐ కోటేశ్వరరావు తెలిపారు. వాహనచోదక అనుమతి పత్రం లేకుండా వాహనం నడిపితే మోటార్ వాహనం చట్టం 181 ప్రకారం రూ.500 జరిమానా విధించటం జరుగుతుందన్నారు. రిజిస్ట్రేషన్ లేకుండా వాహనం నడిపితే రూ.2 వేల జరిమానా, పర్మిట్ లేకుండా వాహనం నడిపితే రూ.2 వేల జరిమానా విధించటం జరుగుతుందన్నారు. బీమా లేకుండా వాహనం నడిపితే రూ.500, మైనర్లు వాహనం నడిపితే రూ.500, ఇచ్చిన యజమానికి రూ.1000 జరిమానా విధించటం జరుగుతుందన్నారు. ప్రమాదకరంగా, వేగంగా, నిర్లక్ష్యంగా వాహనం నడిపితే రూ.1000 జరిమానా విధించటం జరుగుతుంది. హెల్మెట్ లేకుండా ద్విచక్రవాహనం నడిపితే రూ.200 జరిమానా విధించటం జరుగుతుందన్నారు. వేగంగా వెళ్తూ రహదారులపై ఉన్న వారిని ఢీకొట్టి ప్రమాదానికి గురి చేసిన వారికి ఐపిసి 279 సెక్షన్ ప్రకారం కేసు నమోదుచేసి కోర్టుల్లో హాజరుపరచటం జరుగుతుందన్నారు. బస్సుల్లో వెళుతూ పుట్‌బోర్డుపై నుల్చొని ప్రయాణం చేస్తే రూ.200 జరిమానా విధించటం జరుగుతుందన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతమయ్యేలా పర్యవేక్షించాలి



నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులతో మాట్లాడుతున్న డాక్టర్ కోడెల శివరాం

సత్తెనపల్లి: నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తయ్యేలా అధికారులతో పాటుగా ప్రజాప్రతినిధులు, నాయకులు కూడా పర్యవేక్షించాలని టీడీపీ నియోజకవర్గ యువనేత డాక్టర్ కోడెల శివరాం అన్నారు. స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు కార్యాలయంలో గురువారం నియోజకవర్గస్థాయి నాయకులతో, ప్రజాప్రతినిధులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలో తాగునీటికి ఇబ్బందిగా ఉన్న గ్రామాలను గుర్తించి ఆయా గ్రామాల్లో తాగునీటి పథకాలను వెంటనే నిర్మించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ముప్పాళ్ళ మండలంలోని గోళ్ళపాడు, కుందులవారిపాలెం గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.40 లక్షల నిధులు మంజూరయ్యాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గోళ్ళపాడు గ్రామంలో శుద్ధజల తాగునీటి పథకం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలు అమలవుతున్న తీరుతెన్నులను బాధ్యతతో పర్యవేక్షించాలని ప్రజా ప్రతినిధులతో అన్నారు. పట్టణంతో పాటు అన్ని మండలాల్లోని గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, పథకాల గురించి గ్రామాల్లో, పట్టణంలో ప్రజలకు ప్రచారం చేయాలన్నారు. జరిగిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్ళాలన్నారు. చంద్రన్న బీమా, ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం కింద నియోజకవర్గంలో ఎక్కువ మంది లబ్ది పొందారన్నారు. సమావేశంలో ముప్పాళ్ళ ఎంపీపీ చీదరబోయిన ఉమాదేవి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు చౌటా శ్రీనివాసరావు, నాయకులు షేక్ మస్తాన్‌వలి, కోమటినేని శ్రీనివాసరావు, దర్శి సురేష్, రావిపాటి దేవేంద్రరావు, కొణికినేని సత్యనారాయణ, పోతుగంటి నరసింహారావు, సోలానంబి, పాతూరి అయోధ్య, గుర్రం నరేంద్ర, కొతరవు శ్రీనివాసరావు, నలజాల కృష్ణప్రసాద్, మదిర రామ్మోహన్‌రెడ్డి, శిరిగిరి వెంకటేశ్వరరావు, మలిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బొల్లా వెంకటప్పయ్య, షేక్ గంగారాం ఖాసిం, జి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

శ్రీ విజయగణపతి ఆలయ ప్రతిష్ఠ



ఆలయ ప్రతిష్ఠా మహోత్సవంలో పాల్గొన్న సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు

ముప్పాళ్ళ: మండలంలోని ఇరుకుపాలెం గ్రామంలో శ్రీ విజయ గణపతి ఆలయ ప్రతిష్ఠ కార్యక్రమం గురువారం జరిగింది. ఆలయ ప్రతిష్ఠ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. హోమం నిర్వహించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు, యువనేత డాక్టర్ కోడెల శివరాంలు ఆలయ ప్రతిష్ఠా మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. మండల టీడీపీ అధ్యక్షుడు నలబోతు పాపారావు, గ్రామసర్పంచ్ దరువూరి శ్రీనివాసరావు, ఎంపీటీసీ బొప్పూడి హనుమంతరావు, భక్తులు పాల్గొన్నారు.

గ్రామాల్లో క్షీణిస్తున్న పారిశుధ్యం

ముప్పాళ్ళ: మండలంలో వర్షాలకు పారిశుధ్యం అధ్వానంగా ఉంది. ప్రతిరోజూ ఏదో ఒక సమయంలో వర్షం పడుతుండటంతో గ్రామాల్లో పారిశుధ్యం క్షీణించి దోమలు వృద్ధి చెందుతున్నాయి. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో మట్టి రోడ్లు బురదమయమై కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. మురుగుకాల్వల్లో చెత్తాచెదారం పేరుకుపోయి నీరు నిలిచి దుర్గంధ భరితంగా ఉంది. పంచాయితీ సిబ్బంది పారిశుధ్య చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



ముప్పాళ్ళలో అధ్వానంగా ఉన్న మురుగుకాల్వ

నేడు స్పీకర్ కోడెల పర్యటన

సత్తెనపల్లి: స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఈ నెల 18వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం పట్టణంలో పర్యటిస్తారని కోడెల కార్యాలయ వర్గాలు గురువారం తెలిపాయి. మండలంలోని గండ్లూరు, అబ్బూరు గ్రామాల్లో జరిగే అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు.

21న క్రెడిట్ క్యాంపు

సత్తెనపల్లిరూరల్: 2017- 18 ఆర్థిక సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ రుణాలకు సంబంధించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఈ నెల 21వ తేదీ సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 9:30 గంటల నుంచి క్రెడిట్ క్యాంపు జరుగుతుందని ఎంపీడీవో పీఎస్ పద్మాకర్ గురువారం తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్ధులు దరఖాస్తు పారాలతో క్రెడిట్ క్యాంపునకు హాజరుకావాలన్నారు.

సినిమా గైడ్

శ్రీలక్ష్మీ టాకీస్	గౌతమ్‌నంద
ఈశ్వర్‌సాయి	నిన్నుకోరి
సాయికృష్ణ	ఫిదా
నాజ్(పేరేచర్ల)	లై

భారమవుతున్న బతుకులు

- నాయీ బ్రాహ్మణులకు ప్రోత్సాహం కరువు
- కడుపునింపని కులవృత్తి
- దినసరి కూలీలుగా మారుతున్న వైనం


బార్బర్‌షాపు

సత్తెనపల్లి: మనిషికి అందాన్నిచ్చేది కేశాలు. ఆడ అయినా, మగ అయినా, తెలుపు అయినా నలుపు అయినా ముఖానికి అందాన్నిచ్చేది వెంట్రుకలే. మానవులు మొత్తం చక్కటి వెంట్రుకలు ఉండాలని కోరుకుంటారు. వాటిని అందంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ ఎంతో శ్రద్ధ కనపరుస్తారు. సమాజంలో అనాదిగా నాయీ బ్రాహ్మణులు క్షౌర వృత్తిని కుల వృత్తిగా భావించి జీవనం సాగిస్తున్నారు. వృత్తి నైపుణ్యంలో వారి వద్దకు వచ్చే వారి కేశాలను చక్కగా కత్తిరించి వారి అభిరుచి మేరకు అందమైన ఆకృతిని కల్పిస్తుంటారు.

క్రాప్ చేయించుకున్నవారు అద్దంలో ఒకటికి రెండు సార్లు తనివితీరా చూసుకొని ఏమైనా లోటుపాట్లు కనిపిస్తే అప్పుడే సరిచేయించుకుంటారు. పూర్తి సంతృప్తి కలిగినప్పుడు వారి కళ్ళల్లో ఆనందం కన్పిస్తుంది. అలా పొరుగువారి కళ్లల్లో ఆనందాన్ని నింపే నాయీ బ్రాహ్మణులు మాత్రం తమ జీవితాల్లో ఆనందం నింపుకోలేకపోతున్నారు. పెద్దల నుంచి సంక్రమించిన కుల వృత్తి కడుపు నింపలేకపోతుందని పలువురు నాయీ బ్రాహ్మణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో 200 కుటుంబాల దాకా నాయీ బ్రాహ్మణులు ఉన్నారు. వారిలో 70 నుంచి 80 కుటుంబాలు సెలూన్ షాపులను ఏర్పాటు చేసుకొని కులవృత్తిని కొనసాగిస్తున్నారు. మిగతావారు ఇతరత్రా పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం బార్బర్‌షాపు ఏర్పాటుకు, పరికరాల కొనుగోలుకు రుణాలు మంజూరు చేసేది. ఇప్పుడు చేయటంలేదు. వృత్తిలోని వారు కొందరు వాయిద్య కళాకారులుగా పార్ట్ టైం పనిచేస్తున్నారు. వారికి వాయిద్య పరికరాలకు రుణం కూడా ఇవ్వటంలేదు. ఇళ్ళస్థలాలు లేక మార్కెట్ సదుపాయాలు లేక వారు ఇబ్బందులు పడుతున్నారు. నెలనెలా షాపుల అద్దె చెల్లిస్తూ కుటుంబాన్ని పోషించుకోవటం వారికి ఇబ్బందిగా ఉంది. పట్టణంలో అర్హులైన నాయీ బ్రాహ్మణులకు ఇళ్ళ స్థలాలు ఇచ్చి వాణిజ్య సముదాయాల్లో తమకు షాపులు కేటాయించాలని నాయీ బ్రహ్మణులు కోరుతున్నారు.

తమ పిల్లల చదువులకు రుణాలు, స్కాలర్‌షిప్పులు మంజూరు చేయాలని వారు కోరుతున్నారు. వృద్ధులకు, వాయిద్య కళాకారులకు పింఛన్లు మంజూరు చేయాలని, నాయీ బ్రహ్మణ ఫెడరేషన్, బిసి కార్పోరేషన్ ద్వారా అందరికి రుణాలు అందజేయాలని కోరుతున్నారు.

ప్రభుత్వం రాయితీలు అందించాలి



ప్రభుత్వం స్పందించి క్షౌరవృత్తిపై ఆధారపడి జీవించేవారికి ప్రత్యేక రాయితీలు, పథకాలు అందించాలి. నివేశన స్థలాలు, గృహాలు మంజూరు చేయాలి. క్షౌరవృత్తిపై ఆధారపడి జీవిస్తున్న వృద్ధులకు పింఛన్, వ్యక్తిగత రుణాలు మంజూరు చేయాలి. **- ప్రత్తిపాటి హరేకృష్ణ, టీడీపీ 5వ వార్డు ప్రెసిడెంట్.**

వాణిజ్య సముదాయాల్లో షాపులు కేటాయించాలి



వాణిజ్య సముదాయాల్లో నాయీ బ్రాహ్మణులకు షాపులు కేటాయించాలి. చాలామంది పెద్ద షాపుల్లో దినసరి కూలీలుగా పని చేస్తూ జీవిస్తున్నారు. ప్రభుత్వం ఆదుకొని రుణాలు మంజూరు చేస్తే షాపులు పెట్టుకొని ఆర్థిక స్వావలంబన సాధిస్తారు. - **అట్లూరి ధనలక్ష్మీ కోటేశ్వరరావు.**

వ్యక్తిగత రుణాలు మంజూరు చేయాలి



నెలానెలా రూ.5 వేలు అద్దె చెల్లించి షాపు నిర్వహిస్తున్నాను. ఇంతవరకు ప్రభుత్వపరంగా రుణం అందలేదు. నాయీ బ్రాహ్మణ ఫెడరేషన్ ద్వారా రుణం ఇచ్చి ఆదుకోవాలి. కుల వృత్తిలో ఉన్న వారికి వ్యక్తిగత రుణాలు మంజూరు చేయాలి. అర్హులైన వారందరికి ఇళ్ళ స్థలాలు ఇచ్చి ఇళ్ళు కట్టించాలి. **- శ్రీను, బార్బర్‌షాపు నిర్వాహకుడు**

'రైతు సేవలో రెవెన్యూ శాఖ'ను వినియోగించుకోవాలి

గుడిపూడి, నందిగామ(సత్తెనపల్లిరూరల్): మండలంలోని గుడిపూడి, నందిగామ గ్రామాల్లో గురువారం రైతుసేవలో రెవెన్యూశాఖ గ్రామసభలు జరిగాయి. గుడిపూడి లో 28 అర్జీలు రాగా అడంగుల్‌లో పేరు నమోదు కొరకు 25, సర్వే కొలతలకు 1, ఇతర సమస్యలపై రెండు దరఖాస్తులు వ చ్చాయని తహసీల్దార్ శంకరబాబు చెప్పారు. నందిగామలో అడంగుల్‌లో పేరు నమోదు కొరకు 4 అర్జీలు వచ్చాయన్నారు. కార్యక్రమంలో నందిగామ సర్పంచ్ చెంబేటి నాగమల్లేశ్వరి, గుడిపూడి పీఏసీఎస్ అధ్యక్షుడు కొర్లకుంట రాజశేఖర్, టీడీపీ నాయకులు చెంబేటి బొల్లయ్య, కొణకంచి పుల్లారావు, మండల ల్యాండ్ సర్వేయర్ రఘుపతి, ఆయా గ్రామాల వీఆర్వోలు పాల్గొన్నారు.

తొండపి గ్రామంలో...

ముప్పాళ్ళ: రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని తహసీల్దా ర్ జి.సుజాత అన్నారు. మండలంలోని తొండపి గ్రామంలో గురువారం రైతుసేవలో రెవెన్యూశాఖ కార్యక్రమంలో భాగంగా గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామసభలో రైతులు తమ భూములకు సంబంధించి సమస్యలు ఏమైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామన్నారు. గ్రామసభలో సర్పంచ్ బోరుపోతు చిన్న సుబ్బారావు, ఆర్ఐలు సత్యం, శ్రీనివాసరావు, విఆర్వో రత్నకుమారి తదితరులు ఉన్నారు.


గ్రామసభలో పాల్గొన్న తహసీల్దార్ శంకరబాబు



తొండపి గ్రామసభలో దరఖాస్తులను పరిశీలిస్తున్న తహసీల్దార్ సుజాత

పరివర్తనలో ప్లేట్లు, గ్లాసుల పంపిణీ

సత్తెనపల్లి: పరివర్తన చెవిటి, మూగ, మానసిక వికలాంగుల పాఠశాలలో విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు, గ్లాసులను కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ రామకృష్ణ సిబ్బంది పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, మహబూబ్ బాషా, గాయత్రి ఉన్నారు.





మండలంలోని తురకపాలెంలో గురువారం విద్యార్థులకు డాక్టర్ శ్రీ జ్యోతి ఎంఆర్ వ్యాక్సిన్‌ను వేశారు. 14 సంవత్సరాల లోపు పిల్లలందరికి ఎంఆర్ వ్యాక్సిన్‌ను వేయించాలన్నారు. గోళ్ళపాడులో కూడా విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు పీటర్‌డానియేన్, భూపాల్ రెడ్డి, సరోజినిదేవి తదితరులు పాల్గొన్నారు. **- ముప్పాళ్ళ.**

గోడపత్రికలు అంటిస్తే కఠిన చర్యలు

మున్సిపల్ చైర్మన్ పెండేల వెంకట్రావు



తెనాలి రూరల్ : పట్టణ సుందరీకరణలో భాగంగా ఓవర్ బ్రిడ్జి, వంతెనలు, ప్రధాన కాల్వల రెయిలింగ్‌లకు పెయింటింగ్ వేయిస్తున్నామని, వాటిపై గోడపత్రికలు అంటించి పాడు చేస్తే కఠినచర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్మన్ పెండేల వెంకట్రావు పేర్కొన్నారు. పురపాలక సంఘ చైర్మన్ చాంబర్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సినిమా థియేటర్ల వారు, ఇతర వ్యాపార ప్రకటనలను కొందరు ఇష్టం వచ్చినట్లుగా ఎక్కడబడితే అక్కడ అంటిస్తున్నారని, అటువంటి వారిపై చర్యలు తప్పవన్నారు. పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు రోడ్ల వెంట, ఖాళీ స్థలాలో మొక్కలు పెంచనున్నట్లు వివరించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించేందుకు అందంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగా బస్టాండ్ ఎదురు ఖాళీ స్థలంలో, వైకుంఠపురంలో తూర్పు కాల్వ కట్ట వంటి ప్రాంతాలతో పాటు పార్కులను కూడా ఆధునికీరిస్తు న్నట్లు తెలిపారు. రజక చెరువు అభివృద్ధికి రూ.1.49 లక్షలు, పినపాడు చెరువుకు రూ.15 లక్షల నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు. పినపాడు చెరువులోని ఐలాండ్ సుందరంగా తీర్చిదిద్ది, బోటు షికారును ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. పట్టణాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు.

రైల్వే స్టేషన్‌లో పరిశుభ్రతపై అవగాహన


అవగాహన ర్యాలీలో రైల్వే ఎస్డీఈ అప్పలరాజు

తెనాలి క్రైం : మన ఇంటిలా రైల్వేస్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే విజయవాడ సీనియర్ డివిజనల్ ఇంజనీర్(ఎస్డీఈ) ఎస్.అప్పలరాజు సూచించారు. గురువారం స్థానిక రైల్వేస్టేషన్‌లో స్వచ్ఛభారత్‌ను నిర్వహించారు. అధికారులు, సిబ్బంది, ప్రయాణికులకు స్వచ్ఛత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఆహార పదార్థాలు, తినుబండారాలు, మంచినీటి సీసాలు, పొట్లాలు వంటి వ్యర్థాలను నిర్దేశించిన డస్ట్‌బిన్‌లలో వేయాలని కోరారు. కార్యక్రమంలో రైల్వే డివిజనల్ మెడికల్ ఆఫీసర్ ఎం.వివేకవర్ధిని, బాపట్ల ఏడీఎం ప్రకాష్, స్టేషన్ మేనేజర్ షేక్ అబ్దుల్‌హక్, ఎం.సత్యరాజు, నరేష్‌మీనా, ఎస్ఐ కె.వెంక టయ్య, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారులకు ఎంఆర్ టీకాలు



కొల్లిపర : చిన్నారులకు మీజిల్స్ రూబెల్లా (ఎంఆర్) టీకాలను వేయించాలని మండల వైద్యాధికారి లంకా పవన్‌చైతన్య అన్నారు. గురువారం మండల పరిధిలోని చివలూరు, సిరిపురం గ్రామాల్లో ఆరోగ్య శాఖాధికారులు టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పవన్‌చైతన్య మాట్లాడుతూ ఈ వ్యాక్సిన్‌తో ప్రాణాంతమైన వ్యాధుల నుంచి పిల్లలను కాపాడుకోవచ్చని తెలిపారు. తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్‌ను వేయించాలన్నారు. మండలంలో 6,531 మంది పిల్లలకు ఈ వ్యాక్సిన్ వేయాల్సి ఉందని, 85 శాతం వరకు పూర్తి చేసినట్లు వివరించారు. ఆరోగ్య సిబ్బంది, ఆషా, అంగన్‌వాడీ కార్యకర్తలు తొమ్మిది బృందాలుగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు చిన్నారులకు ఈ వ్యాక్సిన్‌ను వేయించాలని సూచించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో సౌభాగ్యలత, ఆరోగ్య విస్తరణాధికారులు అందె బాలచంద్రమౌళి, ఎం.రాజయ్య, పీహెచ్‌ఎన్ మనోరంజనీ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కార వేదికలుగా గ్రామసభలు



పాసుపుస్తకాలు అందజేస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు జయలక్ష్మి, కొల్లిపరలో దరఖాస్తు అందజేస్తున్న రైతు

తెనాలి క్రైం : రైతులు తమ భూ సమస్యలు పరిష్కరించుకోవడానికి రెవెన్యూ గ్రామసభలు వేదికగా నిలుస్తాయని జడ్పీటీసీ సభ్యురాలు అన్నాబత్తుని జయలక్ష్మి పేర్కొన్నారు. గురువారం మండలంలోని నేలపాడు గ్రామంలో కచేరీ వద్ద రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామసభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జయలక్ష్మి రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏళ్ల తరబడి భూ సంబంధిత పత్రాల పరిష్కారానికి తహసీల్దార్ కార్యాలయం చుట్టూ రైతులు కాళ్లు అరిగేలా తిరిగిన సందర్భాలు కోకొల్లలుగా ఉన్నాయని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ సమస్యల పరిష్కార వేదికగా రైతు ముంగిటకే రెవెన్యూ శాఖను తెచ్చినట్లు కొనియాడారు. అడంగళ్ నమోదు, నూతన పాసుపుస్తకాలు, ఎల్ఈసీ కార్డులు, తప్పుఒప్పుల సమస్యలపై అర్జీలు దాఖలు చేయాలని సూచించారు. వాటిని పరిష్కరిస్తామని ఇన్‌చార్జి తహసీ ల్దార్ పి.బాలాజీసింగ్ పేర్కొన్నారు. 11 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఐనంపూడి శేషులత, ఆర్ఐ రమేష్‌మోహన్, సర్వేయర్ గోపాలరావు, వీఆర్వో శ్రావణ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి ఎం.ఆనందబాబు పాల్గొన్నారు.

రైతుల శ్రేయస్సు కోసమే గ్రామసభలు..

కొల్లిపర : రైతుల శ్రేయస్సు కోసమే గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ వెంకటరమణమూర్తి అన్నారు. గురువారం మండల పరిధిలోని కుంచవరం, దంతలూరు గ్రామాల్లో రెవెన్యూ అధికారులు రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామసభలను నిర్వహించారు. రైతులకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా వెంకటరమణమూర్తి మాట్లాడుతూ 1-బీ ఖాతా నకలులో ఉన్నటువంటి భూముల వివరాలను రైతులు స్వయంగా పరిశీలించుకోవాలన్నారు. భూముల వివరాల్లో ఏమైన తప్పుఒప్పులు ఉంటే తగు ఆధారాలను జత చేసి సరిచేయించుకోవాలని సూచించారు. అడంగల్ సవరణ, పట్టాదారు పాస్ పుస్తకాల జారీ నెంబర్ల స్థిరీకరణ వంటి వివిధ రకాల రెవెన్యూ సమస్యలపై రైతులు తమ అభ్యర్థలను అందజేయాలని తెలిపారు. ప్రతి గ్రామంలో నిర్వహిస్తున్న గ్రామ సభలను రైతులు సద్వినియోగించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆర్ఐ మూర్తి, సర్వేయర్ ప్రసాద్, ఏఎస్ఓ మనోహర్‌రెడ్డి, వీఆర్వోలు ప్రసన్న, బుల్లెమ్మాయి తదితరులు పాల్గొన్నారు.

మదన్‌లాల్ డింగ్రా చిరస్మరణీయుడు

బీజేపీ ధార్మిక విభాగ రాష్ట్ర కన్వీనర్ అనంతాచార్యులు


నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు అనంతాచార్యులు, రామకృష్ణ

తెనాలి రూరల్: భారత స్వాతంత్ర ఉద్యమానికి తన బలిదానంతో ఊపిరిపోసిన మదన్‌లాల్ డింగ్రా సదా చిరస్మరణీయుడని బీజేపీ ధార్మిక విభాగ రాష్ట్ర కన్వీనర్ అనంతాచార్యులు తెలిపారు. భారతీయ జనతా పార్టీ ధార్మిక విభాగం గురువారం మదన్‌లాల్ డింగ్రా 98వ వర్ధంతిని నిర్వహించారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాటిబండ్ల రామకృష్ణ, పట్టణ అధ్యక్షుడు కాట్రగడ్డ విజయ్‌కుమార్ తదితరులు కలిసి మదన్‌లాల్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతాచార్యులు మాట్లాడుతూ పంజాబ్ రాష్ట్రంలోని ఓ సంపన్న కుటుంబంలో జన్మించిన మదన్‌లాల్ బానిస వ్యవస్థను వ్యతిరేకించారని అన్నారు. విద్యాభ్యాసం కోసం ఇంగ్లాండ్ వెళ్లి అక్కడ వీరసావర్కర్‌తో పరిచయం ఏర్పడి విప్లవోద్యమంలో చేరారని వివరించారు. ఉద్యమంలో భాగంగా బ్రిటీష్ అధికారి కర్జన్‌ను హత్య చేసి తన 25వ ఏటనే ఉరిశిక్షకు గురయ్యారని పేర్కొన్నారు. ఆయన మృతితో ఉద్యమకారులకు స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. కాట్రగడ్డ విజయ్‌కుమార్ మాట్లాడుతూ యువత మదన్‌లాల్ డింగ్రాను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు తోటకూర వెంకటేశ్వరరావు, కొత్తపల్లి యోగానంద్, షేక్ షబ్బీర్, మల్లవరపు కనకదుర్గ, మంచాల సతీష్‌బాబు, దేవ్‌రాజ్, శాఖమూరి శంకరరావు, డి.వీరయ్య, డి.హనుమంతరావు, బాబా ఫకృద్దీన్, సాయి పాల్గొన్నారు.

ధర్నాకు తరలిన ఉపాధ్యాయులు

తెనాలి రూరల్ : ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ డైరెక్టరేట్ వద్ద జరిగిన ధర్నాలో పాల్గొనేందుకు తెనాలి నుంచి పలువురు ఉపాధ్యాయులు తరలివెళ్లారు. మున్సిపల్ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్యనభ్యసించాలని ప్రభుత్వం చెబుతున్నా అందుకు తగిన ఏర్పాట్లు చేయకపోవడం వంటి వివిధ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో ధర్నాలో పాల్గొంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు షేక్ అహ్మద్ హుస్సేన్, జి.వెంకటేశ్వర్లు, ఎంఎస్ చక్రవర్తి, కె.సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.


ధర్నాకు తరలి వెళుతూ ప్లకార్డులు ప్రదర్శిస్తున్న ఉపాధ్యాయులు

తెనాలి రైతు బజారులో కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమాటా-48, వంకాయ-26, బెండ-19, మిర్చి- 15, కాకర-15, బీర-18, క్యాబేజి-22, క్యారెట్-56, దొండ-18, బంగాళదుంప-15, ఉల్లిపాయలు-22, గోరుచిక్కుడు-26, దోస-14, సొర-07, పొట్ల-8, అరటి(1)-5, చామ-26, పెద్దచిక్కుడు-36, ములక్కాయ-6, ఆకుకూర-కట్ట-4, బీట్ రూట్- 28, కీర-26, బీన్స్-62, క్యాప్సికం-52, నిమ్మకాయలు (డజను)-15



వైకుంఠపురంలో నేటి కార్యక్రమాలు

తెనాలి: వైకుంఠపురంలోని శ్రీ లక్ష్మీ పద్మావతీ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం ఉదయం 5.00 గంటలకు అభిషేకం, 5.30 గంటలకు స్వామికి బిందె తీర్థం సమర్పించి 6 గంటలకు బాలభోగం, నివేదన చేస్తారు. ఉదయం 10 గంటలకు శాంతి కల్యాణం నిర్వహిస్తారు. 11.30 గంటలకు 50 మందికి అన్నదానం చేస్తారు. మధ్యాహ్నం 12.30 గంటలకు మహా నివేదన అనంతరం ఒంటి గంటకు ద్వార బంధన చేస్తారు. తిరిగి 3.50 గంటలకు ఆలయం తలుపులు తెరిచి రాత్రి 7.30 గంటలకు బాల భోగం, 8 గంటలకు ద్వార బంధనం నిర్వహిస్తారు.

తెనాలి సినిమాగైడ్

పెమ్మసాని- నేనే రాజు నేనే మంత్రి, **స్వరాజ్-** జయ జానకి నాయక , **వీనస్-** నక్షత్రం, **గెయిటీ -** దువ్వాడ జగన్నాథం, **ప్రియ- ఫిదా**, **శ్రీప్రియ** -లై, **అలంకార్** -దేవదాసిని, **లక్ష్మి-** ఆనందోబ్రహ్మ, **శ్రీలక్ష్మి -** జయ జానకి నాయక **సంగమేశ్వర-** నేనే రాజు నేనే మంత్రి, **మినీ సంగమేశ్వర-** గౌతమ్‌నంద

భూతల నరకం

- ప్రమాదాలకు నెలవులుగా ప్రధాన రహదారులు
- రేపల్లె - విజయవాడ డేంజర్ రూట్
- పెదరావూరు-నందివెలుగు రోడ్డులో నిత్యం ప్రమాదాలే..



ఓవర్ లోడుతో వెళుతున్న ఆటో



ప్రమాదానికి గురైన ట్రక్కు ఆటో





వేర్వేరు ప్రమాదాలలో మృత్యువాత పడిన యువకుడు, మహిళ

తెనాలి క్రైం : భూతల నరకంగా రేపల్లె-విజయవాడ ప్రధాన రహదారి పరిణమించింది. ముఖ్యంగా తెనాలి పరిధిలో పెదరావూరు-నందివెలుగు ప్రధాన మార్గం నిత్యం ప్రమాదాలకు నెలవయ్యింది. వివరాల్లోకి వెళ్లితే.. పట్టుమని 15 రోజుల్లోనే ఈ మార్గంలో అనేక వాహన ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. భారీ వాహనాలు ఆటోలను ఢీకొట్టడం పరిపాటిగా మారింది. ఘటనలో ప్రయాణికులు అక్కడికక్కడే మరణించిన ఘటనలు కోకొల్లలు. మితిమీరిన వేగం, ఓవర్ లోడింగ్ ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా తెలుస్తున్నాయి. ఇటీవల దుగ్గిరాలకు చెందిన ఒకే కుటుంబం వారు ఆటోలో ప్రయాణించారు. ఆటోనగర్ ఎదురుగా లారీ ఢీకొని ఆరు నెలల పసికందు, వృద్ధురాలు అక్కడికక్కడే మృతి చెందారు. మరుసటి రోజు అదే ప్రాంతంలో భారీ వాహనం చెట్టును ఢీకొని ప్రమాదానికి గురయ్యింది. నిన్నటికి నిన్న పెదరావూరు-జగ్గడిగుంటపాలెం సమీపాన ఇదే రహదారిపై ట్రక్కు ఆటో డ్రైవర్ ఆగివున్న లారీని ఢీకొట్టాడు. 19 మంది కూలీల ప్రాణాలు గాల్లో కలిసే పరిస్థితి దాపురించింది. ఇది జరిగిన కొద్ది గంటల్లోనే అతి వేగంగా ఓ కారు ముందు వెళుతున్న ఆటోను ఢీకొట్టింది. డ్రైవర్‌తో సహా ఐదుగురి ప్రాణాలు హరి అనేవి. రెప్పపాటులో ఆటోడ్రైవర్ అప్రమత్తతతో తీవ్ర గాయాలై ప్రాణాలతో బయటపడ్డారు. అధిక సంఖ్యలో ప్రమాదాలు ఆటో ప్రయాణాల్లోనే సంభవిస్తున్నాయి. కారణం పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం స్పష్టంగా కనిపిస్తోంది. వాహనానికి సరైన ధ్రువ పత్రాలు, డ్రైవర్‌కు లైసెన్స్ లేకుండా అనేక ఆటోలు ఈ మార్గంలో తిరుగుతున్నాయి. ప్రమాదాల నివారణపై పోలీసు అధికారులు ఇప్పుడిప్పుడే అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. వాహనాలకు పత్రాలు, లైసెన్స్, హెల్మెట్‌ధారణ ఉండాలని అవగాహన కల్పిస్తున్నారు. కానీ ఆచరణలో ప్రజలు ఆసక్తి కనబరచడం లేదు. అతి వేగం నియంత్రణ, సెల్‌ఫోన్ డ్రైవింగ్‌పై పోలీసు, రవాణా శాఖల అధికారులు ఉక్కుపాదం మోపకపోతే మున్ముందు ఈ మార్గం డేంజర్ స్పాట్‌గా పరిణమించే పరిస్థితి లేకపోలేదు. పెదరావూరు మార్గంలో డివైడర్ల వెంట రాత్రి సమయంలో మద్యంరాయుళ్ల ఆగడాలను నియంత్రించాల్సి ఉందని, రోడ్డు వెంట భారీ వాహనాలను నిలపకుండా సంబంధిత అధికారులు కఠినంగా వ్యవహరించి ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

అబద్దాలు, తిట్లే వైసీపీ అజెండా



వీరవల్లి మురళి

తెనాలి రూరల్ : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును తిట్టడం, అడుగడుగునా అబద్దాలు చెప్పడమే ప్రధాన అజెండాగా వైసీపీ అధ్యక్షుడు జగన్ పని చేస్తున్నారని జిల్లా టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి వీరవల్లి మురళి విమర్శించారు. అధికార పార్టీని, నాయకులను చంపేసినా పాపం లేదు, కాల్చి వేయాలంటూ తిడితే ప్రజల్లో గొప్ప వాళ్లు అవ్వచ్చన్న భ్రమలో ఉన్నారన్నారు. తన దగ్గర డబ్బుల్లేవని, నాకు పేపర్ లేదు అంటూ అబద్దాలు చెబితే వినే పరిస్థితిలో ప్రజలు లేరని గుర్తుంచుకోవాలని విమర్శిం చారు. రాష్ట్రంలో అత్యధికంగా ఆదాయపన్ను కట్టే జాబితాలో జగన్ ఉన్నారని, వందల కోట్లు ఈడీ జప్తు చేసిన వాస్తవాన్ని అవాస్తవంగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బూతు శాస్త్రంలో పీహెచ్‌డీ చేసిన రోజా మాటలతో ప్రజల్లో ఇంకా చులకన అవుతున్నారని ఎద్దేవా చేశారు. రాజకీయాలలో ఎటువంటి మచ్చలేని నందమూరి బాలకృష్ణపై ఆరోపణలు చేస్తూ దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నా రని ఆరోపించారు. నంద్యాల ఎన్నికలలో టీడీపీకి ప్రజలు పట్టం కడతారని, ఇప్పటికైనా అబద్దాలు, తిట్ల సంస్కృతిని మానుకోవాలని హితవు పలికారు.

జీఎస్టీ తొలి రిటర్న్ దాఖలు చేయాలి

తెనాలి టౌన్ : జీఎస్టీ తొలి రిటర్న్ దాఖలు చేసి టాక్సు చెల్లించాల్సి ఉంటుందని గాంధీచౌక్ సహాయ కమిషనర్ కె.సత్యనారాయణ అన్నారు. ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. జూలై, ఆగస్టు నెలల ఇన్‌వాయిస్, అప్‌లోడ్స్ రిటర్న్‌లు సెప్టెంబర్ నెలలో దాఖలు చేసేలా ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. జూలై నెలకు జీఎస్టీఆర్ 3బీని సెప్టెంబర్ పదో తేదీ లోగా, ఆగస్టు నెలకు సంబంధించి సెప్టెంబర్ 16 నుంచి 25 లోగా రిటన్స్ దాఖలు చేయాలని సూచించారు. వీటిపై సందేహాలు ఉంటే తమను సంప్రదించాలని తెలిపారు. వస్త్ర వ్యాపారుల రిజిస్ట్రేషన్ మెరుగైందని, వార్షిక టర్నోవర్ రూ.20 లక్షలు దాటితే రిజిస్ట్రేషన్ చేయకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని వివరించారు. ప్రతి వ్యాపారి వినియోగదారులకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని, ఇవ్వని పక్షంలో రూ.10 వేలకు తగ్గకుండా జరిమానా విధిస్తామని తెలిపారు.

దస్తావేజు లేఖరుల నిరసన

తెనాలి టౌన్ : కొత్తపేటలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రధాన సబ్ రిజిస్ట్రార్ వైఖరి పట్ల గురువారం పలువురు దస్తావేజు లేఖరులు నిరసన తెలిపారు. డాక్యుమెంట్ రైటర్లను అమర్యాదగా మాట్లాడటం, కమీషన్లు అధికంగా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై సంబంధిత సబ్ రిజిస్ట్రార్‌ను వివరణ కోరగా అటువంటిదేమీ లేదని డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్‌కు ఉదయం సర్వర్ బాగుంటుందని, సాయంకాలం పని చేయడం లేదని తెలిపారు. రిజిస్ట్రేషన్ల జాప్యంలో నివారణకు ఉదయం డాక్యుమెంట్లు సిద్ధం చేయాలని మాత్రమే చెప్పానన్నారు.

ఫ్లెక్సీ తొలగింపుపై హైడ్రామా



గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

తెనాలి రూరల్ : స్థానిక వహాబ్‌చౌక్‌లోని మున్సిపల్ గ్రంథాలయంపై 19వ వార్డు కౌన్సిలర్ పి.త్రిమూర్తి పేరుతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ తొలగింపుపై గురువారం హైడ్రామా నడిచింది. ప్రభుత్వ భవనాలపై పార్టీలకు సంబంధించి అనుమతి లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారంటూ స్థానికులు కొందరు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ శారద తమ సిబ్బందితో ఫ్లెక్సీని తొలగించేందుకు వెళ్లారు. ఫ్లెక్సీ తొలగించేందుకు కౌన్సిలర్ నిరాకరించడంతో వెనుదిరిగారు. దీనిపై టీపీబీవో శారదను వివరణ కోరగా ఫ్లెక్సీ తొలగించేందుకు స్థానిక కౌన్సిలర్ ఒప్పుకోలేదని, విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లున్నట్లు తెలిపారు. ఫ్లెక్సీ తొలగింపుపై పోలీసు బందోబసుకు లెటర్ పెట్టినట్లు సమాచారం.

మంత్రి దిష్టిబొమ్మ దహనం

తెనాలి అర్బన్: దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మను గురువారం దహనం చేశారు. అంబేద్కర్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీచౌక్ సెంటర్‌లో దిష్టిబొమ్మ తగులబెట్టారు. అసోసియేషన్ అధ్యక్షుడు దేవరపల్లి సుజయ్ మాట్లాడుతూ మంత్రిని వెంటనే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. దళితులకు క్షమాపణ చెప్పాలని, లేని పక్షంలో ఆందోళన చేపడతామన్నారు. ప్రకాష్, దినేష్, వికాస్, బాబి, కిరణ్, కాంతారావు పాల్గొన్నారు.

బార్‌పై కేసు నమోదు

తెనాలి క్రైం : స్థానిక మార్కెట్ సెంటర్‌లోని ఆంజనేయ బార్ సమయపాలన పాటించలేదు. కుండా గురువారం ఉదయం 8 గంటలకు తెరిచి ఉండటాన్ని గుర్తించారు. గుంటూరు ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ శాఖ సీఐ ప్రభాకరరావు తెలిపారు.

ఉపకార వేతనాలు

తెనాలి టౌన్ : గాయత్రి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఆర్థికంగా వెనకబడిన బ్రాహ్మణ విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించనున్నారు. ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు స్కూల్ విద్యార్థులకు నోటు పుస్తకాలు, ఎంసీఏ, ఎంబీఏ, పీజీ, బీటెక్ విద్యార్థినీ విద్యార్థులకు వారి ఆర్థిక స్థితిని బట్టి ఉపకార వేతనాలు మంజూరు చేస్తామని సొసైటీ వ్యవస్థాపకుడు వేమూరి విజయభాస్కర్ గురువారం తెలిపారు. ఆ రోజు కార్యక్రమంలో పిరాట్ల నారాయణమూర్తి, నాగార్జున యూనివర్శిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ సుందరం తదితరులు పాల్గొంటారని వివరించారు.

సాయి మందిరంలో జుగల్ బందీ



జుగల్ బందీలో సంగీత విద్వాంసుడు సైదారావు

తెనాలి అర్బన్ : స్థానిక స్వరాజ్ టాకీస్ సెంటర్‌లోని షిరిడి సాయిబాబా మందిరంలో గురువారం నిర్వహించిన జుగల్ బందీ భక్తులను అలరించింది. నంది నాటకోత్సవాల్లో తొమ్మిది నందులు అందుకున్న సంగీత విద్వాంసుడు ఎం.సైదారావు ఫ్లూట్, క్లారినెట్, షహనాయి వాయిద్యాలతో జుగల్ బందీ నిర్వహించారు. కళ్యాణి, కళా జయంతి, ఇందోళ తదితర రాగాలాపనతో సంగీత గీతాలను సాయి బాబా భక్తీ గీతాలను మృదుమధురంగా ఆలపించారు. జి.సాయివరప్రసాద్ వ్యాఖ్యానంతో కచేరీలో బొల్లిముంత కృష్ణ, టీపీ రాజు వాయిద్య సహకారం అందించారు. ఆలయ ట్రస్ట్ నిర్వాహకులు నాగప్రసాద్, రాజు, కృష్ణ, సైదారావులను ఘనంగా సన్మానించారు.

మహాలక్ష్మికి పసుపు, కుంకుమలు



చీర సమర్పిస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు జయలక్ష్మి

తెనాలి అర్బన్ : శ్రావణమాసం పురస్కరించుకుని నాజరుపేటలోని మహాలక్ష్మి అమ్మవారికి పసుపు, కుంకుమ, చీరలను గురువారం జడ్పీటీసీ అన్నాబత్తుని జయలక్ష్మి సమర్పించారు. శుక్రవారం తిరునాళ్ల సందర్భంగా అమ్మ వారికి అలంకరించాలని కోరారు. కౌన్సిలర్ శాంతకుమారి, సాంబయ్య, మురళి, వెంకట్రావు పాల్గొన్నారు.

బోరుబావులపై సమాచారం

కొల్లిపర : గ్రామాల్లో బోరుబావులు ఉంటే అధికారులకు వెంటనే తెలియజేయాలని తహసీల్దార్ వెంకటరమణమూర్తి అన్నారు. గురువారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో వీఆర్వోలతో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరమణమూర్తి మాట్లాడుతూ బోరుబావులు ఉన్నట్లు అయితే వాటిని రైతులు వెంటనే తొలిగించాలన్నారు. రైతులు తొలిగించకపోతే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. బోరుబావులు ఉన్నట్లు సమాచారం ఇస్తే తగిన పారిదోషికం ఇవ్వనున్నట్లు తెలిపారు. బోరుబావులు తవ్వి తొలిగించకుండా ఉంటే ఆ రైతులపై తగిన చర్యలు తీసుకోనున్నట్లు తెలియజేశారు. మండల స్థాయి అధికారులు కూడా గ్రామాల్లో బోరుబావులు లేకుండా చూచుకోవాలన్నారు. సమావేశంలో ఎఎస్‌వో మనోహర్‌రెడ్డి, ఆర్ఐ మూర్తి, సర్వేయర్ ప్రసాద్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వేతనాల పెంపుపై హర్షం

వేమూరు : విద్యాశాఖలో ఔట్ సోర్సింగులకు ప్రభుత్వం వేతనాలు పెంచడంపై ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. మండల విద్యాశాఖలో ఎంఐఎస్ కో-ఆర్డినేట ర్కు రూ.12 వేల నుంచి 15 వేలకు, కంప్యూటర్ ఆప రేటర్కు రూ.10 వేల నుంచి రూ.15 వేలకు, సహోద్యోగికి రూ.7500 నుంచి రూ.12 వేలు, పీఈటీలకు రూ.8500 నుంచి రూ.15 వేలు, ఈఆర్టీలకు రూ.17,500 పెరిగాయి. పెంపుపై ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘ జిల్లా మాజీ అధ్యక్షుడు తెలుగు నాడు టీడీపీ ఆపరేటర్స్ నాయకులు ఈపూరి రాజవర్ధన్, బేతపూడి శ్రీనివాస రావు హర్షం వ్యక్తం చేశారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

రెవెన్యూ సభల్లో తక్షణ చర్యలు

వేమూరు: మండలంలోని పోతుమర్రు గ్రామంలో రెవెన్యూ గ్రామసభ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నుంచి వచ్చిన వినతులను అధికారులు స్వీకరించారు. వాటికి తక్షణ పరిష్కారం జరిగే లా చర్యలు తీసుకున్నారు. తహసీల్దార్ ఎ.కోటిరెడ్డి మాట్లాడుతూ రైతులు రెవెన్యూ రికార్డుల్లో ఉన్న తప్పులను సవరించుకోవాలన్నారు. సమావేశంలో సర్పంచ్ కూచిపూడి ఏసురత్నం, ఆర్ఐ లక్ష్మణరావు, డీటీ నాగేశ్వరరావు, రెవెన్యూ అధికారులు, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.



వలివేరు గ్రామసభలో మాట్లాడుతున్న తహసీల్దార్ ఎడ్వర్డ్

గ్రామాలకు తరలుతున్న రెవెన్యూ సిబ్బంది..

చుండూరు : మండల రెవెన్యూ శాఖ ప్రతి గ్రామానికి తరలి వస్తున్నారు. ఆ శాఖకు చెందిన వ్యక్తిగత రికార్డుల లో తప్పులు, పొరపాట్లు దొర్లితే అక్కడికక్కడే సరి చేస్తున్నామని తహసీల్దార్ ఎడ్వర్డ్ తెలిపారు. గురువారం వలివేరులో రెవెన్యూ గ్రామ సభ నిర్వహించారు. ఇక్కడ 11 అర్జీలు అందాయి. ఐదు అర్జీలు వెంటనే పరిష్కరించారు. అడంగళ్లో పేరు మార్పు, ఇంటి స్థలం, రేషన్ కార్డుల వంటి వాటిపై అర్జీలు పరిశీలించారు.

రెవెన్యూ గ్రామసభలో 19 అర్జీలు..

యడవూరు(అమృతలూరు): మండల పరిధిలోని యడవూరులో నిర్వహించిన రైతు సేవలో రెవెన్యూశాఖ గ్రామసభలో 19 అర్జీలు అందినట్లు తహసీల్దార్ శ్రీనివాస రావు తెలిపారు. గురువారం నిర్వహించిన గ్రామ సభలో 13 అర్జీలు వెంటనే పరిష్కరించినట్లు చెప్పారు. ఆరు అర్జీలను విచారణకు ఆదేశించామన్నారు. శుక్రవారం మూల్పూరులో గ్రామసభ నిర్వహించనున్నట్లు చెప్పారు.

గ్రామసభలో ఆరు అర్జీలు..

దుగ్గిరాల: మండలంలోని పెదకొండూరులో గురువారం రెవెన్యూ గ్రామసభకు ఆరు అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ ఎం.స్వర్ణలత తెలిపారు. మూడు అడంగళ్, రెండు పట్టాదారు పాసుపుస్తకాలు, సర్వే కోసం ఒక అర్జీ వచ్చినట్లు పేర్కొన్నారు. నిరుపయోగ వ్యవసాయ, ఇతర బావులను మూసివేయించాలని గ్రామసర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులను ఆమె కోరారు. ఆర్డబ్ల్యూఎస్ శాఖ తాగునీటికి తవ్వి వదిలేసిన బావులను కూడా మూసివేయాలని ఆదేశాలు జారీచేశారు.

సమగ్ర పారిశుధ్యం అమలు


నరసింహారావు

వేమూరు: మండల గ్రామాల్లో సమగ్ర పారిశుధ్యాన్ని నిర్వహించాలని ఎంపీడీవో కె.నరసింహారావు పేర్కొన్నారు. గురువారం గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలపై పంచాయతీ కార్యదర్శులతో చర్చించారు. గ్రామంలో ప్రతి మురుగు కాల్వలో పూడిక తీయించాలన్నారు. మంచినీటి పైపు లీకేజీ లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పూడిక తీసిన కాల్వలను ఫొటోలు సైట్లో పొందుపరచాలని సూచించారు. దీని ద్వారా పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఐటీఆర్ ఎస్లో ఆయా పంచాయతీల పనితీరు చూడ గలుగుతారని తెలిపారు. మండలంలో సమగ్ర పారిశుద్యం మూడు విడతలుగా నిర్వహిస్తున్నట్లు, వివరించారు. తొలివిడతగా జంపని, వేమూరు, అబ్బనగూడవల్లి, రెండో విడతలో చంపాడు, పెరవలిపాలెం, చదలవాడ గ్రామాల్లో పనులు జరుగుతాయన్నారు. ఆదివారం నాటికి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో ఇళ్ల సర్వే ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని తెలిపారు. మండలంలో 10,349 గృహాలకు గాను 6,150 గృహాలు సర్వే చేసినట్లు వివరించారు. సర్వేలో పొందుపరిచిన ఇళ్ల కొలతల ద్వారా గృహాలకు పన్నుల విధానం ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన తెలిపారు.

పెట్రోల్ బంక్ ప్రారంభం



భట్టిప్రోలు: మండల కేంద్రం భట్టిప్రోలు-వెల్లటూరు రహదారి మార్గంలో టీడీపీ సీనియర్ నాయకుడు, సూరేపల్లి గ్రామ ఉపసర్పంచ్ గోవర్ధనగిరి పెదబుజ్జికి చెందిన ఎస్ఆర్ పెట్రోల్ బంక్ను గురువారం ఎంపీపీ వాకా సుధ ప్రారంభించారు. డీజిల్ పంపింగ్ను ఎంపీజీఆర్ఆర్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ మద్దుల కుబేరుడు, పెట్రోల్ పంపింగ్ను ఎంపీడీవో సాంబశివరావు ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ వైకరుణ శ్రీనివాసరావు, నాయకులు గోవర్ధనగిరి సుధాకర్, బొర్రా శేషగిరిరావు, వై.సాంబయ్య, అబ్బుల్లాబేగ్, వాకా శేషు, జల్లి కుటుంబరావు, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచులు పాల్గొన్నారు.

రెవెన్యూ గ్రామసభకు 14 అర్జీలు

భట్టిప్రోలు: రైతుసేవలో రెవెన్యూ శాఖ గ్రామసభకు 14 అర్జీలు అందినట్లు తహసీల్దార్ కేవీఎల్ ప్రసాద్ తెలిపారు. మండలంలోని అద్దేపల్లి అమ్మవారి చెట్టు వద్ద గురువారం గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు సత్వరమే పరిష్కరించేందుకు గ్రామసభలు నిర్వహిస్తున్నామన్నారు. అడంగల్లో సవరణలు కోరుతూ 12 అర్జీలు, ఇతరేతర రెండు అర్జీలు అందినట్లు వివరించారు. అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరిస్తామని తహసీల్దార్ తెలిపారు. గ్రామ సభలో ఆర్ఐ శ్రీనివాసరావు, వీఆర్వో మస్తాన్వలి, సర్వేయర్ ఆది రామచంద్రరావు, వీఆర్ఏలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి, ఉద్యోగ అవకాశాలపై దివ్యాంగులకు అవగాహన

కొల్లూరు: స్వయం ఉపాధి, ఉద్యోగ కల్పన అవకాశాలపై ఎల్ఎస్డీడీపీపీ బాలరాజు దివ్యాంగులకు అవగాహన సదస్సు నిర్వహించారు. గురువారం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో లియోనార్డ్ సైపర్ డిజబులిటీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ (ఎల్ఈడీడీపీ) దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ప్రోగ్రాం అధికారి బాలరాజు స్వయం ఉపాధి పథకాలు, ఉద్యోగ అవకాశాలను వివరించారు. వాటిని ఎలా సద్వినియోగం చేసుకోవాలనే విషయంపై అవగాహన కల్పించారు. కొల్లూరు, వేమూరు మండలాల పరిధిలోని దివ్యాంగులు సదస్సుకు హాజరయ్యారు. తమ అనుమానాలు, అపోహలను నివృత్తి చేసుకున్నారు. సదస్సులో దివ్యాంగుల జాతీయ వేదిక అధ్యక్షురాలు చెంచులక్ష్మి, కార్యదర్శి సుబ్బారావు, జగపతి, నాంచారయ్య, బసవయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శిక్షణ అధికారి బాలరాజు

ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం


ట్రాఫిక్ నియంత్రిస్తున్న పోలీసు సిబ్బంది

దుగ్గిరాల: మండలంలోని చింతపూడి, తెనాలి మండల నందివెలుగు మధ్య ట్రాక్టర్ డ్రైవర్ మద్యం మత్తులో ఆటో, కారును ఢీకొట్టాడు. ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం నెలకొంది. ఉప్పలపాడుకి చెందిన ఎ.మురళి గురువారం తెనాలి-విజయవాడ మెయిన్రోడ్లో ఆటోను ఢీకొట్టాడు. అదేసమయంలో అటుగా వెళుతున్న కారును ఆటో ఢీకొట్టింది. వాహనదారుల వాగ్వాదంతో ట్రాఫిక్ ఇరు వైపులా నాలుగు కిలోమీటర్ల వరకు గంట సేపు నిలిచిపోయింది. తరచూ నందివెలుగు వద్ద ట్రాఫిక్ కష్టాలు ప్రయాణికులకు పరిపాటైంది. నందివెలుగు వద్ద ట్రాఫిక్ నియంత్రణ, త్వరితగతిన రోడ్డువిస్తరణ చేపట్టి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలుకోరుతున్నారు. డ్రైవర్ మురళిపై కేసునమోదుచేసి, ట్రాఫిక్ను నియంత్రించినట్లు ఎస్ఐ మురళి తెలిపారు.

వరకట్న వేధింపులపై శిక్ష

అమృతలూరు : వరకట్న వేధింపులకు పాల్పడిన వ్యక్తికి జైలు శిక్ష విధించారని ఎస్ఐ శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. మండలంలోని పెదపూడికి చెందిన లాంజ్యోతిని ఆమె భర్తసునందరావు, కుటుంబసభ్యులు అదనపు కట్నం కావాలంటూ వేధింపులకు గురి చేయడంతో 2015లో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. అప్పటి ఎస్ఐ శ్రీనివాసరావు కేసు నమోదు చేశారు. కేసు విచారించిన రెండో అదనపు మున్సిఫ్ మేజిస్ట్రేట్ పీవీఎస్ఎస్ ప్రకాష్ జ్యోతి భర్త సునందరావుకు ఏడాది జైలు శిక్ష, రూ.వెయ్యి జరిమానా విధించారు. కేసును ఏపీపీ ఆర్. శ్రీదేవి వాదించినట్లు ఎస్ఐ శ్రీనివాస్ వివరించారు.

మంచికలపూడి వీఆర్ఏ మృతి



దుగ్గిరాల: మండలంలోని మంచికలపూడి వీఆర్ఏ గొడ వర్తి రత్తయ్య(75) గురువారం మృతి చెందారు. రత్తయ్య మృతికి తహసీల్దార్ ఎం.స్వర్ణలత, రెవెన్యూ సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు. తక్షణ ఆర్థికసాయం రూ.10 వేలను రత్తయ్య కుటుంబీకులకు అందించారు. రత్తయ్యకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

19న పలు కార్పొరేషన్ల రుణమేళా

దుగ్గిరాల: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ల రుణమేళా ఈనెల 19వ తేదీ శనివారం ఉదయం పది నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకూ జరుగుతుందని ఎంపీడీఓ జి.వీరాంజనేయులు గురువారం తెలిపారు. కేఆర్ కొండూరు, మంచికలపూడి, పేరుకలపూడి, మోరంపూడి, చుక్కపల్లివారిపాలెం గ్రామస్తులకు ఎస్బీఐ, దుగ్గిరాల, చింతలపూడి, పెనుమూలి ఆంధ్రా బ్యాంక్, ఈమని పరిధిలో ఆంధ్రా బ్యాంకు, పెదకొండూరు, గొడవర్రు, వీర్లపాలెం, పెదపాలెం, చినపాలెం, శృంగారపురం వారికి పెదపాలెం ఆంధ్రా బ్యాంకు, చిలువూరు పరిధిలో చిలువూరు, తుమ్మపూడి, రేవేంద్రపాడు వారికి చిలువూరు ఆంధ్రా బ్యాంకు నిర్వహిస్తాయని తెలిపారు. రేషన్కార్డు, కుల, విద్యార్హత, ధ్రువీకరణలతో హాజరుకావాలని ఆయన కోరారు.

నిరుపయోగ బోరుబావులపై చర్యలు


సమావేశం నిర్వహిస్తున్న ఎంపీడీవో, తహసీల్దార్

కొల్లూరు: నిరుపయోగంగా, ప్రమాదకర బోరుబావులపై చర్యలు తీసుకోవాలని, వాటిని తక్షణమే మూసి వేయించాలని ఎంపీడీవో జీవీ సత్యనారాయణ పేర్కొన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వో, ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో ఎంపీడీవో, తహసీల్దార్ శేషగిరిరావు అత్యవసర సమావేశం నిర్వహించారు. మండల గ్రామాల్లో సాగు, తాగునీటికి వేసిన నీరుపడని బోరుబావులను వెంటనే గుర్తించాలన్నారు. వాటిని మట్టి, ఇసుకతో మూసివేసేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామస్తులు, అధికారులు సమన్వయంతో ప్రమాదకర బోర్ల ప్రమాదాలను నివారించాలని తెలిపారు. సమావేశంలో ఈవోపీఆర్డీ మల్లికార్జున, ఏవో ప్రేమ్సాగర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ జడ్సన్పాల్, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

ఆదినారాయణరెడ్డి బర్తరఫ్కు డిమాండ్

భట్టిప్రోలు: దళితులను కించపరిచేలా వాఖ్యలు చేసి మంత్రి ఆదినారాయణరెడ్డిని మంత్రివర్గం బర్తరఫ్ చేయాలని వైసీపీ మండల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాయకుల ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుంచి రథం సెంటర్ మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్కు చేరుకుని అక్కడ మంత్రి ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. పార్టీ మండల కన్వీనర్ పి.శ్రీనివాసరావు మాట్లా డుతూ దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రిని ప్రభుత్వం సమర్థించడం తగదన్నారు. కార్యక్రమంలో శేరు శ్రీనివాసరావు, కె.పిచ్చియ్యశాస్త్రి, కె.సురేష్, డి.భాస్కరరావు, కె.రమేష్, ఎన్.చంటి పాల్గొన్నారు.

దళిత సంఘాల నిరసన..


క్షీరాభిషేకం చేస్తున్న వైసీపీ కార్యకర్తలు

కొల్లూరు : మంత్రి ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యలపై దళిత సంఘాలు, వైసీపీ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశాయి. గురువారం స్థానిక అంబేద్కర్ యూత్, బాబూ జగ్జీవన్ రావ్ యూత్, వైసీపీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీలో అంబేద్కర్, జగ్జీవన్రామ్ విగ్రహాలకు క్షీరాభిషేకం చేశారు. మంత్రి వ్యాఖ్యలు అమానుషమని, దీనిని ముక్తకంఠంతో ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి చిలకా ప్రకాష్, మాజీ సర్పంచ్ ఉసరపు ఆదిలక్ష్మి, బి.నవరత్నం, అమృతలూరి రమేష్, వి.రాఘవులు, రాజబాబు, ప్రసాద్, పెదపూడి రత్తయ్య, దేవదాసు, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

21న ఎంపీడీవో కార్యాలయంలో రుణ ఇంటర్వ్యూలు

వినుకొండరూరల్: మండలంలోని 25 పంచాయతీల్లో 2017-18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్లకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 21న ఉదయం 11 గంటల నుంచి ఇంటర్వ్యూలు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జరుగుతాయని ఎంపీడీవో ఎ.రాధాకృష్ణ తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులు ఒర్జినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని కోరారు.

అగ్రిగోల్డ్ బాధితుల రాష్ట్ర వ్యాప్త చైతన్యయాత్రను జయప్రదం చేయండి

● సీపీఐ ఏరియా కార్యదర్శి మారుతివరప్రసాద్

వినుకొండ: అగ్రిగోల్డ్ బాధితుల రాష్ట్రవ్యాప్త చైతన్యయాత్రను జయప్రదం చేయాలని సీపీఐ ఏరియా కార్యదర్శి మారుతివరప్రసాద్ కోరారు. స్థానిక కార్యాలయంలో అగ్రిగోల్డ్ బాధితుల రాష్ట్రవ్యాప్త చైతన్యయాత్ర గోడప్రతులను గురువారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ అగ్రిగోల్డ్ కస్టమర్లు, ఏజెంట్ల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చైతన్యయాత్ర శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి బుధవారం ప్రారంభమైందని అన్నారు. సెప్టెంబరు 17న యాత్ర ముగుస్తుందని, గుంటూరు జిల్లాలో ఈ నెల 28న మొదలై 31న వినుకొండ నియోజకవర్గంలో పర్యటిస్తుందన్నారు. ఈ యాత్రను అగ్రిగోల్డ్ కస్టమర్లందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అగ్రిగోల్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు సీహెచ్. పుల్లారెడ్డి, ఆర్. శ్రీనివాస్, రత్నాచారి, సైదావలి, ఎం.వెంకటేశ్వర్లు, బండి కోటయ్య తదితరులున్నారు.

రైల్వేస్టేషన్ ప్రాంగణంలో అన్నదానం

వినుకొండరూరల్: శాంతి ఆశ్రమ ట్రస్ట్ ఆధ్వర్యంలో హిమాలయ గురువు ఆధ్వర్యంలో స్థానిక రైల్వేస్టేషన్ ప్రాంగణంలో 320మంది పేదలకు గురువారం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెండేల పుల్లారావు, జి.ఈశ్వరరావు, కోటేశ్వరరావు, మోహన్‌రావు, సుధాకరరావు తదితరులు పాల్గొన్నారు.

దళితులపై వివక్ష తగదు : కేవీపీఎస్

వినుకొండ: ప్రజాప్రతినిధులకు దళితులపై వివక్ష తగదని కేవీపీఎస్ డివిజన్ అధ్యక్షుడు గుంజరి ఏసు అన్నారు. రాష్ట్ర మంత్రి ఆదినారాయణ రెడ్డి దళితులపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా సీపీఎం కార్యాలయం నుంచి బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వరకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ, రాష్ట్రం టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత దళితులు, మైనార్టీలపై దాడులు ఎక్కువగా జరుగుతున్నాయని, ఇప్పటికైనా వివక్షను ఆపకపోతే ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కె.హనుమంతరెడ్డి, పాపారావు, వెంకటప్పయ్య, చిదంబరం, కరుణ, జాన్‌బాబు, నాసర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌ను తప్పనిసరిగా వేయించుకోవాలి

వినుకొండరూరల్ : ఎంఆర్ వ్యాక్సిన్‌ను ప్రతిఒక్క విద్యార్థి తప్పనిసరిగా వేయించుకోవాలని వైద్యాధికారి సునీల్‌నాయక్ అన్నారు. మండలంలోని గోకనకొండ, నాగులవరం గ్రామాల్లోని పాఠశాలలో 824మంది విద్యార్థులకుగాను, 747 మందికి మంగళవారం వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ పున్నయ్య, సీహెచ్‌వో బేబీప్రమీల, ఆరోగ్య, ఆశ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బోరుబావులను తక్షణమే పూడ్చివేయాలి

నూజెండ్ల: ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నిరుపయోగంగా ఉన్న బోరుబావులను తక్షణమే పూడ్చివేయాలని వీఆర్వోలు గ్రామాల్లో రైతులకు సూచించారు. గురువారం వీఆర్వోలు గ్రామాల్లో పర్యటించి బోర్లు వేసిన రైతుల వివరాలు సేకరించి, బోర్లను పూడ్చివేసే కార్యక్రమం చేపట్టారు.

కనువిప్పు కలగలేదా?

వినుకొండరూరల్: మండలంలోని ఉమ్మడివరం గ్రామంలో బోరుబావిలో చిన్నారిని బయటకు తీసేందుకు జిల్లా అధికార యంత్రాంగం 11 గంటలు శ్రమించి సమాంతరంగా తీసిన గుంతను పూడ్చడంలో మండల పరిషత్ అధికారులు తాత్సారం చూపుతున్నారు. సహాయకచర్యల్లో భాగంగా 20అడుగుల లోతులో మరొక పెద్దగుంతను తవ్వి బాలుడిని రక్షించారు. ఇది జరిగి రెండు రోజులు అవుతుంది. కానీ, అధికారులు మాత్రం బోరు బావిని, దాని పక్కనే ఉన్న పెద్దగుంతను పూడ్చడం మరచిపోయారు. సీఎం చంద్రబాబునాయుడు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బోరుబావులను గుర్తించి మూసివేయాలని ఆదేశాలు జారీ చేసినా క్షేత్రస్థాయిలో అధికారులు మాత్రం నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తున్నారు. దీనిపై అధికారులను సంప్రదించగా బోరుబావిని, గుంతను పూడ్చివేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.





ఇంకా పూడ్చని బోరుబావి, సమాంతర గుంత

విపత్తు సంభవించినప్పుడు విద్యార్థులు స్పందించాలి

● ఇండియన్ రెడ్‌క్రాస్‌సొసైటీ, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సభ్యులు

వినుకొండరూరల్: ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు విద్యార్థులు సహాయకచర్యల్లో పాల్గొనాలని ఇండియన్ రెడ్‌క్రాస్‌సొసైటీ, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సభ్యులు తెలిపారు. స్థానిక గంగినేని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ప్రకృతివైపరీత్యాలపై యువజన సమాఖ్య, రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యుల ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సభ్యులు డామిన్, విజయ్, రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు బెల్లంకొండ ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ వైఆర్‌సీఎస్ బాబు, వైస్‌ప్రిన్సిపాల్ నిర్మలాదేవి తదితరులు పాల్గొన్నారు.

సంగం డెయిరీ బోనస్ పంపిణీ

వయ్యకల్లు (శావల్యాపురం): మండలంలోని వయ్యకల్లు గ్రామంలో బుధవారం రాత్రి సంగం డెయిరీ బోనస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డెయిరీ మేనేజర్ యలవర్తి యోగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామంలో 170 మంది పాల ఉత్పత్తిదారులకు రూ.14.40లక్షలు బోనస్ పంపిణీ చేశారని అన్నారు. ఐదు మండలాల్లో రూ.3.25కోట్లు బోనస్ అందజేస్తున్నామన్నారు. వయ్యకల్లులో ఉన్న పాల ఉత్పత్తిదారుల 30మంది విద్యార్థులకు రూ.1200 చొప్పున ఉపకార వేతనాలు అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గంగినేని హనుమంతరావు, అధ్యక్షుడు పోలూరి ఏడుకొండలు, వి.శేషగిరిరావు, సూపర్‌వైజర్ ఎం.వెంకటేశ్వరరావు తదితరులు న్నారు.

గ్రామాభివృద్ధికి కృషి చేయాలి: ఈవోపీఆర్డీ

నూజెండ్ల: గ్రామాల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఈవోపీఆర్‌డీ శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈవోపీఆర్‌డీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సంపద సృష్టి కేంద్రాలను నిర్మించాలని అన్నారు. ఘన వ్యర్థాల నిర్వాహణపై నూజెండ్లలో శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు త్వరలో ప్రత్యేక బృందం పరిశీలించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు గంగినేని వెంకటేశ్వర్లు, పీఆర్ ఏఈ ఆర్.కిషోర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మల్లికార్జునరావు, ఏపీవో రామారావు, టీడీపీ నాయకులు లగడపాటి వెంకట్రావు, నంబుల గుర్నాధం, ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ వివరాలు నమోదు చేయాలి

● ఏపీవో రామారావు

నూజెండ్ల: ఉపాధి హామీ పనుల వివరాలను నిర్దేశించిన ఏడు రిజిస్టర్లలో నమోదు చేయాలని ఏపీవో రామారావు అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఉపాధి హామీ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏపీవో మాట్లాడుతూ జాబ్‌కార్డుల వివరాలు, గతంలో చేసిన పనులను నమోదు చేసి జియోట్యాగింగ్ చేయడం పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో వలసలు నివారించే విధంగా పనులు చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈసీ చిట్టిబాబు, టీఏలు వెంకట్రావు, రోజా తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులు స్వచ్ఛందంగా రాజకీయాల్లోకి రావాలి

● జిల్లా ఆర్యవైశ్య సంఘం కోఆర్డినేటర్ నరసింహారావు

వినుకొండ రూరల్: ఆర్యవైశ్యులు స్వచ్ఛందంగా రాజకీయాల్లోకి రావాలని, ఆ సంఘం జిల్లా కోఆర్డినేటర్ మోటమర్రి వెంకటనరసింహారావు కోరారు. స్థానిక ఆర్యవైశ్య సంఘం కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఆర్యవైశ్యుల కోసం అనేక సంక్షేమపథకాలను అందజేస్తుందని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందుకోసం రాజకీయాల్లోకి వచ్చి ప్రజలను చైతన్యపరిచి ప్రభుత్వ ఫలాలను అందించాలన్నారు. అనంతరం తెనాలి మున్సిపల్ ఛైర్మన్ పెండేల వెంకట్రావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ పెండేల శ్రీనివాసరావు, మార్కెట్‌యార్డు వైస్‌ఛైర్మన్ సనిశెట్టి లక్ష్మీనారాయణ, ఆర్యవైశ్య సంఘం నాయకులు గుడివాడ చినగుర్నాధం, గట్టుపల్లి శ్రీను, సనిశెట్టి కాశీవిశ్వనాథం, బైసాని సురేష్, కొల్లిపర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



తెనాలి మున్సిపల్ ఛైర్మన్‌ను సన్మానిస్తున్న ఆర్యవైశ్య సంఘం నేతలు

ఏపీయూడబ్ల్యూజే వారోత్సవాలు

వినుకొండ: ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఏర్పడి 60వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పట్టణంలో వారోత్సవాలు నిర్వహించారు. ర్యాలీ నిర్వహించి అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి గురువారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే జిల్లా సహాయకకార్యదర్శి యార్లగడ్డ రామ్మోహన్‌రావు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ఉద్యమాల ద్వారా అలుపెరగని పోరాటాలు చేసి సంక్షేమపథకాలను అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు, ఏపీయూడబ్ల్యూజే నాయకులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ సభ్యులు పాల్గొన్నారు.

నీటికుంటలను పరిశీలించిన సర్పంచ్ ముండ్రు

మతుకుమల్లి(శావల్యాపురం): మండలంలోని మతుకుమల్లి గ్రామంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా చేపట్టిన వ్యవసాయ నీటి కుంటలను గురువారం సర్పంచ్ ముండ్రు హనుమంతరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కోసం ప్రభుత్వం చేపట్టిన వ్యవసాయ నీటి కుంటల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల ద్వారా వచ్చిన నీటిని రైతులు నిల్వ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పి.సురేష్, రైతులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు పుట్టినరోజున మొక్కను నాటాలి

వేల్పూరు (శావల్యాపురం): ప్రతిఒక్కరూ పుట్టిన రోజున ఓ మొక్కను నాటాలని ఎక్సైజ్ కానిస్టేబుల్ ఎం.ఎలీషా అన్నారు. మండలంలోని వేల్పూరు గ్రామంలో ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఆయన పుట్టిన రోజును పురస్కరించుకొని మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు మణిబాబు, నాగజ్యోతి, కాలనీవాసులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

రైతుల కోసమే రెవెన్యూ సదస్సులు

శావల్యాపురం: సమస్యల పరిష్కారం కోసమే రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామసభలు నిర్వహిస్తున్నామని డిప్యూటీ తహసీల్దార్ పుల్లారావు తెలిపారు. పంచాయతీ కార్యాలయంలో గురువారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దారు పుల్లారావు మాట్లాడుతూ రైతులు ఏ సమస్యలైనా తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముట్లూరి సుకుందరావు, ఆర్ఐ శంకరరావు, సర్వేయర్ చండీరాణి, వీఆర్వో పేరిరెడ్డి, గ్రామస్థులు అంబటి పెద్దఅయ్యన్న తదితరులు పాల్గొన్నారు.

చింతలచెర్వులో..

నూజెండ్ల: మండలంలోని చింతలచెర్వు గ్రామంలో రెవెన్యూ అధికారులు గురువారం రైతు సేవలో రెవెన్యూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ పి.నాసరయ్య దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ నాగేశ్వరరావు, ఆర్ఐ సుబ్బారావు, వీఆర్వో ఆనంద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామసభలో దరఖాస్తులు స్వీకరిస్తున్న డిప్యూటీ తహసీల్దార్ నాసరయ్య

ఉమ్మడివరం, చెట్టుపల్లి గ్రామాల్లో..

వినుకొండరూరల్: మండలంలోని ఉమ్మడివరం, చెట్టుపల్లి గ్రామాల్లో బుధవారం రైతు సేవలో రెవెన్యూ శాఖ అనే అంశంపై గ్రామసభను నిర్వహించారు. డీటీ నరసింహారావు మాట్లాడుతూ నెలాఖరు వరకు గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు ప్రకాశ్, సర్పంచ్ సన్నెబోయిన శ్రీనివాసరావు, జన్మభూమి కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

వర్షాల కోసం పూజలు

నూజెండ్ల: మండలంలోని వి.అప్పాపురం గ్రామంలో వర్షాల కోసం బొడ్రాయి, పోలేరమ్మ, గమిడిరాళ్లకు గ్రామస్థులు గురువారం జలాభిషేకం నిర్వహించారు. పంటలు బాగా పండి గ్రామం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. శనివారం వన భోజనాలు, ఆదివారం పాలపొంగళ్లు, సోమవారం శివాభిషేకం కార్యక్రమాలు ఉంటాయని గ్రామస్థులు చివుకుల వెంకయ్య, సుబ్రమణ్యశాస్త్రి, చిట్యాల కోటేశ్వరరావు తదితరులు తెలిపారు.

ప్రతినెలా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశాలు

కలెక్టర్ ఆదేశాల మేరకు వచ్చే నెల నుంచి 2వ సోమవారం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశాలు నిర్వహించనున్నట్లు మండల వైద్యాధికారి కల్యాణ్‌చక్రవర్తి తెలిపారు. స్థానిక వైద్యశాలలో గురువారం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గంగినేని బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వైద్యశాలకు అవసరమైన పరికరాలు, సిబ్బంది సేవలు, మందులు తదితర అవసరాలపై సమీక్షించ నిర్వహించారు.

చంద్రన్నబీమా నగదు అందజేత

వేల్పూరు(శావల్యాపురం): మండలంలోని వేల్పూరు గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన గూడూరు కోటమ్మ భర్త దేవదానానికి గురువారం చంద్రన్నబీమా పథకం ద్వారా రూ.5వేలను అందజేశారు. ఈ సందర్భంగా మండల ఉపాధ్యక్షుడు దొడ్డా సరోజని మాట్లాడుతూ చంద్రన్న బీమా ద్వారా నిరుపేదలకు ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూరేటి శ్రీకాంత్, బోయలపల్లి యోగయ్య, బీమామిత్రలు పాల్గొన్నారు.

గోకనకొండ గ్రామంలో..

వినుకొండరూరల్: మండలంలోని గోకనకొండ గ్రామానికి చెందిన నక్కా కాంతయ్య ఇటీవల మరణించారు. ఈ మేరకు స్థానిక వెలుగు కార్యాలయంలో ఆయన భార్య నక్కా రాములమ్మకు గురువారం చంద్రన్నబీమా పథకం ద్వారా రూ.5వేలను అందజేశారు. ఈ సందర్భంగా ఏరియా కోఆర్డినేటర్ హనుమానాయక్ మాట్లాడుతూ మిగతా నగదు బ్యాంక్ ఖాతాలో జమ అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం పి.రమేష్,సీసీ ప్రసాద్, వీవోఏ ఇస్సాకు, బీమా మిత్రలు ఉన్నారు.

19న వైసీపీ విస్తృతస్థాయి సమావేశం

వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొల్లా బ్రహ్మనాయుడు

వినుకొండ: వైసీపీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశాన్ని ఈ నెల 19న నిర్వహించనున్నట్లు వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొల్లా బ్రహ్మనాయుడు తెలిపారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో గురువారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని గంగినేని కల్యాణ మండపంలో శనివారం జరిగే సమావేశానికి గ్రామ, మండల కమిటీ సభ్యులు పాల్గొని జయప్రదం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.